నూతన సంవత్సర శుభాకాంక్షలతో

జనవరి 1990

సంచలన మాసపత్రిక

నందివాడ 'భీమబలం'



ఈ కంట్రిబ్యూటర్లకి ఎన్.టి.ఆర్. ఎవరు?
ఉత్తరాంధ్ర ప్రాంతంలో కాస్త శ్రీ....

ప్రముఖ రచయిత్రులతో ఇంటర్వ్యూ
వట్టిప్రోలు విజయలక్ష్మి కథ

వెల: 7 రూపాయలే





యండమూరి
వీరేంద్రనాథ్
సారథ్యంలో
ఊపిరి పోసుకుంటోంది
మీ ఊహలకి
అందనంత
అద్భుతంగా!

హారిక

సంపూర్ణ కుటుంబ వారపత్రిక

నాని పబ్లికేషన్స్ 36-584/H, హిమాయత్ నగర్, హైదరాబాదు-29 (ఫోన్: 65760)

సంపుటి: 28 సంచిక - 1

వ్యవస్థాపకులు : కీ.శే. వి.వి.రాఘవయ్య
ఎడిటర్ : భోగాది వెంకటరాయుడు



పాఠకులకు, ఏజెంట్ లకు, ప్రకటనకర్తలకు, శ్రేయోభిలాషులకు, రచయితలకు, రచయిత్రులకు.— నూతన సంవత్సరంలో ఆనందోత్సాహాలు మీ జీవితాలలోను, మీరు ఎంచుకొన్న జీవిత పంథాలోనూ వెల్లి విరియాలని 'జ్యోతి' ఆకాంక్షిస్తోంది. మీ అండదండలతో ఈ కొత్త సంవత్సరంలో 'జ్యోతి' తన కార్యకలాపాలను పెద్ద ఎత్తున విస్తరించుకోబోతోంది.

మీకూ, మాకూ విజయం చేకూర్చుతుందనే ఆశతో 1990 కి స్వాగతం చెబుతూ, దేశానికి-మీకూ-మాకు అనేక తీపి జ్ఞాపకాలను మిగిల్చి వెళ్ళిపోతున్న 1989కు వీడ్కోలు చెబుతూ . . . .

మీ
'జ్యోతి' యాజమాన్యం, సిబ్బంది.

ఎడ్మినిస్ట్రేషన్: ఎస్.బాల
సర్క్యులేషన్: ఎం.రామారావు.
ఎడ్వర్ టైజ్ మెంట్స్: ఎం.శాస్త్రి.

పాఠకుల సరదా ఫజిల్ -2

1. టి.వి. చూస్తే జాలేస్తుంది.	1. ఎన్.టి.రామారావు 2. రాజీవ్ గాంధి 3. చంద్రబాబునాయుడు.
2. వీరు ఎక్కువకాలం పదవిలో వుండక పోవచ్చును	1. వి.పి.సింగ్ 2. చెన్నారెడ్డి 3. ముద్రగడ పద్మనాభం.
3. వీరు రాజకీయాలనుంచి తప్పుకుంటే ప్రజలకు మరింత సేవచేసిన వారవుతారు.	1. రాజీవ్‌గాంధి 2. ఎన్.టి.రామారావు 3. చెన్నారెడ్డి
4. 'దేశం' పార్టీ నాయకత్వానికి వీరు అర్హులు	1. చంద్రబాబునాయుడు 2. దగ్గుబాటి వెంకటేశ్వరరావు 3. ఎన్.టి.రామారావు.
5. ఇటీవలి ఎన్నికలలో వార్తాపత్రికలు ఇలా తయారయ్యాయి	1. కులాల వారీగా 2. పార్టీల వారీగా 3. నిష్పక్షపాతంగా

'జ్యోతి' పాఠకుల కోసం ప్రవేశపెట్టిన ఈ 'సరదా పజిల్'కు సంబంధించి మావద్ద ప్రత్యేకంగా సమాధానాలు ఏమీలేవు. ప్రతి ప్రశ్నకు మూడు సమాధానాలు యిచ్చాము. వాటిలో దేనికి పాఠకుల సమాధానాలు అత్యధిక సంఖ్యలో వస్తే, అదే సరైన సమాధానంగా భావిస్తాం. ఆవిధంగా అన్ని ప్రశ్నలకు సరైన సమాధానం పంపిన వారికి బహుమతి రూ116/- లు అందచేస్తాం. సరైన సమాధానాలు పంపిన పాఠకులు ఒకరికంటె ఎక్కువగావుంటే బహుమతి మొత్తాన్ని వారికి సమానంగా పంచుతాం.

- ఈ కూపన్ మాత్రమే వినియోగించాలి.
- ఉత్తరప్రత్యుత్తరాలకు తావులేదు.
- ప్రతి 'స్టేట్ మెంట్ కు' సమాధానాలుగాఇచ్చిన మూడింటిలో ఒకదానికి మాత్రమే 'టిక్' పెట్టాలి.
- విజేతల పేర్లు ఫిబ్రవరి సంచికలో చూడండి.

మెరుస్తున్న ఆ ముఖచిత్రం ఎవరిదో ప్రత్యేకించి చెప్ప నవసరం లేదు. పేరు - ముద్రగడ పద్మనాభం, వూరు - కిర్లంపూడి, వృత్తి - ఎదుటి వాడిని మోసం చేయకుండా బ్రతకడం, ప్రవృత్తి - రాజకీయాలు, హాబీ - మంత్రిపదవి, సాయంకాలాలు షటిల్ ఆడుకోవడం.

ఆయన రాజకీయాలలోకి ఎందుకు వచ్చారో తెలియదు. వైతరణి నదిలాంటి ఈ కుళ్ళు రాజకీయాలలో ఆయన ఎంతకాలం వుండగలరో తెలియదు. ఆయనకు తెలిసిందల్లా నిష్కల్మషంగా, ఎటువంటి మాలిన్యం అంటకుండా వుండడం. ఈ రెండు మహోన్నత లక్షణాలను సజీవంగా, పదిలంగా కాపాడుకోవడానికి ఆయన ఎంతటికైనా తెగిస్తారనే విషయం - ఎన్.టి.ఆర్. మంత్రివర్గంలో నుంచి రాజీనామా చేసినప్పుడే స్పష్టమైపోయింది. అతి మెత్తగా, తియ్యగా, అమాయకంగా, నిష్కల్మషంగా మాట్లాడే ముద్రగడ పద్మనాభం, సమయం వస్తే బెబ్బులిలా ఎలా తిరగబడగలరో 'ఉత్తరకంచి' సంఘటనలో ఆయన చేపట్టిన నిరాహారదీక్ష నిరూపించింది. ఆయనను ఇబ్బందుల పాలు చేయడానికి తెలుగుదేశం ప్రభుత్వం పాల్పడని అకృత్యం లేదు. ఆయన సినిమా హాలుకు, నివాస గృహానికి కూడా విద్యుత్ సరఫరా నిలిపి వేయడానికి కూడా ప్రభుత్వం వెనుకాడలేదు. ఆయన ఎవరెవరి వద్ద నోటు రాసి అప్పులు తీసుకొన్నారో, ఎన్.టి.ఆర్. 'మద్దతుదారులు' ఆ నోట్లు కొనుగోలు చేసి పద్మనాభంను కోర్టులకీడ్వాలనే ప్రయత్నం కూడా చేశారు. పద్మనాభాన్ని రాజకీయరంగం నుంచి తొలగించడానికి జరిగిన ప్రయత్నాలన్నింటినీ ప్రహ్లాదుడు వలె పద్మనాభం తిప్పికొట్టి, అజేయుంగా నిలబడ్డారు. తాను కాపులకు మాత్రమే ప్రతినిధిని కానని, అన్ని వర్గాల ప్రజలు తనకు సమానమని ఆయన ప్రకటించడంతో కాపుపెద్దలకు ముక్కు పొడుచుకువచ్చింది. ఆయనచలించలేదు. జిల్లాలోని కొందరు కాంగ్రెస్ నాయకులు ఆయనను మామూలు నాయకుడిగానే పరిగణించి దూరంగా జరిగినా ఆయన జంకలేదు. ఆయన వెనుక ముఠాలులేవు, గాడ్ ఫాదర్‌లు లేరు. అయినా ముందు పార్టీ టిక్కెట్, తరువాత మంత్రిపదవి, ఆతరువాత పౌరసరఫరాలశాఖ ఆయన నిజాయితీని వెదుక్కుంటూ ఆయనవున్న చోటికి వచ్చాయి. ఆ నిజాయితీ ఆయనను ఇంకా ఎక్కడికి తీసుకు వెడతాయన్నది ప్రజల అదృష్టం మీద ఆధారపడి వుంది. ఇంతటి నీతి, నిజాయితీ, సమగ్రత కలిగిన వ్యక్తి రాజకీయాలలో ఇంకొకరు కనిపించరు. శ్రీ పద్మనాభంను కేవలం ఒక మామూలు రాజకీయ నాయకుడిగానే పరిగణింప చూస్తున్న వారందరూ ఒక్కసారి గుండెమీద చెయ్యి వేసుకొని - "నాకూ ఆయనకు తేడా ఎక్కడుంది?" అని ఆలోచించు కుంటే - పద్మనాభంను ప్రజలు ఎందుకు ఆరాధిస్తున్నారో తెలిసిపోతుంది.

కరెంట్ షాక్

ఒకరోజు ప్రొద్దున్నే కామేశం నాదగ్గరికి హడావిడిగా పరిగెట్టు-కొచ్చాడు.

వాడుండేది మాపక్కింట్లోనే.

వాడి వాలకం చూస్తే, ఎక్కడైనా కొంపలు కానీ అంటుకు-న్నాయేమో అనిపించింది.

"ఏమిటోయ్, ఏమిటంత హడావిడి" అనడిగేను.

"ఏంచెప్పమంటారు సార్. ఇవాళ ప్రొద్దున్నే నేను శ్రీయోగేశ్వర సిద్ధాంతిగారి దగ్గర కెళ్ళాను. ఆయన నా జాతకం పరిశీలించి, నాకు కరెంట్ గండం ఉందనీ, సంవత్సరం దాకా జాగ్రత్తగా ఉండమని చెప్పేరు. నాకేం పాలుపోక, మీదగ్గరికి పరిగెట్టుకొచ్చేను" దీనంగా అన్నాడు.

శ్రీ శ్రీ యోగేశ్వర సిద్ధాంతిగారి జాతకమంటే నూటికి తొంభై శాతం కరెక్ట్ అవుతుందనీ ప్రజల్లో నానుడి.

నాకైతే ఈ జాతకాల మీదా, సాముద్రికాలమీద అస్సలు నమ్మకంలేదు.

అలాగే, కామేశం గురించి కూడా కొంచెం చెప్పాలి.

వాడో ప్రైవేటు కంపెనీలో చిన్నసైజు క్లర్కు. మహాభయస్తుడు. పిరికివాడు.

జాతకాల మీదా, సాముద్రికాలమీదా అపారమైన నమ్మకమున్నవాడు.

నామీద కాస్త, కూస్త గురివున్న వాడు.

ఇప్పుడు వాణ్ణి [illegible].

"చూడు కామేశం, ఈ మోడ్రన్ యుగంలో కరెంట్ గండం ఉండకూడదని, కరెంట్ పీకించేస్తే [illegible] గడవదు. నీ భార్య, పిల్లలూ నిన్ను విడిచెళ్ళిపోవచ్చు. నీకు తిండికి గతిలేకపోవచ్చు. కాబట్టి, [illegible] కరెంట్ పీకించేసే ఆలోచన మానుకో"

కామేశం నావేపు బేలగా చూసేడు.

"అయినా, కరెంటన్నది ఏమంత ప్రమాదకరమైంది కాదు. కొన్ని సేఫ్టీ ప్రికాషన్స్ తీసుకొంటే కరెంట్ కా[illegible] కదా, దానబ్బ కూడా నిన్నేం చెయ్యలేదు."

"ఆ సేఫ్టీ ప్రికాషన్సేమిటో, అవ[illegible] కూడా చెప్పి పుణ్యం కట్టుకోండి సార్" కామేశం దీనంగా అన్నాడు.

"మొదట, ఒక ఎలక్ట్రీషియన్‌ని పిలిపించి, అన్నిటికీ ఎర్తు చేయించు. ఆతర్వాత ఇంట్లో చెప్పులేసుకునే తిరుగు. డౌట్ వస్తే, వెంటనే మెయిన్ స్విచ్ ఆఫ్ చేయించు. కరెంట్ పనులేవీ



సామవేదుల వెంకట రామశాస్త్రి

సొంతంగా చేయ్యకు"

కామేశం సంతృప్తి పడ్డట్లే కనిపించేడు.

* * *

సుమారు నెలరోజుల తర్వాత ప్రక్కింట్నోంచి ఏవో ఏడుపులు, గోల వినిపించాయి. ఇంతలో మాపెద్దబ్బాయ్ పరిగెట్టుకుంటూ వచ్చి కామేశం చచ్చిపోయినట్లుగా చెప్పేడు.

నాకు ఒక్కసారి ముచ్చెమటలు పోసేయి. నిన్నటిదాకా బాగానే వుండేవాడు. కొంపతీసి సిద్ధాంతిగారి జాతకం కరెక్ట్ కాదుకదా. అయినా, ఇన్నిజాగ్రత్తలు తీసుకొన్నాక, అలా జరగడానికి వీల్లేదే.

వెంటనే పక్కింట్లోకి పరిగెట్టేను. కామేశాన్ని చూస్తే కరెంట్ షాక్ కొట్టిన సూచనలేం లేవు.

చూస్తే చేతిలో ఒక కాగితం ఉంది. అది క్రిందట నెలకరెంట్ బిల్. కంప్యూటర్ పొరపాటువల్లో, ఏమో 18,000/- Rs. బిల్లు వుంది. వెంటనే ఏంజరిగిందో అర్థమయింది. ఒక విధంగా సిద్ధాంతిగారి జాతకం కరెక్టే.

కామేశం చచ్చిపోడానికి కారణం కరెంటే. ఇంతకీ అసలు విషయం చెప్పనేలేదు కదూ. కామేశం మహాపిసినారి.

సరదా పజిల్-1 ఫలితాలు

మేము ఊహించినట్లుగానే పాఠకులు 'సరదా పజిల్'లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మొదటి ప్రశ్నకు పాఠకులలో అత్యధికులు చెన్నారెడ్డి పేరుకు టిక్కు పెట్టారు. వారిశాతం 45. చంద్రబాబునాయుడు పేరుకు 30 శాతం మంది టిక్కు పెట్టారు. ఎన్.టి. రామారావు పేరుకు 25 శాతం మంది ఓటర్లు ఓ.కె. చేశారు.

రెండవ స్టేట్‌మెంట్‌కు ఎన్.టి. రామారావుకు 60 శాతం, చంద్రబాబునాయుడు, రాజీవ్‌గాంధీకి చెరో 20 శాతం టిక్కులు లభించాయి.

మూడవస్టేట్‌మెంట్‌లో 'నైతిక విలువలు' అనేదానికి 50 శాతం, 'అవినీతి' కి ఐదుశాతం, 'ప్రతిపక్షాలగౌరవం'కు 45 శాతం అంగీకారం లభించింది.

నాలుగవ స్టేట్‌మెంటులో 'లాకప్‌డెత్'లకు 75 శాతం, 'శాంతి భద్రతల పరిరక్షణ'కు పదిశాతం, 'క్రమశిక్షణారాహిత్యం'కు పదిహేనుశాతం ఓట్లు లభించాయి.

ఐదవదానికి 'ఏ స్త్రీపై దౌర్జన్యం చేయగలసత్తా'కు 50 శాతం, 'పాదాభివందనాలకు సిగ్గుపడకపోవడం'కు 40 శాతం, 'ప్రజలకు సేవచేయాలనే ఆలోచనకు' పదిశాతం పాఠకుల టిక్కులు లభించాయి.



విజేత

అన్ని ప్రశ్నలకూ మెజారిటీ స్టేట్‌మెంట్‌తో ఏకీభవించిన ఎంట్రీమాత్రం ఒకటే వచ్చింది. పంపినవారు శ్రీమతి వై. విజయలక్ష్మి, పి&టి కాలనీ, దిల్‌షుక్‌నగర్, హైదరాబాద్.

వారికి బహుమతిమొత్తం రు 116/- లు అందచేస్తున్నాము.

ఫిబ్రవరి సంచికలో ...

ప్రతాప రవిశంకర్ కథ 'ఆఖరి దొంగతనం'



దంతూరి పండరినాథ్

(గత సంచిక తరువాయి)

నిరూప కళ్ళు తెరవటానికి విశ్వప్రయత్నం చేస్తోంది.

"నిరూపా!" చెవిదగ్గర సన్నటి గుసగుసలు..... చెవి కింద వెచ్చటి పెదాలు ముద్దుపెట్టుకున్న స్పర్శ.

"ఐలవ్ యూ!"

మగతలో తల విదిల్చుకునే విఫల ప్రయత్నం చేస్తోంది. పొత్తికడుపుమీద పారాడుతున్న స్పర్శ అంతకంతకూ కిందకి జారుతోంది.... తాకకూడని చోటుకి చేరుకుంది.

పీడకలలోంచి ఉలిక్కి పడి లేచినట్టు ఒక్క ఉదుటున లేచినిలబడింది నిరూప. తల దేనికో కొట్టుకుంది. వెంటనే వెనక ఎవరిదో మూలుగు వినిపించింది.

మరింత భయపడుతూ వెనక్కి తిరిగి చూసింది. డాక్టర్ సింహాచలం కనిపించాడు. రెండు చేతులతో గెడ్డాన్నిపట్టుకుని బాధగా కళ్ళు మూసుకుని నిలబడ్డాడు.

"మీరెప్పుడొచ్చారు?" తేరుకుంటూ అడిగింది.

"నీకు తెలీదా?"

"....................."

అతని పెదాలమీద వంకరనవ్వు వెగటుగా కదిలింది "నీ గౌను నడుగు: చెపుతుంది."

అప్పుడు చూసుకుంది. గంజిపెట్టి 'ప్రెస్'చేసిన గౌను సగం పైకిలేచి అలాగే ఉంది. బెల్టు, ఎదదగ్గిర బటన్స్ ఊడిపోయిఉన్నాయి. గబగబ వాటిని సవరించుకుంటూంటే అతడు దగ్గరికొచ్చాడు.

క్రమంగా జరిగిందంతా ఆమెకు అర్థమవసాగింది.

'డ్రాకులా' భయంతో ఉన్న తనని వెనకనుండి వచ్చిన సింహాచలం పల్లరితా తడిమాడు. భయంతో బిక్కచచ్చిపోయిన తను ప్రతిఘటించలేకపోయేసరికి యధేచ్ఛగా.... ఛ...ఛా..... అసహ్యంగా చూసిందతణ్ణి.

'నువ్వు అలా హఠాత్తుగా లేచేసరికి .... నీతల నా గెడ్డానికి కొట్టుకుంది. నోట్లో నాలుక పళ్ళమధ్య నలిగిపోయింది. చూడు.' అంటూ నాలుక చాపాడు. అది నలిగిన దగ్గర ఎర్రటి రక్తం ఊరుతుంటోంది.

ఆమె అతని మాటలు పట్టించుకోలేదు. ఎదమీది చివరి బటన్ పెట్టుకుంది.

"అప్పుడే ఎందుకంత తొందర. ఇంకా చాలా 'కార్యక్రమం' ఉంది." మీద చేయివేశాడు.

ఓ అడుగు వెనక్కి జరిగింది."దయచేసి వెళ్ళిపోండి," ఆమెలో ఉక్రోషం పెరిగిపోతోంది. అయినా అతడో డాక్టర్. తనపై అధికారి. గట్టిగా వుందించలేని ఏదో అశక్తత.

'అంతలోకే అలా అయిపోతూవేం? ఇలాంటి విషయాల్లో నేను చాలా జాగ్రత్తగా ఉంటాను. గొప్పకోసం కూడా ఈ విషయం ఎవరికీ చెప్పను. ప్రామిస్,' దగ్గరకొచ్చాడు.

'ప్లీజ్ సర్' నేనలాంటిదాన్నికాదు. వెళ్ళిపోండి' మరో రెండడుగులు వెనక్కి వేసింది.

'ఇంపాజిబుల్! మొదట్లోనే వారిస్తే బాగుండేది. ఇంత 'అడ్వాన్స్' అయ్యాక, ఇన్ని స్పర్శలు చవిచూశాక ఇప్పుడొద్దంటే ఎలా? డోంట్ బి సిల్లీ! ....' ఎంతో అధికారం వచ్చేసిన వాడిలా దగ్గరికి లాక్కోబోయాడు.

కోపం, అవమానం ఆమెలో కట్టలు తెంచుకున్నాయి. ఈడ్చి చెంపదెబ్బ కొట్టింది.

"యూ స్కౌండ్రల్.....గెట్.....అవుట్....."

క్షణకాలం విభ్రాంతుడయిపోయాడు సింహాచలం. అతని కళ్ళు ఎర్రబారాయి. కోపంతో వణికిపోయాడు. తేరుకున్న మొదటిక్షణంలో చాచి

వచ్చేసంచికలో....

శ్రీ ముద్దం శెట్టి హనుమంతరావు రచన

'మధ్యతరగతి మందహాసం'

('జ్యోతి' అనుబంధ నవలిక)

చిత్రం

నిర్మాత:- “పబ్లి హీరోయిన్ పని తేయ విధంగా ఓ బ్రహ్మాండమైన పిక్చర్ తీస్తున్నాను”

విలేఖరి:- “కలరా?”

దర్శకుడు:- “కాదు కాన్సర్!”

-పి.హిమజాదేవి.

కొట్టాడు నిరూపని.

చెంపచేత్తో పట్టుకుని తూలి పడబోతున్న ఆమెను జుట్టుపట్టుకుని లేపాడు.

“యూ బిచ్! ఇంతకింతా బదులు తీర్చుకుంటాను. ఎందుకే అంత టెక్కు? నాగురించి నీకు పూర్తిగా తెలీదు. నీ జీవితం నరకం చేస్తాను.” క్రూరంగా అంటూ కింది పెదవిమీద బలవంతంగా ముద్దు పెట్టుకున్నాడు.

“వదులు,” ఏడుస్తూ అంది.

“ఏది చేయబోతే నన్ను చెంపదెబ్బకొట్టి అవమానించావో, ‘అదే’ చేయమని నువ్వే నా ‘పడుము’ దగ్గర తలపెట్టి ఏడ్చేలా చేస్తాను.” విసురుగా నెట్టేసి వెళ్ళిపోయాడు.

తలుపువేసి వచ్చి ఏడుస్తూ కూర్చుంది.

‘తను తొందరపడిందేమో! ఇప్పుడు సింహాచలం ఏంచేస్తాడు? తనమీద “ఫాల్స్ కంప్లయింట్స్” సృష్టించి ‘పర్సనల్ రికార్డు’ చెడగొడతాడు. సందేహం లేదు. అతని చేతిలో ఉన్న పని అదొక్కటే. వరుసగా ‘మెమో’లు ఇప్పిస్తాడు. తన ‘ఎఫిషియన్సీ’ని చంపేస్తాడు. ఉద్యోగం పోయేలా చేస్తాడు. తను ముందే జాగ్రత్త పడాలి. రేపు ‘ఫస్ట్ అవర్’లో డాక్టర్ కౌశాగారిని కలిసి జరిగినదంతా చెప్పేస్తే మంచిది. తర్వాత అతడేమయినా ‘కంప్లయింట్స్’ ఇచ్చినా...... ఈకక్షతోనే అలా చేశాడని చెప్పుకునే అవకాశమయినా ఉంటుంది.

మొదట ఇలా సాగిపోతున్నాయి నిరూపలో ఆలోచనలు. తన శీలంమీద ఓ దుర్మార్గుడు కన్నేసి బలవంతం చేయబోయాడనీ, వల్లంతా తడిమాడనీ ఏడ్చింది. కాని, ఆక్షణంలో ఆమెకు భర్త గుర్తుకు రాలేదు. ముందు ఉద్యోగానికి సంబంధించిన భద్రత మాత్రమే గుర్తుకొచ్చింది. ఎందుకంటే ఆమె ఓ ఎఫిషియెంట్ నర్సు. కుటుంబంకోసం ఉద్యోగం చేస్తున్నప్పటికీ, కుటుంబంకంటే ఉద్యోగానికే ప్రాముఖ్యతనిచ్చే ఓ ‘సబ్ కాన్షస్‌నెస్’ ప్రతి ‘ఎఫిషియెంట్’ ఉద్యోగినీ ‘డామినేట్’ చేస్తూ ఉంటుంది.

తర్వాత ఆమెకు భర్త గుర్తుకొచ్చాడు. మరోసారి కళ్ళలో నీళ్ళు తిరిగాయి. కుమిలి కుమిలి ఏడ్చింది. ఈదేశంలో తొంభైశాతం స్త్రీలకు

మల్లే ‘తనమానం దోచుకునే ప్రయత్నం జరిగింది’ అని భర్తకు చెప్పాలని మొదట అనుకుని ‘చెప్పకూడదు’ అని చివరికి తీర్మానించుకుంది. ‘మగాళ్ళు ఘర్షణపడితే ఎలాంటి ఘోరాలయినా జరుగొచ్చు........’ అన్నభయం ఆమె నిర్ణయానికి ఓ కారణం. భర్తకు తన ‘శీలం’ మీద అనుమానం మొదలవుతుందేమో? నన్నది రెండో కారణం. ‘మంచి ఆడది ఇలాంటి విషయాలు బయటికి చెప్పకోదు’ అనే మాటలు తెలియకుండానే ఎప్పుడో జీర్ణించుకుపోవటం మూడోకారణం. ఇలా కారణాలు ఎన్నో!.... చివరికి జరిగిందంతా ఓ ‘పీడకల’ అని సరిపెట్టుకునే విఫల ప్రయత్నం చేస్తూ ‘వాష్ బేసిన్’ దగ్గరికి నడిచింది.

అటు ఉద్యోగంలో మానానికి సంబంధించిన అవమానాలనూ, ఇటు భర్త అనుమానాలనూ ‘గప్ చిప్’గా మనసులో అణుచుకునే నిస్సహాయత (నేర్పు!)ని, పురుషులతో కలిసి ఉద్యోగాలు చేసే చాలామంది స్త్రీలకు పరిస్థితులు చాలా నిశ్శబ్దంగా నేర్పించేస్తాయి. అలాంటి చాలామంది స్త్రీలలో నిరూప ఒకటి.

వెళ్ళి మొహం కడుక్కుంటూ చూసుకుంది. చెంప ఎర్రగా కంది పోయింది. తలవెంట్రుకలు మరోసారి ‘నీట్’గా ముడుచుకుని, దుస్తులు సరిచేసుకుని టేబిల్ దగ్గరికెళ్ళింది. నేలమీద పగిలి పడున్న కప్పు ముక్కలు కనపించాయి. వాటిని ఏరుతూ అప్రయత్నంగా ముగించింది. రక్తం... చుక్కలు....

అయోమయంగా వాటికేసి చూస్తున్న నిరూపకి అప్పుడు గుర్తుకొచ్చింది. ‘తను తాగుతున్న టీ కప్పులో పైనుండి రక్తం చుక్కలు పడటం..... తర్వాత తను భయపడుతూ కళ్ళుమూసుకోవటం, కదల్లేని అశక్తత....’

‘ఈ గదిలో ఏదో ఘోరం జరుగబోతోంది’ అని అందరికీ చెప్పే యాలి.....ఇది నిజం..... పచ్చి నిజం..... అనీ అనుకోవటం, జరిగినదంతా గుర్తుకొస్తున్నకొద్దీ

ఆమెలో మళ్ళీ భయం చోటుచేసుకుంది. ఆగదిలో ఒక్క క్షణంకూడా వుండబుద్ధి కాలేదు. బయటికి వెళ్ళబోతూ యధాలాపంగా హైమ పడుకున్న మంచంకేసి చూసింది. ఆమె కాళ్ళు ‘బ్రేక్’ వేసినట్టు ఆగిపోయాయి. హైమ లేదక్కడ. మంచం ఖాళీగా ఉంది. పేషంటు కనిపించక పోవటంతో కంగారుపడుతూ చుట్టూచూసింది. తెలియకుండానే ఆమె ఊపిరిబరువెక్కింది. తులుపువైపు నెమ్మదిగా అడుగులేస్తూ ఏదో గుర్తుకొచ్చి తలపైకెత్తి చూసింది. అంతే! అదే ఆమె చేసిన పొరపాటు. తనమానాన తను వెళ్ళి పోతే నిరూప కథ మరోలా ఉండేదేమో! కాని తను కాస్త తెలివిగా ఆలోచించి ‘ఇనీషియేటివ్’కే పొరపాటుకే అనుభవించబోయే శిక్ష

[illegible] ఆమెకు తెలియదు.

[illegible] కనిపించిన దృశ్యాన్నిచూసి కొయ్యబారిపోతూ కెవ్వున అరిచింది. [illegible] అడుగుల పైనున్న 'సీలింగ్' దగ్గర హైమ గాల్లో పడుకుంది. [illegible] చేతులూ బార్లా చాపి ఉన్నాయి. తలవెంట్రుకలు, చీర చెంగూ ఉరేసుకున్న మనుషుల్లా వేళ్ళాడుతున్నాయి.

నిరూప రోమాలు నిక్కబొడుచుకున్నాయి. అలా పిచ్చి పట్టినట్టు అరుస్తూనే ఉంది. కాని పీసమెత్తు చప్పుడుకూడా ఆమె గొంతుదాటి బయటికి వినిపించటంలేదు.

హైమ చుట్టూ వలయాకారంలో సన్నటి ఎలుతురు మెరుపులా మెరిసింది. నిరూప కళ్ళు మిరిమిట్లు గొలిపాయి.

* * *

తెలియకుండానే అరవటం మానేసింది నిరూప. కళ్ళప్పగించి చూస్తూ నిలబడింది.

ఆమెకళ్ళముందే హైమ నెమ్మదిగా మంచంమీదకి చేరి అలాగే పడుకుంది.

మెరుపు వలయాన్నే చూస్తున్న నిరూప కళ్ళు క్రమంగా గాజు కళ్ళులా మారిపోయాయి. అడుగులో అడుగులేసుకుంటూ నడిచి ఆ వలయంముందు నిలబడింది.

రెండు క్షణాలు' గడిచిపోయాయి. మెరుపు వలయం అదృశ్యమైపోయింది.

ఏదో ఆదేశం పొందినట్టు నిరూప వెనక్కి తిరిగింది. నిద్రలో నడుస్తున్నట్టు వెళ్ళి తలుపు తెరుచుకుని బయటికి నడిచింది.

ఇక్కడ నిరూప గురించి కొంత చెప్పాల్సిన అవసరం ఉంది.

భయం, బద్ధకం, తెలియని మూర్ఖత్వం, చురుకుదనం, బానిసత్వం, మార్గదర్శకత్వం, ధైర్యం మొదలయినవి అందరిలోనూ ఉంటాయి. కానయితే ఒకటి ఎక్కువ మరోటి తక్కువా ఉంటాయి. మనిషి ఏపనిచేసినా వీటి హెచ్చుతగ్గుల ప్రభావం స్పష్టంగా కనిపిస్తూ ఉంటుంది. ఉదాహరణకి- ఓ కోటిరూపాయలు సంపాదించే అవకాశం వస్తే బద్ధకస్తుడు ఆలస్యంగా నిర్ణయం తీసుకోవటం వల్ల ఆ అవకాశం పోగొట్టుకుంటాడు. భయస్తుడు ముందు భయపడ్డా తర్వాత ఏంచేయాలో ఆలోచిస్తాడు. మూర్ఖుడు మరొకరికి చెప్తాడు. ధైర్యంగలవాడు చొచ్చుకుపోతాడు. తెలివిగలవాడు నెగ్గుకొస్తాడు.

నిరూపలో భయం ఎక్కువ. బద్ధకం తక్కువ.

వృత్తిరీత్యా ఓ నర్సుకుండే చురుకుదనముంది. నిశ్శబ్దంగా పనిచేసుకుపోయే 'ఎఫిషియెన్సీ'ఉంది.

పరిస్థితులను తనకు అనుగుణంగా మలుచుకునే తెలివి తక్కువ. అలాగని

మూర్ఖురాలు కాదు. పరిస్థితులకు అనుగుణంగా తనని తాను మలుచుకునే తెలివి ఉంది.

ప్రపంచంలో ఓ మనిషి బానిసకావచ్చు. లేదా మార్గదర్శి కావచ్చు. రెండూ ఒకరే అవటం అంటూ జరుగదు. కాని భారత స్త్రీలో మాత్రమే రెండూ ఉంటాయి. మగాడి ముందు బానిసలా ఉన్నప్పటికీ, ఆ మగాణ్నే తనకు నచ్చిన దార్లోకి తీసుకెళ్ళటం ఆమెకు తెల్సినంతగా మరొకరికి తెలియదు. నిరూప భారతస్త్రీ.

ఎవరయినా భయం పోగొట్టి భుజం తడితే నిరూపలాంటి వాళ్ళు గొప్ప డిప్లొమాట్స్ అవుతారు లేదా 'గొప్ప బానిస' లవుతారు. వచ్చినచిక్కల్లా భుజం తట్టి నడిపించే 'యజమాని' గురించి, యజమాని చేతిలో 'కత్తి'గా మారిన నిరూపలాంటి వాళ్ళు పళ్ళుకోయటానికి ఉపయోగపడొచ్చు. గొంతులు కోయటానికి కూడా ఉపయోగపడొచ్చు.

వీటన్నిటినీ మించి మరో ముఖ్యమయిన విషయం చెప్పాలి. ప్రపంచంలో 'సోకాల్డ్' మేధావులు ఎంతో శ్రమించి, విశ్లేషించి రాసిన భూత పిశాచాలకు సంబంధించిన ఎన్నో నవలలని 'థ్రిల్'కోసం ఆమె చదివింది. 'థ్రిల్' అనుభవించింది..... మానసికంగా, తర్వాత ఉద్యోగంలో పడ్డాక తాత్కాలికంగా అనుభవించిన 'థ్రిల్' దానికదే దూరమయిపోయింది. కాని, ఆనవలల్లో రచయితలు తమ మేధస్సునంతా మధింపజేసుకుని తెలివిగా అల్లుకొచ్చిన భయంకర సంఘటనలు, మనిషిమీద 'ఈవిల్ స్పిరిట్' డామినేషనూ మాత్రం ఆమె మనసులో ఆమెకు తెలీకుండా బలంగా, శాశ్వతంగా నాటుకుపోతూ ఉండేవి. ఇలాంటి దశలో ఉన్న ఆమె మేధస్సు 'సబ్ కాన్షస్'లో ఎప్పుడు, ఎక్కడ, ఎలా బయటపడుతుందో చెప్పటం కష్టం.

• ఇలాంటి నిరూప.....

ఏదో ఆదేశం పొందినట్టు వెనక్కి తిరిగింది.

నిద్రలో నడుస్తున్నట్టు వెళ్ళి తలుపు తెరుచుకుని బయటికి నడిచింది.

ఆక్షణం నుండి ఆమె జీవితంలో మరో జీవితం ప్రారంభమయింది. బానిస జీవితం! ఇప్పుడు నిరూప మనసు నిరూపకి యజమాని, ఆ మనసు ఓ క్రూర పిశాచానికి బానిస. ఓ పిశాచానికి బానిసలాంటి నిరూప జీవితం అలా ప్రారంభమయింది.

* * *

బెంగుళూర్ ఎందుకెళ్తున్నారు? కారు స్టార్టు చేస్తూ అడిగాడు శశిధర్ "మీ నేటివ్ ప్లేసా?"

"కాదు, మీప్రశ్నకి సమాధానం చెప్పాలంటే ముందు కొంత ఉపోద్ఘాతం

...ల విని ఓటుకుంటే చెప్తాను."

"చెప్పండి, మనం నర్సింగ్‌హోమ్‌కి చేరుకోడానికి ఇరవై నిమిషాలు పడుతుంది" అంటూ కారు నెమ్మదిగా పోనివ్వసాగాడు శశిధర్.

అలా కాకుండా, కారు స్పీడు పెంచినట్లయితే హైమ గదిలో జరుగబోతున్న ఓ అఘాయిత్యాన్ని ఆపే అవకాశం ఉందని అతనికి తెలియదు.

తనయజమాని ఇచ్చిన మొదటి ఆదేశాన్ని 'ఎఫిషియెంట్'గా నిర్వర్తించబోతోంది నిరూప.

[ఇంకావుంది]

జ్యోతి విశ్లేషణ

'జ్యోతి'లో ప్రతిమాసం వెలువడే విభిన్నకథలలో పాఠకులకు నచ్చినవి, నచ్చనివి ఏమిటో తెలుసు కోవాలనే ఆకాంక్షతో పాటు, పాఠకుల విమర్శనా స్థాయిని పెరుగు పర్చ 'విశ్లేషణ' శీర్షికను డిసెంబరు నుంచి ప్రవేశపెట్టిన విషయం పాఠకులకు తెలిసేవుంటుంది. జనవరి సంచికలో ప్రచురితమైన కథల/శీర్షికల మంచి చెడులను ఆహ్వానిస్తున్నాం.

ఉత్తమమయిన మూడు లేఖలకు రూ 50/-, 30/-, 20/-ల చొప్పున నగదు బహుమతులు అందచేస్తాం.

మీ అభిప్రాయాలు అరఠావుకు మించకుండా స్పష్టంగా రాసి, ఈ దిగువ కూపను జతచేసి, జనవరి 20వ తేదీ లోగా మాకు అందే విధంగా "విశ్లేషణ", C/O ఎడిటర్, జ్యోతి మంత్లీ, పి.బి.నం. 1824, చిక్కడపల్లి, హైదరాబాద్ అనే చిరునామాకు పంపించాలి.

'జ్యోతి'లో మరిన్ని మంచి కథలు ప్రచురించడానికి అవకాశం కల్పించే ఈ శీర్షికను విజయవంతం చేయండి.

జనవరి 'జ్యోతి'లో నాకు నచ్చిన/నచ్చని కథ/శీర్షిక

చిరునామా

ప్రధానితో మాట్లాడాలి!

"గాంధీ గారిని నువ్వెప్పుడైనా చూశావా మమ్మీ?"

అనీల్ ప్రశ్నకు పుస్తకపఠనంలో లీనమైన సంధ్యజవాబు చెప్పలేదు-

"నిన్నే మమ్మీ-గాంధీగారిని నువ్వు చూశావా?" రెట్టించాడు అనీల్

"ఆహా!"

"ఫొటోల్లోనూ, సినీమాల్లోనూ కాదు-నిజంగా చూశావా?"

"నిజంగానా? అయితే చూళ్ళేదు-మీతాతగారు చూశారట!"

అంతే! అనీల్ తాతగారి దగ్గరకు పరుగెత్తేడు-

"తాతయ్యా తాతయ్యా-నువ్వు గాంధీ గార్ని చూశావుటగదా?"

"ఏ గాంధీ రా?"

"అదే తాతయ్యా మన బాపూజీని"

"చూశాన్రా తాతా."

"ఎక్కడ తాతయ్యా"

"మొదటిసారేమో ఉప్పుసత్యాగహం సమయంలో మావూరొస్తే చూశాను- రెండోమారు-మనదేశానికి స్వాతంత్రమొచ్చాక ఒకరైలు ప్రయాణంలో చూసేను-"

"రైల్లోనా? ఎలా"

"ఆయనా నేనూ ఒకే రైల్లో ప్రయాణం చేస్తున్నాం. ఆసంగతి నాకు తెలీదు-నేను పొందూరు స్టేషన్లో ఎందుకో దిగేను-జనం పూలదండలతో పరుగెత్తుకొస్తూంటే ఆశ్చర్యంగా అడిగాను-అప్పుడు తెల్సింది అసలు విషయం - గాంధీ గారు కూడా మారైల్లో నే ప్రయాణం చేస్తున్నారని. తీరా చూస్తే నా ప్రక్క పెట్టెలోనే ఉన్నారాయన-జనాన్ని చూసి ప్లాట్‌పారం మీదికి దిగేరాయన-అప్పుడు చూసేను-"


ఆసమాధానంలో అనీల్ సంతృప్తి పడలేదు-మరో ప్రశ్నవేసేడు...

"మరీ...నువ్వాయనతో మాట్లాడేవా తాతయ్యా?"

"లేదురా తాతా-ఆయనే మాట్లాడేరు నాలుగు మాటలు.. హిందీలో-మేమంతా విన్నాం-"

"ఏంటీ తతయ్యా అలాచేశావ్-అంత దగ్గరగా చూసినపుడు ఎంచక్కా మాట్లాడొచ్చుగా! నువ్వు ఆయనతో మాట్లాడితే నాకెంతబాగుండేది!"

"ఏంచేయమూ, నాకప్పుడు అంత



బాగా హిందీరాదుమరి!"

మరేమీ ప్రశ్నించలేదు అనీల్-చిన్న బుచ్చుకున్నట్లు మొహం పెట్టుకుని వచ్చేశాడు- కొడుకు ముఖంచూస్తే నవ్వొచ్చింది భవానీ ప్రసాద్‌కి. ఏడేళ్ళ వయసులోని వాడి ఆసక్తిని అతనికెంతో ఆశ్చర్యాన్ని కలిగించింది-

నాలుగు రోజుల క్రితం ఆదివారం నాడు ఇల్లు సర్దుతూంటే పాతపుస్తకాల పెట్టెలో వాడికి దొరికిందో పుస్తకం! దేశస్వాతంత్ర్య సముపార్జనలో కృషిచేసిన నాయకుల ఫొటోలూ, వివరాలూ వున్నాయా చిన్నపుస్తకంలో - అది ఎలా పడిందో.. అనీల్ కంటబడింది-దానికితోడు ఎదురింటి ప్రకాశ్ తనతాతగారి గురించి చెప్పిన మాటలు! ప్రకాశ్ తాతగారొక స్వాతంత్ర్య సమరయోధుడట-ప్రభుత్వంవారు కల్పించిన రైల్వే ఫ్రీపాస్ సదుపాయంతో ఆయన రెండురోజులు క్రితం వచ్చారట- ఆయన గాంధీ గారికి మిత్రులట. ఆయనతో కల్సిపనిచేశారట- ఈ పుస్తకంచదివి, ఆవిషయాలు తెల్సుకున్న దగ్గర్నించి అనీల్ ఆలోచనల్లో మార్పురావడం గమనించేడు భవానీ ప్రసాద్.

* * * *

మర్నాడు ఉదయం భవానీ ప్రసాద్ పేపరు చూస్తూంటే ఎదురుగా వచ్చి నిల్చున్నాడు అనీల్. వాడి ముఖంలో వున్న సందేహాన్ని పసిగట్టి,

"ఏరా అనీల్. ఏంకావాలి" అడిగేరాయన


"ప్రధాన మంత్రి అవ్వాలంటే ఏంచదువుకోవాలి డాడీ"

"అంటే..?" ఆశ్చర్యంగా అడిగేడు భవానీప్రసాద్.

"అదేడాడీ-కలెక్టర్ అవాలంటే ఇ.ఏ.ఎ.స్సూ; డాక్టరవ్వాలంటే ఎం.బి.బీయస్సీ చదవాలని తాతయ్యచెప్పేడు.- మరి ప్రధానమంత్రి అవాలంటే ఏంచదవాలిటా?"

రాజకీయ పదవులకు చదువులంత ప్రధానంకాదని చెప్పాలను కున్నాడు భవానీప్రసాద్- కానీ చెప్పలేదు-

"ప్రధాని అవాలంటే బాగాచదువుకో





వాలి-అయితే చదువొక్కటే సరిపోదు-ఆ పదవిని నిర్వహించగల నేర్పు, ఓర్పు, తీవి తెలివి- అన్నీ వుండాలి- పార్లమెం టులో మెజారిటీ పార్టీకి నాయకుడై కూడా వుండాలి"అన్నాడు.

"పార్లమెంటంటే.."ఎదురు ప్రశ్నవేశాడు అనీల్.

"నీకిప్పుడే చెబితే తెలీదుగాని...నన్ను పేపరుచదుకోనియ్" అంటూ పేపర్లోకి తలదూర్చేరు భవాని ప్రసాద్.

సుమారొక గంటపోయాక తల్లి దగ్గ రకు వెళ్ళాడు అనీల్.

"నువ్వింకా ఇలాగే వున్నావ్వా? స్నానంచేసిరా. టిఫిన్ పెడతాను."అం దావిడ అనీల్‌ను చూడగానే-

"అలాగే మమ్మీ"అన్నాడేగాని అక్క డ్నించి కదల్లేదు అనీల్.

"ఏమిటి?" అందావిడ విసుగ్గా-

"అదికాదు మమ్మీ గాంధీగారు బాగా చదువున్నవారూ, మనదేశానికి స్వాతంత్ర్యం రావడానికి ఎక్కువ కష్టప డ్డారుకదా- మరి...ఆయనెందుకు ప్రధాన మంత్రి అవలేదూ?"

"ఏమో నాకూ తెలీదు-ముందు నువ్వెళ్ళి స్నానంచేసిరా."

"చెప్పమమ్మీ ప్లీజ్"

బతిమాలే ధోరణిలో ముఖంపెట్టేడు అనీల్.

"కొందరు ఏచిన్నపని చేసినా స్వార్థంతో చేస్తారు. నీలాగా నాలాగానూ- కానీ గాంధీగారలాకాదు-నిస్వార్థంగా ఆయన దేశంకోసం పాటుబడ్డారు- ఒక జాతి ప్రజల స్వేచ్ఛకోసం కొన్ని సిద్ధాంతాలను నమ్ముకుని కృషి చేశారు. విజయం సాధించారు- అందుకే ఆయనను జాతి పిత అన్నారు."

"అయితే..మరీ..."ఇంకా ఏదో అడ గబోతున్న అనీల్‌కి మధ్యలోనే అడ్డుప డిందావిడ.

"నీయక్షప్రశ్నలకు నేనిప్పుడు జవా బులు చెప్పలేనుగానీ నువ్వెళ్ళిస్నానం చేసిరా" అంది.

అసంతృప్తిగానే అక్కడినించి కదిలేదు అనీల్.

ఆ సాయంత్రం భవానీప్రసాద్ ఆఫీసు నుండి వచ్చేవేళకి వీధిగుమ్మంలో కూర్చు నివున్నాడు అనీల్.

"ఏరా అనీల్ ఈరోజు ఆటకి వెళ్ళలేదేం?" అడిగేడాయన వస్తూనే.

"మరీ..ఆటలెక్కువైపోతున్నాయని అంటోంది అమ్మ. అందుకే వెళ్ళలేదు."

"పిల్లలు సాయంకాలాలు ఆడుకో వాలి. ఆతర్వాత చదువు."

"నేను హిందీ నేర్చుకుంటాను డాడీ- హిందీ మాష్టారిల్లు యిక్కడికి దగ్గరేనట- సాయంకాలాలు చెప్తారట."

"నేర్చుకుందూగాన్లే-ఇప్పట్నించి ఎందుకూ?"

"చిన్నప్పట్నించి నేర్చుకుంటేనే వస్తుందటగా ఏదయినా"

"అవున్లే. కానీ హిందీయే నేర్చుకో వాలని ఏముంది? సంస్కృతం నేర్చుకో వచ్చుగా అన్నీ భాషలకూ తల్లిలాంటిది సంస్కృతభాష సంస్కృతం మాష్టారిల్లు కూడా మన వీధిలోనే వుంది."

అనీల్ వెంటనే ఏమీ మాట్లాడ లేదు. క్షణం ఆగి అన్నాడు-

"హిందీ నేర్చుకోకే తాతయ్య గాంధీ గారితో మాట్లాడలేక పోయాడు. తాత య్యకు హిందీ వచ్చి వుంటే బాగుండేది గదా"

"ఓ అదా సంగతి "నవ్వేశాడు భవానీ ప్రసాద్.

"తాతయ్యకు హిందీ రాదేమోగానీ ఇంగ్లీషు వచ్చుగదా? - మరి. .తాతయ్య మాట్లాడాలనుకుంటే గాంధీగారితో ఇంగ్లీ షులోనే మాట్లాడేవాడుగదా"

"నిజమేడాడీ-మరి తాతయ్య నాతో ఎందుకలా చెప్పాడు?"

"నువ్వేమంటావోననీ..."

అనీల్ కాస్సేపాలోచించి మరో ప్రశ్న వేశాడు.

"అవునుగానీ డాడీ. నువ్వు నెహ్రూ గారితో మాట్లాడేవా ఎప్పుడైనా?"

"ఎందుకు మాట్లాడ్డం"

"ఎందుకేమిటి? ఆయనమన మొదటి ప్రధానమంత్రి కదా"

"అయితే ఏమిటి?"

అనీల్ జవాబు చెప్పలేదు- వాడిబు ర్రలో ఏవేవో ఆలోచనలున్నాయని గ్రహిం చేడు భవానీప్రసాద్. కాస్సేపు ఆగి అన్నాడు అనీల్-

"డాడీడాడీ-నాకు మన ప్రధానమం త్రితో మాట్లాడాలని వుంది- "అన్నాడు గోముగా ఈమారు నిజంగానే ఆశ్చ ర్యపోయాడు భవానీప్రసాద్. ఇంత చిన్నవయసులో అదేంకోరిక?

"సరే-మాట్లాడుదుగాని"అంటూ లోపలికి వెళ్ళిపోయాడు. కానీ అనీల్ ఆ విషయం మరిచిపోలేదు. రాత్రి భోజనాలు చేస్తున్నపుడు మళ్ళీ తండ్రితో అన్నాడు.

"డాడీ-మరి నేనెప్పుడు ప్రధానమం త్రితో మాట్లాడ్డం?" అని

"ఏం మాట్లాడతావ్" అడిగింది అనీల్ తల్లి-

"ఏదో ఒకటి. నీకెందుకు? ఆయ నతో మాట్లాడాలంతే"

"దేశ ప్రధానమంత్రి అంటే ఏమనుకు న్నావ్-మనలాంటి సామాన్యులు మాట్లా డ్డానికి కుదరదు."

"మరెలా?"

"నువ్వుపెద్దయి ఏ ఐ.ఎ.ఎస్. ఆఫీ సరివో, రాజకీయనాయకుడివో అయితే అప్పుడు కుదరొచ్చు."



"పెద్దయ్యాకకాదు-ఇప్పుడే మాట్లా డాలి?"

"అయితే ఒకపని చెయ్యి-వచ్చేవారం ప్రధానమంత్రి మన వూరొచ్చే ప్రోగ్రాం వుందట- అప్పుడు నిన్ను తీసుకెళ్తాను. మాట్లాడుదూగాని" అన్నాడు భవానీప్ర సాద్

"నిజంగానా డాడీ"

"నిజమే"

ఆ రాత్రి ఎన్నెన్నో కలలు కంటూ పడుకున్నాడు అనీల్.

ఆమరుసటి వారం' వచ్చింది- వచ్చి నట్లే వెళ్ళింది కూడ

ఏదో శాస్త్రవేత్తల సదస్సులో మాట్లా డ్డానికి ప్రధాని వచ్చారు-వెళ్ళారు- ఆయ నను కల్సుకునేందుకు వెళ్ళిన అనీల్ కు నిరాశే ఎదురైంది.

"చూశావుగా..ఆయనెంత బిజీగా వున్నారో మనలాంటి వారు మామూలు విషయాలు మాట్లాడ్డానికి కుదరదు." అన్నాడు భవానీప్రసాద్

"ఆయన చుట్టూవున్న వారంతా ఎవరు డాడీ?"

"వాళ్ళంతా పెద్ద పెద్ద ఆఫీసర్లూ, మంత్రులూ, పోలీసాఫీసర్లూ, బాడీగార్డు లూనూ..' 'చెప్పాడు భవానీప్రసాద్.

"బాడీగార్డులంటే..?"

"అంటే...మన ప్రధానమంత్రి దేశా నికి ముఖ్యమైన వ్యక్తి కదా ఆయనకే ఆపదా కలగకుండా వాళ్ళు జాగ్రత్తగా 'చూసుకుంటారన్నమాట"

"వాళ్ళు ప్రధానితో మాట్లాడతా రుగా"

"ఆహా"

"మరి మమ్మీ చెప్పినట్టు ఆయనతో మాట్లాడాలంటే పెద్ద ఆఫీసర్లే అవక్క ర్లేదుగా"

భవానీ ప్రసాద్ మాట్లాడకుండా అక్కడనించి కదిలిపోయాడు. ఆముచ్చట నెలలోనే వచ్చింది బాలలదినం-

ఆరాత్రి టెలివిజన్ లో ప్రధానమంత్రి బాలలగురించి మాట్లాడేరు. ఢిల్లీలోని కొందరు బాలలతో చిరునవ్వులు చిందిస్తూ మాట్లాడేరు. మరీచిన్న పిల్లలకు చాక్లె ట్లిచ్చి ముద్దులు పెట్టుకున్నారు-

అదృశ్యాన్ని చూస్తున్న అనీల్ మనసు

అదోలా అయిపోయింది. తనూ ఢిల్లీలో వుండివుంటే..ఆపిల్లలతో పాటు తనూ వెళ్ళివుంటే..ప్రధానితో మాట్లాడేవాడేగా

"ప్రధానమంత్రి ఎంతో గొప్పవ్యక్తి కావొచ్చు. కానీ అయనక్కడ రోజూ ఎంతో మందితో మాట్లాడుతూ వుంటా రుగా-ఆ చాలామందిలో తనూ ఒకడు కాలేడా?"

అనీల్ ఆలోచించడం మొదలుపె ట్టాడు.

నాలుగు రోజుల తర్వాత తల్లీ తండ్రీ ఏదో ప్రయాణం గురించి మాట్లాడుకుం టూంటే అక్కడికి వెళ్ళాడు అనీల్-

భవానీ ప్రసాద్ ఆఫీసులో నాలుగే ళ్ళకోసారి కుటుంబమంతా ఇండియాలో ఎక్కడికైనా వెళ్ళిరావడానికి ఫ్రీ పాస్ యిస్తారు.

ఎటు వెళ్ళలా అని తర్జన భర్జన పడుతున్నారు వాళ్ళు-

"ఇటు కన్యాకుమారి దాకా వెళ్తే దార్లో మద్రాసు, మదురై, ఊటీ..ఎన్నో చూడొచ్చు.' 'అంటున్నాడు భవానీప్ర సాద్.

"ఒద్దు-కాశ్మీరే వెళ్దాం. దార్లో ఢిల్లీ, ఆగ్రా,చూడొచ్చు."అంటోంది అనీల్ తల్లి-

"ఏరా నువ్వుచెప్పు ఎటువెళ్దాం? అడిగేడు భవానీప్రసాద్."

"కాశ్మీర్"అన్నాడు అనీల్ ఠక్కున-


ఢిల్లీలో దిగేక గానీ తెలిలేదు భవానీ ప్రసాద్ కి అనీల్ కాశ్మీర్ వైపు ఎందుకు వెళ్దామన్నాడో!

పార్లమెంటు భవనం చూస్తున్న పుడు పేచీ పెట్టేడు అనీల్- నేను ప్రధానమంత్రితో మాట్లాడతా-అని.

భవానీప్రసాద్ కి ఏం చెప్పాలో అర్థం కాలేదు-

"ఇలాఢిల్లీ వచ్చిన వాళ్ళంతా ఆయ నతో మాట్లాడాలంటే కుదుర్తుందా? మనం మాట్లాడే విషయమేమిటో..ఎం దుకు కల్సుకోవాలనుకుంటున్నారూ తెలి యజేస్తే... అది ప్రభుత్వ అధికారులకు సబబనితోస్తే అప్పుడాయనను కల్సుకొని మాట్లాడ్డానికి ఒప్పుకోవచ్చు. ఆ అవకాశం సాధారణంగా మనలాంటి సామాన్యులకు కలగదు." అని నచ్చజెప్పాడు-

అనీలేం మాట్లాడలేదు కానీ, వాడి కళ్ళలో సుళ్ళుతిరిగిన కన్నీటిని మాత్రం భవానీప్రసాద్ స్పష్టంగానే చూశాడు.



అనిల్ కోరిక కోరదగనది కాకపో వచ్చు-కానీ అది సంభవమా? అనీల్ దృష్టిని మళ్ళించడానికి వెళ్ళిన ప్రతి చోటా ఎన్నెన్నో అతని కిష్టమైన వస్తు వుల్ని కొన్నారు భవానీప్రసాద్. కానీ అవేవీ అనీల్ లోని కోరికను అణచలేక పోయాయున్న సంగతి భవానీప్రసాద్ కి తెలియదు.

* * * *

"ప్రధానమంత్రి వచ్చేస్తున్నారు."

జనంలో కలకలం మొదలైంది-

వి.ఐ.పీలూ, పురప్రముఖులు, పోలీస్ సిబ్బంది, కెమేరామెన్ లూ, విలేఖర్లూ, టీవీరిపోర్టర్లూ- ఆవరణంతా జన సమ ర్దంగా వుంది.

ఒకప్రక్క ఏడ్పులూ..మరొక ప్రక్క ఆశల చూపులూ-

ఆస్పత్రి ఆవరణంలో హడావుడిగా వుంది.

ప్రధాని కారు గుమ్మంలో ఆగింది-కా రుదిగి, చకచకా నాలుగుఅంగలలో లోపలికి నడిచారు ప్రధాని-అతని వెనకే ఆరోగ్య మంత్రి, వ్యవసాయమంత్రి, పట్టణాభివృద్ధి మంత్రి,హోం శాఖామంత్రి-

అంతకు ముందే అక్కడి కొచ్చిన కేంద్ర భూకంపనాల పరిశోధనా విభాగపు డిప్యూటీ డైరక్టర్ జనరల్ ప్రధానికి వివరాలు అందజేస్తున్నారు.

"నిన్న తెల్లవారు ఝామున ప్రజ లంతా గాఢనిద్రలో వుండగా జరిగింది సార్-ఒక నిముషంపాటు భూమి కంపించింది."

"భూకంప తీవ్రత రిచ్ తటర్ స్కేలు మీద 6.5 పాయింట్లు సమోదయింది సార్- 1934 సం|| తర్వాత యింత భారీ భూకంపం రావడం ఇదే ప్రథమం-"

"ఇప్పటికి సుమారు నాలుగొందల మంది మరణించారని తేలింది. గాయప డినరెండువేల మందిలోనూ వెయ్యిమం దికిపైగా యీ ఆస్పత్రిలోనే చికిత్స చేస్తున్నారు-"

ఒక్కొక్కరుగా ప్రధానికి వివరాలు చెబుతున్నారు-

ఆయన ఏవేవో అడుగుతున్నారు-స హాయక కార్యక్రమాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి తోడ్పడవలసిందిగా హోం, వ్యవసాయమంత్రిత్వశాఖలకు ఆజ్ఞలు జారీ చేశారు.

ఆ తర్వాత ఆస్పత్రిలో కోలుకుం టున్న బాధితులను ఒక్కొక్కరినీ పరా మర్శించడం మొదలు పెట్టేరు.

"ఇది ఎలా జరిగిందో మీరు చెప్ప గలరా" తలకీ, చేతులకీ కట్లతో వున్న భవానీప్రసాద్ ని ప్రశ్నించేరు ప్రధాని-

"అందరం [illegible] వుండగా భూమి కంపించింది- ఒక్కసారి ఇంటిల్లిపాది ఉలి క్కిపడి లేచాం- అప్పటికే ఘుంటిగోడ పగుళ్ళిచ్చింది- ప్రాణభయంతో బయటకు పరుగులెత్తేం- ఆ సమయంలోనే ముందు గాని కప్పకూలింది- మృత్యువాతపడకుండా ఎలా తప్పించుకున్నామో ఆదేముడికే తెలియాలి"

ఆప్రక్క బెడ్ మీదున్న అనీల్ కి అన్నీ వినబడుతున్నాయి-

అటు ప్రధానమంత్రి ప్రశ్న-ఇటు తండ్రి జవాబు-మధ్యలో ప్రజల గోల-అనీల్ కి ఒకప్రక్క సంతోషం-మరో ప్రక్కదుఃఖం కలుగుతోంది- సుమారొక పావుగంటనించీ శక్తినంతా కూడదీసు కుని కళ్ళు తెరవాలని ప్రయత్నిస్తున్నాడు-కానీ ఏదో మత్తులో కూరుకుపోతు న్నాడు-కుడికాలు భారంగా వుంది. నాలు కతడారిపోతూంది-

ప్రధాని అనీల్ దగ్గరకు వచ్చారు-

"ఏమైంది బాబూ-ఇప్పుడెలావుంది నీకు?" అనీల్ చేతిని తనచేతిలోనికి తీసుకుని అడిగేరు-అనీల్ బలవంతాన కనురెప్పలు కదిల్చినెమ్మదిగా విప్పేడు


ఎదురుగా ప్రధాని. భారతదేశపు ప్రధానమంత్రి తను ఎన్నాళ్ళుగానో మాట్లా డాలని కలలుకంటున్న ఒక గొప్పపదవిలో వున్న వ్యక్తి తన ఎదురుగా

మాట్లాడాలని పెదిమలు కదిల్చేడు-ఆనందంలో కళ్ళలోకి నీళ్ళూరుతున్నాయ్-ఏవేవో మాట్లాడాలనీ...ఎన్నో అడగాలనీ.. ఏవో చెప్పాలనీ...కోరిక

కానీ మాట బయటకురావటానికి శక్తి చాల్లేదు

ప్రధానికదిలి పోతున్నారు....

అనీల్ కళ్ళలో నీటిపొర అడ్డంగా... దుఃఖానికి ప్రతీకగా



రాజీవ్ గాంధి హయాం చివరిరోజులలో వి.పి.సింగ్, ఆయన కొడుకు అజేయ్ సింగ్ కు విదేశాలలో రహస్య ఖాతాలున్నాయంటూ కాంగ్రెస్ (ఐ) ఆసాములు అల్లరి చేసిన విషయం విదితమేగదా! వి.పి.సింగ్ ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేసే రోజున రాజీవ్ గాంధి కూడా రాష్ట్రపతి భవన్ కు వచ్చారు. అందరుతో కలుపుగోలుతనంగా, నవ్వుతూ మాట్లాడుతూ కూర్చున్న రాజీవ్ గాంధి వద్దకు అజేయ్ సింగ్ వచ్చాడు. "హలో రాజీవ్! నా పేరు అజేయ్ సింగ్" అంటూ చెయ్యిచాచాడు. రాజీవ్ కు ఎవరైంది గబుక్కున గుర్తుకు రాక, అనుమానంగా చూస్తూ చెయ్యి చాపాడు. "నేను...వి. పి.సింగ్ కొడుకుని" అని అజేయ్ అనడంతో, రాజీవ్ గాంధి, మొహం ద్రిగుసుకు పోయింది. ఒక్కక్షణం భయంకూడా వేసిందెమో తెలియదు.....

ప్రశ్న విశ్లేషణ

డిసెంబరు సంచికలో ప్రారంభించిన 'విశ్లేషణ' శీర్షికకు మొత్తం23మంది పాఠకులు తమ విమర్శనా వ్యాసాలను పంపించారు. వాటిల్లో ఉత్తమంగా భావించిన రెండింటిని ప్రచురిస్తున్నాము. 'రంగువెలసిన బొమ్మ' విశ్లేషణకు ద్వితీయ ఉత్తమ, 'సుమతి'విశ్లేషణ కు తృతీయ ఉత్తమ పారితోషికాలు అందజేస్తున్నాము. ప్రథమ బహుమతికి అర్హతమైన రీతిలో విశ్లేషణ ఏవీ లేవని సంపాదకవర్గం భావించినందున, ఈనెల ఎవరికీ ప్రకటించలేదు.

నచ్చని 'కధ' రంగు వెలసిన బొమ్మ

"రంగు వెలసిన బొమ్మ" అమలిన శృంగారపు మనస్తత్వాల పరిధి దాటి కోరికలు పాశవికతకు పరాకాష్ట అయింది. శాంత స్వరూపురాలె అయినా కోర్కెల ఉద్రిక్తతకు పగ్గం వేయలేక పోయింది. ఆనందరావు అందగాడే, సమాజంలో పరువు ప్రతిష్టలు కలిగి ఉన్నవాడే అయినా భార్య మనసును రంజింప చేయడం అతనికి అసాధ్యం అయింది. భార్య పై గల ప్రేమ, అభిమానం బహిర్గతపరచడంలో అతను నిష్ఫలుడు అయ్యాడు. అయినా శాంతను తనూ ఏ విధంగాను కించపరచక పోగా ఆమె అర్ధం చేసుకుంటుంది అనుకున్నాడు. అయితే శాంత అంతర్మధనం వేరుగా ఉంది. భర్తతో ఏ విధంగా ను సాటి రాలేని వీర్రాజు, మాపులు ఆమెను కలవర పెట్టాయి. అతని నవ్వు ఆమెలో స్త్రీ తత్వాన్ని తట్టి లేపి గిలిగింతలు పెట్టాయి. దాంతో ఆవిడ మామూలు ఓ చాకలితో కూడడాన్కి సిగ్గుపడలేదు. పైగా తనకు నచ్చిన పనిచేయడంలో తప్పులేదని సమర్ధించుకొంది. తనకోర్కెల ముడిముందు సమాజం, కట్టుబాట్లు, పవిత్రత ఇవేవి గొప్ప కాదనుకుంది. తను వివాహిత , తనకిది తగునా అనికూడాఆలోచించలేదు. పిరికివాడికి ధైర్యమెక్కువ అంటారు భర్తతోనే చెప్పింది. తను ఇంకొకరిపై మరులుగోన్నానని. ఎంతటి విశాల హృదయంకలవాడైనా ఈ సత్యాన్ని జీర్ణం చేసుకోలేడు కాని ఆనందరావు స్వయంగా తన చేతులతో తన భార్య వివాహం జరిపించాడు. కోర్కెల కుంపటి చల్లారాకా గాని శాంతకు పరిస్థితి అర్ధంకాలేదు.సంఘంలో తనేమిటో తెలిసొచ్చింది. వీర్రాజు భార్యగా చేయాల్సిన చాకిరి తప్పలేదు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టుంది. స్వప్నం నుండి వాస్తవానికి వచ్చేసరికి తను కోరుకున్న దేమిటో కోల్పోయిందేమిటో కళ్ళముందు ప్రత్యక్షమైంది. తాకుచాటు పిందలా ఆనందరావు చాటు

భార్యగా మేడలో నిడన నిశ్చింతా కా[illegible] వెళ్ళ దీయవల్సిన శాంతకు పరిస్థితి అవగాహన అయ్యేసరికి తను కోరుకున్న వీర్రాజు [illegible] కంపరం మెత్తిందింది. మార్గాంతరం కానరాలేదు. తిరిగి ఆనందరావున్ను చేరలేదు అలా అని వీర్రాజు భార్యగా కాలం వెళ్ళదీయలేదు. తనకోర్కె తీరడాన్కి ఆనందరావుని ఒప్పించినట్లుగానే వీర్రాజుతో కలసి ఏదో మార్గాన్ని అన్వేషించవలసింది. కాని దారుణాతి దారుణంగా జీవితాన్ని అంతమొందించుకోవడం శాంత బల మనస్తత్వాన్కి ప్రతీక. వాస్తవం ఆమె కంటి పొరలు కరిగించేసరికి [illegible] అరిపోయింది. తను వేరే చోట కొత్త జీవితం ఆరంభించవచ్చు. తనెవరికి తెలియని ప్రదేశంలో నివసించవచ్చుకాని ప్రాణాన్ని తీసుకోవడం అర్ధం లేనిపని. ఈ కథ నచ్చింది అనికాని నచ్చలేదని కాని అనలేం. మధ్యస్థంగా నచ్చి నచ్చనట్లుగా ఉంది.

వేదాల వేణుగోపాల్,
హైదరాబాద్
DSNR

జ్యోతి మంత్లీలో నాకు నచ్చిన కధ
సుమతి

ఒక స్త్రీ ఎలా జన్మించి, ఎలా పెరిగి ఏదీన స్థితికి హీన స్థితికి వస్తుందో కళ్ళకు కట్టినట్లు రచయిత చక్కగా విశదపరిచారు. ఎంతటి వారికైనా ఈ కథను చదివితేకన్నీరురాక మానదు. స్వార్ధపరుల కుట్రలకు, కుయుక్తులకు వారి కామదాహానికి ఎందరో స్త్రీలు, యువతులు బలై పోతారనడానికి చక్కని నిదర్శనం సుమతి కథ. ప్రతి ఆడపిల్ల చక్కగా మంచిభవిష్యత్తు ఏర్పరచుకోవాలని, చక్కగా పెద్ద చదువులు చదివి మంచి భర్త రావాలని ఎన్నో కలలు కంటారు. కోరుకుంటారు. అదేమో కాని విధి శాపమో లేక వారి పాపఫలమో కొందరి పశుబలానికి లోనవుతారు. ఇలాంటి చీడపురుగులను నేటి సమాజంలో ఏరిపారేసి సాటి స్త్రీలను కాపాడుట ప్రతి పౌరుని బాధ్యత. ఇంట్లో తిండి వదిలేసి చిరుతిళ్ళ కోసం ఎగబ్రాకే ఘరానా మనుష్యులను నామ రూపాలు లేకుండా చేయాలి. అప్పుడే దేశ సంరక్షణ స్త్రీకి రక్షణ గా నిలిచి పోయి తీరు తుంది అది జరిగేదెన్నడో, ఈ దుర్మార్గులకు కనువిప్పుకలిగే దెన్నడో? మీరే ఆలోచించండి. సుమతి [illegible] బతుకు మరెలాంటి స్త్రీ పొందరాదు. అలాంటి మనోక్షోభ మరెవ్వరికి దరిచేయసీయర[illegible]

చోడవరపు నాగేశ్వరరావు.
సికింద్రాబాద్

టిట్..ఫర్..టాట్



భట్టిప్రోలు విజయలక్ష్మి

రవి, శేఖర్, కృష్ణ ముగ్గురూ ఆరోజు మహా ఆనందంగా నగర సంచారం ఆరంభించారు. ముగ్గురికీ నిన్నటితో ప్రీపబ్లిక్ పరీక్షలు అయిపోయినాయి. వాళ్ళు చదువుతున్న కాలేజీ నగరంలో మంచి పేరు ప్రఖ్యాతులు ఉన్నది. ఆకాలేజీ వారి నియమ నిబంధనల ప్రకారం వాళ్ళు పెట్టే ప్రీ పబ్లిక్‌లో కనీసం 50 శాతం వస్తే కానీ అసలైన యూనివర్శిటీ పరీక్షకు హాల్ టికెట్ ఇవ్వరు. అందుకే అసలు పరీక్షలకంటే ఈ కొసరు పరీక్షలంటేనే ఆకాలేజీ విద్యార్థులందరికీ హడలే. ఆ పరీక్షలు అయిన దాకా విపరీతమైన టెన్షన్. రవి, శేఖర్, కృష్ణ మూగ్గురూ ఫైనల్ బి. కాం., విద్యార్థులు. ఇంకా యూనివర్సిటీ పరీక్షలకి నెలరోజులు టైముండటంతో మూగ్గురూ కాస్త రిలాక్స్ అవుదామని రోడ్డుమీద పడ్డారు. ఆరోజున ఆటవిడుపువారికి.

"ఏం చేద్దాంరా?" అడిగాడు రవి.

"సినిమాకి పోదాం" చెప్పాడు శేఖర్.

"కాదు హోటల్‌కి......" అన్నాడు కృష్ణ.

"రెండూ కాన్సిల్. ఇవాళ క్రొత్త ప్రోగ్రాం వేస్తున్నాం. సినిమానూ వద్దూ, హోటలూ వద్దూ. ముద్దుగుమ్మల వేటే ఎంతో ముద్దు....." అన్నాడు రవి కాలరెగరేస్తూ.

"హుర్రే ......" అరిచి తమ ఆనందాన్ని తెలిపారు కృష్ణ, శేఖర్.

ముగ్గురూ సైకిళ్ళెక్కి లేడీస్ కాలేజీ వైపుకే తిరిగారు.

కాలేజీ వదిలేసి చాలా సేపయినట్లుంది. ఎక్కడా ఆవీధిలో అమ్మాయిల కోలాహలమేలేదు. నిర్మానుష్యంగా ఉన్న కాలేజీ వీధి చూసి నిరాశగా నిట్టూర్చారు ముగ్గురూ.

"ఏం చెయ్యాల్రా ఇప్పుడూ. ఈ చెత్త అయిడియా. ఏదో ఓ గంట ముందర చెప్పి వుండకూడదూ......." రవిని విసుక్కున్నాడు శేఖర్.


"ఉత్త రోడ్లు కొలవటానికి వచ్చినట్లుంది." అన్నాడు కృష్ణ.

"ఒరేయ్ గుడ్డి వెధవల్లారా! అటు చూడండి. వస్తోంది ఒక చిన్నది....." చూపించాడురవి.

ఎవరో ఒక్క అమ్మాయి పుస్తకాలు మోసుకుంటూ కాలేజీ గేటు దాటుతోంది. బహుశా ఒక్కర్తే ఏలైబ్రరీ పనికో, ప్రాక్టికల్స్ లేటవటంవల్లనో ఉండిపోయింది కాబోలు వచ్చి వచ్చి ఈ ముగ్గురు మరాఠీల పాలిట పడ్డది.

ఆ అమ్మాయిని చూస్తూనే కృష్ణా, శేఖర్ ఇద్దరూ "హుర్రే ...."అని పెద్దగా అరిచారు.

ఆ కేకకి హడలిపోయింది రాజ్యలక్ష్మి. బయటికి రాగానే వీళ్ళు ముగ్గురూ ఎదురయ్యారు. పైగా రోడ్డంతా ఖాళీ. కాసేపు తిరిగిలోపలికే వెళ్ళిపోదామా అను



ఉంది. కానీ అప్పటికే ఆలస్యమైంది. ఇంకా ఆలస్యం చేస్తే ఇంట్లో తిడతారే మోననే భయం. ధైర్యం చేసిముందడుగు వేసింది. ముగ్గురూ రాజ్యలక్ష్మి వెనకాలే అల్లరిగా పాటలు పాడుతూ బయల్దేరారు.

"నిలువవే వాలుకనులదానా..........
వయారి వెదరు చూపు దానా
........"

"[illegible] అవి బెదురు [illegible] [illegible]! [illegible] [illegible]......."

రాజ్యలక్ష్మి వెనక్కి తిరిగి చూడకుండా చకచకా నడకసాగించింది. పైకి గంభీరంగా ఉన్నా లోపల్లోపల వచ్చే భయంగా ఉందామెకి.

"ఓ థిలోనా ...... భోడ్ కర్ హమ్ కో......." అంటూ హిందీ పాట అందుకున్నాడు కృష్ణ.

"దేవి కోపమా ...... శ్రీ దేవి కోపమా......." రవి. ఇంక ఆగలేక వెనక్కి తిరిగి మిర్రున చూసింది రాజ్యలక్ష్మి.

"హా ...." అంటూ రవి దబ్బున క్రింద పడిపోయాడు.

"ఏమైందిరా ......" అడిగారు కృష్ణా, శేఖర్ కంగారు నటిస్తూ రాజ్యలక్ష్మి వేగం పెంచింది. కానీ ఎంత సేపటికీ బస్ వచ్చే సూచనలూ లేవు. వేరొక మనిషి కన్పించే జాడలూ లేవు. బిక్కు బిక్కుమంటున్న గుండెల్ని అదిమిపెట్టు కొని నడుస్తోంది.

"ఒరేయ్ ఆ మన్మథ బాణాలు, ఆ చూపుల తూపులు తీక్షణంగా ఇక్కడ గుచ్చుకున్నాయిరా!" అంటూ గుండెని చూపించాడు రవి.

"అయ్యో......పాపం......ఇదుగో మిస్. ఇక్కడ మావాడ్ని నీచూపులతో పడేసి అలా పారిపోతావేమిటి?"

అంటూ శేఖర్ గబగబా వెళ్ళి రాజ్యలక్ష్మి చేయి ప[illegible]న్నాడు.

"ఏయ్, [illegible]మిటీ అల్లరి. వదులు ..... "భయంగా అరిచింది రాజ్యలక్ష్మి.

"వదలకురా శేఖర్! అసుకుమారమైన హస్తాలతో మృదువుగా నాగుండెలమీద రాయించు...." అన్నాడు రవి.

రాజ్యలక్ష్మికి రవి తెలుసు. రవికి రాజ్యలక్ష్మి బాగా తెలియదు. రవి చెల్లెలు లత ఆ కాలేజీలోనే సీనియర్ ఇంటర్ చదువుతోంది. రాజ్యలక్ష్మి ఫస్ట్ బియ్యేస్సి. వీళ్ళిద్దరూ కలిసి కాలేజీ యూనివర్సరీ కోసం 'భార్యాభర్తల భాగోతం' అని ఒక నాటకం కూడా వేస్తున్నారు. దాని కోసం రేపు జరగబోయే డ్రెస్ రిహార్సల్ ఏర్పాట్లు చూస్తూ స్టేజీ అలంకరణ చేయిస్తూ ఆలస్యం చేసింది రాజ్యలక్ష్మి. లత ముందరే కాలజీ బస్‌లోనే వెళ్ళిపోయింది. లతకోసం అప్పుడప్పుడు వచ్చే రవిని తేలిగ్గానే గుర్తు పట్టింది రాజ్యలక్ష్మి. కానీ ఏంచేయలేని పరిస్థితి. ఏమైనా అన్నా ముగ్గురూ మీద పడి ఇంకా అల్లరి పెట్టేలా ఉన్నారు.

కనురెప్పల నుంచి జారబోతున్న కన్నీటి బిందువులను బలవంతం మీద ఆపుకుంటూ మౌనంగా నుంచుంది రాజ్యలక్ష్మి. అదృశ్యాన్ని మహోదానందంగా చూస్తూ ఆమె చుట్టూ చేరి చప్పట్లు మోగిస్తూ తిరగటం మొదలుపెట్టారు.

ఇంతలో ఏదో సిటీబస్ వచ్చింది. అది తమ యింటివైపుకి పోయే బస్ కాక పోయినప్పటికీ ఉరికి దాన్లోకి ఎక్కేసిం[illegible] రాజ్యలక్ష్మి 'అమ్మయ్య' అనుకుంటూ[illegible]

"అయ్యో..... పిట్ట దొ[illegible] నట్లే దొరికి జారిపోయిందిరా....." [illegible]సంగా అన్నాడు కృష్ణ.

"కష్టే ఫలే.....అన్నారు పెద్ద[illegible] వదండి. ఇంకో పిట్ట దొరుకుతుందేమె[illegible] కాపేద్దాం....."అన్నాడు శేఖర్.


తిరిగి ముగ్గురూ సైకిళ్ళెక్కి బ[illegible]ల్దేరారు. వీళ్ళు ముగ్గురికీ దరిదా[illegible] రోజా ఇదే కాలక్షేపం. ఏరోజూ ఎవర[illegible] ఒకర్ని ఏడిపించాల్సిందే. అలా చేయ[illegible] రోజు వాళ్ళు దిన చర్యలో ముఖ్యమై[illegible] భాగమేదో మిస్ అయినట్లు బాధపడతార[illegible]

* * *

ఆరోజు శుక్రవారం. ముగ్గురు స్నే[illegible]తులూ సాయంత్రం పార్కు దగ్గర కలుసు[illegible]వాలని ముందర్నించే ప్లాన్ చేసుకున్నార[illegible]

పార్కులో చాలాసేపు చక్క[illegible] కొట్టారు. కనిపించిన చిన్నపిల్లల్ని సైత[illegible] వదలకుండా అల్లరిచేశారు. చెట్ల[illegible]మ్మలు, పువ్వులు పీకి మాలితో తి[illegible] తిన్నారు. శెనగల బుట్టవాడి దగ్గిర బు[illegible] లాక్కుని ఏడిపించారు. అయినా తృ[illegible]





తిరలా ముగ్గురికీ.

"శేఖర్ యిలా లాభం లేదురా! ఎవరైనా అమ్మాయిని ఏడిపిస్తేకానీ రాత్రికి నిద్రపట్టదురా....."అన్నాడు రవి.

"రవీ! యిప్పటికే మన అల్లరికి సగం పార్కు ఖాళీ అయింది. ఇంకేం కావాలి." అన్నాడు శేఖర్.

"పదండిరా! పార్క్ అంతా ఇంకో రౌండ్ వేసి నద్దాం......"బయల్దేరదీశాడు కృష్ణ.

ఎక్కువదూరం వెతకనక్కర లేకుండా ఓ పొద వెనక ఒక ప్రేమ జంట కనపడింది వీళ్ళకి. ఆ అమ్మాయి వడిలో ఆ అబ్బాయి తలపెట్టి పడుకొని ఉన్నాడు. ఆ అమ్మాయి తలవంచి తన పెదవుల్ని అతనికి అందిస్తోంది.

ఆనందంగా ముగ్గురూ ముందుకి కదలబోయి పాము కుట్టినట్లుగా ఆగిపోయారు. కారణం ఆ అమ్మాయి లత. రవి చెల్లెలు.

లతని అలా చూసిన రవికి చాలా ఉద్రేకం వచ్చింది. కోపంగా ముందుకు దూకబోతున్న రవిని బలవంతంగా ఆపారు కృష్ణ, శేఖర్.

"ఎందుకురా ఆపుతారు. నన్ను వదలండి. దాన్ని నరికిపోగులు పెడతాను." అన్నాడు రవి.

"ఒరేయ్ ముందర ఇక్కడ్నుంచి అతనెవరో ఏమిటో చూద్దాం. తరువాత అందరం వెళ్ళి వాడ్ని నాలుగు ఉతుకుదాం. సరేనా! ముందు వాళ్ళని బాగా గమనించు." ఆపారు కృష్ణ, శేఖర్.

అయిష్టంగా కూచున్నాడురవి. మధ్యలో రవి లేచిపోకుండా ఉండాలని అటూ ఇటూ అతన్ని పట్టుకుని కూచున్నారు కృష్ణా, శేఖర్.

"అలా చూడకు లతా! నిన్ను చూసి నన్ను నేను కంట్రోలు చేసుకోలేను....." అంటున్నాడు అతను..

"రాజా ఐలవ్ యూ......"అంటోంది లత.

"లతా! నిన్ను చూశాకే జీవించటంలోని ఆనందమేమిటో నాకు అర్థం అయింది." చెప్పాడు రాజా.

"అవును రాజా! నీ ప్రేమని చవి చూశాకే నాకూ అసలు అమర ప్రేమంటే ఏమిటో తెలిసింది." చెప్తోంది లత.

"అమర ప్రేమా! నీ బొంద ప్రేమా! ఇవతలికి రా నీ పళ్ళూడదదంతాను."

పళ్ళునూరుతున్నాడు రవి.

"రాజా నువ్వులేందే బ్రతకలేను....."

"లతా నేనూ అంతే....."

రాజులేచి లత మొహం చేతిలోకి తీసుకొని లతని ముద్దుపెట్టుకుంటున్నారు. లత రాజుని ఆపే ప్రయత్నమేమీ చేయటంలేదు. పైగా ఎంతో తన్మయత్వం చెందినట్లు ముఖం పెట్టింది.

"మీ చెల్లెలు మంచి సరసురాలేరోయ్......"కృష్ణ కామెంట్ చేశాడు. శేఖర్ వేళాకోళంగా నవ్వాడు.

రవికి కడుపు మండిపోతోంది. లేద్దామంటే లేవనీయకుండా వీళ్ళు పట్టుకున్నారు. వీళ్ళ తంతు చూస్తూ ఉంటే లత ప్రేమాయణాన్ని ఎంజాయ్ చేయటానికే తనని ఆపినట్లున్నారు. ఎలాగైనా వీళ్ళ పట్టు విడిపించుకొని వెళ్ళి లతను చితకబాదాలనిపించింది రవికి.

పొద వెనకాల రాజా, లతా గట్టిగా కౌగలించుకుంటున్నారు. లతేమో అంటోంది. రాజు నవ్వుతున్నాడు. రాజేమో అన్నాడు. లత సిగ్గుపడింది.

"వహ్వా....శృంగార నాయకి అంటే లతే....."సర్టిఫికెట్ ఇచ్చాడు శేఖర్.

రాజు చేతులు లతని తడుముతున్నాయి. లత ఆ అనుభూతికి పరవశించినట్లుండిపోయింది. కృష్ణా శేఖర్ ఆ ప్రేమ జంటని కన్నులారా చూస్తూ మధ్యలో ఎప్పుడో అదమరపుగా రవి చేతులు వదిలేశారు. సమయం కనిపెట్టి రవి ఛెంగున గెంతి లత, రాజుల దగ్గరికి వచ్చాడు. అతన్ని చూసి లత, రాజు తెల్లబోయారు, భయపడ్డారు.

"ఛ పసందైన ఆటని పాడుచేశాడు." తిట్టుకున్నారు కృష్ణా, శేఖర్

"వెధవా! ఎన్ని గుండెల్రా నీకు......" అంటూ రాజుమీద కలబడ్డాడు రవి.

"అన్నయ్యా! రాజునేం చేయకు...... నారాజు ఎంతో మంచివాడు. రాజు నాప్రాణం......" లత అరుస్తూ అడ్డుపడింది.


రవి కొట్టిన దెబ్బ బలంగానే తగిలినా చిరునవ్వుతో లేచాడు రాజు. లత వెంటనే "రాజా"అంటూ పోయి తన పైటతో రాజుకంటిని దుమ్ము దులపసాగింది.

"ఒర్నీ ఆవేశం పాడుగానూ చక్కని సినిమా చూస్తుంటే పాడుచేశావ్ కదరా?" తిట్టాడు కృష్ణ.

"అవును కృష్ణా! మీ ఇద్దరికీ మేము చూపించింది చక్కని టికెట్ లేని సినిమా. కానీ మా అన్నయ్యకి మాత్రం అది తలదించుకోవాల్సిన సినిమా. ఎందుకంటే ఆ సినిమాలో నాయిక అతని చెల్లి. అవునా అన్నయ్యా?" అడిగింది వెటకారంగా లత.

"ఇంకా ఏంటే నీపొగరు. యింటికి పదచెప్తా! పార్క్‌లో ఈ రౌడీ వెధవ చేత ముద్దులు పెట్టించుకుంటున్నావని ఇంట్లో అందరికీ చెప్పి తన్నిస్తా...." రంకెలు వేస్తున్నాడు రవి.

"స్టాప్ అన్నయ్యా! ఇప్పటికే చాలా అలసిపోయావ్. నువ్వు రోడ్డుమీద ఒంటరి అమ్మాయిల్ని అల్లరి చేసినప్పుడు లేని తప్పు నేను నాకు నచ్చిన వాడితో నా యిష్టం వచ్చినట్లు......"



"నోర్మూయ్యవే. నన్ను నా స్నేహితులందరి ముందరా నవ్వులపాలు చేశావు గదే! ఇందాకవీళ్ళు నిన్నన్న మాటలకి పొడుచుకు చావాలన్పించింది."

"కరెక్ట్ అన్నయ్యా! సరిగ్గా నాకూ అలానే అన్పించింది ఇవాళ నీగురించి విన్న తర్వాత. కానీ ఆలోచించగా ఇంకోటి అన్పించింది. నువ్వు చేసిన తప్పుకి నేను పొడుచుకు చచ్చి ఏంలాభం? నువ్వు చేసిన తప్పు నువ్వే తెలుసుకొనేలాగా చేయాలనిపించి ఏదో ఇలా...."

"ఏమిటే నేను చేసిన తప్పు పెద్ద?" ముందుకి దూకి లత జడ పట్టుకొని బలంగా వెనక్కివంచాడు రవి.

"అన్నయ్యా.... అవు, నువ్వు నిన్న మాకాలేజీ గేటు దగ్గర రాజ్యలక్ష్మి అనే అమ్మాయిని ఏడిపించలేదూ!"

లత వేసిన ప్రశ్నకి అప్రయత్నంగానే లత జడమీద రవి పట్టు సడలింది.

"ఆ అమ్మాయి ఇవాళ ప్రొద్దున్న కాలేజీకి వచ్చి ఏడుస్తూ జరిగిన సంగతి నలుగురితో చెప్తుంటే నా అన్నగారు చేసిన ఘనకార్యానికి నా స్నేహితుల ముందర నవ్వులపాలయింది నేను. ఆ అవమానాన్ని భరించింది నేను. ఆ అవమానం నీకూ జరగాలనీ, అప్పుడే ఆ తప్పుని నువ్వింక మళ్ళీ చేయవనీ అనిపించి నేనూ, రాజూ ఆడిన నాటకమిది. ఈ రాజే నిన్న మీరంతా కలిసి ఏడిపించిన రాజ్యలక్ష్మి. రేపటి మా యానివర్సిరీ నాటకంలో నా పార్టనర్. రేపు స్టేజీమీద వెయ్యాల్సిన నాటకాన్ని నీకోసం యివాళ పార్కులో వేశాం. డ్రెస్ రిహార్సల్ కాలేజి స్టేజీమీదకన్నా ఇక్కడైతే బాగా రక్తి కడుతుందన్న మా అంచనా తప్పుకాలేదు."చెప్పింది లత.

నిర్ఘాంతపోయాడు రవి. రాజు నవ్వుతూ విగ్, మీసాలూ తీసేసింది. తలవంచుకున్నారు రవీ, కృష్ణా, శేఖర్.

"అన్నయ్యా! మీరు సరదాగా కాలక్షేపం చేయటం కోసం అమ్మాయిల్ని ఏడిపించనక్కరలేదు. మేమూ మీలాగే రక్తమాంసాలున్న మనుషులం. ఇంకా ఎన్ని కాలక్షేపాలు లేవు. తోటి మానవుడిని హింసించి ఆనందించే ఈ ఈవ్ టీజింగ్ మానుకోండి. ఏ అమ్మాయినయినా అకారణంగా ఏడిపించేముందు ఆస్థానంలో మీ చెల్లేవుంటే ఎలా ఉంటుందో ఒక్కసారి

ఆలోచించండి. కృష్ణా, శేఖర్, రాజు ప్రక్కన నన్ను చూసి అంత ఆనందించారుకదా! అదే మీ చెల్లివుంటే అంత సరదాగానూ తీసుకోగలరా? యింకోళ్ళని అల్లరిపెట్టి వినోదించటం మానుకోండి. మీ అన్నయ్యలు ఇంత గొప్ప వాళ్ళూ, యింత మంచి వాళ్ళూ అని చెప్పుకునే అవకాశం మీ చెల్లెళ్ళకి యివ్వండి." ఆవేశంగా అందిలత.

ముగ్గురి కన్నుల్లోనూ కన్నీరు తొణికింది.

"సారీ చెల్లెమ్మా......"అంటూ లత చేయి అందుకున్నారు ముగ్గురూ.

"సారీ చెప్పాల్సింది నాకు కాదు అన్నయ్యా! రాజుకి....."అంది లత. తన ప్రయత్నం ఫలించినందుకు ఆనందంగా ఉందామెకు.

"సారీ రాజ్యలక్ష్మిగారూ......... ఇంకెన్నడూ మేము ఈవ్ టీజింగ్ చేయం. ప్రమాణం చేస్తున్నాం........" అన్నారు ముగ్గురూ.

రాజ్యలక్ష్మి కంట్లోనూ కన్నీరు మెరిసింది. ఆ కన్నీరు "థాంక్యూ లతా" అంగి

వింతపుకార్లు

ఒక్కొక్కసారి ఒక్కొక్క రకమైన వింత పుకార్లు బయలుదేరుతుంటాయి. మొదట వాటిని అంతగా పట్టించుకోకపోయినా వాటికి లభించే ఆదరణను బట్టి ఇష్టం లేకపోయినా అంతా వాటికి తలొంచుతుంటారు.

కొందరు తమ ఇష్ట దైవాల పేర వారి మహిమలను వర్ణిస్తూ లేఖలు ప్రింటు చేయించి పేర్లు తెలిపిన వారికి పోస్టు చేస్తుంటారు. అవి అందుకొన్న ప్రతివారు వంద కార్డులు ముద్రించి పంపకపోతే అనర్థదాయకం అని రాసి వుంటారు.

కానీ వీటన్నింటికి భిన్నంగా కర్ణాటక రాష్ట్రంలో ఓ వింత పుకారు బయలు దేరి బహు ప్రాచుర్యం పొందింది. గత 88వ సంవత్సరం సోదరులకు తమ సోదరీమణుల తరఫున అనర్థదాయకంగా సంక్రమించిందని-అందుకనిరుగుడుగా పెళ్ళిళ్ళు జరిగి అత్తవారింటికి వెళ్ళిన అక్కా చెల్లెళ్ళు తమ తమ సోదరులకు భుజాలపై కొత్త అంగవస్త్రం కప్పి పూలమాల వేసి తిలకం దిద్దాలంట.

సోదరులు నలుగురైదుగురు వున్నా అందరినీ వరుసగా పీటలపై కూర్చుండబెట్టి అంగవస్త్ర ప్రదానం చేయాలి. ఇది తెలివిన్న జ్యోతిష్కుడు ఏ శుభ ఘడియలో చెప్పాడో గాని ఈ వింత తంతు కర్ణాటక రాష్ట్రం లోనే గాక దాని సరిహద్దున గల మహబూబ్‌నగర్ జిల్లా అంతట గత సంవత్సరం మాటికి మూడు సార్లుగా అమలు జరిగింది. బట్టల కొట్లోని రంగు వెలసిన అంగవస్త్రాలు అమ్ముడైపోయాయి.

ఈ అంగవస్త్ర ప్రదానం వల్ల ఆ సంవత్సర శుభ ఫలితం హరించి సోదర సోదరీమణులు పరస్పర అనురాగంతో వుంటారట.

అంగవస్త్ర ప్రదానాన్ని ఇక్కడ పెల్లగప్పడం అంటారు. ఈ పెల్లగప్పడం మాటికి మూడుసార్లుగా జరిగిందంటే ఈ వింత పుకార్లకి ఎంతటి బలం వుందో ఆశ్చర్యం కలుగుతుంది కదూ.

జగన్నాథ రెడ్డి

'ఆదివారం కథల' పోటీ

మొదటి బహుమతి రు. 500
రెండవ బహుమతి రు. 300
మూడవ బహుమతి రు. 200
కన్సొలేషన్ (2) రు. 200

'ఆదివారం కథలేమిటి?' అని ఆశ్చర్యపడుతున్నారా? అవును. ఆదివారం కథలే. నిద్ర లేచింది మొదలు, అర్ధరాత్రివరకు మనుషులు విరామం, విశ్రాంతి లేకుండా యంత్రాల్లా పని చేయవలసిన ఈ యాంత్రిక యుగంలో, ఒక్క క్షణకాలం విశ్రాంతి దొరికేది ఆదివారం నాడే. మిత్రులతో, బంధువులతో కాలక్షేపం చేయడానికి వీలైంది ఒక్క ఆదివారంనాడే. పెళ్ళికానివారైతే తను ప్రేయసీ ప్రియులను కలుసుకోవాలని ఉబలాటపడడానికి అవకాశం యిచ్చేది ఆదివారమే. అందుకే ఆదివారం

ఆధునిక జీవితంలోఅతిముఖ్యమైన రోజు. 'ఆదివారం' ఆధారంగా హాస్యం పండించే సంఘటనలు. .... శృంగార మధురిమలు..... జీవిత గమనాన్ని ఛటుక్కున మార్చివేసే సన్నివేశాలు..... ఎన్నయినా సృష్టించవచ్చు. ఒక్కక్షణం ఆలోచించండి.... మెరుపులాంటి ప్లాన్ దొరకవచ్చు... వెంటనే కలం, కాగితం పుచ్చుకోండి... ఇదే మీకు మాఆహ్వానం....

'ఆదివారం కథ' హాస్యప్రధానంగా వుండాలి.

ఆదివారం కథ గులాబీదండ అయితే, గులాబీలను గుచ్చుకుంటూ పోయేదారంలా, శృంగారం అంతర్లీనంగా వుండాలే తప్ప, అదే గులాబీలా బయటపడి పోకూడదు.

* ప్లాట్ తెలుగువారి జీవనం, వాతావరణానికి సంబంధించినదై వుండాలి
* 'ఆదివారంకథ' అరఠావు సైజులో, పేజీకి ఒకపక్కనే 10 పేజీలకు మించివుండకూడదు.
* ఇతర షరతులు మామూలే, ఏపత్రిక కథల పోటీ చూసినా సరిపోతుంది. ఎటొచ్చీ "ఈ కథ ఫలానా పత్రికలో చదివినట్టుగుర్తు.."

అంటూ పాఠకులు మామీద నిప్పూరాలు వేయకుండా చూడండి.,

* మీ 'ఆదివారం కథలు' మాకు ఫిబ్రవరి 28వ తేదీలోగా అందితే పోటీకి, ఆతరువాత అందితే సాధరణ ప్రచురణకూ పరిశీలిస్తాము.
* ఈ పోటీలో కథల ఎంపికకు ప్రఖ్యాత రచయితలతో ఒక బోర్డును ఏర్పాటు చేస్తున్నాము. రచయితలు, రచయిత్రులు పంపించే కథలను ఆయా రచయితల, రచయిత్రుల పేర్లు లేకుండా సెలక్షన్ బోర్డు సభ్యులకు అందచేస్తాము. వారు ఎంపిక చేసిన కథలను 1990 ఏప్రిల్ నుంచి ప్రచురిస్తాము.

ఇక తీసుకోండి...... పెన్నూ, కాగితం.....

ఎంపికయిన ప్రతికథకు 75 రూపాయలు.

* ప్రచురణకు స్వీకరించని కథలను ఏప్రిల్ మాసాంతంలోగా తిప్పిపంపిస్తాము. (స్టాంపులు అతికించిన స్వంత చిరునామాగల కవర్లు జతచేసి పంపితే)
* మీ రచనలు - "ఆదివారం కథలు" పోటీకి, జ్యోతి కార్యాలయం, పోస్టుబాక్స్ నెంబరు 1824, చిక్కడపల్లి, హైదరాబాద్-500 021కు పంపించండి.



(గతసంచిక తరువాయి భాగం)

సుధా ఆర్ట్ థియేటర్స్ ఫిలిం షూటింగ్ జరుగుతోంది. హీరో, హీరోయిన్స్ పవన్, కీర్తన. ఇద్దరూ తెలుగు తెరకు కొత్త ముఖాలుకానీ తమిళ, మళయాళ రంగంలో బాగా పేరున్న వాళ్ళు. ఆ చిత్రం కూడా తమిళంలో విజయవంతమైన చిత్రానికి రీమేక్. సుధాంశ సామాన్యంగా రీమేక్ చిత్రాలకు దర్శకత్వ బాధ్యత తీసుకోడు. ఎందుకంటే ఎంత బాగా తీసినా ఒరిజనల్ బావుందంటారు ప్రేక్షకులు. కానీ ఈ చిత్ర నిర్మాత సుధాంశకు మంచి స్నేహితుడు. ఆ ఆబ్లిగేషన్ కొద్దీ అంగీకరించాడు. హీరో, హీరోయిన్లనూ, మ్యూజిక్ డైరక్టర్‌నూ, కెమెరా మన్‌నూ మార్చలేదు. మారిందల్లా దర్శకుడూ, నిర్మాత, మాటల రచయితా, సహనటీనటులు. అంతే!

హీరోయిన్‌కి విపరీతమైన సినిమాపిచ్చి.

హీరోయిన్, హీరో ఇద్దరూ అప్పుడప్పుడే యవ్వనంలోకి అడుగు పెడ్తున్నారు. హీరో తండ్రి వీడియోపార్లర్ ఓనరు. షాపులోనుంచి క్యాసెట్స్ తెచ్చుకుని తన గదిలో చూసుకుంటూ వుంటాడు హీరో అప్పుడప్పుడూ. హీరోయిన్ వాళ్ళు హీరో వాళ్ళ ఇంటి అవుట్ హౌస్‌లోకి కొత్తగా వస్తారు. హీరోయిన్‌కి విపరీతమైన సినిమా పిచ్చి. కానీ తండ్రి సంపాదన కోరుకున్నన్ని సినిమాలు చూడనివ్వదు.

ఒకరోజు మధ్యాహ్నం, హీరోయిన్ తన ఇంటిముందు గదిలో పడుకుని వుండగా హీరో వీడియో స్టార్ట్ చేసిన శబ్దం వినిపిస్తుంది. ఆత్రంగా వెళ్ళి చూడాలనుకుంటుంది. కానీ నిద్రపోతున్న తల్లి. ఎదురింటికెళ్ళి సినిమాచూసి వస్తే కాళ్ళు విరగ్గొడుతుంది.

సినిమా మొదలయినట్టుగా.... టైటిల్స్ మ్యూజిక్ ఐపోయి డైలాగులు వినిపిస్తున్నాయి. హీరోయిన్ నిలవలేనట్టుగా గదంతా కలయదిరుగుతోంది.

ఈలోగా తల్లి నిద్రలేచి....

"రమా! కాస్త టీ చేసి పెట్టు తల్లీ!" అనడిగింది.

రమకు బయటకు పోయేందుకు దొరికిన బంగారు అవకాశం. వంటగదిలోకి హుషారుగా వెళ్ళి పాలున్న గిన్నె తీసుకుని నేలమీదకు జారవిడిచింది. భళ్ళు మంటూ నేలను గిన్నె తాకిన శబ్దం.

"అయ్యో! ఏమిటే ఆచప్పుడూ.....ఏమైంది?" తల్లి పక్కమీదనుంచే కేక పెట్టింది.

"పాలు ఒలికి పోయాయమ్మా! ఆంటీ ఇంటికెళ్ళి తెస్తాను."తల్లి వూ అనే అవకాశం కూడా ఇవ్వకుండా తుర్రుమంది.

ఆరోజు చిత్రీకరించాల్సిన సన్నివేశం మొత్తం కెమెరా మన్‌కూ, అసిస్టెంట్‌కూ వివరించాడు సుధాంశ.

నాయికానాయకులు తమిళంలో చేసేసిన పాత్రలే కాబట్టి కులాసాగా నవ్వుకుంటూ కబుర్లాడుతున్నారు.

పిక్చర్ పూర్తయ్యాక హీరో, హీరోయిన్లకు వాయిస్ డబ్ చేయించాలి. ఎందుకంటే వాళ్ళకి తెలుగురాదు. వాయిస్ డబ్బింగ్ అనుకోగానే సుధాంశకు యాకూబ్ గుర్తుకొచ్చాడు. ఔను, అతడి వాయిస్ డబ్బింగ్‌కు అనుకూలంగా వుందని ఆరోజే అనుకున్నాడు తను. ఈ చిత్రంలోని హీరో వాయిస్‌కు అతనిచేత సంభాషణలు చెప్పిస్తే .... అతడికి అవకాశం ఇచ్చినట్టుంటుంది. ఏనాటికైనా అదృష్టంకలిసి వచ్చి అతడు కోరుకున్న విధంగా నటుడుగా కూడా మారచ్చు. సుధాంశ రత్నంకు చెప్పి యాకూబ్‌ను పిలిపించాలన్న నిర్ణయం తీసుకున్నాడు. ప్రొడ్యూసరు అతడి ఫ్రెండ్ కాబట్టి సుధాంశ అభిప్రాయానికి వెయిట్ వుంటుంది.

"డైరక్టర్‌గారూ! మీకు ఫోన్ వచ్చింది."

"నాకా, ఫోనా?" సుధాంశ సందేహంగా చూసి వడిచాడు.

"సారీ! కొంప మునిగింది. మీరు వెంటనే రావాలి."

"ఏమిటి రత్నం, ఏమిటి హడావుడి?"

"మన ఇంటి మీద ఇన్‌కమ్ టాక్స్ రెయిడింగ్ జరిగింది. నాకు గాభరాగా వుంది. వెంటనే మీరు వచ్చెయ్యండి."

"అలాగా, ఇప్పుడే వస్తున్నాను."

సుధాంశ ఫోన్ పెట్టేసి అసిస్టెంట్‌కి వర్క్ అప్పగించి వేగంగా బయల్దేరాడు కారులో.

ఇన్ కమ్ టాక్సు రెయిడింగ్..... సుధాంశకు తలుచుకుంటేనే ఆశ్చర్యంగా వుంది. ఏదో అనుమానం వస్తే తప్ప ఇలా అకస్మాత్తుగా దాడిచెయ్యరు ఆదాయపు శాఖవారు. అలా అనుమానం వచ్చేలా వుందా తన ప్రవర్తన! సుధాంశ కారు తన ఇంటి కాంపౌండు లోకి ప్రవేశించే దాకా ఆలోచిస్తూనే వున్నాడు

* * *

ఘర్షణ, సంఘర్షణ.

అది జీవన్మరణ సమస్యకాదు గానీ... మనసును ప్రశాంతంగా వుండనివ్వకుండా, మనిషిని స్థిమితంగా నిలవనివ్వకుండా తరిమి కొట్టిన ఘడియలు.

సుధాంశ నిజాయితీని గుర్తించడానికి ఆదాయపు పన్ను శాఖవారు తీసుకున్న పదిహేను రోజులకాలం....

అతడి చేతుల్ని నిరంకుశంగా కట్టివేసి.... కర్కశంగా నవ్వుతూ గడిచిపోయిన రోజులు మళ్ళీ వెనక్కి రావు.

శ్రీ భమిడి వెంకటేశ్వర్లు రాసిన కథ "మిర్చివాలా" వచ్చే సంచికలో

సార్ రిలీజ్ డేట్ పోస్టుపోన్ చేయిస్తాను!

'సాధన' వర్క్ మొత్తం జంప్ వైపోయింది.

'వాహిని' చక చకా ముస్తాబై పోయింది.

పేపర్లు, పరామర్శలు, సలహాలు, సూచనలు, విచారణలు, నిర్ణయాలు అన్నీ ముగిసి సుధాంశ మామూలుగా మారాడు.

"సార్! రిలీజ్ డేట్ పోస్ట్‌పోన్ చేయించాను."

"వ్రూ .." సుధాంశ బరువుగా ఊపిరివదిలాడు. ఎంత శ్రమించినా అనుకున్న విధంగా సాధన రిలీజ్ చెయ్యలేక పోయాడు. అది తమ తప్పుకాదు. పరిస్థితుల ప్రాబల్యం.

"వాహిని ఫిల్మ్‌లో ఐదు పాటలు ఈరోజు ప్రెస్‌కు చూపించారట. బ్రహ్మాండంగా వున్నాయన్న టాక్ వచ్చింది. ఇక రేపు న్యూస్ మొత్తం ఇదే అవుతుంది."

"ఔను, రికార్డ్ రూపంలో ఇప్పటికే బాగా పాపులర్ ఐయ్యాయి పాటలు."

స్వామినాథం, రత్నంలు మాట్లాడుకుంటున్నది సుధాంశ చెవిలో పడుతూనే వుంది. అసలు అతను వినాలనే వాళ్ళ ఉద్దేశ్యం కూడా.

'వాహిని'లో రెండు డ్యూయేట్లు, ఒక భక్తి గీతం, ఒక విషాద గీతం, గ్రూప్ డ్యాన్స్‌పాట వున్నాయి. అవి ప్రెస్ కు చూపించడం చాలా తేలిక.

కానీ 'సాధన' పిక్చర్ మొత్తంమీద వున్నది ఒకటేపాట. కథలో లీనమైపోయి కథ పొడవునా నడిచే పాటను విడిగా ఎలా చూపగలరు! అంత తెలియకుండా పోతోందా ఫీల్డులో ఇన్నేళ్ళు పనిచేసిన వీళ్ళిద్దరికీ....

రిలీజ్ డేట్ మార్చిమళ్ళీ ప్రకటించాలనుకున్నారు. 'సాధన' రిలీజ్ కావడానికి వ్యవధి ఇంకో 22 రోజులుంది. తను చిత్రం నీట్‌గా తీశానని సెన్సార్ బోర్డ్ వల్ల ఎలాంటి సమస్యా రాదని ధీమాగా వున్న సుధాంశ నమ్మకం నీరై పోయింది.

దర్శకుడుగా అతనికి అంతవరకూ చిత్ర నిర్మాణం లోనూ, విడుదలలోనూ వున్న సమస్యలు ఏవీ తెలియవు. కానీ నిర్మాతగా మార్చిన మొట్టమొదటి చిత్రం 'సాధన' చెప్పింది నిర్మాత బ్రతుకు సినీ రంగంలో ఎంత కత్తిమీద సామో!

వందలు ఖర్చు పెట్టి అద్దెలు కట్టారు,

వేలు ఖర్చు పెట్టి ప్రతిఫలం చెల్లించారు.

సాధన చిత్ర ప్రారంభం నుండీ.... సుధాంశ వెక్కులమీద సంతకం చేస్తూనేవున్నారు.

అతడు రాత్రి పగలు కష్టపడి సంపాదించిన డబ్బు పిడికిట్లో పెట్టుకున్న నీటిధారలా.... జారిపోవడాన్ని తల్చుకుని ఎప్పుడు దిగులు పడలేదు సుధాంశ.

అయ్యో, ఇంత ఖర్చు పెట్టి ఈ సినిమా తీస్తున్నాను. విజయవంతం కాకుంటే నేను ఇన్నాళ్ళుగా కూడబెట్టిన డబ్బంతా పోగొట్టుకుంటానేమో! అన్న ఫీలింగుకి అతడు మనసులో తావివ్వనేలేదు.

కానీ.... మొట్టమొదటి సారిగా సాధన చిత్రం కోసం అతడు బాధ పడ్డది సెన్సార్ సర్టిఫికెట్ విషయంలో!

సెన్సార్ మెంబర్ల దృష్టిలో నిర్మాత అన్నవాడు ఎంత అల్పమైన జీవో... వాళ్ళ ప్రవర్తన వల్ల అనుభవం ఐంది సుధాంశకు.

సాధన-చిత్రాన్ని చూసిన సెన్సార్ మెంబర్స్ ఐదుగురు.

వాళ్ళు కట్స్ కోసం ఎత్తి చూపే సన్నివేశాలు మళ్ళీ, మళ్ళీ, మళ్ళీ..... చూసినా అందులో లోపం ఏముందో అర్థం కాలేదు సుధాంశకు.

చేతుల్లో కత్తెరలున్నాయి. ఎదురుగా రీళ్ళున్నాయి. ... కట్ చెయ్యమంటూ మాకు పవర్స్ ఇచ్చారు. కాబట్టి మా ఇష్టం, మా అధికారం...! ఇక్కడ మాకు కట్ అనాలనిపిస్తే... అక్కడ కట్ చేస్తాం - అన్నధోరణి చూసి విత్యమూ కట్స్ మధ్య బ్రతికే సుధాంశే ఈ కట్‌ల దెబ్బకు అదిరిపోయాడు.

నీలో ఏంజరుగుతుందో నాకు తెలుసు- ఈ డైలాగులో ద్వంద్వార్థం వుందంటారు.

గుండె గదిలో గుసగుసలు - పాటలోని ఆచరణం మొత్తం కట్ అన్నారు.

శోభనపు రాత్రి సీన్‌లో ఒకచోట చూపించిన సింబాలిక్ షాట్ అసభ్యంగా వుందన్నారు.

అలా... వాళ్ళ అభ్యంతరాలు ముదిరీ ... ముదిరీ.... ఆఖరుకు

ఫిబ్రవరి 'జ్యోతి' లో
"శ్రీ సుభా" అందిస్తున్న "సారీ ఫర్ ది ఇంటరప్షన్!" కథ చదవండి!

పెళ్ళయిన ఆడదానికి మగ స్నేహితుడేమిటి? అర్థం లేకుండా....

ఎక్కడకు వచ్చారంటే....

పెళ్ళయిన ఆడదానికి మగస్నేహితుడేమిటి, అర్థం లేకుండా... కథే అసంబద్ధంగా వుంది అనేశారు.

అప్పటిదాకా మౌనంలో రగులుకుంటున్న సుధాంశ ఆవేశం బరెస్ట్ ఐపోయింది.

"మధ్య తరగతి అమ్మాయి బ్రతుకులో ఎదురయ్యే సమస్యను యథాతథంగా తీసిన ఈ చిత్రం మీ కంటికి అసంబద్ధంగా వుందా,ఏం, స్నేహానికి ఆడా, మగా అన్న తేడాలు చూపించే కాలంలో వున్నామా మనం? ఇకమీరన్న డైలాగుల్లో అర్థాలు - ఇంతకన్నా అధ్వాన్నంగా, అసహ్యకరంగా నేను... స్వయంగా నేను చిత్రీకరించిన సన్నివేశాలు ఎన్నో మీ కంటి చూపు దాటి బయుటపడి తెరను అలంకరించాయి. ఇప్పుడు వీటిల్లో మీకు అసభ్యత తోస్తుందా? కథకు సంబంధం వున్నా లేక పోయినా.... హీరో హీరోయిన్లు క్రిందా మీదా పొర్లుతూ పాడుకునే పాటలు ఓ.కే. చేస్తారు. అలాంటి సీన్లు ఇరవై వున్నా సినిమాకు క్లీన్ సర్టిఫికెట్ ఇస్తారు. కానీ, కథకు అవసరమై ఒకమావభంగం చూపిస్తే అప్పుడు నోరు తెరుస్తుంది మీ కత్తెర. సినిమా సరిగ్గా కళ్ళు పెట్టుకుని చూడండి, కత్తెరలు పట్టుకునికాదు."

సుధాంశ కోపంగా బయటకు వచ్చాడు. జుట్టులో వేళ్ళుపోనించి అశాంతిగా తల విదిలించుకుంటున్న అతడ్ని ఎలా పలకరించాలో అర్థంకాలేదు రత్నంకు.

ఎంత నిశ్చితంగా, మరెంత నిష్పూచీగా వుండేమనిషిని ఎలాంటి ఇబ్బందిలో ఇరికించాడు. రమాకాంతూ! ఎక్కడున్నా ఏయ్యా!

కసిగా అనుకున్నాడు రత్నం.

* * *

కొంప మునిగింది సార్!

సెన్సార్ సర్టిఫికెట్ క్లీన్డ్ అంటూ వచ్చిందన్న సంతోషం కాస్తంతయినా అనుభవించనియ్యకుండా విరుచుకు పడ్డ మరో సమస్య.

పబ్లిసిటీ ఇన్‌చార్జ్‌గాతమ్‌పై కేసు పెట్టారు. అవతలి పార్టీ వాళ్ళూ అతడి మీద ఇన్‌జెంక్షన్ ఆర్డర్ తీసుకొచ్చారు. కోర్టునుంచి స్టే ఆర్డరు తెచ్చేదాకా... అతను ఒప్పుకున్న ఏపనీ చెయ్యడానికి వీల్లేదు.

రత్నం చెప్పిన వార్త సుధాంశను నిరుత్తరుడ్ని చేసింది.

సెప్టెంబరు తొమ్మిదిన సాధన విడుదల. ఆరోజు తారీఖు ఆగస్టు ఇరవై తొమ్మిది. అసలు ఈ పాటికే పబ్లిసిటీ మొదలు పెట్టాల్సింది. తనే నిర్లక్ష్యం చేశాడు. పిక్చర్ హిట్, ఫెయిల్యూర్‌లకు పబ్లిసిటీ ఎంత ముఖ్యమో అతనికి బాగా తెలుసు.

కటవుట్స్, వాల్ పోస్టర్సు లేకుండా... ఎలా, ఎలా?

సుధాంశకు ఏం చెయ్యాలో పాలుపోలేదు. ఇంకా మిగిలిన పదిరోజుల్లో మరో పబ్లిసిటీ ఇన్‌ఛార్జ్‌ను కలిసి పని జరిగేలా చూద్దాం అనుకుంటే ముందు ముందుగా అన్నీ అమర్చుకుంటే తప్ప ఏదీ అందుబాటులో వుండని రంగం.

పిచ్చెత్తిన వాడిలా నగరం వీధుల్లో తిరుగుతున్నాడు సుధాంశ.

ఎక్కడ చూసినా నిలువెత్తున సాక్షాత్కరిస్తున్న వాహిని.

నవ్వుతూ, ఒయ్యారంగా చూస్తూ, ఎగతాళి చేస్తూ... రక రకాల భంగిమలు.

వాహిని చిత్రం సెప్టెంబరు తొమ్మిదిన ఉదయం ఆటతో బ్రహ్మాండమైన ప్రారంభం....

మెరుస్తున్న అక్షరాలకూ ప్రాణం వచ్చి అతడి చుట్టూ చేరి పిశాచ నాట్యం ఆడుతున్నట్టుగా....

సుధాంశకు అన్నినాళ్లుగా మనసులో వున్న మూర్ఖత్వం లాంటిదేదో....... పొరలు పొరలుగా విచ్చుకుంటూ జ్ఞానోదయమవుతుంది.

ఓరి, వెర్రినాయునలారా! మీలో ఎప్పుడూ, ఎవ్వరూ మార్పును ఆశించకండి. నలుగురూ నడిచిన దారిలో గుడ్డిగా వెళ్ళి పోతూ బ్రతుకులు ముగించుకోండి. అంతేకానీ, లేనిపోని ఆశయాలతో, ఆదర్శాలతో హృదయాలను మండుతున్న గోళాలుగా మార్చుకోకండి.

టైపిస్టు ఉద్యోగానికి ఒకడు దరఖాస్తు పెట్టుకున్నాడు. ఇంటర్వ్యూకు వెళ్ళగా మేనేజరు అడిగాడు!
"ఎంత జీతం కావాలను కుంటున్నావు?"
"వెయ్యయినా లేకపోతే గిట్టదండీ."
"నీ స్పీడెంత?"
"అసలు టైపుచెయ్యడం రాదండి."
"రానిపనికేనా నూటయాభై అడుగుతున్నావ్?"
"రాని పనిచెయ్యడం కష్టంకదండి."

అతడి మొండి మనసు అతడ్ని మరణం వైపుకు నెట్టింది

ఎలుగెత్తి అరవాలని వుంది. గొంతుక చించుకుని చెప్పాలని వుంది.

ఓడిపోతున్న ఆదర్శానికి లొంగి పోతున్న పట్టుదల, తలదించుకున్న ఆశయాలనుచూసి జాలిగా నవ్వుకుంటున్న మేధస్సు.

గమ్యం తెలియని బాటసారిలా సాగిపోతున్న కారు దాహం తీర్చుకుందుకు అన్నట్టుగా ఓ బార్ ముందు ఆగింది.

సుధాంశ చేతిలో బ్రాంది గ్లాసు పట్టుకుని నవ్వుకున్నాడు.

అతడి కిప్పుడు అర్థమయ్యింది. శరత్ దేవదా ఎందుకంత తాగుబోతు అయ్యాడో!

మరచిపోలేని మనసుకు మత్తును అలవాటు చేద్దామనుకున్నాడు పాపం....ఆ మత్తుకు సైతం లొంగని అతడి మొండి మనసు అతడ్ని మరణం వైపుకు నెట్టింది నిర్దాక్షిణ్యంగా

అంతే!

అదంతే!

మనసు మరీ మొండిదైతే మనిషికి పతనమూ, మరణమూ తప్ప మిగిలేదేముంటుంది?

తాగుబోతు అన్నవాడు హీనుడు కాదు, దీనుడు.

సుధాంశ గ్లాసు పెదవుల కాన్చుకుంటూ కళ్లెత్తిచూశాడు.

అద్దాల కవతలవైపుగా వున్న రోడ్డు. రోడ్డు ప్రక్కనే అప్పుడే. నిలబె డుతున్నారు పదిహేను అడుగులెత్తులో కటవుట్.

సెప్టెంబరు 9న ఉదయం ఆటతో బ్రహ్మాండమైన విడుదల.


సూపర్ హీరోయిన్ వాహిని అత్యద్భుతంగా నటించిన మహోజ్జ్వల చిత్రం శివాజీ ప్రొడక్షన్స్ 'వాహిని.' నిండుగా నిటారుగా నిలబడ్డ వాహిని క్రింద ఓమూలలో ఒదిగి చూస్తున్న సాధన ముఖం.

తళుకులు కుట్టిన అక్షరాలు దీపాల వెలుగులో ధగధగ మంటున్నాయి.

సుధాంశ గట్టిగా కళ్ళు మూసుకుని గ్లాసులోని ద్రవం గొంతుకలో ఒంపేసుకున్నాడు.

(ఇంకావుంది)





పి.వి.ఆర్. శివకుమార్

[illegible] రఘురాం అండ్ కంపెనీ బాంబే బ్రాంచ్ ఆఫీసులోకి వచ్చిపడ్డాడు పర్చేజ్ ఆఫీసర్ పరమశివం. సరాసరి రిసెప్షనిస్ట్ దగ్గరకు దారితీశాడు.

"ఏదీ లెటర్?" కంగారుగా అడిగాడు.

అతణ్ణి చూస్తూనే విష్‌చేసిన రిసెప్షనిస్ట్, డ్రాయర్లోంచి కవర్ తీసి అందించింది. "పదకొండు గంటలకి కురియర్ సర్వీస్‌లో వచ్చింది సర్. మీ హోటల్‌కి ఫోన్ చేస్తే మీరు బయటకి వెళ్ళారని చెప్పారు" అంది. "అవును. ఇప్పుడే హోటల్‌కి తిరిగి వెళ్ళేసరికి తెలిసింది మీ ఫోన్ వచ్చినట్టు" అనేసి, గబగబ కవర్ చింపాడు పరమశివం. లోపలున్న ఉత్తరం బయటకు లాగాడు. సంతకం చూశాడు. అతని బాస్ రాసిన ఉత్తరం అది. గబ గబ చదివాడు.

"హు......" అనుకున్నాడు.

టూరు ముగించుకుని యీవేళ రాత్రికి తిరుగుప్రయాణం పెట్టుకున్నాడతను. తీరా యిప్పుడీ ఉత్తరం!

ఫాక్టరీలో రెండ్రోజుల్లో డిస్పాచ్ కావల్సిన ఓ పెద్ద మెషిన్ తాలూకు మోటార్, మిషన్ ట్రయల్స్‌లో వుండగా ట్రబులిచ్చి కాలిపోయిందట! వెంటనే బొంబాయిలోనే వున్న ఆ మోటర్ కంపెనీని కల్సి, మరో మోటార్ పంపించమని ఆదేశం!

"హు..... మరో మోటర్! అంత పెద్ద మోటర్ వేరుశనక్కాయల్లా కుప్పపోసుకు కూర్చుంటారా మోటర్ కంపెనీవాళ్ళు? వెంటనే దొరికే అవకాశం మృగ్యం! పోనీ పాతమోటరే తిప్పి పంపి, బాగు చేయించాలన్నా అదంత త్వరగా అయ్యే పనికాదు! ట్రాన్స్‌పోర్ట్‌కే కనీసం నాల్రోజులు పడుతుంది! ఆతర్వాత దాని రిపేర్..... ఖర్మ! తనకిప్పుడప్పుడే వెనక్కి వెళ్లే యోగం లేదు!......"కసిగా తిట్టుకున్నాడు

కొత్తగా పెళ్ళయి కాపరం పెట్టి ఆరు నెలలవుతున్నా సజావుగా కాపరం మాత్రం మూణ్ణెల్లు కూడా సాగించేందుకు నోచుకోని పరమశివం. ఈ ఆరునెలల్లోనూ నెలకి రెండు, మూడు వారాల చొప్పున టూర్లు తిరిగటమే సరిపోతోంది!

ఎవర్ని తిట్టుకోవాలో తెలీక జుట్టు పీక్కుంటూ సోఫాలో కూలబడ్డాడు. ప్యూన్ని పిల్చి మంచి నీళ్ళు తెప్పించుకుతాగాడు. ఆనక, రిసెప్షనిస్ట్ దగ్గరకు నడిచాడు.

ఆ మోటర్ కంపెనీ వాళ్ళ టెలిఫోన్ నంబర్ యిచ్చి, డయల్ చెయ్యమన్నాడు.

పదినిమిషాలు గడిచినా, లోకల్ నంబరే అయినా ఆనంబర్ దొరకలేదు!

ప్రతినిముషం వో యుగం లాగగడుస్తోంది పరమశివానికి. వాచి చూసుకున్నాడు పదహారోసారి! నాలుగున్నర కావొస్తుంది.

పోనీ సరాసరి ఆకంపెనీ చేరటానికే వెళ్దామన్నా-నారిమన్ పాయింట్ లోవున్న ఆ కెంపెనీ చేరటానికి ఎంత లేదన్నా గంట పడుతుంది అతనున్న ప్రాంతంనించి. టాక్సీలోవెళ్ళినా ట్రాఫిక్ జామ్‌లు తప్పవుకదా!

అందుకే ముందు ఫోన్లో ఆఘోరిస్తే, రేపు ఉదయం స్వయంగా వెళ్ళి ఏడవచ్చు అనుకున్నాడు!

"దొరికింది సార్ లైన్......" అంది రిసెప్షనిస్ట్.


"ఆ.........యిలా ఇవ్వండి......" అంటూ ఆతృతగా అందుకున్నాడు. "హలో......అయాం పరమశివం, పర్చేజ్ ఆఫీసర్ ఆఫ్ రఘురాం అండ్‌కో...... మీ సేల్స్ మేనేజర్ నడ్‌కర్ణితో మాట్లాడాలి" అరిచాడు.


"జస్ట్ మినిట్ ప్లీజ్" అంది అవతలి కంఠం. ఆగాడు పరమశివం. నిమిషం గడిచాక అవతలికంఠం అంది మళ్ళీ, "ప్లీజ్ హోల్డ్‌ది లైన్. నడ్‌కర్ణి వేరే లైన్లో ట్రంక్ కాల్ మాట్లాడుతున్నారు."

"ఒ.కె.... నేను లైన్లో వుంటాను" అన్నాడు. 'సదరు నడ్‌కర్ణి ఆఫీసులోనే దొరకటం ఓ శుభసూచకం. వాడు ఊళ్ళో లేడంటే అదో చావయ్యేది' అనుకుంటూ.

'అయినా తమప్లాంట్ వాళ్ళననాలి! ఆ మోటర్ కొని రెండునెలలయింది! మెషిన్ తయారుకాలేదని ట్రయల్స్ తీసుకోలేదు! యిప్పుడు పీకలమీదికి వచ్చింది. మెషిన్ సకాలంలో సప్లయ్ చెయ్యక పోతే ఆర్డర్ కాన్సిల్ చేస్తామంటున్నాడు కస్టమర్! ఇరవై లక్షల మెషిన్! ఆర్డర్ కాన్సిలయితే గోవిందా!

చివరి నిమిషంలో యిలా పర్చేజ్ పీకకి చుట్టుకుంటాయి ప్రాబ్లమ్స్! వంద హార్స్ పవర్ మోటర్..... ఒక్క నిమిషంలో దొరుకుతుందా మనకి తగ్గ





స్పెసిఫికేషన్స్‌తో కొత్తది? ఛ. ..ఛ... వెధవ ఉద్యోగం......వెధవ బతుకు'

అప్పుడే అయిదు నిమిషాలయిపో వటంతో స్వగతం లోంచి స్పృహలో కొచ్చారు పరమశివం.

'ఇంకా రాడే యీ నడ్‌కర్ణి లైన్లోకి?'

"హలో.... హలో...." గట్టిగా అరిచాడు. ఉలిక్కిపడి, వింతగా చూసింది రిసెప్షనిస్ట్ పట్టించుకోలేదతను.

"హల్లో....." మళ్ళీ అరిచాడు.

"హలో......ప్లీజ్ వెయిట్......ఆయన ఇంకా ఆ ట్రంకాల్ అటెండవుతున్నారు......" అంది అవతలి కంఠం.

"ట్రాష్..... ఎంతసేపు వెయిట్ చెయ్యాలినేను? చెప్పండతనితో రఘురాం అండ్‌కో పర్చేజ్ ఆఫీసర్నని....." అరిచాడు!

"ఓ.కె......ఓ.కె...... జస్ట్ ఎమినిట్....."

నాన్సెన్స్..... అనుకున్నాడు పరమశివం. ఎంత నిర్లక్ష్యం ఆవెధవకి? ఏడాదికి అరవై డెభ్భై లక్షల ఖరీదు చేసే మోటర్స్ కొంటాడు తనువాళ్ళ కంపెనీ నించి! తను లైన్లో వుంటే! వెంటనే మాట్లాడకుండా ఇంతసేపు వెయిట్ చేయిస్తాడా!

ఒళ్ళు మండుతోందతనికి! ఫోన్ పెట్టేద్దామా అనుకున్నాడు.

'కానీ.....వెధవది...... ప్రస్తుతం అవసరం తనది! చచ్చినట్టు వెయిట్ చెయ్యాలి! రానియ్ వెధవని లైన్లోకి. కడిగి పారేస్తాను! పై ఏడాదినించీ వేరే కంపెనీకి మార్చేస్తాను ఆర్డర్స్ అంటే. సరి..... వణికి చస్తాడు!'

కసిగా తిట్టుకున్నాడు.

"హల్లో...." మళ్ళీ అరిచాడు, "లైన్లోకి వస్తున్నాడా, ఫోన్ పెట్టెయ్యమంటారా?"

"వస్తున్నారు సర్.... అయిపోయింది ట్రంకాల్. జస్ట్ హోల్డ్.... హలో యస్..... స్పీకాన్..." అంది అవతలి కంఠం.

"హలో........యస్.........నడ్‌కర్ణి హియర్..." నడ్‌కర్ణి గొంతు వినబడింది. అగ్గి బరాటాలా పేలాడు పరమశివం. "నడ్‌కర్ణీ... పరమశివం

హియర్! ఎంతసేపు వెయిట్ చెయ్యాలి లైన్లో నేను? పదినిమిషాలనించి లైను పట్టుకు వేలాడుతున్నాను! మీకు నాతో మాట్లాడేందుకు తీరిక చిక్కలేదు! సబ్ స్టాండర్డ్ మోటర్స్ సప్లయ్ చేసి మా ప్రాణాలు తీస్తున్నారు! కనీసం ఫోన్లో కూడా మాట్లాడే తీరిక వుండట్లేదా? మీకసలు మా కంపెనీ బిజినెస్‌లో ఇంట్రస్ట్ వుందా లేదా? లెటజ్ బి ఫ్రాంక్...... ఇలాగైతే నేను మీతో డీలింగ్స్ కంటిన్యూ చెయ్యలేను....." గడగడ అన్నాడు....

"సారీసర్! ఎక్స్‌క్యూజ్‌మీ.... నేను అవతలి లైన్లో ట్రంకాల్‌తో బిజీగా వున్నాను...."

"అయితే మాత్రం? ప్రయారిటీస్ అక్కర్లేదా?"


"నో...నో... అదికాదు సర్.... అవతల ట్రంకాల్లో మీ పర్చేజ్ మేనేజర్ సుందర్రావుగారు మాట్లాడుతున్నారు! మా మోటర్లో ఏదో ట్రబుల్ వచ్చిందిట కదా! ఆయన డిటెయిల్స్ యిస్తుంటే నోట్ చేసుకుంటున్నాను. మధ్యలో మీ ఫోన్ వచ్చిందని నాకు తెలీదు- ఎవరిదో లోకల్ కాల్ అనుకున్నాను. సుందర్రావుగారు ఫోన్ మధ్యలో ఎలా అనను చెప్పండి...." ఉలిక్కిపడ్డాడు పరమశివం- ఆ ట్రంకాల్ తనబాస్‌దేనా! చచ్చాం! అనుకున్నాడు.

"ఆహా......అలాగా....." గాలితీసిన బెలూన్ లాగా అయిపోతూ అన్నాడు, ఓ.కె. ఏమంటారివ్వాళ మరి? వివరాలు తెలిశాయిగా! అందుకే నేమా ఫోన్ చేశాను...."

"నోప్రాబ్లమ్ సర్, ఇప్పుడే మా ప్లాంట్‌ని కన్సల్ట్ చేస్తాను. కొత్త మోటర్స్ తయారీలో వున్నాయోమో తెల్సుకొని రేపు మీకు చెప్తాను. రేపుదయమే మీకు ఫోన్ చేస్తాను. అయాం వెరీ సారీ ఫర్‌ది ట్రబుల్..."

మండే వెత్తిన చన్నీళ్ళు పడ్డట్టు అయింది పరమశివం పరిస్థితి!

"ఓ.కె.... ఓ.కె....." అన్నాడు నీరసంగా, ఉద్రేకమంతా చల్లారిపోగా! ●





ఆ గది గోడలు తెల్లగా ఉన్నాయి.

మెల్లిగా, మెత్తగా, తిరుగుతున్న సీలింగ్ ఫాను తెల్లగా ఉంది.

డబుల్ కాట్ మీదున్న దుప్పటి తెల్లగా ఉంది. పక్క స్టూలుపై తెల్ల సాసరులో నిలబడ్డ పాల గ్లాసు తెల్లగా ఉంది. పక్కమీద మల్లెపూలు తెల్లగా ఉన్నాయి. కిటికీలోంచి పడుతున్న వెన్నెల, గోడమీది ట్యూబ్ లైటు, దాని కాంతి తెల్లగా ఉన్నాయి. ఆ గదంతా తెల్ల తెల్లగా, నులి వెచ్చాగా ఉంది.

డబుల్ కాట్ మీద కూర్చున్న అతను, గుమ్మం దగ్గర నిలబడ్డ ఆమె తెల్లని బట్టల్లో ఉన్నారు.

అతను నవ్వాడు, ఆ నవ్వు తెల్లగా ఉంది.

ఆమె నవ్వింది. ఆ నవ్వూ తెల్లగానే ఉంది.

వాళ్ళిద్దరికీ అంతకు ముందు రెండు క్షణాల క్రితం వెన్నెలలో అభిషేకం చేయించినట్టు తెల్ల తెల్లగా మెరిసి పోతున్నారు.

అతను మంచం మీంచి లేస్తూ నవ్వాడు మళ్ళీ గర్వంగా....మృధువుగా... మత్తుగా...ఆమె గుమ్మం దగ్గర్నించి కదలకుండా నవ్వింది సిగ్గుగా... మృధువుగా... మత్తుగా..."ఎందుకు నవ్వుతున్నావు?" అడిగాడతను.

ఆమె జవాబు చెప్పకుండా నవ్వింది, పెదాలు విడీవిడకుండా. అతనామె దగ్గరికి వెళ్ళాడు. ఆమె అతనివైపు వెళ్ళబోయి ఆగిపోయింది.

"ఎందుకానవ్వు?" అడిగాడతను మళ్ళీ, ఆమె భుజాలమీద చేయివేస్తూ...

"ఏం లేదు. మీరెందుకు నవ్వుతున్నారు?"

"పెళ్ళిచూపుల్లో మొదటి సారి నిన్ను చూడగానే ప్రేమించాను. ఈ మెని పెళ్ళి చేసుకుంటే బాగుండునను కున్నాను. నే నను కున్నట్టే పెళ్ళయింది. ఈ సంగతి చెబితే పెళ్ళి చూపుల్లో ప్రేమించారా అని నవ్వుతావేమోనని అనిపించింది. దాంతో నాకు నవ్వొచ్చింది."

"నేను అంతే. మన పెళ్ళి చూపులైన మర్నాడు. ఇంజనీరు గారింటికి వెళ్లానుకాని మీ ప్రస్తావన ఎలా తీసుకురావాలో అర్థం కాలేదునాకు. రెండు మూడు సార్లు ఆంధ్రా ఎలెక్ట్రానిక్స్ అన్నాను. సందర్భం పాడూలేకుండా. దాంతో ఇంజనీరు గారు గ్రహించారు. మీకు నేను బాగా నచ్చాననని? చెప్పారు. ఆ సంగతి మీతో చెబితే ఎలా ఉంటుందా అని ఆలోచిస్తుంటే నవ్వొచ్చింది."

అతను ఇంకోసారి నవ్వాడు.

ఆమె మరో సారి నవ్వింది.

"మొహం కడుక్కో? చీరె మార్చుకో...వాళ్ళొచ్చే టైమైంది."

...ంటి కి వచ్చి

... ఆమె అడగలేదు.
... హఠాత్తుగా కాలేజీకి రాగానే
...గ, మళ్ళీ పెళ్ళి చూపులని.
... పెళ్ళి చూపుల కార్యక్రమం ఇంటర్
...ఇయర్ లో ప్రారంభమై, తను బియస్సీ
...ఇయర్ కి వచ్చినా నిర్విఘ్నంగా సాగి
...తూనే ఉంది.

...యస్సెల్సీ తప్పిన వాడి దగ్గరనుంచి ...ఎం.బి.బి. ప్యాసైన వాడి వరకు చాలా ...మంది వచ్చి చూశారు, వెళ్ళారు. ఒకడికి ...తను ఎత్తుగా కనిపించింది. ఇంకొకడికి ...పొట్టిగా కనిపించింది. వేరొకడికి కట్నం ...చాలలేదు. అతడికి తను వచ్చిందికాని ...అతని అక్కకి నచ్చలేదు. (ఆవిడ ఎగ...లేని ఫ్లయింగ్ సాసర్ లా ఉంటుంది.) ...ఇంకొకడికి అన్నీ నచ్చాయి కాని మళ్ళీ ...రాలేదు. బెటర్ చాన్స్ వచ్చి ఆగి...పోయినట్టున్నాడు. ఇంకో వెధవకి చదు...వుకున్న ఆడాళ్ళమీద నమ్మకంలేదుట. ...ఇప్పుడొచ్చేవాడు ఎలాంటివాడో, తనలో ...ఎన్ని లోపాలు చూడగలడో!

...బాత్ రూంలోంచి వచ్చి తనకున్న ...మూడు కొత్తచీరెల్లో ఒకటి తీసుకుని(...ఇంతకు ముందు పెళ్ళిచూపుల్లో అదే ...కట్టుకుంది.)లోపలి గదిలోకి వెళ్ళింది.

"ఈ రాళ్ళ నెక్లెస్ పెట్టుకుని ఈ ...నాలుగ్గాజులూ వేసుకో" అంది తల్లిన...వ్వుతూ.. పక్కింటి నించి బంగారు ...వస్తువులు అరువుతేవొద్దని తను లక్షసార్లు ...చెప్పింది. ఆవిడ లక్షసార్లూ తెచ్చింది.

ఆమె నెక్లెస్ పెట్టుకుని గాజులు వేసుకుంది. తనకున్న సన్నటి గొలుసు, రెండు గాజులు వచ్చేవాడిని ఆకర్షించలేవని ఆమెకి ఎలాగో తెలుసు.

తండ్రి వచ్చాడు, ఆ రోజే పెద్ద కూతుర్ని మొదటిసారి పెళ్ళి చూపులికి సిద్ధం చేస్తున్నట్టు హడావుడిగా ఉన్నాడాయన.

"ఏమ్మా, రెడీ అయ్యావా?"

ఆమె తలూపింది, ఇక ఆ అబ్బాయి తనని చూడొచ్చునన్నట్టు. "చిన్న వాణ్ణి బజార్లో స్వీట్లూ, హాటూ తెమ్మని పంపించాను." అందావిడ...

"బజారు సరుకులెందుకూ! ఇంట్లో ఏవన్నా చేస్తే బాగుంటుందేమో"

"ఇంట్లో ఏంలేవు. బజారు వెళ్ళి తెచ్చి వండేసరికి చాలాలైటవుతుంది."

"అదీ విజమే, ఈ మధ్య ఇళ్ళలో చేసిన స్వీట్ల కంటె, బజార్లోవే బాగుంటున్నాయి."

రెండు మూడు పెళ్ళిచూపులవరకూ ఆవిడ ఇంట్లోనే స్వీట్లూవగైరా చేసేది. తర్వాత ఎందుకో మానేసింది. ఆయన కూడా భార్యని ఇబ్బంది పెట్టడం అనవసరమని గ్రహించాడు.

ఆ బియస్సీ ఫైనలియర్ చదువుతున్న అమ్మాయి ఒకే సినిమాలో ఒకేసన్నివేశం ఎనిమిదో సారి చూసింది.

బైట ఆటో ఆగిన శబ్దంవినిపించింది. ఒకటి..రెండు..మూడు..నిముషాలు గడిచాయి

ఆమె గుమ్మం పక్క నించి తొంగి చూసింది. ఓ లావాటి ముసలావిడ(కాబోయే అత్తగారు.. ఎనిమిదో ఆవిడ) సగం కనిపించింది. పెళ్ళికొడుకు కనిపించలేదు. మొహానికి మించిన మీసాలున్న కాబోయే మావగారు (ఎనిమిదో ఆయనే) కనిపించాడు. ఆయన కట్నం నవ్వు నవ్వు తున్నాడు. రిటైర్డ్ ఇంజనీరు భారీకాయం...ఆయన పక్కనే పెళ్ళికొడుకు...కనిపించారు...

తమ్ముడు, అమ్మ ప్లేట్లతో హాల్లోకి వెళ్ళారు.. ప్లేట్ల చప్పుడు మధ్య మాటలు.... "ప్రయాణం బాగా జరిగిందా?"

ఆర్టీసీ మీద విమర్శలు...

"ఆటోవాడు ఎంత తీసుకున్నాడు?"

ఆటోవాళ్ళ మానసిక విశ్లేషణ...

"సొంత ఇల్లేనా?"

"అవునండి"

"పిల్లలెంతమంది?" జవాబు తెలిసిన ప్రశ్నే..."

"ఇదే పెద్దది..మిగతావాళ్ళు చిన్నవాళ్ళు..మా పెద్దబ్బాయి ఇంటర్..రెండోవాడు తొమ్మిదోక్లాసు.. "

"అదృష్టం..ఒకమైనస్‌ని బైటికి పంపిస్తే తర్వాత రెండు ప్లసలూ బైట నించి తెస్తాయి...నాకు బైటనించి తెచ్చే దిపీడొక్కడే...మిగతా ఇద్దరు ఆడపిల్లలు.. మాఅమ్మాయిని మా అక్క కొడుక్కిచ్చి చేశాను. కాబట్టి బతికి పోయాను."

సామాజిక, ఆర్థిక దివాలాకో...
తనం...

"సర్వీసులోనే ఉన్నారా?, రిటై...
య్యారా?"

"నాకు తొంబైఏళ్ళొచ్చేదాకా ...
చెయ్యాలని ఉంది. ప్రభుత్వం ఉ...
విస్తే..."

ప్రభుత్వం మీద నైతిక కోపం...
కూడిన విమర్శలు...

అంతలో ఆమె వెళ్ళింది. చ...
లేదు. ..పక్కింటినించి తెచ్చిన మం...
కుర్చీ ఉంది. ఆమె ఆ కుర్చీ...
కూర్చుంది. (తల్లికి పక్కింట్లో కుర్చీ...
ఎందుకు నచ్చుతాయో ఆమెకి అ...
కాదు.) ఎనిమిది కళ్ళ చూపులు...
మొహం మీంచి కాళ్ళదాకా వెళ్ళి ఆ...
వెనక్కి వచ్చి మళ్ళీ మొహంవద్ద ని...
పోవడం ఫీలైందామె.

"ఇప్పుడే బాగా చూసుకో...మొ...
మాటపడకు...తర్వాత సరిగ్గా చూళ్ళే...
చెబితే బాగుండదు." అన్నాడు రిటై...
ఇంజనీరు తనొక్కడే నవ్వుతూ.

ఆమె అతని వైపుచూసింది. త...
తవరకు చూసిన మిగతా ఏడుగురి కం...

వచ్చే సంచికలో.....

టి.చంద్రశేఖర్ అజాద్ కథ

"సింహానికి కోపం వచ్చింది"

[illegible] అందంగానూ లేదు.. మరీ [illegible] లేదు..

[illegible] కాని మొహంలో [illegible] లేదు.. కొంచెం గుండ్రంగా [illegible] ఇప్పుడిప్పుడే. పురోగమిస్తున్న [illegible] ఉంది. ఇప్పుడే ఇంత బొజ్జ [illegible] పెళ్ళయ్యాక మరీ పెరిగి పోతుంది.. ఏమిటో బజార్లో వెళ్ళేట ప్పుడు అందమైన కుర్రాళ్ళు చాలామంది కనిపిస్తారు... పెళ్ళిచూపుల్లో ఒక్కడు కనిపించిచావడు...

అతను ఆమెవైపు చూశాడు.. మరీ పెద్ద అందగత్తె కాదు... తను చూసిన ఇరుగురికంటె గొప్పగానూ లేదు, తక్కు వగానూ లేదు.. పర్వాలేదు.. కొంచెం సన్నగాఉంది. పెళ్ళాయ్యాక ఆడాళ్ళకి హఠాత్తుగా వళ్ళొస్తుందట... ఈమెకీ వస్తుందో, ఏమిటో.. సుంద్రటి మొహం తనకిష్టం.. ఈమెది కోలమొహం.. ఛాతి కూడా ఏమంత ఎత్తుగా లేదు... మొత్తా నికి సాగిపోయే సెలయేరులా కాకుండా నిద్రపోయే కొలనులాఉంది. ఏమిటో బజార్లో నడుస్తుంటే అందమైన ఆడాళ్ళు చాలామంది కనిపిస్తారు.. పెళ్ళిచూపుల్లో ఒక్కరూ కనిపించరు.

"నీ పేరేమిటమ్మా!" అడిగింది కాబోయే అత్తగారు నవ్వుతూ, ఏడోసారి, ఎనిమిదోసారి చెప్పిందామె.

"ఏం చదువుతున్నావు!"

"బియస్సీ ఫైనలియర్..."

"పాటలొచ్చా"

"రావు"

"వంటచేయడం?"

"వచ్చు"

"ఒకసారి అటూ ఇటూ నడు వమ్మా"

నడిచిందామె, ఎనిమిది కళ్ళ చూపులు తనకాళ్ళమీద...

"మావాడు ఎమ్మెస్సీ ఎలెక్ట్రానిక్స్... ఆంధ్రా ఎలెక్ట్రానిక్స్‌లో ఉద్యోగం చేస్తు న్నాడు" చెప్పాడో ముసలాయన ఏడో సారి...

"మా బావగారి మేనల్లుడి పెద్ద తమ్ముడి బావమరిది ఆ కంపెనీలోనే చేస్తున్నాడు" అన్నాడామె తండ్రి

"ఒహో... కనుక్కుంటాను"

ఆమె ఎవరివైపు చూడకుండా తన పాదాలవైపు చూసుకుంటోంది. అతను ఆమె మొహం పైపే చూస్తున్నాడు రెండు క్షణాలకోసారి....

"ఇకనువ్వువెళ్ళొచ్చమ్మ" అన్నాడు తండ్రి. ఆమె వెళ్ళిపోయింది...

తర్వాత కొద్దిసేపు మామూలు మాటలు.... చివరికి కుర్చీలు జరిపిన చప్పుడు...

"ఏ సంగతీ ఇంజనీరు గారితో చెబుతాం" అన్నాడు ముసలాయన నవ్వుతూ.

ఆమెతండ్రి , కేసినవ్వునవ్వాడు, వార్తల కోసం తెలుగు సమాచారం కొనుక్కున్నవాడిలా.

రెండు నిమిషాల తర్వాత ఆటో వెళ్ళిన శబ్దం వినిపించింది తల్లి, తండ్రి లోపలికి వచ్చారు. ఆమె వాళ్ళ దగ్గరికి వెళ్ళలేదు, పక్కింటివాళ్ళ రాళ్ళ నెక్లసు, గాజులు తీసిబల్ల మీదపెట్టి, అంతకు ముందు విప్పేసిన చీరె కట్టుకుంటోంది.

"ఏం చెప్పారు వాళ్ళు!" అడిగిం దావిడ.

"నువ్వునాపక్కనే ఉన్నావుగా... మళ్ళీ ఇదేంప్రశ్న?"

"ఆ ముసలాయనతో రోడ్డుకవతల ఏదో మాట్లాడారుగా"

"ఆయన నాతో ఏం మాట్లాడ లేదు... ఇజనీరుగారితో మాట్లాడాడు. నేనివతలికి వచ్చాను"

అరగంట తర్వాత రిటైర్డ్ ఇంజ నీరు స్కూటర్‌మీద వచ్చాడు. ఆయన రిటైరైన తర్వాత ఇప్పటికి పన్నెండు పెళ్ళిళ్ళు చేయించాడు. పెళ్ళి చేయిం చడం సత్కాలక్షేపం... పైగా ప్రజాసేవ. అదీగాక బోళ్ళంత పుణ్యం కూడా వస్తుం దని ఆయనకో గట్టి దురభిప్రాయం ఉంది. హేపీగా తిరిగే తనకి తెలిసిన కుర్రాళ్ళకీ, కుర్రాళ్లని ఓరగా చూసే ఆడపిల్లలకి ఆయన పెళ్ళి సంబంధాలు చూస్తుంటాడు.

"మా ఇంటికి వచ్చేముందు వాళ్ళు నాదగ్గరికి వచ్చారు... అన్నీ చెప్పారు"

"ఇంజనీరుగారికి కాఫీ తీసుకురా..." అన్నాడాయన. ఆవిడ వెళ్ళింది, తన కూడఉండటం వాళ్ళికిష్టం లేదని ఆవిడకి తెలుసు.

"ఎంతలో ఉన్నారు వాళ్ళు!"

"ఇరవై వేలు... పది తులాలబం గారం.."

"అంతడబ్బు నాదగ్గరెక్కడుంది?"

"ఏదో రకంగా సంపాదించాలి... ఆలస్యం చేస్తే లాభం లేదు" అన్నాడు ఇంజనీరు, వయసు మీరితే కట్నం పెరు గుతుందని పరోక్షంగా హెచ్చరిస్తూ..

"ఇరవై వేలంటే కష్టం... పది, పదిహేనైతే పర్వాలేదు"

"కుదరన్నారు... అమ్మాయి బాగుందని తగ్గించారుట"


"తగ్గించే ప్రతి వాడు ఇదే మాట చెబుతాడు"

ఆమె గుమ్మంచాటున నిలబడి వింటోంది, పాతబడిన మాటలన్నీ...

"పదిహేనువేలు, ఐదుతులాల బంగా రానికి ఒప్పిస్తాను... మీరు రెడీయేనా?"

"ఆలోచిస్తాను..."

"ఆలోచించడం ఏమిటి! ఏదో మానవాళికి మహాసేవ చేస్తున్నట్టు...



ాతురు పెళ్ళి... కట్నం ఇచ్చుకోక ్రదు"

"సరే... అంతకంటె పైసా ఇవ్వ ు..."

వాళ్ళ సంభాషణ పూర్తవడం గమ ుచి ఆవిడ మంచి నీళ్ళు, కాఫీ తెచ్చింది.. ుజనీరు కాఫీతాగి వెళ్ళి పోయాడు.

"ఏం చెప్పాడాయన!" అడిగిందా ఏం తెలీనట్టు.

"ఇరవై వేలు, పది తులాల బంగారం డిగారుట... నేను పదిహేను.. ఐదు ులాలిస్తానని చెప్పాను" అన్నాడాయన ఆమె అంతావిన్నదని తెలిసికూడా.

" ఈ సంబంధం కుదిరితే బాగుణ్ణు. ఃబ్బాయి బాగానే ఉన్నాడు. మంచి ఉద్యోగమే చేస్తున్నాడు..." అందా ుడ ఎనిమిదోసారి. ఆయన నవ్వాడు, పెళ్ళిచూపుల కొచ్చిన ప్రతివాడు భార్యకి నచ్చు తున్నందుకు.

వారం తర్వాత ఇంజనీరు కబురుచేశాడు. పద్దెనిమిది వేలు, ఎనిమిది తులాలకి ససేమిరా తగ్గమని చెప్పారని. ఆయన ఆ సంబంధం వదిలేశాడు. ఆవిడ నిరాశ పడింది, తన కర్మ ఇలాతగలడిందని. ఆ బియస్సీ ఫైనలియర్ అమ్మాయి ఏదో దినపత్రికలో వరకట్నం నశించాలని శపిస్తూ విచిత్ర వ్యాసం రాసింది.

ఒక సంవత్సరం గడిచింది. ఇంకో నలుగురు యువకులు ఆమెని చూశారు.. వెళ్ళారు... ఆమె బియస్సీ ప్యాసైంది. ఏం తోచక వీధి మలుపులో ఉన్న సుమిత్రా కమర్షియల్ టైప్ ఇన్‌స్టిట్యూట్‌లో టైప్ రైటింగ్ నేర్చుకుంటోంది.

ఆయన సంబంధాలు చూస్తూనే ఉన్నాడు. తనెంత కట్నం ఇవ్వగలనో చెబుతూనే ఉన్నాడు. ఆవిడ పెళ్ళి చూపులప్పుడు హడావుడి పడుతూనే ఉంది. ఏదో ఒకటి కుదరక పోతుందా అని ఆశగా ఎదురు చూస్తూనే ఉంది.

ఆరోజు సాయంత్రం వచ్చాడు ఇంజనీరు. ఆవిడ కాఫీ ఇచ్చింది, తాగాడు.

నీకో మంచి శుభవార్త... కిందటేడు మనమ్మాయిని చూసెళ్ళలేదూ...ఆంధ్రా ఎలక్ట్రానిక్స్ కంపెనీ కుర్రాడు... అతని తండ్రి మళ్ళీ కబురు చేశాడు"

"ఎందుకూ ఏడాది తర్వాత...!"

"ఇప్పటికైనా మరు గుర్తొచ్చాం, సంతోషించండి... పదిహేను వేలు, ఐదు తులాల బంగారానికి రెడీయేనట.. నీతో చెప్పమన్నారు...."

"ఇప్పుడింత హఠాత్తుగా మా సంబంధం ఎందుకు గుర్తొచ్చిందో"

"అది నేనడగలేదు... ఆయనచెప్పలేదు. ఆ ప్రశ్నలన్నీ మన కనవసరం... మనమ్మాయికి భర్తకావాలి... వాళ్ళకి కట్నం కావాలి"


"ఈ ఏడాదిలో ఎంత మంది ఆడపిల్లల్ని చూశారో..."

"నువ్వుమాత్రం చూడలేదూ, వెయ్యినూట పదహార్లకి ఐయ్యేయస్‌వాడు దొరుకుతాడేమోనని..."

"సర్లె, సర్లె...ఏడాదిక్రితం కట్నం చాలదని వెళ్ళినవాడు ఇప్పుడెందుకు ఒప్పుకున్నాడు!"

"ఊరికే సాగదియకు, ఇది తాడు ముక్క వ్యవహారం... రబ్బరుముక్క కాదు...నీ ఇష్టమో కాదో తేల్చిచెప్పు..."

ఆయనలోపలికి వెళ్ళి భార్యతో



చెప్పాడు... ఆవిడ వెంటనే ఒప్పుకుంది. అమ్మాయికి పెళ్ళికళ వచ్చేసిందని చెప్పి, సందార్భానుగుణంగా ఓపాతసామెత కూడా చెప్పింది. ఆయన బైటికి వచ్చాడు.

"సరే.. మీఇష్టం... మీలాంటి పెద్దవాళ్ళు చెబితే కాదన కూడదు... తాంబూలాల రోజున మనం అనుకున్నంతా ఇస్తాను... తర్వాత మళ్ళీ పేచీ పెట్టొద్దు! చెప్పండి"

"అన్నీ నేను చూసుకుంటానుగా.. పేచీపెడితే పోలీసులతో చెప్పనూ!" అన్నాడు రిటైర్డ్ ఇంజనీరు లేస్తూ.

పెళ్లినిశ్చయమై పోయింది. శుభలేఖ రాయించారు. తాంబూలాలు తీసుకున్నారు.. పెళ్ళి తీరా నిర్ణయించారు.. ఆయన పదిహేనువేలు... ఐదు తులాల బంగారం ఇచ్చాడు. ఆ బంగారంతో పెళ్ళి నాటికి అమ్మాయికి గాజులు చేయిస్తానని వియ్యంకుడు హామీ ఇచ్చాడు. ఆయన్ని బావగారూ, ఆవిడని అక్కగారూ ఆప్యాయంగా రిఫర్ చేస్తూ మాట్లాడాడు కూడా.

ఆ రోజు రాత్రికి పెళ్ళి... ఆయన ఇంట్లో, ఇంటిముందు కోలాహలం... హడావుడి. .. షామియానా, పట్టుచీరెలు... భజంత్రీలు, పిల్లలఅల్లరి, పేకలు, నవ్వులు...

"పెళ్ళికొడుకుని పీటలమీదికి రమ్మనండి" బ్రాహ్మడు చెప్పాడు.

"రాడుట... అతని పెద్ద చెల్లెలు చెప్పింది"

"ఎందుకుట?" గాభరాగా అడిగాడు ఆమె తండ్రి.

"ఆవిడకి ఆడపడుచు కట్నం వెయ్యినూటపదహార్లు ఇస్తే తప్ప అన్నగార్ని పీటల మీదికి పంపదుట"

"పదిహేను వేలు, ఐదుతులాల బంగారం ధారపోశాను కదా... ఇప్పుడిదేమిటి?"

"ఆటలో అరటిపండు"

"ఇప్పటికిప్పుడు వెయ్యినూటపదహార్లు ఎక్కడినించి తేవాలి?"

"మాకేంతెలీదు... గంగలో దూకు... రైల్లో అంత దూరం వెళ్ళి దూకటం కష్టమను కుంటే గోదాట్లో కలిసిపో..."

"అమ్మాయికి బుద్ధి లేకపోతే పెళ్ళి

... వెళ్ళిన్న ఏదో ... " అన్నాడాయన

"... మాట్లాడకండి, బాగుం ..." అందావిడ మెల్లిగా.

"కట్నం, లాంఛనాలప్పుడు అడవ ... కట్నం ప్రసక్తే రాలేదు: ఇప్పటి ... సృష్టించారు ఈ ఉపద్రవం..."

"పోనిద్దురూ... నడుం వరకూ దిగాం... మెడదాకా దిగడానికి భయ మెందుకు?"

"ఇలా బాధ పెట్టి గుంజేవాళ్ళు బాగు పడరు. భగవంతుడు అన్నీ చూస్తూనే ఉంటాడు."

"పెళ్ళి పందిట్లో ఏం మాటలు?"

ఆయన వియ్యంకుణ్ణీ, ఆయన భార్యనీ, వాళ్ళిద్దర్నీ పుట్టించిన వాళ్ళని వాళ్ళిద్దరూ పుట్టించిన వాళ్ళని తిట్టుకుంటూ వెయ్యినూట పదహార్లు తెచ్చి తన కూతురి కాలోమే అడపడుచుకి పంపించాడు, కొత్తచీర, రవికె గుడ్డతో సహా... నవ్వుతూనే...

తర్వాత ఆయన మళ్ళీ భార్యని పక్కకి తీసుకెళ్ళి అన్నాడు.

"వెయ్యినూట పదహార్లకి ఇంతరాద్ధాంతం చేసినవాళ్ళు, మన బంగారంతో గాజులు చేయిస్తారని నాకేం నమ్మకం లేదు."

"చేయించే ఉంటారు.."

"నాకేం నమ్మకంలేదు. చదివింపు లప్పుడు ఇస్తేసరే... లేకపోతే నిలదీస్తాను"

"వద్దొద్దు... పెళ్ళిపందిట్లో గొడవ దేనికి"

"నువ్వు ప్రతిదానికి ఇంతే"

ఆవిడ మాట్లాడలేదు.

పెళ్ళి కొడుకు పీటల మీదికి వచ్చాడు. నెత్తిమీద బెల్లం, జీలకర్ర, తెరవట్టడం, మంగళ సూత్రధారణ, చదివింపులు, అన్నీ సజావుగా సక్రమంగా ముగిశాయి. గాజులకోసం ఆమె, ఆమె తల్లి దండ్రులు ఎదురుచూశారు కాని అవిరాలేదు. భోజనాలయ్యాయి. ఆయన వియ్యంకుడి దగ్గరికి బయల్దేరాడు.

పెళ్ళిపందిట్లో ఇంకో మూల....

"ఈ ముష్టి వెయ్యిన్నూట పదహార్లు తీసుకోవడం మాకిష్టం లేదు పిన్నీ... అన్న పెళ్ళి కోసం బాంబే నుంచి వచ్చిందది. మా వాడే దాన్ని ఒప్పించాడు, ఆడ పడుచుకట్నం అడగమని" చెప్పింది వియ్యపురాలు పక్కనున్న ఓ ముసలావిడతో.


"చెల్లెలి మీద అభిమానం... పెళ్ళప్పుడు ఇవ్వకపోతే ఇంకెప్పుడిస్తారు?"

"బాగాచెప్పారు"

"ఇందాక విడిదింటికి లడ్లు పంపలేదు. పొద్దునెప్పుడో చేసిన చద్ది బజ్జీలు పంపారు, అయినా మేం అవన్నీ అడిగామా?" అడిగింది వియ్యపురాలు.

"పెద్ద మనసు కాబట్టి ఊరుకున్నారు... ఇంకోళ్ళయితేనా," అంది ముసలావిడ. పెళ్ళి కొడుక్కి ఏమీ చదివించ నందుకు ఆవిడకి లోపల గిల్టీగా ఉంది. వియ్యపురాల్ని సమర్థిస్తే ఆ గిల్టీనెస్ తగ్గుతుందని అనుకుంటోంది.

"ఈ దిక్కుమాలిన సంబంధం నాకిష్టం లేదు పిన్నీ... పైసాపైసా చూసుకునే వాళ్ళతో వియ్యమేమిటి?



ఇంజనీరుగారి మాట తీసెయ్యలేక ఒప్పుకున్నాను"

"మీరు తలుచుకుంటే బంగారం లాంటి సంబంధం దొరికేది"

"ఈ ఏడాది నాలుగైదు సంబంధాలు చూశాం... కట్నం బాగానే ఇస్తామన్నారు కాని ఒక్క దానికీ చన్నూ, చంకా సరిగ్గాలేవు - అందుకని ఈ సంబంధానికి ఒప్పుకున్నాం..."

"సర్దుకుపోవాలి.. అన్నీకుదరాలంటే ఎలా?" అంది ముసలావిడ. వియ్యపురాలు ఏదోపనిమీద లేచి వెళ్ళింది.

వియ్యంకుడిని ధాటిగా అడుగుదామనే వచ్చాడాయన. కాని తీరావచ్చాక మాట పెగల్లేదు...

"గాజులు...." గొణిగాడాయన.

"అరె, ఆసంగతే మీతో చెబుదామనుకున్నాను. మర్చిపోయాను... బంగారం మా కంసాలి పర్బ్రహ్మంకి ఇచ్చాం.. పెళ్ళి నాటికి గాజులు చేసిస్తానన్నాడు... మీ అల్లుడు రోజూ ఆయన దగ్గరికి వెళ్ళి రావడమే.... చివరికి ఏం చేశాడో చూశారా ఈ క్షణం వరకు ఇంకా గాజులు పూర్తికాలేదు.

"సర్లెండి.... ఇవాళకాక పోతే రేపు తయారు చేసిస్తాడు...."

"మంచిమాట చెప్పారు... మీమనసు నాకు తెలీదూ" అన్నాడు వియ్యంకుడు నవ్వుతూ.

"ఇంకోముఖ్యమైన విషయం చెబుదామని వచ్చాను...."

"చెప్పండి..."

"వెళ్ళయిపోయింది... అదికాస్తా అయిపోతే...."

"శోభనమా ఇప్పుడేం కుదర్దు"

"అలా అంటే ఎలా బావగారూ, ఈ వారంలోనే మంచి రోజు చూసి...."

"మంచిరోజు కాదు సమస్య... మా వాడి మిత్రుడు..."

"ఏమన్నాడుతను! భోజనం బాగా లేదన్నాడా! మర్యాదలు సరిగ్గా లేవన్నాడా? రాత్రిపేక ముక్కలు తెమ్మంటే మా చిన్నాడు తెచ్చిచ్చాడే" అన్నాడాయన, పెద్దకొడుకు తన అల్లుడి ఇంకో మిత్రుడి బార్ చూపించాడనే సంగతి చెప్పకుండా "అదేంకాదు... మావాడి

[illegible] వస్తానని [illegible] ఇప్పుడు [illegible] నిలబెట్టుకున్నాడు. అకు [illegible] స్కూటర్ చూసి మీ అల్లుడు [illegible] పోతున్నాడు..."

"ఎందుకండీ స్కూటర్లు? పేపర్లలో యాక్సిడెంట్లు చదువుతుంటే రోడ్డు మీదకి వెళ్ళడానికే భయం వేస్తోంది" అన్నాడాయన ఇవ్వనని చెప్పలేక, తర్వాత ఇస్తానని మాటివ్వలేక.

"ఏమో నేనెంత చెప్పినా వాడు వినడంలేదు. స్కూటరనే కలవరిస్తున్నాడు. కట్నం, బంగారం, లాంఛనాలు కరెక్టు గానే ఇచ్చారు, పెళ్ళి బాగానే చేశారు, ఇప్పుడు స్కూటర్ అడగడం బాగుండదని ఎంత చెప్పినా వినడం లేదు, కావాలంటే మీరే వెళ్లి మాట్లాడి రండి"

ఆయన వెళ్ళారు... పెళ్ళికొడుకు పెళ్ళికొడుకులాగానే ఉన్నాడు. ఆరోజే గీసిన గడ్డం, తలంటుకున్న జుట్టు, కిందికి వాలిన మీసాలు, తెల్లలుంగీ... మంచం మీద పడుకుని వీక్లీ చదువుతున్నాడు.

"మీరు... స్కూటర్... అడిగా రని... మీనాన్న చెప్పారు.."

అగాడాయన- అల్లుడితో మొదటిసారి స్కూటర్ గురించి మాట్లాడి వచ్చినందుకు తనని తానే శపించుకున్నాడు..

"మా నాన్న మాటల్లో అబద్ధమేం లేదు... నేను స్కూటర్ అడిగాను... నాకోసంకాదు, మీ అమ్మాయికోసం...".

"ఇప్పటికే చాలా ఖర్చయింది. పెళ్ళికి నలభై వేలవుతుందను కున్నాను.. యాభై వేలయింది"

"స్కూటర్ ఇస్తే ఇంకోపదిహేను వేలవుతుంది. అంతేగదా"

ఆయన అల్లుణ్ణే బతిమలాడదామను కున్నాడు కాని, పెద్దచెల్లెలు చెప్పిందని పీటల మీదికి రానివాడు, కాబోయే భార్య గాజుల గురించి కన్వీనియెంట్‌గా మరిచిపోయిన వాడు, తన గోడు విన డని గ్రహించాడు.

ఆయనో డబ్బున్న మిత్రుడి దగ్గ రికి వెళ్ళాడు, అప్పుతెచ్చారు, అతనా సాయంత్రము కొత్త స్కూటర్ కొను క్కున్నాడు. తండ్రి అలా నానా అవస్థలు పడటం ఆమె గమనిస్తూ, గ్రహిస్తూనే ఉంది.

మూడు రోజుల తర్వాత శోభనానికి ముహూర్తం పెట్టించారు ఆయన, వియ్యం కుడు, బ్రాహ్మడు కూర్చుని, అంతకు ముందేమీ జరగనట్టు.

ఆగది గోడలుతెల్లగా ఉన్నాయి.


మెల్లిగా, మెత్తగా తిరుగుతున్న సీలింగ్‌ఫాను తెల్లగా ఉంది.. డబుల్‌కాట్ మీదున్న దుప్పటి తెల్లగాఉంది. పక్క స్టూలు మీద తెల్ల సాసరులో నిలబడ్డ పాలగ్లాసు తెల్లగా ఉంది. పక్క మీద మల్లెపూలు తెల్లగా ఉన్నాయి.

కిటికీ లోంచి పడుతున్న వెన్నెల, గోడ మీది ట్యూబులైటు, దాని కాంతి తెల్లగా ఉన్నాయి.

ఆ గదంతా తెల్లతెల్లగా మలివెచ్చగా ఉంది.

డబుల్ కాట్ మీద కూర్చున్న అతను , గుమ్మం దగ్గర నిలబడ్డ ఆమె తెల్లని బట్టల్లో ఉన్నారు.

అతను నవ్వాడు, ఆనవ్వు తెల్లగా ఉంది.



ఆమె నవ్వింది, ఆ నవ్వూ తెల్లగానే ఉంది.

వాళ్ళిద్దరికీ అంతకు ముందు రెండు క్షణాల క్రితము వెన్నెలలో అభిషేకం చేయించినట్టు తెల్ల తెల్లగా మెరిసిపోతున్నారు.

అతను మంచంమీంచి లేస్తు నవ్వాడు మళ్ళీ, గర్వంగా.. మృదువుగా... మత్తుగా...

ఆమె గుప్పెం దగ్గర్నించి కదలకుండా నవ్వింది మళ్ళీ, సిగ్గుగా... మృదువుగా... మత్తుగా.

"ఎందుకు నవ్వుతున్నావు!" అడిగాడతను.

ఆమె జవాబు చెప్పకుండా నవ్వింది, పెదాలు విడీ విడివడ కుండా. అతనామె దగ్గరికి వెళ్ళాడు.. ఆమె అతని వైపు కెళ్ళబోయి ఆగి పోయింది.

"ఏందుకానవ్వు!" అడిగాడు తను మళ్ళీ, ఆమె భుజాల మీద చేయివేస్తూ..

"ఏం లేదు.. మీరెందుకు నవ్వుతున్నారు?"

"పెళ్ళి చూపుల్లో మొదటి సారి న్ను చూడగానే ప్రేమించాను. ఈమెని పెళ్ళిచేసు కుంటే బాగుండుసను కున్నాను. నేవను కున్నట్టే పెళ్ళయింది. ఈ సంగతి చెబితే బాగుండునను కున్నాను. నేననుకున్నట్టే పెళ్ళయింది. ఈ సంగతి చెబితే పెళ్ళి చూపుల్లో ప్రేమిచారా అని నవ్వుతావే మోనని అనిపించింద. దాంతో నాకు నవ్వొచ్చింది"

"నేనూ అంతే.. మన పెళ్ళి చూపులైన మర్నాడు ఇంజనీరుగారింటికి వెళ్ళాను కాని మీప్రస్తావన ఎలా తీసుకు రావాలో అర్థం కాలేదు నాకు. రెండు మూడు సార్లు ఆంధ్ర ఎలెక్ట్రానిక్స్ అన్నాను, సందర్భం పాడు లేకుండా. దాంతో ఇంజనీరు గారు గ్రహించారు. మీకు నేను బాగా నచ్చానని చెప్పారు. ఆసంగతి మీతో చెబితే ఎలా ఉటుందా అని ఆలో చిస్తుంటే నవ్వారు. ఆ సంగతి మీతో చెబితే ఎలా ఉటుందా అని ఆలో చిస్తుంటే నవ్వొచ్చింది.

అతను ఇంకోసారి నవ్వుతూ, ఆమె భుజాల మీద వేసిన చేతుల్ని కిందికి జార్చాడు.

ఆమె మరోసారి నవ్వుతూ అతనికి దగ్గరగా వచ్చి హత్తుకు పోయిరేది. ఎవరు చెబుతారు వాళ్ళతో, నవ్వకండి, ఇది విషాదమని?

కాకాని చక్రపాణి & వి.నాగరత్నకుమారి రాసిన

"మొగలి-మల్లె" కథ

ఫిబ్రవరి 'జ్యోతి'లో......

ఫీచర్స్...ఫీచర్స్......

- రాజకీయాలలో గుణపాఠాలు
- ఉపేంద్రను 'అన్న' కత్తిరిస్తారా?
- చాట్లతో ఇంటరూవ్యూ
- తెరవెనుక తారల గాథలు
- నందివాడభీమారావు 'భీముఖండం'
- రచయిత్రులతో కాసేపు...
- 1990లో గ్రహగతులు

సుప్రసిద్ధ నటుడు, దర్శకుడు, నాటక ఉపాధ్యాయుడు



శ్రీ చాట్ల శ్రీరాములు

ఆధునిక తెలుగు నాటక రంగంలో దర్శకుడికి ఒక ప్రత్యేక స్థానం కల్పించిన వారిలో శ్రీ చాట్ల శ్రీరాములు ముఖ్యులు. రంగస్థల - టి.వి - సినీ నటుడిగా, రంగస్థల దర్శకుడిగా, నాటక ఉపాధ్యాయుడిగా శ్రీ శ్రీరాములు ఆంధ్రదేశంలో అందరికి పరిచితులు. ఆయనతో మా ప్రత్యేక ప్రతినిధి జరిపిన ఇంటర్వ్యూను 'జ్యోతి' పాఠకులకు అందిస్తున్నాం.

జ్యోతి: **1964లో అనంతపూర్‌లో జరిగిన ఆంధ్రనాటక కళాపరిషత్‌లో మీదర్శకత్వంలో ప్రదర్శింపబడ్డ 'మరో మొహెంజొదారో' నాటకం ఆధునిక తెలుగు నాటక రంగంలో ఓ TREND SETTER అంటారు! మీ రేమంటారు?**

చాట్ల: *అవును! ఆమాటనిజమే! అదినిజంగా Trend setter అయింది. ఆరోజుల్లో నాటకాలకి విపరీతంగా sets వేశేవారు. ఈ sets మార్చడికి నాటకాల మధ్య కాలంలోనూ - రంగాల మధ్య కాలంలోను చాలా Time పట్టేది. ఈ ఇబ్బందుల నుండి బయట పడటానికి ఓ కొత్త టెక్నిక్ కనిపెట్టాల్సి వచ్చింది. అప్పటికే నాకున్న నాటక శాస్త్ర పరిజ్ఞానాన్ని దృష్టిలో ఉంచుకుని, జర్మన్ నాటక ప్రముఖుడు BERTLOT BRECHT చెప్పిన ALIENATION అనే థియరీని, మన సంస్కృతనాటక సంప్రదాయాన్ని అనుసరించి నేను రూపొందించిన Technique ని రచయిత N.R నందితో చెప్పాను. అతనొక మంచి Subject ని develop చేసి ఈ Technique సహాయంతో ప్రదర్శించేలా రచన చేశారు. రంగస్థలం మీద ఏ పరికరాలు లేకుండా, నటుల చేతుల్లో ఏసామాగ్రి లేకుండ నాటకం అంతా MIMING లో నడుస్తుంది. out of sheer necessity తో పుట్టిన ఆ ప్రయోగం ఓ సంచలనాన్ని సృష్టించింది. అయితే ఆ తర్వాత చాలామంది, ఆ Technique అర్థం తెలుసు కోకుండా, అవసరం ఉన్నా లేక పోయినా ప్రయోగించి భ్రష్టు పట్టించారు.*

జ్యోతి: **THORONTON WILDER రాసిన 'OUR TOWN' అనే నాటకంలో ఉన్న శిల్పం మరో మొహెంజొదారోలో కనిపిస్తుంది కదూ!**

చాట్ల: *అవును! తప్పకుండా! ఆనాటకం నన్ను బాగా inspire చేసింది.*

జ్యోతి: **ఇంతగొప్ప నాటకాన్ని తెలుగు నాటకరంగానికి అందించిన తర్వాత మీరు 1970లో LONDON వెళ్ళి British Drama League (B.D.L)లో చదివి, అనేక దేశాల్లో నాటక రీతులు పరిశీలించి భారతదేశం తిరిగొచ్చారు. ఆతర్వాత మీరు మొహెంజొదారో లాంటి trend setter ని ప్రదర్శించారా!**

చాట్ల: *చేశాను. Peter Shaffer రాసిన Black Comedy...*

జ్యోతి: **అవును. 'డామిట్ కథ అడ్డం తిరిగింది' గా మీరు ఆనాటకాన్ని తెలుగులో ప్రయోగించారు. కాని అది trend selfer కాలేక పోయిందిగా...**

చాట్ల: *కాలేక పోయింది. కాని It threw a new challenge to the Actors.*

జ్యోతి: **దాని తర్వాత ప్రదర్శించిన 'త్రిజాకి యమదర్శనం' 'Go to Hell' 'సీలిడిపాలు' లావాలో ఎర్రగులాబి' 'ఆషాఢ మేఘం' 'యాంటిగొని' 'లా ఒక్కింతయు లేదు' 'పాపం - ఉరితీస్తారు కాబోలు' మొదలయిన మంచి ప్రయోగాలు చేశారు. కాని ఇవేమి తెలుగు నాటకరంగంలో ఒక ఒరవడిని ప్రవేశపెట్ట లేదుకదా!**

చాట్ల: *కావచ్చు. కాని నేను విదేశాల నుండి తిరిగొచ్చాక నాటకం మీద ఒకకొత్త ఆలో*

నన ఇచ్చాను. ఒక *Fresh look* తో భారతీయ నాటకరంగాన్ని చూశాను. అప్పుడే 'త్రిజాకి యమదర్శనం' పుట్టింది. నేను సాంకేతికంగా పెరగడానికి నా *BDL* చదువు దోహద పడింది.

జ్యోతి: మరేమి అనుకోనంటే ఓ ప్రశ్న.

చాట్ల: నేనెప్పుడూ అనుకోను. అడగండి

జ్యోతి: మీరు గొప్ప దర్శకులు కాని గొప్పనటులు - కాదంటారు కొంతమంది...

చాట్ల: నేను నటుడిగా స్థిరపడి ఉంటే గొప్పనటుడిని అయి ఉండే వాడిని. నాని జ్ఞానాన్నంతా నాపాత్రల కే పరిమితం చేసుకునేవాడిని. దర్శకుడిని కావడం వల్ల నాజ్ఞానాన్ని అందరి నటులకి పంచాలి. ఈ నటులను తయారుచేసే *Process*లో నాలోని నటన తగ్గి ఉండొచ్చు. అయినా నేను రంగస్థలంమీద, *T.V.* సినిమాలలోనూ నటించాను. నాకు నాదర్శకులకి తృప్తినిచ్చాను.

జ్యోతి: మంచి దర్శకుడు కావడానికి అతను మంచినటుడు కావాలంటారా!

చాట్ల: అక్కర్లేదు. దర్శకుడికి నటన గురించి కొంత తెలిస్తే చాలు. వీందుకంటె అతనికి నాటకంలోని అన్ని అంశాలు తెలిసుండాలి. మన తెలుగు నాటక పోటీల వల్యమా అని దర్శకుడే ముఖ్యపాత్రలు ధరించేస్తున్నాడు. అందువల్ల దర్శకుడు తప్పకుండా మంచినటుడు కావాలనే దురభిప్రాయం మన వాళ్ళల్లో ఉంది.

జ్యోతి: మీరు ఇక్కడ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నాటక ఉపాధ్యాయులుగా ఉన్నారు కదా! క్లాస్ రూమ్‌లో పాఠాలు చెప్పి నటుడిని తయారు చేయవచ్చా?

చాట్ల: *Academic background is a must to become a good actor.* అయితే మాడిపార్ట్‌మెంట్ దురదృష్టవశాత్తు ఓ *Adult Education Centre* అయింది. సరయిన వయసులో ఈ *Acting schools*లో చేరే విద్యార్థులు ఇక్కడి 'థియెరిటికల్ నాలెడ్జి' తోబాటు ఇచ్చే *practical training* వల్ల తప్పకుండా మంచినటులవుతారు. *Actors made, they are not born.*

జ్యోతి: అయితే పూర్వపు నటులు రాఘవ, స్థానం, యడవల్లి, బందా... మొదలైన వారంతా మహానటులు కాలేదా? వారంతా ఏం చదివారు? అని చాలామంది అంటుంటారు. వారికి మనం ఏం సమాధానం చెప్పాలి?

చాట్ల: ఇక్కడ రెండు విషయాలున్నాయ్. శిక్షణ పొందిన వారంతా *Great Actors* కాలేరు. అలాగే శిక్షణ లేని వారు కూడా *Great Actors* కాలేరు. *National school of Drama* లోనూ, *Film Institutes*లోనూ శిక్షణ పొందిన నజీరుద్దీన్‌షా, ఒంపూరి, శతృఘ్నసిన్హా మొదలయిన వారు ఆశిక్షణ లేకపోతే ఎక్కడుండేవారు ఈ శిక్షణాలయల్లో ముఖ్యంగా శిష్ట రక్షణ జరక్కపోయినా, దుష్ట శిక్షణ జరుగుతుంది. నటుడు ఏ తప్పులు చెయ్యకూడదో తెలుసుకుంటాడు. అదిమాత్రం నిజం. నావిషయమే తీసుకోండి. నేను *B.D.L*లో

చదివిన తర్వాత 'అయ్యో ఈ విషయాలు నాకు ముందే తెలిసుంటే, నా పూర్వపు నాటకాలు ఇంకా బాగావేసి ఉండేవాడినే' అని పించింది. 1950 లో నేనునాటకరంగ ప్రవేశంచేస్తే 1970 దాకా నాకి *Education:* లేదు. అప్పుడు నేర్చు కున్నది నేను *Process*లో పెట్టడానికి ఈ ఇరవై సంవత్సరాలూ సరిపోలేదు. ఇంకాచాలా వుంది.

జ్యోతి: మీరు నాటక రంగంలోకి రావడానికి ఎవరి ప్రోద్బలం అయినా ఉందా?

చాట్ల: నేను కాలేజిలో చదువు కునే రోజుల్లో ఓసారి ఏదో ఓ *Function*కి కొందరు విద్యార్థులు నాటకం వేశారు. మర్నాడు అందులో పాల్గొన్న నటులను మిగతా విద్యార్థులు గుంపులు గుంపులుగా నిలబడి మాడటం, *Congratulate* చేయడం చూశాను. అప్పుడనిపించింది నాకు మనిషికి *individual recognition* కావాలంటే వాడు ఏదో ఒక *Field*లో ఉండాలి అని, నాకు రాజకీయాలు తెలియవ్. ఆటల మీద శ్రద్ధలేదు. సంగీతం రాదు. కనుక నాటకం వేస్తేనే మంచిదని కొందరు మిత్రులను కలుపుకుని ఓ నాటిక వేశాం. నాటకంలో నటించిన తర్వాత కలిగిన ఆ ఆనందం - తృప్తి నన్నీ స్థితికి తీసుకొచ్చాయి.

జ్యోతి: ఆ తర్వాత **Encourage** చేసినవారు...

చాట్ల: ప్రత్యక్షంగా శ్రీ *K.* వెంకటేశ్వరరావు. పరోక్షంగా రాజారావు, డాక్టర్.గంగాధరరావు, కొప్పరపు సుబ్బారావు, ప్రఖ్యశ్రీ రామమూర్తి, శ్రీనివాస చక్రవర్తి, *K.V.*గోపాలస్వామి నాయుడు, *A.R.*క్రిష్ణ.... వీరందరి సాంగత్యం నన్ను *Theatre*లో ఉంచేసింది.

ప్రేమ-పైకం

తెరమీద హీరోయిన్‌ని కావలించు
కొని ఎంతో ప్రేమ ఒలక బోస్తున్నాడు
హీరో.
"ఆ హీరోలా మీ రెప్పుడూ నాతో
అలా లవ్ చేయరేం?" అనిగద్దించి నల్ల
డిగింది భార్య.
"అలా లవ్ చేసినందుకు ఆహీరోకి
ఎన్నిలక్షలు ఇస్తారో తెలుసా?" అన్నాడు
అసహనంగా భర్త.

-పి.హిమజాదేవి.

కొస్ట్

సెక్రట్రీ:- "సార్! మీ ఆజ్ఞను
సారం బడిపిల్లలకు అన్నం,
సాంబార్ సరఫరా
చేస్తున్నాం."
మంత్రి:- "గుడ్!"
సెక్రట్రీ:- "అబ్బే! అదిచాలా కాస్ట్
సార్!"

పి.హిమజాదేవి.

జ్యోతి: మీరు 'మొదిగుండాలు' 'స్వప్న' 'న్యాయంకావాలి' 'శ్రీవారిముచ్చట్లు' మొదలయిన సినిమాల్లో మంచిపాత్రలే నటించారు కదా! ఆ రంగంలో **Actor** గా సిరపడలేక పోయారా!

చాట్ల: అక్కడ *Planning* చాలా తక్కువండి. నా ఉద్యోగం వదిలి అక్కడ తిరిగే వయసూ కాదు. నాబాధ్యతలు నన్ను సినీరంగానికి వెళ్ళనివ్వలేదు.

జ్యోతి: మీరు నాటకం, **T.V.** సినిమా, **Radio** - అన్ని ప్రక్రియాలలోనూ నటించారు కదా! ఈ **diffrent media** లలో నటించడంలో ఏమన్నా ఇబ్బందులుంటాయా?

చాట్ల: దేని *limitations* దాని కున్నాయ్. అవి తెలుసు కున్నవాడు ఎక్కడైనా రాణిస్తాడు. లేనివాడు *fail* అవుతాడు. నామటుకు నేను అన్నింటిలోనూ *satisfactory* గా నేవనిచేశాను. సినిమాల్లో నటించడం ఒకొత్త మారుతీ కారుని నడిపినట్లయితే, రంగస్థలం మీద నడిపించడం ఒ పెద్ద *loaded lorry* ని నడిపినట్లుంటుంది. ఇక్కడ *Technique* కి *adopt* కావడం ముఖ్యం.

జ్యోతి: ఆంధ్రనాటక కళా పరిషత్ లో మీరుపొందిన బహుమతులు.

చాట్ల: *1958 'విముక్తుడు' నాటిక లోనూ, 1962లో 'పుణ్యస్థలి' నాటికలోనూ* ఉత్తమనటుడి బహుమతులు పొందాను.

జ్యోతి: నాటక ఉపాధ్యాయులుగా ఉన్న కొందరు పరిషత్ నాటకాలు వేరని వారి శిక్షణాలయాల్లో ప్రదర్శించే నాటకాలు వేరని అంటుంటారు. రెండిటికి తేడా ఏమైనా ఉందా!

చాట్ల: పరిషత్ నాటకాలలో కొన్ని *'GIMMICS'* ఉంటాయి, ఉండాలి కూడా! అలాగే నటనలో కొంత *MELO DRAMA* మోతాదు ఎక్కువగా ఉంటుంది. అది ఈ *Education Theatre*లో ఉండవ్. ఇక్కడ ఏ *limitations,* పరిషత్‌లలో లాగా ఉండవ్. మా విద్యార్థుల నటనలో *approach to character, truthfulness* (నిజాయితీ) ఉంటాయ్. పరిషత్ నాటకాన్ని ఓ *commercial* సినిమాతో పోలిస్తే, మా విద్యార్థుల నాటకాలని *award winning art film* తో పోల్చవచ్చు.

జ్యోతి: పూర్వం సినిమా వచ్చి నాటకాన్ని వెడగొట్టిందన్నారు. ఇప్పుడు **T.V.** వచ్చి నాటకాన్ని చంపేసింది అంటున్నారు. **T.V.**మూలంగా నాటకం జనాన్ని ఆకర్షించలేక పోతున్నది అంటున్నారు. మీ అభిప్రాయం!

చాట్ల: టి.వి. ని బద్దలు కొట్ట గలిగే నాటకాన్ని రాయగల - రచయితను గాని, నటీనటులను కాని నాకు చూపించండి. క్రమశిక్షణతో, నిజాయితీతో నాటకాన్ని వేద్దాం. అప్పుడీ ప్రశ్న అడగండి. *Nothing can beat theatre* అదొక్కటే జీవితాన్ని చూపించ గలిగేది. చూస్తున్న వారిలో *Direct* గా *Inter action*

కలిగించే మహత్తర శక్తి ఒక్క నాటకానికే ఉంది. ఓ దేశ సంస్కృతినీ, సభ్యతని నిజంగా చూపించ గలిగేది నాటకం ఒక్కటే.

జ్యోతి: ఏ దేశంలో నైనా నాటకరంగం అభివృద్ధి కావడానికి అంటే కనీసం **Basic Infrastructure Develop** చెయ్యడానికి ప్రభుత్వ సహాయమో, ప్రయివేట్ రంగం **adopt** చెయ్యడమో జరుగుతుంది కదా. ఈ దేశంలో రెండూ లేక పోగా, మరీ మనరాష్ట్రంలో పూర్వపు ప్రోత్సాహం కూడా లేకుండా పోతుంది. ఈ **problem** ఎలా **solve** కావాలంటారు - అవుతుందంటారా?


చాట్ల: *It's a million dollar Question!* మీరు కాని, నేను కాని, మనమంతా కలిసి కాని ఒక సూచన చేస్తే ఈ *problem solve* కాగలిగే పరిస్థితులు లేవు. అందుకు *state* ముందుకు రావాలి!

జ్యోతి: మన తెలుగు నాటకానికి జాతీయస్థాయిలో ఎందుకు గుర్తింపు రావడం లేదు!

చాట్ల: దీనికి కారణం మనమే! మన నాటక రంగంలోని ప్రముఖులే జాతీయ స్థాయిలో మన నాటకాల ప్రదర్శనలని ఏర్పాటు చేయలేకపోయారు - చేయకలిగి ఉండి కూడా! అలాగే మరో పెద్దమనిషి జాతీయ స్థాయిలో ఓ పత్రిక కిచ్చిన ఇంటర్యూలో - మన నాటకాన్ని గురించి చాలా తక్కువ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. మరి మనకి ఎలా గుర్తింపు వస్తుంది - చెప్పండి.

జ్యోతి: ఆంధ్రదేశంలో మీకు ఎంతో మంది అభిమానులున్నారు. అలాగే మీరభిమానించేవారు ఈ రంగంలో ఎవరయినా ఉన్నారా!

చాట్ల: *I look at people more objectively. Practical approach* తో నాటకాలు ప్రదర్శించే *A.R.*క్రిష్ణగారు, గొప్ప నాటకోపాధ్యాయులు, దర్శకులు *and a great visionary* డా. *M.*నాగభూషణశర్మగారు, మూరేళ్ళ నాటక



చరిత్రను డాక్యుమెంటరీగా రంగస్థలంపై ప్రదర్శించిన *DSN* మూర్తి, ఇంకా కార్యనిర్వాహకుడిగా రచయితగా స్వర్గీయ డా॥గంగాధరరావు, నటుడి.- స్వర్గీయ కె.వెంకటేశ్వరరావు, క్రమశిక్షణకు మారుపేరయిన దర్శకులు స్వర్గీయ డా॥ గరికిపాటి రాజారావు, ఈనాడు నూతన ప్రయోగాలుచేస్తున్న *L.*సత్యానందం, రామనాథం, దేశిరాజు హనుమంతరావు మొదలయిన వారంతా నేను అభిమానించే వారే *These people have got great vision than me* అనిపిస్తుంది.

జ్యోతి: మీరు చాలా తృప్తిగా **Theatre** లో ఉన్నారు. ఇష్టమైన ఉద్యోగం చేస్తున్నారు. దర్శకుడిగా, అన్ని ప్రక్రియలలోనూ నటుడిగా గుర్తింపు పొందారు. ఆంధ్రదేశంలో ఎంతో మంది శిష్యులను తయారు చేశారు. ఇంక జీవితంలో మీకు మిగిలిన కోరిక ఏమిటి?

చాట్ల: పాఠశాల స్థాయి నుండి నాటక శిక్షణ ప్రారంభం కావాలి. అందుకు ప్రభుత్వం ఒ పాలసీని పథకాన్ని రూపొందించాలి. తెలుగు విశ్వవిద్యాలయం వారికి ఒక *full time course in Drama* ప్రారంభించమని ఒ *Proposal* ఇచ్చాం. అందుకు వైస్ ఛాన్సలర్ గారయిన డా॥సి. నారాయణరెడ్డి గారు అంగీకరించారు. అక్కడ శిక్షణపొందిన వారు ఇతర పాఠశాలలోనూ, కాలేజీలలోనూ, నాటక ఉపాధ్యాయులుగా పనిచేసే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తే - నాకంటె సంతోషించేవారు మరొకరుండరు. అప్పుడు నా జన్మ ధన్యమయినట్లే!

కళ్ళుతిరిగించిన పోల్ సర్వే

ఇంత పెద్ద విస్తీర్ణం, కుల, మత, జాతులు, మూమారు 60కోట్ల జనాభా గలిగిన దేశంలో కొద్ది నియోజకవర్గాలలో అతి...అతికొద్ది మంది అభిప్రాయాలుతెలుసుకొని, వాటికి పర్సెంటేజ్‌లు కట్టి, ఫలానా పార్టీకి ఇన్ని సీట్లు వస్తాయని చెప్పడం పెద్ద సాహసమే. 'ఇండియాటుడే' పక్షపత్రిక కోసం ఇటువంటి సర్వే నిర్వహించిన సర్వే నిపుణుడు ప్రణయ్ రామ్ కాంగ్రెస్ కు 195 సీట్లు వస్తాయని చెప్పారు. చివరకు 193 వచ్చాయి. ఏ పార్టీకి మెజారిటీ రాదని చెప్పారు. రాలేదు. బి.జె.పి, సి.పి.యం పార్టీల సహాయంతో జనతాదళ్ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయవచ్చు నన్నారు. అలాగే జరిగింది. ఈ సర్వే ఫలితాలు ఇంత ఖచ్చితంగా రావడం పట్ల మేధావులు చిత్తరపోయారు.



ఎ. పండరీనాథ్

ఒక సినిమా నటునితో ప్రొడ్యూసర్ ఇలా అంటున్నాడు - ఈ "చిత్రంలో నీదో పెద్ద ధనవంతుని పాత్ర. నీకో పెద్ద బంగళా వుంటుంది. ఆపట్టణంలో ఇంకా నీకు మూడు బంగళాలుంటాయి. ఇంటినిండా నౌకర్లూ, ఇల్లంతా సంపదతో నిండి వుంటుంది. ఎన్నో గోదాములు ధాన్యంతో నిండి వుంటాయి."

ఆ చిత్రంలోని తనరోల్‌ను గూర్చి అంతా విని ఆనటుడు "చిత్రంలో తనకిచ్చిన పాత్ర చాలా బాగుంది, అయితే ఓ పదిరూపాయలిప్పించండి నాకు, కడుపు నిండా భోంచేసి వస్తాను" అని నిర్మాతను అడిగాడు.

ఏదో కల్పించి చెప్పినట్లు అనిపించే ఈ సంఘటన చిత్ర సీమకు సంబంధించిన నిజమైన సంఘటనే

కోట్లాది మందిని ఊహా లోకంలో విహరింప జేస్తూ పులకింప జేసే కళాకారుల నిజ జీవితాలు ఎంతో కఠోరమైన చేదు జీవితాలని చెప్ప వలసి వుంటుంది. ప్రతి యేడూ దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వేలాది మంది యువతీ యువకులు ఎన్నో కలలు కంటూ బొంబాయికి వచ్చి చేరుకుంటారు. ఐతే వారిలో ఏ ఒకరికో, ఇద్దరికో మాత్రమే సినిమాల్లో అవకాశం దొరుకుతుంది. మిగిలిన వారు ఎప్పటికైనా దొరకక పోతుందా అనే ఆశతో అక్కడే ఎదురు చూస్తూ కాలం గడుపుతుంటారు. ఇక వారు మరేదైనా బిజినెస్‌లో చేరిపోయి కాలం గడుపు తుంటారు.

అయితే చిత్రసీమలో చేరిన వారంతా ఇక సుఖ సంతోషాలతో కాలం గడుపుతున్నట్లేనా? వారి జీవితాలన్నీ వెలుగు జిలుగులతో నిండి పోతాయా? వారంతా సంపన్నులై పోయి విలాసంగా బ్రతుకుతూ వుంటారా? అని అడిగితే! ఈ క్రింది విషయం చెప్పాల్సి వస్తుంది-

నలభై సంవత్సరాల క్రితం 'కుక్కూ' అనే ఎంతో పేరు పొందిన డాన్సర్ వుండేది. ఆరోజుల్లో కుక్కూ డాన్సర్ లేని సినిమా వుండేదే కాదు. కేవలం ఆవిడ డాన్స్ కోసమే సినిమాకు వెళ్లే వారు చాలామంది. అలాంటి నటి ఎంతో సంపాదించింది. విలాసంగా బ్రతికింది, కాని చనిపోయే దశలో బట్టలు కుట్టుకొని వచ్చిన కూలీ డబ్బులతో బ్రతక సాగింది. స్టేజిపై డాన్స్‌చేస్తూ అందరినీ అలరింపజేస్తూనే కాలుజారి పడి పోయింది. ఫలితంగా కాలు విరిగింది. అయితే చివరి దశలో కాలునయం చేయించు కోవడానికి డబ్బులేక ఆవిడ ఎంతో బాధ పడింది.

కుక్కూ తరువాత ఆస్థానాన్ని 'హెలెన్' ఆక్రమించు కుంది. రెండవ ప్రపంచ యుద్ధం కాలంలో హెలెన్ రంగూన్ నుండి పారిపోయి బొంబాయికి వచ్చింది. ఈవిడ గాడ్ ఫాదర్ పి.ఎన్. అరోడా అప్పట్లో నిర్మాత. హెలెన్ సినిమాల్లో డ్యాన్సర్‌గా నటించి ప్రేక్షకులను ఉర్రూతలూగించ సాగింది-.


ఇక ఆవిడ సంపాదించిన దానిని పి.ఎన్ అరోడా ఇరవై ఏళ్లపాటు కూర్చొని తింటూ ఆస్తి నంతా హరింప జేశాడు. కొత్త కొత్త డాన్సర్‌లు రాగానే హెలెన్ పని అయిపోయింది. కెరీర్‌తో పాటు డబ్బంతా ఊడ్చుకు పోయింది. ఇపుడు హెలెన్ రచయిత సలీం ఖాన్‌కు రెండవ భార్య.

ఈ గాడ్ ఫాదర్లు కూడా భలే వారే ఇక! సినిమాల్లో ఛాన్స్ కోసం బొంబాయికి వచ్చే చిన్నారులకు ఇలా చాలామంది గాడ్ ఫాదర్స్ అయిన వారున్నారు. తమ కూతుళ్లను తొందరగా హీరోయిన్లను చెయ్యమని ఊళ్ల నుండి వచ్చిన తల్లి దండ్రులు అమ్మాయిలను వీరి చేతుల్లో పెడతారు. నమ్మి వెళ్తారు.

ఇలాంటి గాడ్ ఫాదరే అనంత స్వామి. అభినేత్రి హేమామాలిని ఈ గాడ్ ఫాదర్ దగ్గరే "డ్రీంగర్ల్" అయి పోయింది. అయితే హేమామాలిని ఈ గాడ్ ఫాదర్ కోసమే ఎదురు చూస్తున్నది. ఎందుకంటే తనను నమ్మించి తన ఆస్తి కంతా ఎసరు పెట్టాడీయన. ఒక బాండ్ మీద సంతకం తీసుకున్నాడు. దీని ప్రకారం ఆవిడ నటన ద్వారా సంపాదించిన దాంట్లో సగం ఈయనకే చెందుతుంది. సినీ ఫీల్డులో హేమామాలిని అలా అలా నిలదొక్కు కుంటూ వుంటే ఈయన బ్యాంక్ బ్యాలెన్స్ పెరుగుతూ పోయింది. హేమామాలిని ఎంతో టాప్‌కు ఎదిగి పోయింది. కాని ఆదాయం మాత్రం సగమే దక్క సాగింది. అనంతస్వామి చెర వదిలిన తరువాతనే ఈ స్వప్న సుందరి బాధలన్నీ తొలగి పోయాయి. హేమామాలిని ఇలా అయిదు సంవత్సరాలు బాధ పడింది.

అయితే గాడ్ ఫాదర్‌ల సంరక్షణలో పెరగని మరి కొందరు హీరోయిన్ల జీవితాలు కూడా అంధకారంలో కూరుకు పోయాయి. సారిక, సులక్షణా పండిట్‌ల జీవితాలు ఇలాగే అంధకారంలో కలిసి పోయాయి. సారిక నాలుగవ యేట నుంచే తల్లిని కూడా పోషించ సాగింది. పెరిగిన తరువాత సారికకు మంచి మార్గదర్శకత్వం దొరకలేదు. సారికను తల్లి డబ్బు ఆశకోసం ఓ మాయా జాలంలో పడవేసింది మళ్లీ బయట పడకుండా-

కమల్ హాసన్ జీవితంలో ప్రవే



శించేంత వరకు సారిక బొంబాయిలోని ఎన్నో ఇండ్లు మార్చింది. జుహూలో పెద్దఫ్లాట్ వున్నప్పటికీ పేయింగ్ గెస్ట్‌గా ఎన్నో ఇండ్లు తిరిగింది. లింకింగ్ రోడ్‌లో తక్కువ ఖరీదు చేసే గుడ్డలను కొనుక్కున్న రోజులు కూడావున్నాయి.

ఇక సులక్షణా పండిట్ శాస్త్రీయ సంగీతగాయని. మంచిగాయని గా పేరుతెచ్చుకుంది. మంచి అందగత్తె కూడాను. ఈవిడలా అందంగా లేని తారలెందరో ఫీల్డులో రాణించారు. కాని సులక్షణా రాణించలేకపోయింది. కారణం ఒక్కటే - ఈవిడ వేలుపట్టుకొని ముందుకు నడిపించే వారు లేక పోవడమే - కొంత కాలం స్టేజి ప్రోగ్రామ్స్ కూడా ఇచ్చింది. ఇప్పుడు ఈవిడ అన్నదమ్ములంతా తమ తమ జీవితాల్లో లీనమై వున్నారు. కాని సులక్షణ మాత్రం ఇంకా నిర్మాతల పిలుపుకోసం ఎదురు చూస్తున్నది. అయితే సులక్షణ సినీ ఫీల్డులో రాణించక పోయినా తమ కుటుంబ సంరక్షణలో మాత్రం విజయం సాధిస్తున్నది. ఇది కేవలం సులక్షణా కథమాత్రమేకాదు. నర్గిస్, మీనాకుమారి, మధుబాల, రేఖ, శ్రీదేవిల జీవితాలు కూడా ఇలాంటివే. తాము సుఖాలకు నోచుకోకున్నా తమకుటుంబాలను బాగా పోషిస్తున్నారు.

ఒకసారి దిలీప్ కుమార్ జీవితాన్ని తరచిచూడండి. ఈ అభినయ సామ్రాట్ ఒకప్పుడు తమ కుటుంబసభ్యులతో ఎంతో అన్యోన్యంగా, హాయిగా వుండేవాడు. సైరాబాన్‌ను చేసుకున్న తరువాత అత్తవారింట్లోనేవుంటున్నాడు. కుటుంబ సభ్యులకు దూరంగా-


బేబి గుహాకూడా తనకుటుంబాన్ని పోషిస్తున్నది. ఇలా కొందరుతారలు, శ్రీదేవితో పాటుఎంతో సంపాదిస్తుంటే కుటుంబసభ్యులు హాయిగా జీవిస్తున్నారు. అయితే తారలు సరియైన స్వేచ్ఛకు నోచుకోకపోవడం కూడా గమనించాలి.

బాండ్ స్టాండ్‌లో రేఖకు అందమైన ఫ్లాట్ వుంది. ఇల్లంతా ఎంతో అందంగా అలంకరించబడి వుంది. అయితే ఈనాడు ఆవిడ ఏకాకి. ఆవిడ జీవితానికే భద్రతలేదు.

అభినేత్రి శ్రీదేవి ప్రతిసినిమాకీ 20 లక్షల చొప్పున తీసుకుంటున్నది. టాప్ హీరోయిన్‌గా-అయితే ఇంకా ఈవిడకు బొంబాయిలో స్వంతఫ్లాట్ లేదు. షూటింగ్ సమయాల్లో బొంబాయిలో వుండే రోజుల్లో కుటుంబంతో పాటు హోటల్ గదిలో అద్దెకుంటుంది. కాగా ఈ ఖర్చులను నిర్మాతలే భరిస్తారు. కాగా ఈ రోజుల్లో హోటళ్లలో ఎంత భద్రత వుంటున్నదో మనకు తెలియందికాదు. శ్రీదేవి ఇప్పుడు మకాంను సీరాక్ నుండి సెంటేర్, జుహూలోకి మార్చి వేసింది. అలాగే డింపుల్, జయప్రదల జీవితాలు కూడా పైకి కనిపిస్తున్నట్లుగాలేవు-

వినోద్ ఖన్నా ఈనాడు గొప్ప కళాకారుడుగా గుర్తింప బడ్డాడు. సునీల్‌దత్ అజంతా ఆర్ట్స్ ఈయనను ఫీల్డులోకి తెచ్చింది. ఏశ్రమలేకుండా ఫీల్డులోకి అయితే వచ్చాడు. కాని అకస్మాత్తుగా పైకి రాలేదు. ఫీల్డులో ఎన్నో కష్టాలనూ, కడగండ్లనూ ఎదుర్కొన్నాడు. అమ్మాయిల విషయంలో అయితే ఎన్నో అపవాదులకు గురయ్యాడు. మనశ్శాంతి లేనిరోజులు కూడా వున్నాయి ఆయనకు.

ఇది జిలుగు వెలుగులను ప్రసరింపజేసే సినీఫీల్డు! ఇక్కడ తారల పై మేకప్‌లు మాత్రమే కనిపిస్తాయి. కాని వారి హృదయాంతరాళంలోని బాధల నిట్టూర్పులు కనిపించవు, వినిపించవు.



రచయిత్రులతో.....

శారదా అశోకవర్ధన్



రావినూతన సువర్ణాకన్నన్



ఆదూరి సావిత్రి





పోల్కంపల్లి శాంతాదేవి



కొడాలి శారదాదేవి



భట్టిప్రోలు విజయలక్ష్మి

జీవితంలో అనేక సంఘటనలు కళ్ళముందు జరిగిపోతూ వుంటాయ్. ఒక్కొక్క సంఘటనకు హృదయం ఒక్కొక్క రీతిలో స్పందిస్తూవుంటుంది. కానీ ఆ సంఘటనలను కొందరు మాత్రమే అందంగా మలచగలుగుతారు. కాగితంపై పెట్టగలరు. ఆ అనుభవాలను అతికొద్దిమంది మాత్రమే ఇతరులతో పంచుకోగలరు. ఆకోవకు చెందిన రచయిత్రులలో కొందరు తాము ఎందుకు రచయిత్రిగా మారిందీ వివరిస్తున్నారు....

*** మీతొలి రచన ఎప్పుడు, ఎందులో ప్రచురితమైంది? దానిపేరు?**

శారదా అశోకవర్ధన్:- నా మొట్టమొదటి రచన 'ప్రజామత' వారపత్రిక జనవరి *1956*, సంక్రాంతి ప్రత్యేక సంచిక లో ప్రచురితమైంది. కథపేరు 'వరపరీక్ష.'

రావినూతల సువర్ణాకన్నన్ నా **తొలి** రచన 'మయసభ'. ఈకథ 'ఆంధ్రభూమి'లో ప్రచురింపబడింది.

ఆదూరి సావిత్రి:- నాతొలి రచన సమారు ఆరు సంవత్సరాల క్రితం 'ఆంధ్రభూమి'వీక్లీలో ప్రచురింపబడింది. పేరు **అమ్మ**

పోల్కంపల్లి శాంతాదేవి:- నా **తొలి** రచన ***1962లో*** **అనుకొంటాను** 'కుసుమహరనాథ' అన్న ఆధ్యాత్మిక మాసపత్రికలో ప్రచురితమైంది.'ముక్తిమార్గం' అన్న ఆధ్యాత్మిక సంబంధమైన వ్యాసమది.

కొడాలి శారదాదేవి:- *1976లో* శ్రీ పద్మావతి ఉమెన్స్ కాలేజీలో చదువుకుంటూ సెలవల్లో మా పెద్దన్నయ్యగారి ఊరు హైద్రాబాద్ వెళ్ళిన నేను, ఏమి చేయాలో తోచక ఓ రోజు ఓ చిన్న కథ వ్రాసి ("*1990* సంవత్సరం" అనే పేరు పెట్టాను) 'యువరాణి' అనే మాస పత్రికకు పంపాను. తరువాత ఆవిషయమే మరచిపోయాను. మరలా పోతుకూచి సాంబశివరావు గారు నడుపుతున్న పక్షపత్రిక (పేరు గుర్తులేదు. అందులో మాత్రం డాక్టర్ అక్కిరాజు రమాపతిరావు గారి సీరియల్ ఒకటి మాత్రం పడుతుండేది) మరలా ఓచిన్న కథ వ్రాసి పంపాను. అయిపోయింది. తరువాత ఓ రెండు రోజుల తేడాతో ఓ పక్ష పత్రిక, యువరాణి రెండింటిలో వచ్చాయి. ఏ రచన నాతొలి రచన నాకే తెలియదుమరి. అలా నా రచనలు ప్రారంభమైనాయి.

భట్టిప్రోలు విజయలక్ష్మి:- తొలి రచన 'ఆంధ్రప్రభ'డైలీలో పిల్లల సీరియల్‌గా 'చిన్నారి సిసింద్రీలు' అనే పేరుతో ప్రచురితమైంది.

*** మీరు రచనలు చెయ్యడానికి ఇన్స్పిరేషన్ ఎవరు? కారణమేమిటి?**

శారదా అశోకవర్ధన్:-అడివి బాపిరాజు గారూ, బుచ్చిబాబు గారూ, మునిమాణిక్యంగారూ, గోపీచంద్‌గారూ స్థానంగారూ, దేవులపల్లి వారూ, వీరంతా, హైదరాబాద్ ఆకాశవాణిలో అష్టదిగ్గజాల్లా కొలువై వుండేవారు. చిన్నప్పటి నుంచే రేడియోకి వెళ్లేనేను, వీరి రచనలు చదివీ, వీరి మధ్యన "మనశారద" "మనమ్మాయిగా" మెలగడంవల్ల, నాలో నాకు తెలీకుండానే ఒకరచయిత్రి పెరుగు తూవొచ్చింది. నా తొలిరచన చూసిన డి. రామలింగంగారు,(అప్పుడు సమాచార శాఖలో సీనియర్ ట్రాన్స్ లేటర్‌గా వుండేవారు. తరువాత సెన్సారు బోర్డు మెంబరుగా రిటైరయ్యారు. ఇప్పుడు ఆంధ్రప్రభ వీక్లీ లో పుస్తక సమీక్షలు చేస్తుంటారు.) తనే స్వయంగా నాకథని 'ప్రజామత'కి పోస్ట్ చేశారు. దాంతో నాలో ప్రోత్సాహం మరీ పెరిగింది.

రావినూతల సువర్ణాకన్నన్:- ఈ సమాజమే! "స్త్రీ అబలకాదు సబల" అని చెప్పాలనే నా ఆరాటం.

ఆదూరి సావిత్రి:- నన్నభిమానించే పాఠకులే నార చనలకు ఇన్సిపిరేషన్.

కారణం....అందలం ఎక్కించాలన్న.అధః పాతాళానికి తొక్కెయ్యాలన్నా.. **సార్వభౌమా**ధికారం వాళ్ళదే కాబట్టి.

పోల్కంపల్లి శాంతాదేవి:- నా అన్ని రచనలకు ఇన్స్పిరేషన్ అంటూ ఎవరూ **లేరు**.కొన్ని రచనలకు ముఖ్యంగా కథలకు కొన్ని యధార్థ సంఘటనలు, కొందరి జీవితాలు ఇన్స్పిరేషన్ ఇచ్చాయి. ప్రేమికారాణి, యువత-నవత, అగ్ని బాణం మొదలైన కొన్ని నవలలక్తి, స్వరూప, పతితల్లో పతివ్రతలు, దరిచేరిన పడవ, ఈ చరిత్ర ఇంకెన్నాళ్లు, మొదలైన కథలకి ఇన్స్పిరేషన్ కొందరున్నారు.

కొడాలి శారదాదేవి:- రచనలు చేయడానికి ఇన్స్పిరేషన్‌కి ఎవ్వరూ అంటే ఏమో చెప్పలేను. పరిష్కారాలు లేని సమస్యలు, ఉమ్మడి కుటుంబాల్లోని నాతోటి సోదరీమణుల గాథలు, భర్తల అరాచకత్వానికి అమాయకంగా బలైపోతున్న ముక్కుపచ్చలారని పడుచులు, ఊహల్లో విహరిస్తూ వాస్తవ జీవితాల్లో ఇమడలేక నిండు నూరేళ్ళు పచ్చటి బ్రతుకును అన్యాయంగా అంతం చేసుకుంటున్న "టీనేజ్ గరల్స్." ఒక్కరేమిటి? ఇద్దరేమిటి? ఎక్కడచూసినా, ఎటుచూసినా ఆడవారికి అన్యాయమే 'ఆ అన్యాయాల్లో బలైపోతున్న అమాయక జీవులు మూగగా సైగలతో విలపిస్తూ న్యాయం చేయండి అంటూ రోదించడమే నా రచనలకు ఇన్స్పిరేషన్!!!

భట్టిప్రోలు విజయలక్ష్మి:- గత ఇరవై ఏళ్ళుగా నేను సాగిస్తున్న పుస్తకపఠనం, నిత్యం కంటికెదురుగా కన్పించే అనేకానేక సంఘటనలూ నా రచనలకు ఇన్స్పిరేషన్.

*** రచయిత్రిగా మారడంలో మీ ఆశయం ఏమైనా వుందా? కేవలం హాబీయేనా?**

శారదా అశోకవర్ధన్:- కొత్తలో కొన్ని రచనలు హాబీగా చేసినా, తరువాత మాత్రం, నా ప్రతి రచనలోనూ ఏదో ఒక ప్రత్యేక సమస్య, పరిష్కారం వుంది. ప్రతి మనిషికి గళంవిప్పి చెప్పలేనివి, కలం ద్వారా చెప్పాలనేది నా తపన. నా రచనలు చదివి అందరూ బుద్ధిమంతులుగా మారిపోతారని నేను ఆశించను. కానీ, ఏ ఒక్కరూ చెడిపోకుండా అంటే పెడదారి పట్టకుండా వుంటే, అదే పదివేలని భావిస్తాను. నా హృదయ స్పందనని, నా మనోభావాలని నలుగురితో పంచుకోవడానికి పనికొచ్చే ఏకైక సాధనం. ప్రత్యేక ఆయుధం రచనా వ్యాసంగం. దానిని అతి జాగ్రత్తగా వాడాలని ప్రయత్నిస్తూవుంటాను. ప్రయోజనం కనిపించినప్పుడు పరవశించిపోతాను.

రావినూతల సువర్ణాకన్నన్:- పెద్ద ఆశయాలేం లేవు. సరదాగా రాయడం మొదలు పెట్టాను. నా రచనల్ని పాఠకులు **ఆదరించారు**. అందుకే రాస్తున్నాను.

ఆదూరి సావిత్రి:- రచయిత్రిగా **మారటానికి** కారణం...మనసును మథింపచేసే భావ పరంపరను కాగితం మీద పెట్టే వరకూ...దాన్ని పాఠకులతో పంచుకునే వరకూ ఊపిరాడనట్లు తోచటమే.

పోల్కంపల్లి శాంతాదేవి:- రచయిత్రిని కావడంలో **ఆశయం అంటూ** ఏంలేదు. హాబీగానే మొదలుపెట్టాను. అయితే రచయిత్రిగా **కొంత గుర్తింపు** వచ్చాక మాత్రం సమాజం పట్ల కొంత బాధ్యత ఫీలవుతున్నాను. ఇక్కడ **ఒక తమాషా** సంగతి ఏమిటంటే బాధ్యత గుర్తించనప్పుడు, భావోద్వేగంతో స్వేచ్ఛగా రాసిన నవలలే ఇప్పటికీ పాఠకుల ప్రశంసలు పొందుతున్నాయి. ఇప్పుడు బాధ్యత ఫీలవుతూ సమాజానికీ, సమస్యలకూ దగ్గరగా వున్న రచనలు, ముఖ్యంగా సందేశాత్మకమైన రచనలు చేస్తూంటే పాఠకులకు దూరంకావడం జరుగుతుంది. ఇక పత్రికల సంగతి వేరే చెప్పాలా?

కొడాలి శారదా దేవి:- ఏదో సాధించాలని, సాధిస్తానని ఆశ. ఏ ఆడపడుచు బాధనైన చూస్తే చాలు పేపర్ మీదకు ఎక్కించి పాఠకుల ముందుకు పంపడమే నా ధ్యేయం.

భట్టిప్రోలు విజయలక్ష్మి:- రచన నాకు హాబీకాదు. నావీక్‌నెస్. నా తపన, తృష్ణ ....

*** ఈ కాల్పనిక సాహిత్యంవల్ల ఎటువంటి ప్రయోజనం నెరవేరుతుందని మీరు భావిస్తున్నారు?**

శారదా అశోకవర్ధన్:- వాస్తవానికి దూరంగాని కల్పనలవల్ల చెప్పదలుచుకున్నది. అనువైన సంఘటనలద్వారా ఉచితమైన పాత్రల ద్వారా చక్కాగా, హృదయానికి హత్తుకుపోయేలా చెప్పొచ్చు. అతిగా తాగేవాడిని 'దేవదాసు'లా చెడిపోకురా, అంటారు. అంటే దేవదాసు పాత్ర కల్పనా సాహిత్యంలోదే అయినా, నిజజీవితంలో ప్రతీ వ్యక్తి మనోఫలకం మీద ఆ పాత్ర ఎంత చెరగని ముద్రవేసిందో మనకి అర్థమవుతుంది.

రావినూతల సువర్ణాకన్నన్:- సత్ ప్రయోదనాల సంగతేమో కానీ, దుష్ప్రయోజనాలకే ఎక్కువగా దారి తీస్తున్నాయి.

ఆదూరి సావిత్రి:- కాల్పనిక సాహిత్యంలో కూడా మంచీ-చెడూ ఉంటాయి. రచయిత నిర్ణయాలను బట్టి ఆయా ప్రయోజనాలు వుంటాయి.

పోల్కంపల్లి శాంతాదేవి:- ఇప్పుడు వచ్చేదంతా కాల్పనిక సాహిత్యమే కదా? ఈ సాహిత్యం వల్ల ఎటువంటి ప్రయోజనామైనా సాధించవచ్చు. ఒక విద్యార్థిని బాగుపర్చవచ్చు. ఒక దొంగను మార్చవచ్చు. ఒక రాజకీయనాయకుడి వెన్ను తట్టవచ్చు. ఒక అవినీతి పరుడిలో నైతికతని మేల్కొలపవచ్చు. వ్యవస్థనే ఊపివేయవచ్చు. వ్యవస్థని సమూలంగా మార్చవచ్చు. బాధ్యతా రహితమైన రచనలవల్ల ఇందుకు పూర్తిగా విరుద్ధమైన ఫలితాలను పొందవలసివస్తుంది.

...ంగాదేవి:- కాల్పనిక సాహిత్యంతో డబ్బు సంపాదించుకోవచ్చు.

...ప్రోలు విజయలక్ష్మి:- నేటి ఊహే రేపటి యదార్థాం. కాల్పనిక సాహిత్యం ... ప్రయోజనాలుంటాయని ఎన్నో రచనలు ఋజువు చేశాయి.

• ఏదైనా ప్లాటు ఎంపిక చేసుకోవడానికి మీరు అనుసరించే పద్ధతి ఏమిటి?

శారదా అశోకవర్ధన్:- ప్లాటు ఎంపిక చేసుకోవడానికి పాటు పడను. మనస్సును కదిలించే సంఘటన ఏదైనా వుంటే ప్లాటు దానంతట అదే వస్తుంది. దాన్ని క్రమపద్ధతిలో పెట్టడానికికృషి చేస్తాను. ఒక్కోసారి అలా జరగడానికి 'టైం' పట్టొచ్చును. నాకు క్వాలిటీ కావాలిగాని క్వాంటిటీ కాదు.

రావినూతల సువర్ణాకన్నన్:- సాధారణంగా మా వారితో సంప్రదిస్తుంటాను. నాలుగు గోడల మధ్య కూర్చొని వ్రాసుకోవడమే ఎక్కువ.

ఆదూరి సావిత్రి:- నిత్యం మనం అనేక సంఘటనల్ని ఎదుర్కొంటూ... వింటూ...చదువుతూ ఉంటాం. అందులో మనసును కదిలించేవి కొన్ని ఉంటాయి.. వాటిలో నుంచి ప్లాట్‌ను ఎంపిక చేసుకోటం...ఎంచుకున్న ప్లాట్‌కు సంబంధించిన సమాచారాన్ని కూలంకషంగా పరిశీలించి, సంబంధిత వ్యక్తుల్ని ఇంటర్వ్యూ చేసి.. దానికో స్వరూపాన్ని ఏర్పరుచుకొని, అప్పుడు రచన కుపక్రమించటం నా పద్ధతి.

పోల్కంపల్లి శాంతాదేవి:- ఏదైనా రచనకు ప్లాట్‌ని ఎన్నుకోడానికి నాకు ప్రత్యేకంగా పద్ధతి అంటూ ఏం లేదు. ఓ మంచి కథ చదువుతున్నప్పుడో, ఓ మంచి దృశ్యం చూస్తున్నప్పుడో, ఓ మంచి పాట వింటున్నప్పుడో స్ఫురించే ఊహాలే చాలా వరకు నవలలుగా, కథలుగా రూపు దిద్దుకోవడం జరిగింది. అవి చక్కటి నవలలుగా పాఠకుల మనసుల్లో నిలిచిపోవడమూ జరిగింది. ఇక యదార్థమైన జీవితాలు రచనకు ఎన్నుకొన్నప్పుడు ఆయా వ్యక్తులకు అన్యాయం జరుగకుండా కొన్ని పరిధులకి లోబడి రాయవలసి వస్తుంది. కలం సాగడం కష్టసాధ్యమౌతూ వుంటుంది.

కొడాలి శారదాదేవి:- సమాజంలో తటస్థపడే సంఘటలనే నా రచనల ద్వారా జీవం పోస్తుంటాను.

భట్టిప్రోలు విజయలక్ష్మి:- నా రచనలకు ప్లాట్స్ వాటి అంతట అవే పర్మిషన్ లేకున్నా నా మెదడులోనికి చేరి నన్ను ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. వాటిని పేపర్ మీద పెట్టేవరకూ ఒక్కోసారి నన్ను నిద్రపోనివ్వవుకూడా.

*** ఇప్పుడు విరివిగా వొస్తున్న శృంగార కథాసాహిత్యంపై మీ అభిప్రాయం ఏమిటి?**

శారదా అశోకవర్ధన్:- అతిగా తింటే గారెలూ చేదుగా అనిపిస్తాయ్. పంచదర కూడా వికటిస్తుంది. అతి సర్వత్రవర్జయేత్! శృతి మించిన శృంగారం ఎంత ఆనందదాయకమో, మోతాదు పెరిగితే శృంగారం రోతగా మారుతుంది. అనేక ప్రమాదాలకు దారితీస్తుంది. మనస్సు చాలా సున్నితమైనది. అతిగా శృంగారమైనా, అభూత భయంకరమైన కల్పనలైనా, రౌద్రమైనా, హింసైనా, మనోఫలకం మీద ముద్రవేస్తే పరిణామాలు ప్రమాద కరంగా వుంటాయని నా ఉద్దేశం.

రావినూతల సువర్ణా కన్నన్:- సదభిప్రాయం లేదు.

ఆదూరిసావిత్రి:- అశ్లీలంగా.. జుగుప్సాకరంగా లేనంత వరకూ శృంగార సాహిత్యం అభిలషించ దగినదే. కానీ... ఏదోరకంగా పేరు తెచ్చుకోవాలనే తహతహతో శృంగారం పేరిట అందింపబడుతున్న బూతు సాహిత్యాన్ని (దాన్ని కూడా 'సాహిత్యం' అనే అంటారా!?) తప్పకుండా నిరోధించాలి.

పోల్కంపల్లి శాంతాదేవి:- శృంగారం కోసం వేరే పత్రికలుంటే అభిరుచి వున్న వాళ్ళు చదువుతారు. కాని, సకుటుంబంగా చదివే పత్రికల్లో శృంగారానికి పీట వేయడం మాత్రం దారుణం. ఇంట్లో ఎదిగిన పిల్లలున్నప్పుడు ఆపత్రికల్ని ఇంట్లోకి రానివ్వడానికి పెద్దవాళ్ళు జడిసే పరిస్థితి వస్తూంది. స్కూళ్ళలో సెక్స్ విజ్ఞానం బోధించే రోజు లొచ్చాయి కదా పిల్లలు సెక్స్ సాహిత్యం చదివితే తప్పేమిటంటే నేనిక ఏమి చెప్పలేను.

కొన్ని గుట్టుగా ఉంటేనే అందం, ఆనందం. గుట్టుగా వుండదగిన వాటిలో శృంగారం ఒకటని నా ఉద్దేశ్యం. కనీ కనిపించని శృంగారం ఉదాత్తమైన దైతే బట్టలిప్పుకొన్నట్టుగా వుండే శృంగారం అనర్థ హేతువే కాదు, జుగుప్సాకరం కూడా. స్త్రీలపైన అత్యాచారాలు పెరిగిపోతున్న ఈ రోజుల్లో శృంగార సాహిత్యం మనుషుల్లో కాముకప్రవృత్తిని మరింతగా రెచ్చగొడు తుందనడంలో సందేహం లేదు

కొడాలి శారదా దేవి:- శృంగార కథా సాహిత్యం కలకాలం నిలవదు. పాఠకులు గుర్తింపు లభించదని నానమ్మకం.

భట్టిప్రోలు విజయలక్ష్మి:- ఒకప్పుడు ప్రత్యేకంగా బూతు పత్రికలంటూ ఉండేవి. ఆరోజులే బాగున్నాయేమో. ఈనాడు ఏది బూతు పత్రికో, ఏది సకుటుంబంగా చదువుకో దగిన పత్రికో గుర్తించటం కష్టం. చిన్నపిల్లల క్కూడా అర్థమయ్యే రీతిలో స్త్రీ పురుష సంగమాన్ని వివరించే రచనలు వస్తున్న ఈ రోజుల్లో తల్లులు తమ పిల్లలకి తెలుగు నేర్పట మంటే ఆసక్తి కనపరచక పోవడం తప్పుకాదేమో.

*** మారుతూన్న సమాజానికి అనువుగా రచయిత్రులు మారలేక పోతున్నారని 'పాతబాణీ' కథల చట్రం లో నుంచి బయట పడలేక పోతున్నారని, అంటూన్నారు. మీరేమంటారు?**

శారదా అశోక వర్ధన్:- మార్పు ఎంత అవసరమో అంత వరకూ రచయిత్రులు తప్పకుండా మారారు. మారలేదని అంటే ఒప్పుకోను. కేవలం వివాహ బంధం, ఇల్లు, సంసారం, చట్రంలో నుంచి, స్త్రీవిద్య, ఉద్యోగం, ఆర్థిక స్వాతంత్ర్యం, వాక్ స్వాతంత్ర్యం, వ్యక్తిత్వం మొదలైన స్త్రీ పురోగతిని ప్రోత్సహించే రచన లెన్నో చేస్తున్నారు స్త్రీలు. ఇది మార్పుకాదా? అయితే, భూత ప్రేత పిశాచాల కల్పనా సాహిత్యం, భయానక హింసా సాహిత్యం నేడు అగ్ర తాంబూలాన్నందు కుంటున్న తరుణంలో స్త్రీలు వాటి జోలికి పోలేక పోతున్నారు. రాయలేక కాదు, రాయకూడ

దనే నిర్ణయంతో. స్త్రీ ఎంతసేపూ తన కుటుంబంలోనూ, తోటివారితోనూ తన జీవితాన్ని పెనవేసుకుని తీగెలా అల్లుకు పోవాలని చూస్తుందే తప్ప, నేలవిడిచి సాము చెయ్యడానికి ఒప్పుకోదు.

రావినూతల సువర్ణాకన్నన్:- ఎందుకు మారడం లేదు ప్రస్తుత సమాజంలో చాలామంది కోరుకుంటున్న అశ్లీల, శృంగార సాహిత్యాలు మగవారిని మించి రాసేస్తున్నారు కొందరు రచయిత్రులు.

ఆదూరి సావిత్రి:- నేను ఈ అభిప్రాయంతో ఏకీభవించను... 'కొత్తబాణీ' అంటే... సస్పెన్స్.. క్రైం.. థ్రిల్లర్.. టెర్రర్... ఇవేనా?! సమాజానికి ఇవి ఏవిధంగా ఉపయోగపడతాయి?

వరకట్నం.. మాదక ద్రవ్యాలు... నిరుద్యోగం.. గూండాయిజానికి గురికావటం లాంటి సమస్యలకు పాత బడటం.. మాసిపోవటం అంటూ ఉండదు. వీటిని కొత్తబాణీ కథల చట్రంలో బిగించి చెప్పగల శివశంకరి, వాసిరెడ్డి సీతాదేవి గార్ల వంటి రచయిత్రులు చాలామంది ఉన్నారు. ఇప్పుడు పుంఖాను పుంఖాలుగా వెలువడుతున్న " డప్పాల సాహిత్యపు ఒరవడిలో ఇమడలేక వాళ్ళు తాత్కాలికంగా తెరమరుగవు తున్నారు. దీన్ని గుర్తించ లేక.. రచయిత్రులందర్నీ పాతబాణీ కథల చట్రంలో ఇరికించాలను కోవటం అన్యాయం.

పోల్కంపల్లి శాంతాదేవి:- రచయిత్రులు చిరంజీవిని పెట్టి సినిమాలు తీసే కథలు సృష్టించ లేకపోతున్న మాటనిజమే. కాని, రచయితలు మాత్రం మారుతున్న సమాజానికి అనువైన రచనలే చేస్తున్నారా? అసలు, వాళ్ళ రచనల్లో సమాజమూ, సమస్యలూ వుంటున్నాయా? మూడు రేపులూ, ఆరు హత్యలూ అన్నట్టుగా సాగుతున్న రచనలు నిజంగా ఈ సమాజాన్ని ఎటువైపు నడిపిస్తున్నాయీ?

కోడాలి శారదా దేవి :- ఈ స్పీడ్‌యుగంలో అంతాస్పీడ్.....స్పీడ్..... స్పీడ్.... ఏదొక రచన చేద్దాం. అంతే! ఈమధ్య వస్తున్న రచనలన్నీ ఒకేరకం. మరోరకంగా రాస్తే ఎడిటర్స్ తీసుకోరేమోననే భయం. ఏం చేస్తారు చెప్పండి?

భట్టిప్రోలు విజయలక్ష్మి:- రచయిత్రులు పాతబాణీలోనే ఉండి పోతున్నారనేది నిజమే. సమాజం మారుతున్న మాట నిజమే కానీ స్త్రీ విషయంలో మాత్రం కాదు. యాభై ఏళ్ళక్రితం చదువూ, సంపాదనా లేని స్త్రీలు ఎలాంటి స్థితిలో ఉన్నారో ఈనాడు కొందరు స్త్రీలు చదువూ సంపాదనా ఉండి కూడా అదే స్థితిలో దయనీయంగా ఉన్నారు. సమన్యమారనంతకాలం బాణీ మారదు. మారలేదు.

*** మీ పాఠకులతో మీరు పంచుకునే మీ అభిప్రాయం...**

శారదా అశోకవర్ధన్ :- పాఠకులే విమర్శకులు కావాలి! వారుకోరుకునే వస్తుసముదాయం కేవలం తాత్కాలికమైన ఆనందాన్ని కలిగించేది కాకుండా, శాశ్వతమైన, మనుగడకు పనికొచ్చే ఆయుధంగా నిలిచి పోవాలి! పాఠకులు మంచి సాహిత్యాన్నే కోరుకుని, ఆదరించి, దుష్పరిణామాలు కలిగించే సాహిత్యాన్ని ఖండించాలి! రచనలు చదివి ఏ ఒక్కర్నూ బాగు పడకపోయినా ఫరవాలేదు కాని, ఏ ఒక్కరు పాడయిపోయినా, అది సాహిత్య కంటే ఘోరనేరమని నాకని పిస్తుంది. ఈ విషయం, పాఠకులూ గుర్తుపెట్టుకోవాలి. పాఠకులలో రకరకాల వయస్సు వారుంటారు. అందరికీ పనికొచ్చేదే ఉత్తమమైన సాహిత్యం. బజారుకెళితే ఏవేవో వస్తువులు దొరుకుతాయి. ఏది మంచి వస్తువో ఎంచుకోవడం కొనుక్కునే వ్యక్తి మీద ఆధారపడుంటుంది. అలాగే ఉత్తమ సాహిత్యాన్ని ప్రోత్సహించడం, క్షుద్రసాహిత్యాన్ని ఖండించడం పాఠకుల చేతిలో వుంది. ఏమంటారు?

రావినూతల సువర్ణాకన్నన్:- ఏ సాహిత్యమైనా, సమాజాన్ని బాగుచెయ్యకపోయినా పాడు చేసేదిగా మాత్రం వుండకూడదు. ఈ నాటి కొన్ని సాహిత్యాలు పసిపిల్లల్ని సైతం వక్రమార్గాన్ని పట్టించేలా వున్నాయి. అలాంటి సాహిత్యాల్ని ఆదరించవద్దని ప్రియ పాఠకులకి నామనవి.

ఆదూరిసావిత్రి:- సందేశాత్మకంగా ఉండే సాహిత్యాన్ని ఆదరించి, పూర్వపు వైభవాన్ని పునరుద్ధరింప బడేలా చూడాలనే అభిప్రాయాన్ని పాఠకులతో పంచు కోవాలని నా అభిలాష.

పోల్కంపల్లి శాంతాదేవి:- మారుతున్న సమాజానికి తాను అనుకూలంగా మారడంకాదు రచయిత (రచయిత్రి) చేయాల్సిన పని! మారుతున్న సమాజాన్ని తమరచనల్లో చిత్రించడం, మంచిమార్పుకు దోహదపడే రచనలు చేయడమే వారిబాధ్యత, కర్తవ్యం.

కోడాలి శారదాదేవి:- మంచి కథలను, రచయితలను ప్రోత్సహించమని పాఠకులను కోరుతున్నాను. అదే నేను పాఠకులతో పంచుకునే అభిప్రాయంకూడా.

భట్టిప్రోలు విజయలక్ష్మి:- చివరగా పాఠకులకి ఒక విన్నపం. మంచి రచనలని ప్రోత్సహించండి. చెడ్డరచనలని తిరస్కరించండి. అశ్లీల సాహిత్యం రాకుండా నిలువరించ గలిగే శక్తి మీకే ఉంది.

ధరలు తగ్గిస్తా: 'దండా' వతే!

మధుదండావతే హడావిడి చేయడు. మెత్తగా మాట్లాడతారు కానీ సూటిగా గుండెల్లోకి దూసుకుపోతాయి. బొంబాయిలోని ఒక కళాశాలలో ఫిజిక్స్ బోధించే మధుదండావతే ఇప్పుడు భారతదేశంలో అత్యంత 'పవర్‌ఫుల్' వ్యక్తులలో ఒకరు. ఆర్థికమంత్రి. ధీరూభాయి అంబానీలు, తదితర పారిశ్రామిక వేత్తలు ఇప్పటికీ దండావతేని చూసి దడుచుకుంటున్నట్టు బొంబాయి వార్తలు. మెత్తటి కత్తిలాంటి దండావతే నిత్యావసరవస్తువుల ధరలు తగ్గిస్తాను అంటున్నారు. అన్నంత పనీ చేయగల సమర్థుడుకూడా...



రాజకీయాలలో ఎవరూ గుణపాఠాలు నేర్చుకోరు. గుణపాఠాలు నేర్చుకొనే అలవాటు వున్నవారు రాజకీయాలలో వుండలేరు. "మీ తప్పుల వల్లనే ప్రజలు మిమ్మల్ని ఓడించారు. ఇప్పటికైనా గుణపాఠం నేర్చుకొని బుద్ధిగా ప్రవర్తించండి" అంటూ గెలిచిన పార్టీవారు ఓడిపోయిన పార్టీవారిని ఎద్దేవా చేస్తుంటారు.

"గత అనుభవాల నుంచి గుణపాఠాలు నేర్చుకొని జాగ్రత్తగా పరిపాలించండి. లేకపోతే ప్రజలు బుద్ధి చెబుతారు. జాగ్రత్త...!" అంటూ ఓడిపోయిన వారు గెలిచిన వారిని బెదిరించడానికి ప్రయత్నిస్తూ వుంటారు.

"వారూ-వీరూ కూడా గత అనుభవాలనుంచి గుణపాఠాలు నేర్చుకున్నట్టు లేదు." అంటూ దినపత్రికల సంపాదకులు ఆక్రోశిస్తూ వుంటారు. ఎవరినైనా విమర్శించడం, ఖండించడం, మందలించడం,హితవు చెప్పడం సంపాదకుడు వృత్తి ధర్మం కాబట్టి, వారు వాటి కోసమే వున్నారు కాబట్టి వారి ఆక్రోశాన్ని అర్థంచేసుకోవచ్చు.

కానీ గతంలో తప్పులు జరిగినట్టు ఒప్పుకోవడం, వాటినుంచి ఏవో గుణపాఠాలు నేర్చుకుంటున్నట్టుగా నటించడం వంటివి రాజకీయపక్షాల వంటికి సరిపడని విషయాలు.

తెలుగుదేశం-కాంగ్రెస్ పోకడలు చూస్తుంటే-గుణపాఠాలకు, రాజకీయ-పక్షాలకు చుక్కెదురనే విషయం ఇట్టే స్పష్టమైపోతుంది.ఇటీవలి ఎన్నికలలో చతికిల ఓడిపోయిన 'తెలుగుదేశం' ఓటమిని అంగీకరించగల స్థితిలో లేదు. చాలానియోజకవర్గాలలో ఏదో కొద్ది పాటి తేడాలో ఓడిపోయామని, ఇది విజయమేనని ఆ పార్టీ నాయకుడు శ్రీ ఎన్.టి.రామారావు చేస్తున్న వితండవాదం చూస్తుంటే, పిచ్చి కుదిరింది... అనే సామెత గుర్తుకు రాకమానదు. ఆపార్టీలో ప్రజాస్వామ్యం మచ్చుకైనా లేక పోవడం వల్లనే నాయకుడికి-పార్టీకి మధ్య అంతరంబాగా పెరిగిపోయిందనే విమర్శలు ఎన్నికలకు ముందు బాగా వినబడ్డాయి. ఎన్నికల తరువాత పరిస్థితి కూడా అంతే. పరాజయం పాలయ్యాక గండి పేటలో జరిగిన సమీక్షాసమావేశంలో, పార్టీలోని బలహీనతలు గురించి సభ్యులు నిష్కర్షగా చర్చిస్తారని అందరూ ఆశించారు.

కానీ ఈ సమావేశం నాయకుడి ఉద్రేకపూరిత, యథామామూలు మహోపన్యాసానికే పరిమితమైపోయింది. సమావేశంలో పాల్గోన్న వారంతా చెవులూగించుకుంటూ బయటకువచ్చారు. మరితెలుగుదేశం పార్టీ గత అనుభవాలనుంచి 'గుణపాఠం' నేర్చుకున్నట్టా? కానట్టా?

'దేశం'పాలనలో అనేకవర్గాల ప్రజలు పార్టీకి బాగా దూరమైపోయారు. ఎన్.జి.ఓలు దూరమైపోయారు. వారి అసంతృప్తి ఒక్కసారిగా పెల్లుబికి

తెలుగుదేశం పార్టీని గద్దెదింపింది. ఎన్నికల అనంతరం ఈ విషయాన్ని 'దేశం' నాయకులు అంగీకరించడానికి సిద్ధంగా లేరు. మనీ, టెర్రర్, రిగ్గింగ్ (ఎం.టి.అర్), ఎన్టీఆర్‌ను ఓడించాయని శ్రీరామారావు వ్యాఖ్యానించారు. ఎన్నికలు ఆయనహయాంలోనే జరిగాయి. వాటిని నిలువరించగల అధికార-యంత్రాంగం ఆయనకనుసన్నలలోనే వుంది. అయినా వాటిని నిలువరించలేక పోయారెందుకు అన్నది అర్థంకాదు. ప్రభుత్వం గతంలో చేసిన కొన్ని తప్పుల మూలంగానే ప్రజలు తెలుగుదేశం పార్టీని తిరస్కరించారనే విషయాన్ని ఎన్.టి.రామారావు అంగీకరించి వుట్టయితే, ఎంత హుందాగా వుండేది? గత అనుభవాలనుంచి గుణపాఠాలు నేర్చుకొనే తత్వం లేనందువల్లనే ఆయన ఉష్ట్రపక్షిలా వ్యవహరించగలిగారు.

కాంగ్రెస్ (ఐ) పరిస్థితి ఇందుకు ఎంతమాత్రం భిన్నంగా లేదు. ముఠాతగాదాలకు కాంగ్రెస్ (ఐ) పెట్టింది పేరు. ఎన్నికల ముందు ముఠాతత్వం ఎంతో పెచ్చరిల్లిపోయినా ఎవరూ పట్టించుకోలేదు. ఎన్నికలలో విజయం సాధించిన తరువాత కూడా ముఠామనస్తత్వంలో ఆవగింజంతమార్పుకూడా రాలేదు.

ముఖ్యమంత్రి ఎన్నికకూడా ఒక ప్రహసనంవలె. సాగిపోయింది. చివరకు డాక్టర్ చెన్నారెడ్డి పార్టీ నాయకుడిగా ఎన్నికైనారనిపించారు. దానికికూడా ఎన్నికలయ్యాక వారంరోజులు పట్టింది. విమానాలు ఢిల్లీకి, హైద్రాబాద్‌కు మధ్య షటిల్ సర్వీసు చేశాయి. గతంలో ఇలా చేయడంవల్లనే కాంగ్రెస్(ఐ) ప్రజలలో గబ్బుపట్టి పోయింది. అయినా యిప్పుడుకూడా అదేపద్ధతిని పాటించి, పాతచరిత్రను గుర్తు చేయడంలో కాంగ్రెస్ (ఐ) ఘన విజయం సాధించింది. ఆ పార్టీ గత అనుభవాలనుంచి ఎటువంటి గుణపాఠాలు నేర్చుకొనే ప్రశ్నే లేదనడానికి ఇదో మచ్చుతునక.

డాక్టర్ చెన్నారెడ్డి అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచి, నెల్లూరు నెరజాణ నేదురుమిల్లి జనార్ధనరెడ్డి అసమ్మతి నాయకుడు అవతారం ఎత్తారు. మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత, మర్యాదకోసమైనా ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు చెప్పడంగాని, ఆయనతో కరచాలనం చేయడంగాని లేకుండానే మొహం మొటమొటలాడించుకుంటూ వేదిక దిగిపోయారు. ఈ రకమైన అసమ్మతి వాదాల ఫలితంగానే కాంగ్రెస్(ఐ) భ్రష్టుపట్టిపోయినా, కాంగ్రెస్ (ఐ) వాదులు ఏడేళ్ళ అరణ్యవాసం తరువాత కూడా నిస్సిగ్గుగా అసమ్మతివాదాన్ని పోషిస్తునే వున్నారు. రాజకీయవాదులు అవకాశం కోసమే ఎదురుచూస్తుంటారు. తప్ప, గుణపాఠాలు నేర్చుకోరని చెప్పడానికి ఇదో ఉదాహరణ.


ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి కూడా తక్కువేమీ తినలేదు. గతంలో ఆయనపై పుంఖాను పుంఖాలుగా అవినీతి ఆరోపణలు వెల్లువలా వచ్చి పడ్డాయి. [నిజానికి జ్యోతి డిసెంబరు సంచిక లో ఇచ్చిన 'పాఠకుల సరదాపజిల్'లో - "అవినీతి అనగానే వీరి పేరు గుర్తుకువస్తుంది. - అన్నదానికి అత్యధిక సంఖ్యలో చెన్నారెడ్డి పేరుకు టిక్కు పెట్టారు.-జ్యోతి, డిసెంబరు సంచిక -6వ పేజీ"] ఆపరిస్థితులలో రెండవసారి అనుకోకుండా లభించిన అవకాశంలో ఆ చెడ్డపేరు తుడిచివేసుకోవడానికి డాక్టర్ చెన్నారెడ్డి గట్టి ప్రయత్నం చేస్తారని. అందరూ వూహించారు. నిజాయితీగా వుండడంతో పాటు, వున్నట్టుగా కనిపించాలి. కాని, డాక్టర్ చెన్నారెడ్డి అటువంటి ప్రయత్నం ఏమీ చేస్తున్నట్టు కనిపించదు. కొత్తమంత్రులకు పోర్ట్‌పోలియోలు ప్రకటించిన మరుక్షణంలోనే ఆయనమీద అపోహలుగుప్పుమన్నాయి. ఏకోణం నుంచి చూసినా, అత్యంతకీలకమైన శాఖలుగా పలువురు అభివర్ణించే ఎక్సైజ్, నీటిపారుదల శాఖ, వాణిజ్యపన్నులు, హోం, విద్యాశాఖ, వైద్య- ఆరోగ్యశాఖ మొదలైన వాటిని డాక్టర్ చెన్నారెడ్డి తనవద్దనే అట్టిపెట్టుకొన్నారు. కొంతమంది మంత్రులకు మరీ పనికిమాలిన, పనీ-పాటాలేని శాఖలు కేటాయించారనే విమర్శలు చెలరేగాయి. అత్యంత నిజాయితీ పరుడైన శ్రీ ముద్రగడ పద్మనాభంకు సైతం జౌళి, చేనేత శాఖ కేటాయించడం పలువురిని ఆశ్చర్యంలో ముంచెత్తింది. శ్రీ రెడ్డి గత అనుభవాలనుంచి గుణపాఠం నేర్చుకొనే ఉద్దేశంలో లేరనడానికి ఇదో ఉదాహరణ. ఇక ఆయనకు ఆ అవసరంగా కూడా లేదు. ఆయనజీవితంలో లభించిన చివరి అవకాశం ఇది. ఆయన తర్వాత ఎవరు ముఖ్యమంత్రి అయినా, ఏపార్టీ గెలిచినా, ఎవరేమనుకున్నా లెక్కచేయవలసిన అవసరం ఆయనకు లేదు. అవకాశం వున్నంత వరకు ఆయన నడవదలుచుకున్న తీరులోనే ఆయననడుస్తారు.

ఎటొచ్చీ గుణపాఠాలు నేర్చుకోవలసింది రాష్ట్రంలోని వామపక్షాలు మాత్రమే నని పలువురు ఆశపడుతున్నారు. కానీ ఆ లక్షణాలు వాటిల్లో కనబడడంలేదు. కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలతో సంబంధం లేకుండా పటిష్టమైన వామ పక్షప్రజాతంత్ర ఉద్యమం నిర్మించాలనే యోచన వాటిమనస్సులోకి రావడంలేదు. ఏపార్టీని భుజాన వేసుకుంటే ఎక్కువ సీట్లు సంపాదించవచ్చునన్న వెంపర్లాటలోనే అవిమునిగితేలుతున్నాయి.


చివరకు గుణపాఠం నేర్చుకోవలసింది రాజకీయపక్షాలు కాదు...జనమే. ఏపార్టీ అధికారంలోకి వచ్చినా ఒరిగేదేమీ లేదనేది తెలుసుకుంటే ఆవేశకావేషాలకు తావుండదు.

— రా

ప్రోగ్రెస్ రిపోర్ట్



నేను పతాకానికి నమస్కరిస్తున్నాను!
అనేక కోట్లమంది అ[illegible] ర[illegible]
అధికార మదోన్మత్తుల
సహిస్తున్న సౌమ్యమూర్తి
పతాకానికి నమస్కరిస్తున్నాను!
గు[illegible] కుట్రలనూ
గుంటనక్కల నంగనాచి వేషాలనూ
పెద్దమనసుతో క్షమించి
రెపరెపానవ్వుకుంటున్న పతాకానికి
శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను!
పతాకం మీద ప్రమాణంచేసి
నిజమే చెబుతున్నాను!
[illegible] రంగులకు
[illegible] మారాయి.
అర్[illegible] సౌభాగ్యాలు
[illegible]గిలాయి.
స్వార్థపరా[illegible] అత్యాచారాలతో
అమాయకుల మీద
కాషాయం కసాయితనం ప్రదర్శిస్తోంది.
[illegible] వరించిన శాంతిని చూసి
తెల[illegible] బోతోంది.
[illegible] అక్రమాచారుల దౌర్భాగ్యాన్ని
రత్నగర్భలో
ఆకుపచ్చ వెక్కిరిస్తోంది.
నేను పతాకం మీద ప్రమాణం చేస్తున్నాను!
మీ అందరి [illegible]
అభివృద్ధి పథంలో
మూడడుగులు ముందుకీ
ఏడడుగులు వెనక్కీ గెంతుతున్నాము.



పదకాల[illegible] గొంగళీలు
ఎక్కడ [illegible]నవి అక్కడే ఉంటున్నాయి.
సామాన్యుడి సమస్యలన్నీ
[illegible] చాలా
ఎండకుండా మిగిలిపోతున్నాయి.
ఇక్కడ [illegible] కరెంటులేకుండా
వా[illegible] తొక్కుతున్నారు.
దయచేసి [illegible] ప్రోగ్రెస్ రిపోర్ట్ చదవనివ్వండీ!
శిథిల సిద్ధాంతాల అరోచకత్వంలో
హింస పరమధర్మ మవుతోంది.
అసత్యమే అన్నిటినీ జయిస్తోంది.
కులమత ద్వేషాలు, సంకుచిత భావాలు,
అన్నిరంగాల్లోనూ అడుగడుగునా మోసాలు
ఈజాతి నరాల్లో నాట్యం చేస్తున్నాయి.
చెవుల్లో వేద మంత్రాలుగా మోగుతున్నాయి.
గాయపడ్డ మనసుల్ని
ఓదారుస్తూనే ఉన్నారు-
[illegible]వాడే కనిపించడంలేదు.
ప్రజాస్వామ్య పరిరక్షణ కోస
[illegible]
శాంతి[illegible] చేస్తున్నారు.
ధ్యేయాలు పదాల్లో వల్లిస్తుంటే
ధరిత్రి సిగ్గుపడుతోంది.
చరిత్ర తలవంచుకుంటోంది.
నేను పతాకానికి నమస్కారం చేస్తున్నాను!
[illegible]లేనంతసిగ్గుతో సెలవు తీసుకుంటున్నాను!!
(ఆకాశవాణి సౌజన్యంతో)

అదృష్టదీపక్

భీమఖండం



"అభ్యుదయ ... తర ధోరణులు" అనే వ్యాస స...సం ...దివానామధ్యన. సంపాదకీయం ... దిగంబ... కవిత్వమంతా అశ్లీలంతో కూ... అనీ, విప్లవ కవిత్వమంతా ...ళ్ల పాటు మాత్రం జరిగిన 'అల్లరి' అని ని...రణ ...శారు.

నినాదాలుతప్ప కవితాస్పృహ ...ర్కా అని ఆ...టలన్నీ చదివి విని ఆపాటల విశిష్టతని గ్రహించానని చెప్పారు ముందు మాటలో. నాకు అలాంటి అనుభవమే అయింది. మొదటి విషయం విప్లవకవుల అంతర్ధానం కాలేదు, ఇంకో పదేళ్లు గడచాక కూడా. ఈ మధ్యనే విరసం పుట్టిన ఇరవ య్యేళ్ల పండుగ చేసుకున్నారు. పైగా "నిషేధించడానికి అర్హమైన కవిత్వాన్ని" అవిరామంగా అసలు వాళ్లకి అందిస్తూనే ఉన్నారు.

నిక్కాడా కనిపించకుండా పోయిందనీ, విప్లవ కవులు కవిత్వాన్ని ఎంత వరకూ విధ్వంసం చెయ్య గలరో అంతవరకూ చేసి, 1980 తర్వాత అంతర్ధానమైనారనీ డబాయించి చెప్పారు. దిగంబర కవిత్వం పూర్వం చదివాను కానీ, విరసం ఏలిన దశాబ్దంలో నేను దూరాన్నుండి పోయాను. అభ్యుదయ కవిత్వం అంతమవలేదనీ విప్లవ కవిత్వంగా పరిపక్వం చెందిందనీ కొందరు చెప్పగా విన్నాను. ఇప్పుడు వీళ్లిలా అంటున్నా రేమిటీ అని కొందరు విప్లవ కవుల రచనల్ని చదివాను. ఎంకి పాటలకి ముందుమాట రాసిన పురాణం సూరిశాస్త్రులు గారు అప్పటి ప్రసిద్ధులోక రిద్దరు నండూరి వారి పాటల్ని కవిత్వం కాదంటూ తిరస్కారంగా రాసిన విమ ర్శలు చదివి "ఏదేని ఉత్తమగుణము కవిత యందుండనిచో వారంతగా పొగడరే"

రెండోవిషయం. ఇస్మాయిల్ గారు చెప్పిన రెండో ఆస్థాన కవులు అయ్యిం టారా వీళ్లు అని. కమ్యూనిస్టు ఆస్థానం వీరిని తనకు హానీ భావజా లంతో ఆకర్షించిన అనుభవ శూన్యులూ, ఆదర్శవాదులు ఐన నవమునకు లావీళ్లు. కొందరు అంతకు ముందునుంచీ భావ, అభ్యుదయ, దిగంబర కవిత్వాలు రాసి తలపండిన వాళ్లు. కొందరు స్వయంగా

నందివాడ భీమారావు.

ఉత్తమంలో ప్రముఖులుగా ఉండి "బ్రతుక్కీ చావుకీ మధ్య ఊపిరి పీల్చే విశ్రాంతి సమ యాల్లో" పాటల్ని కన్నెల మీద నడిపించిన వాళ్లు. కొందరు జైళ్లల్లోంచి ప్రేమలే ఖలు రాసిన వాళ్లు. చాలామంది నవ యువకవులు కూడా ఉన్నారు. చాలా ఆవేశ పూరితమైన కవితల లోపాలు చాలా Tender poetry కూడా రాస్తున్నారు. కమ్యూనిస్టు ఆస్థానం వీళ్లని పోషించిన, పెద్ద చేసిన దాఖలా కేమీ కావు. మరి చాను అందర్లోనూ ముఖ్యుడు అడుగు పొరల్లోంచి వచ్చి మేధావి వర్గపు భేష జాలకి ఎప్పుడూ దూరంగానే ఉండి తను ఎవరిలోంచొచ్చాడో వాళ్ల భాష, వాళ్ల పలుకుబడీ, వాళ్ల దరువులు, వాళ్ల ఇబ్బం దులు, వాళ్ల చావుబతుకులు, వాళ్ల కోసం కట్టిన పాటల్లో వాళ్ల మధ్యనే పాడుతూ తిరిగాడు. అతనికే ఆస్థాన పోషణా లేదు. అతనే ఉద్యమాన్ని తనపాటలకి పల్లవి చేశాడు.

"నేను ప్రధానంగా కవినికాదు... నేను చేస్తున్న 'పని' లో గందర గోళం ఏర్పడి ముందుకు పోలేక పోయినప్పుడూ, ఆపనే ఊపిరిగా బతికిన వాళ్లు ఊపిరి కోల్పో యినప్పుడూ, ఆపనిలో నాకు ఆనందాను భూతి కలిగినప్పుడూ, నేను రాసిన రాతలే కవితలయ్యాయి....." అంటాడొక అజ్ఞాత వ్యక్తి. అతను తన కవితల పుస్తకానికి ముందురాసిన ఈమాటలు అనుభూతి తీవ్రతను తెలియ జెయ్యటం లేదూ? వైయక్తిక అనుభూతికీ సాంఘిక చైత న్యానికీ మధ్య సామరస్యం సాధించిన కవులే మంచి కవిత్వం రాయగలిగారం టారు ఇస్మాయిల్. కవిత్వపు విలువలకీ రాజకీయాలకీ మధ్య సామరస్యం సాధిం చటంలో 'బ్రెష్ట(BRECHT) అగ్రగణ్యు డంటూ మన తెలుగు రాజకీయ కవులు ఇతనిదగ్గర్నించి నేర్చుకోవలిసింది చాలా ఉంది, ఇతని వైయక్తిక అనుభవమూ, రాజకీయ వాస్తవమూ వేరు వేరు కావు. అని కూడా అన్నారు. ఈ సామ రస్యం సాధించిన తెలుగు కవులున్నారని నాకనిపించింది.

కొన్ని మాత్రమే మచ్చుకి

"పైరగాలికి లేడి నెత్తురొచ్చిందంట

పలుగురాళ్ల కుప్రాణ మొచ్చి లేచా యంట

ఎండుపుల్లలు గుండె పొంగి నడిచా

ఫిబ్రవరి సంచికలో......
కందుకూరి వెంకట మహాలక్ష్మి రచన
"మూగవేదన"

యంట

మాపల్లె ఎరిమల్లె వాగాయెనా
పెద్ద ఏటిని కొత్తలలులేచెనా”

తనపల్లె జీవితంలోంచి తనదైన ఎరిమల్లె వాగు కొత్త అలల్లోంచి దేశాన్నీ ప్రపంచాన్ని అర్థం చేసుకున్న చెర బండ రాజు గొంతిది.

“అక్కడి జీవితం గురించి
అంతగా చెప్పటానికే మున్నది
అది ప్రకృతి లాగున్నది
వెలకట్ట లేని నెత్తురు లాగున్నది
మారకపు విలువలేని నెత్తావి ఎలాగున్నది
నాగరికత ప్రవేశించ లేని, చిత్తడిలాగున్నది
వాళ్లకు అడవిపూలకున్నన్ని
ఆకాంక్ష లున్నాయి
అడవిచెట్లకున్నన్ని
ఆకాశపు ఊహలున్నాయి
సెలయేర్ల కున్నన్ని కలలున్నాయి
అడివి తేనె వంటి మనసున్నది”

గొండల్ని గురించి వర్ణన. అడివి, మనుషులు కూడ విలువలున్న కవిత్వానికి వస్తువులే.

“ఏడబుట్టి ఏడబెరిగె
ఏడకొచ్చి ఏడసచ్చె
ఎవరికొరకు వచ్చినారు
ఎవరికొరకు సచ్చినారు
ఏతల్లి కడుపు పంటలోవి
నెమ్మకాలీల వోలీ
కూలితల్లి కంటిపాపలో
నెమ్మకేలీల వోలీ”
‘అడివితల్లికి మాదండాలోయ్:
తల్లి అడవికీ మాదండాలోయ్
అడవి చల్లాగుంటే
అన్నానికి కొదువాలేదు
పంటా యింటికొస్తే
పండుగా చేస్తాము
అడవితల్లికి మాదండాలోయ్’
“మాల మాదిగల నడుమ
మంచినీళ్ల బాయిగొట్టి
మాలోళ్ల గిరికదిక్కు
గజం లోతు ఎక్కువ దొవ్వి
మాలోళ్ల గిర్కదిక్కు
మాదిగోల్లు రావద్దని
మనలో మనమిద్దరమే
తన్నుకొని చస్తుంటే పీకులాట బెట్టి వాలతో
తమాషా చూస్తున్నరు.”

గతిలేక తిరుగబడ్డ ప్రజల గుండెడప్పులు మోగించిన గద్దర్ బలమైన కంఠస్వరం మరో కంచుకంఠం.

“తోట రాముని తొడకు కాటా తగిలిందాని
చిలుక చీటీ తెచ్చెరా! ఓవిలుకాడ
మైనామతలబు చేసెరా! ఓ చెలికాడ
మైనాను కలబుజేసెరా”
“జింకా లేడీ కుమిలి కుమిలీ ఏడ్చాయంట
కాడుబర్రె చచ్చి బావురన్న దంట
అడివి గోరింతాకు వాడిపోయిందంట
మోదుగలా పూలన్నీ వాడి పోయాయంట
పల్లె తల్లడిల్లి గొల్లుమన్నదంట
అడివి హడలి పోయెరా ఓవిలుకాడా
వాగు జలజల ఏడ్చెరా ఓచెలికాడ
వాగు వలవల ఏడ్చెరా.”

తొడకు తగిలితే కోలుకుంటారు. ఉద్యమం త్వరలో కోలుకుంటుందని అవగాహన. పిట్టలు వాటి అనుభూతులూ కొండల్లో ప్రజలని. ‘పరధీనులు’ అనే తెగవారు ‘కబురొచ్చింది’ అని చెప్పడానికి ‘చిలుక చీటీతెచ్చింది’ అని వాడతారు. వాళ్లలో మమేకమైన తిరుగు బటుదారుకి ఇవన్నీ వైయక్తి కానుభూతులూ సహానుభూతులూను, కతవి అవగాహనలోని రాజకీయ వాస్తవంతో వేరుపడ్డవికావు.

“స్నేహితుడా
నువ్వు రాసిన వాక్యాలకు అర్థం గోచరించినట్టు
అమ్మ ఈ రోజు మౌనంగా తల పంకించింది
నలిగి పోయిన కాగితపు మడతల్ని
వొకటొకటే సర్ది గొంతుకలో గొణుక్కుంటుంది
వున్నట్టుండి బిగ్గరగా చదువుతుంది
నువ్వొస్తా వేమోనని రోడ్డు మలుపు కేసి చూస్తూ వుంటుంది
నువ్వు చదువుతూ సగంలో వదలి పోయిన పుస్తకాన్ని
అమ్మచేతిలోకి తీసుకొని
వొక రెక్కల పిట్టలా దాన్ని నిమురుతూ వుంటుంది
ఆకాయితాల అక్షరాల్లోంచి నీమాటలు వినిపిస్తాయేమో
అన్నట్టు జాగ్రత్తగా చెవులు అప్పగిస్తుంది
ఆరెక్కల పిట్ట యేమి మాట్లాడుతుందో తెలియదు
గుండెను ఉర్ హ్ పంజరంలో పెట్టినట్టు
పుస్తకాన్ని అలమారలో దాచుకుంటుంది”

చాలా కోమలమై పదునైన కవిత్వం రాసే యువకవి ‘సౌదా’ కవితా స్ప్రిహత వికానిక్కూడా కనిపించని వాళ్లకి నాకళ్లని దానం చేస్తాను.

ఇస్మాయిల్ గారు మెచ్చిన బ్రెష్ట్ (BRECHT) ని కొద్దిగా ఉటం కిస్తాను.

“in the dark times
will there also be singing?
Yes, there will also be singing
about the dark times”
“And yet we know:
Hated, even of meanness
contorts the features,
Anger, even against injustice
Malus the Voice hourse. oh, we
who wanted to prepare the grand
for friendness
could not ourselves he friendly
But you, when the time comes at
last
And man is a helper to man
think of us
with
“When he who did not fight alone
is done to death the enemy
has not yet won.”

సున్నిత హృదయం ఉందను కుంటున్న మన కవివిమర్శకులకి అన్యాయం మీద ‘కసి’ వల్ల బొంగురు పోయిన గొంతుల్ని అంచనా వెయ్యడంలో ఆర్ద్రత లోపిస్తోంది. లేకపోతే ఆ ఏం కవిత్వంలే అని [illegible]తరహా కవిత్వాన్ని అసలు చూడ్డమే లేదు అనుకోవాలి. ఎందుకంటే నేమొదట చెప్పిన మూడు

వందల పేజీల, పద్దెనిమిది ప్రసిద్ధుల అంచనాల్లో (వాడిన భాష విషయకంగా ఒక్కచోట తప్పించి) ఒక్క కవితా ఎత్తి చూపకుండానే విప్లవ కవిత్వం లాంటి బల మైన ధోరణిని 'కొట్టు, చంపు నరుకు" వినోదంగా పక్కకు నెట్టేశారు.

'ఇది ఎలిజీకాదు' అని 'గోదారి' అనే కవి రాసిందాంట్లో ఒకతునక

"పాచిముఖంతో కమిలిపోయిన గోడ ముఖాలు చూసిన... ఎవడో పసిపిల్లవాడు తన మురికి లేత చేతులతో ఒక చేత్తో కన్నీరు తుడుచుకుంటూ ఇంకొక చేత్తో తన ఎదురు బొచ్చె చీల్చి అందులో ముంచి వంకర టింకరగా రాసిన రాతలు... నరాలు మెలితిరిగి పోయి కడుపు అవిస పోయి వెధవ దుఃఖం రానన్నా రాదు... కాసేపు ఏడ్చి ఈ బరువును దించు కుందామంటె- చిల్లర మల్లర దిన మంతా, బతుకంతా ఏడ్చి కన్నీరెప్పుడో ఇంకి పోయింది జనానికి"

'మొలీనా' అనే కవి అంటాడు

"యుద్ధ రంగంలో నిలబడి

కవిత్వం రాయడం గొప్ప ఆనందా న్నిస్తుంది

ఇక్కడ కవిత్వం తన కృత్రిమ మృదు త్వాని కోల్పోతుంది."

కృత్రిమ మృదుత్వాన్ని కోల్పోయిన యుద్ధ కవిత్వంలో వీరంతా సరిసమానంగా కరుణ కూడా ఉంటుంది. కరుణ కసిగా మారినప్పుడు గొంతుక గాద్గదికం నించి బొంగురు పోయిన స్థితికి వస్తుంది. అలిశెట్టి ప్రభాకర్ కవితా చిత్రం చూడండి.

"సాక్ష్యాన్ని పాతేసుకున్న కళ్లు
కుళ్లి పోనీ మురిగిపోనీ
నాకవసరం లేదు.
నిజం చెప్పడానికి తడిలేని నాలుక-ు
మాసిన నోళ్ల చీకటి గుహల్లోనే పడుంది
గొంతెండి చావనీ"

"బినా ప్రేకు సే నహీ మిలే నంత లారా" అంటుంది మీరా. "అనురాగము లేక సుజ్ఞానము కలుగదు." అని పాడాడు త్యాగయ్య. ఈ కవులు 'అకవు' లని ముందే నిర్ధారణ చేసుకున్న వాళ్లకి, వాళ్లే రాజకీయాలు ముట్టరానివై నప్పుడు కవిత్వమటుకు ఎలా పని కొస్తుందను కునే వాళ్లకి, చదవ కుండానే Judgement ఇచ్చేసే వాళ్లకి ప్రేమ, అనురాగం ఎక్క ణ్ణుంచొస్తాయి.

"మనుష్యులారా మాట్లాడండి
బిగ్గరగా గొంతెత్తి అరవండి
విశ్వం బద్దలయేలా
మంటల శబ్దాన్ని మ్రోగనీయండి
అల లలలుగా మాటల్ని వీచండి

మనమాటల తీక్షణతకి

రాత్రి సూర్యుడు పువ్వులా విచ్చుకో వాలి."

మాటల పతాకాన్ని ఎగరేయ మంటూంది విమల. ఒట్టి మాటలు మాత్రం కావు.

మళ్లీ ఒక్కమాట - ఎప్పుడూ బతి కుండే చెరబండ రాజు

"నేనొక్కణ్ణే ఇక్కడ
రాత్రికై నిరీక్షించే నక్షత్రాన్ని కాను
నెలరాజు వెలుగులో వెలవెలా బోను"

ఎదిగిపోయిన ఉపేంద్రను



'అన్న' కత్తిరిస్తారా?



కేంద్రసమాచార శాఖ మంత్రి శ్రీ పర్వతనేని ఉపేంద్ర. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ పర్వతనేని ఉపేంద్ర. ప్రధానమంత్రి శ్రీ వి.పి.సింగ్ ఎక్కడ వుంటే అక్కడ శ్రీ పర్వతనేని ఉపేంద్ర. 'నేషనల్ ఫ్రంట్'కు తలలో నాలుకగా మారిన శ్రీ పర్వతనేని ఉపేంద్ర. వటుడింతై..ఇంతింతై ..అన్నట్టుగా ఎక్కడో రైల్వే బోర్డులో తనపనేదో తాను చేసుకుపోతూ రాజకీయాలలోకి దూకిన అప్పటి శ్రీ పర్వతనేని ఉపేంద్ర చౌదరి ఇప్పుడు తలఎత్తిచూస్తేతప్ప కనిపించని స్థాయికి ఎదిగిపోయారు.

కేవలం అదృష్టం వల్లనే ఆయన ఆస్థాయికి చేరుకోలేదు. గత 8సంవత్సరాలుగా శ్రీ ఎన్.టి. రామారావును ఓపికగా భరిస్తూ, జాతీయ నాయకుల మధ్య సమన్వయానికి రేయింబవళ్ళూ కృషి చేస్తూ, ప్రతిపక్షాల మధ్య సఖ్యతకు విశేషకృషి చేస్తూవచ్చారు. ఆయన చేసిన కృషికి గుర్తింపుగానే, శ్రమకు ప్రతిఫలంగానే ఆయనకు కేంద్రమంత్రి పదవి లభించింది.

రంభకోసం జపంచేసీ, చేసి - తీరా రంభ ప్రత్యక్షమయ్యేసరికి ముసలివాడై జవసత్వాలు ఉడిగిపోయినట్టుగా, ఆయన గత ఆరేళ్ళు గా చేసిన కృషి ఫలితాలు ఇచ్చే స్థితి ఏర్పడేనాటికి-ఆయన రాజ్యసభ సభ్యత్వం దాదాపుగా ముగింపుకు వచ్చింది. ఈ ఏడాది మార్చిలో రాజ్యసభలో ఆయన పదవీకాలం ముగుస్తుంది. మామూలుగా ఇక్కడ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినట్టయితే, శ్రీ ఉపేంద్రకు ఏగండమూ వుండేదికాదు. ఇక్కడ 'తెలుగుదేశం' శంకరగిరి మాన్యాలు పట్టడంతో, అసలు సమస్య మొదలైంది.

ఇప్పుడు శ్రీ ఎన్.టి.రామారావుకు అధికారం లేకుండా పోవడంతో, పిచ్చాపాటి కబుర్లతో కాలక్షేపం చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. జాతీయ నాయకుడిగా దేశాన్ని ఒక వూపు వూపుదామనుకున్న శ్రీ ఎన్.టి. రామారావు పని లేకుండా ఖాళీగా కూర్చుంటే, శ్రీ ఉపేంద్ర ప్రధానమంత్రి కి సన్నిహితంగా వుంటూ జాతీయ నాయకుడుగా ఎదగడాన్ని 'తెలుగుదేశం'లో ఒక బలమైన వర్గం సహించలేక పోతోంది. "అన్నగారికి పదవి లేక పోతే-ఎవరికీ (ఆపార్టీలో) పదవివుండడానికి వీలు లేదు. ఎవరు పదవి చేపట్టినా అన్నగారికి ద్రోహమే" అన్న సిద్ధాంతం ఒకటి లేవదీయడానికి ప్రయత్నిస్తున్నారు.

కేంద్రంలో 'తెలుగుదేశం' పార్టీకి ప్రాతినిధ్యం ఇవ్వాల్సివస్తే, వూరూ, పేరూ వున్న రోజుల్లో అయితే, అసెంబ్లీ నుంచి రాజ్యసభకు ఏకాఏకిని ఆరుగురు సభ్యుల్ని అన్న గారు పంపగలిగివుండేవారు. ఇప్పుడు పరిస్థితులు మారి పోయాయి. ఒకరిని ఖాయంగా పంపించవచ్చు. మిగిలిన మిత్రపక్షాలన్నీ సాయంచేస్తే, ఇంకో ఇద్దరు ఇండిపెండెంట్లు దయతలిస్తే, ఇంకొకర్ని రాజ్యసభకు పంపించవచ్చు. ఒక్కసారి ఎన్నికై, రాజ్యసభలో కాలుపెడితే- ఇక ఆరు సంవత్సరాల వరకు అన్నగారికి వంగి వంగి దణ్ణం పెట్టవలసినపని లేదు. ఆరు సంవత్సరాల తరువాత రెడ్డి ఎవరో-రాజు ఎవరో...


అంతకీలకమైన ఈ ఎన్నికలో ఇప్పుడు శ్రీ ఉపేంద్రను తిరిగి రాజ్యసభకు పంపితే, ఇక అన్న గారి కంట్రోలులోనుంచి ఆయన పూర్తిగా బయటపడి శ్రీ వి.పి.సింగ్‌కు ఇంకా గట్టిగా అతుక్కుపోయి 'అసలు'కే ఎసరు పెట్టవచ్చునేమోనని శ్రీ ఉపేంద్రను వ్యతిరేకించేవారు శ్రీ ఎన్.టి. రామారావుకు బాగా 'పొగ'పెడుతున్నారు. దీనికి తోడు శ్రీ ఎన్.టి. రామారావుకు కేంద్రంలో ఉపప్రధాని పదవి ఇవ్వడానికి, శ్రీ వి.పి.సింగ్ ఏమాత్రం సమ్మతించకపోవడంతో, శ్రీ ఉపేంద్ర మరింతగా 'ఫోకస్'లోకి వచ్చారు.

వేటగాడి గాయాల పాలై, గుహలో మూలుగుతూ కూర్చున్న మృగరాజు రీతిలో శ్రీ ఎన్.టి. రామారావు పరిస్థితి కక్కడానికి,మింగడానికి లేకుండా పోయింది.

ఈ నేపథ్యంలో శ్రీ ఉపేంద్ర 'తెలుగుదేశం' అధినేత తో వీలైనంత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. కేంద్రమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత తొలిసారిగా హైద్రాబాద్ వచ్చినపుడు, విమానాశ్రయంనుంచి నేరుగా అబిడ్స్ వెళ్ళి తెలుగుదేశాధీశునికి వందనాలు సమర్పించుకున్నారు. ఆసందర్భంగా వార్తాపత్రికలలో రెండు రకాల ఫోటోలువచ్చాయి. ఒక రకమైన ఫొటోలో శ్రీ ఎన్.టి.రామారావు నవ్వుతూ కనిపించినా, రెండోరకం ఫొటోలలో ఆయన ఆగ్రహంగా బిర్ర బిగుసుకోపోయినట్టు వున్నాయి ఆయన ముఖకవళికలు. దానితో "శ్రీ ఉపేంద్ర మంత్రికావడం పెద్దాయనకు ఇష్టంలేదు చూశారా..." అంటూ శ్రీ ఉపేంద్ర వ్యతిరేకులు ఆ వార్త పేపర్లుపట్టుకు తిరిగారు.

శ్రీ ఉపేంద్రకు తిరిగి పార్టీ టికెట్టు ఇవ్వకపోతే, జనతాదళ్‌లో తెలుగుదేశం సంబంధాలు..ముఖ్యంగా శ్రీ వి.పి.సింగ్‌తో శ్రీ ఎన్.టి.ఆర్.సంబంధాలు దెబ్బతినవచ్చునంటున్నారు. ఇస్తే...జాతీయ రాజకీయాలలో శ్రీ ఉపేంద్ర పెద్దాయను ఏడా గుటుక్కున మింగేస్తారంటున్నారు.... చూడాలి మరి... *

1990లో గ్రహగతులు



పొదిల శ్రీరామమూర్తి

పేరు: పొదిల శ్రీరామమూర్తి

10-1-1944న రేపల్లెలో

వృషభలగ్నంలో పునర్వసు 3వ పాదంలో మిధునరాశిలో

మా తాతగారు పూర్ణదీక్షాపరులు. మంత్రశాస్త్ర నిపుణులు. జ్యోతిశ్శాస్త్రవేత్తలు. మా నాన్నగారికి పై విద్యలు అంటలేదు: మా గురువుగారన్నట్లు పూర్వీకుల రక్తంలో ఇలాంటి శాస్త్రాలు జీర్ణించుకొని ప్రవహిం ఉంటే తప్ప మనకు అవి వంటబట్టవు- ఒక తరంలో అవి మరుగున పడ్డా మరోతరంలో బయటపడినట్లు నాకు ఈ శాస్త్రాలతో పరిచయం ఏర్పడుతుందని నేను వరంగల్లుకు వచ్చేదాకా అనుకోలేదు. జ్యోతిశ్శాస్త్ర మార్గాన్ని చూపిం న మా గురు దంపతులు శ్రీమతి, శ్రీ వి.బి.ఎన్. శర్మ గార్లు మంత్రశాస్త్ర మార్గాన్ని కూడా చవిచూపారు. దైవబలం బలం అన్నట్లు ఉపాసనా బలంతో పాటు "గురు సంతుష్టి మాత్రేన కలౌ ప్రత్యక్ష సిద్ధిదం" అనేది నిజం అని తెలుసుకోగలిగాను.

కథ, నవల, నాటక రచనలు హాబీలు; ఎప్పటినుంచో రచయితగా తెలుగువారికి పరి తుడినే. అన్ని పత్రికల్లో దాదాపు 50 కథలు ప్రచురించబడ్డాయి. మూడు నవలలు ప్రచురించాను. వరంగల్లు నన్నొక జ్యోతిష్కుడిగా తయారుచేసింది. జాతక, ముహూర్త, వాస్తు భాగాల్లో పరిచయం పెంపొందిం


ప్రబోధం

చెప్పలేదంటనక పొయ్యేరు
జనులార ! మీరు
చెప్పేదంతా వినక పొయ్యేరు ॥చె॥

మింగమెతుకు మెయికి బట్ట
ఉండ నీడ కలిగి వుంటే
మానవాళికి సుఖము కద్దని ॥చె

కలువరహితవు కూటికొరకూ
కనుల నింపగు నేతబట్టా
సాధనే మరి మార్గమంటూ ॥చె॥

కల కాలముండే కొంపకొరకూ
నాణ్యమగు నాగార్జున సిమెంట్
నమ్మకంబుగ వాడమంటూ ॥చె॥



చుకుంటున్నాను. ఉదయం ఆదివారం సం కలో, ఉదయం వీక్లీలోనూ నా వార ఫలాల శీర్షికలు, భవిష్యత్‌వాణి శీర్షిక పాఠకుల ఆదరణను పొందినవే. జూన్ నుం ఆంధ్రజ్యోతి వారపత్రికలోని 'వాస్తు వ్యాస పరంపర' విశేష ఆదరణను పొందింది. ఈ శాస్త్రాల పరిచయభాగ్యంతో ఎందరికో సరైన సలహోలు ఇవ్వగల్గుతున్నాననే తృప్తి, పేరు పొందగల్గుతున్నాననేది ముమ్మాటికీ నిజం.

ఈ సంవత్సరం కుజ గ్రహము వృశ్చికం, ధనస్సు, మకరం, కుంభం, మీనం, మేషం, వృషభంలలో సంచరిస్తుంది. 21-10-90 నుం వృషభంలో వక్రమార్గంలోకి వెళ్తాడు.

31-12-89న బుధుడు మకరంలో వక్రిం 4.1.90కి ధనస్సులోకి వెళ్తాడు. 20.1.90 నుం ఋజుర్గతికి వస్తాడు. మళ్ళీ ఏప్రిల్ 23వ తేదీనుం మేషంలో వక్రిం 17.5.90కి ఋజుర్గతికి వస్తాడు. అగస్టు 26న బుధుడు సింహంలో వక్రిం సెప్టెంబరు 18కి ఋజుమార్గంలోకి వస్తాడు. డిసెంబరు 15 నుం ధనస్సులో వక్రిం సంవత్సరాంతము వరకు వక్రమార్గంలోనే సంచరిస్తాడు.

ఈ సంవత్సరం గురువు ఫిబ్రవరి 25వ తేదీ వరకు మిధునంలో వక్రమార్గంలోనే సంచరిస్తాడు. 20-7-90 నుం కర్కాటకంలో సంచరిస్తాడు. మళ్ళీ నవంబరు 30వ తేదీనుం కర్కాటకంలో వక్రిస్తాడు.

ఈ సంవత్సరంలో శుక్రుడు ధనస్సునుం , వృశ్చికంవరకు గల అన్ని రాసుల్లో సంచరిస్తాడు. 9-2-90 వరకు వక్రమార్గంలో ఉంటాడు. 29.12.89న మకరంలో వక్రిం న ఈ గ్రహం 28.1.90న ధనస్సులోకి ప్రవేశిస్తాడు.

ఈ సంవత్సరం శని ధనస్సు, మకరాల్లో ప్రవేశిస్తాడు. 20-3-1990న మకరంలో ప్రవేశిస్తాడు. మే 6వ తేదీనుం మకరంలో వక్రమార్గంలోకి వెళ్ళి 22-6-90న మళ్ళీ మకరం నుం ధనస్సులోకి వస్తాడు. 24-9-90 వరకు వక్రమార్గరిలోనే ఉంటాడు. 14-12-90న మళ్ళీ శని మకరంలోకి ప్రవేశిస్తాడు. దాంతో వృశ్చిక లగ్న జాతకులకు ఏల్నాటి శని వదిలిపోతుంది. ధనస్సు, మకర, కుంభ లగ్న జాతకులకు ఏల్నాటి శని ఉంటుంది.

రాహువు మకరంలోనూ, కేతువు కర్కాటకంలోనూ సంచరిస్తారు.

యురేనస్ ధనస్సులో సంచరిస్తాడు. 14.4.90 నుం 16.9.90 వరకు వక్రంలో ఉంటాడు.

నెప్ట్యూన్‌కూడా ధనస్సులోనే సంచరిస్తాడు. 18.4.90 నుం 16.9.90 వరకు వక్రంలో ఉంటాడు.

[గమనిక:] ఏ లగ్నంలో జన్మిం న వాళ్ళు ఆ లగ్న ఫలితాన్ని చదువుకోవాలి. లగ్నం తెలీని వాళ్ళు జన్మరాశిని బట్టీ, అదీ తెలీనివాళ్ళు నామ నక్షత్రాన్ని బట్టి ఫలితాలు చూసుకోగలరు.

క్లాసులో వాసు,శ్రీను దెబ్బలాడుకుంటున్నారు.
అంతలో మాష్టారు క్లాసులోకి వచ్చారు.
"ఒరేయ్ శీనూ! ఎందుకురా కొట్టుకుంటు
న్నారు?" అడిగాడు మాష్టారు.
"వాడు మొన్న పరీక్షల్లో రెండు లెక్కలు
తప్పుచేశాడండి!" అన్నాడు శీను.
"వాడుతప్పుచేస్తేనువ్వెందుకురా కొట్టడం?"
"మరి నావి గూడా తప్పాయి కదండి!" చల్లగా
జవాబిచ్చాడు శీను.

మరో చరణ్‌సింగ్..'దేవీలాల్
దేవీలాల్ వయస్సు 75సంవత్సరాలు. బరువు
108కిలో గ్రాములు. ఎత్తు ఆరున్నరడుగులు. ఆశ
అనంతం. తనగురువు చౌధురీ చరణ్‌సింగ్ ప్రధానమంత్రి
అయ్యాడుకనుక, తనూ ప్రధానమంత్రి కావాలనేది ఆయన
ఆశయం. ఆశయానికి బెత్తెడు దగ్గరగా వచ్చేశారు.
ఉపప్రధాని అయిపోయారు. ఏసమస్యపై అయినా
వి.పి. సింగ్ ఆలోచనలకు, దేవీలాల్ ప్రకటనలకు
పొత్తుకనకబడడంలేదు. అయినా వి.పి. సింగ్ భరించక
తప్పదు. మంత్రి వర్గం బయటవున్నా, లోపలవున్నా
చిచ్చుపెట్టడం మాత్రం ఖాయం అంటున్నారు ఢిల్లీ
పెద్దలు కొందరు. అయితే ఆయనకు జతగా శ్రీ
ఎన్.టి.రామారావు కూడా కలిస్తే రాజ్‌నారాయణ్
లేని లోటు పూడుతుందని చమత్కరిస్తున్నారు, ఢిల్లీ
జర్నలిస్టులు.

నెల నెల గ్రహస్థితి

			గు
చం	(1-1-1990)		కే
రా బు శు	జనవరి 1990		
నె యు	కు		

రవి 15-1-90 న మకరంలో
కుజ 21-1-90న ధనస్సులోకి ప్రవేశం


బుధ (వక్రీ) 20-1-90 వరకు

4.1.90న ధనస్సులో ప్రవేశం
గురు (వక్రీ)
శుక్ర (వక్రీ) 28.1.90న ధనస్సులోకి ప్రవేశం

చం			గు
చం	(1-2-1990)		కే
రా రా	ఫిబ్రవరి '90		
శు యు నె బు శ కు			

రవి 13-2-90 న కుంభంలోకి

గురు బుజార్గతి 25-2-90న
శుక్ర (వక్రీ) 9-2-90 వరకు
బుధ 8-2-90న మవరంలోకి
28-2-90న కుంభంలోకి




	చం		గు
ర బు	(1-3-1990)		కే
శు రా	మార్చి '90		
శు కు యు నె శ కు			


రవి 15-3-90 న మీనంలోకి
బుధ 17-3-90 న మీనంలోకి
శుక్ర 31-3-90 న కుంభంలోకి
కుజ 3-3-90 న మకరంలోకి
శని 20-3-90 న మకరంలోకి ప్రవేశం

ర	బు	చం	గు
శు	(1-4-1990)		కే
రా కు శ	ఏప్రిల్ '90		
యు నె			

రవి 14-4-90 న మేషంలోకి
బుధ 1-4-90 న మేషంలోకి


కుజ 13-4-90 న కుంభలోకి
శుక్ర 29-4-90 న కుంభంలోకి ప్రవేశం
యురనస్ 14-4-90 న (వక్రీ)
నెప్ట్యూన్ 18-4-90 న (వక్రీ)
బుధుడు 23-4-90 న (వక్రీ)






రవి 15-5-90న వృషభంలోకి
కుజుడు 23-5-90న మీనంలోకి
శుక్రుడు 25-5-90న మేషంలోకి ప్రవేశం

బుధుడు 17-5-90న ఋజ్వీ
శని 6-5-90న (వక్రి)




రవి 15-6-90న మిధునంలోకి
బుధ 25-6-90న మిధునంలోకి
శుక్ర 20-6-90న వృషభంలోకి
శని (వక్రి) 22-6-90న ధనస్సులోకి ప్రవేశం

మీకు తెలుసా? పశ్చిమ జర్మనీలో ఒక కంపెని సమాధిని త్రవ్వే యంత్రాన్ని తయారు చేసింది. ఆ యంత్రం మిట్ట పల్లాలు గల స్థలంలోనూ, గట్టి ప్రాంతాల్లో కూడా అది సులభంగా సమాధి తోడుతుంది. ఇందులో వున్న హైడ్రాలిక్ యంత్ర శక్తి, మట్టి మరియు బండరాళ్లను కూడా తోడేస్తుంది. ఈ యంత్రంలో 22 గుర్రాల శక్తి గల ఒక ఇంజన్ని అమర్చారు. ఇది 15 నుండి 30 నిమిషాల్లో ఒక మనిషి ఆకారం గల సమాధి గుంటను తోడేస్తుంది.




రవి 17-7-90న కర్కాటకంలోకి
కుజ 4-7-90న మేషంలోకి
బుధ 9-7-90న కర్కాటకంలోకి
బుధ 25-7-90న సింహంలోకి
గురు 20-7-90న కర్కాటకంలోకి
శుక్ర 15-7-90న మిధునంలోకి ప్రవేశం.




రవి 17-8-90న సింహంలోకి
కుజ 19-8-90న వృషభంలోకి
శుక్ర 9-8-90న కర్కాటకంలోకి ప్రవేశం
బుధ 26-8-90న (వక్రి)

మీకు తెలుసా? న్యూయార్క్ నగరంలో చదరపు అడుగు నేల ఖరీదు 50 వేల రూపాయిలు.




రవి 17-9-90న కన్యలోకి
శుక్ర 3-9-90న సింహంలోకి
శుక్ర 27-9-90న కన్యలోకి ప్రవేశం
బుధ 18-9-90న ఋజ్వీ
శని 24-9-90న ఋజ్వీ
యురేనస్ 16-9-90న ఋజ్వీ
నెప్ట్యూన్ 24-9-90న ఋజ్వీ




రవి 18-10-90న తులలోకి
బుధ 2-10-90న కన్యలోకి
19-10-90న తులలోకి
శుక్ర 21-10-90న తులలోకి ప్రవేశం
కుజ 21-10-90న వక్రీ

నాకు తెలుసా?

నార్వేలోని ఓస్లో నగరంలోని ఒక బార్ బైట పదేండ్ల కుర్రాడు ఒకడు నిరోధ్‌లను చౌకగా అమ్మడం పోలీసుల కంటబడి, వారు ఆ అబ్బాయిని. కుతూహలంగా విచారిస్తే, అవి తమ నాన్నగారి క్షవరశాలలోని పెట్టెలో నుంచి దొంగిలించి తెచ్చినట్లు ఒప్పుకున్నాడు. అంతేకాక ఆ పిల్లవాడు తాను అమ్మే చౌకబారు ధర తమ నాన్నగారి దగ్గర ఖాయంగా కొనే గిరాకీలను ఆకర్షించిందని గొప్పలు చెప్పుకున్నాడు.



రవి 17-11-90న వృశ్చికంలోకి
బుధ 7-11-90న వృశ్చికంలోకి
27-11-90న ధనస్సులోకి
శుక్ర 14-11-90న వృశ్చికంలోకి ప్రవేశం
గురు 30-11-90న (వక్రీ)



రవి 16-12-90 ధనస్సులోకి
శుక్ర 8-12-90న ధనస్సులోకి
శని 14-12-90న మకరంలోకి ప్రవేశం
బుధ 15-12-90 నుండి (వక్రీ)

(ఇంకావుంది)

మీకు తెలుసా?

క్రొత్త ఢిల్లీలోని వైజ్ఞానికులు క్రొత్త రకపు ఇంజెక్షన్లను తయారు చేశారు. వాటిలో సూదులు వుండవు. ఒక గుంటలో ఇటువంటి ఇంజెక్షన్లు 1800 గ్రుచ్చవచ్చు.

ఎగ్జామిన్ చేసి జబ్బు ఏమిటో చెప్పండి." అంది యువతి.

"అమ్మాయి! నీకు మూడు బాధలున్నాయి. నాజూకుగా ఉండాలని తిండి తగ్గించి నీరసించి పోయావు. అతిగా అలంకరించుకొని ముఖాన్ని వికృతం చేసుకున్నావు. నీ కళ్ళకు కూడా జబ్బుంది. బయట నా బోర్డు మీద "డెంటిస్టు" అని ఉంది. ఇవి నీ బాధలు. నా ఫీజు ఇచ్చెయ్యమ్మా!" అన్నాడు డాక్టరు.

అర్ధరాత్రి జోరున వర్షం కురుస్తుంది. భయంకరంగా ఉరుములు, మెరుపులతో పాటు ఎక్కడో పిడుగుపడింది. నిద్రపోతున్న బాబు ఉలిక్కిపడిలేచాడు. "ఏమిటి నాన్నా, ఇంత అర్ధరాత్రివేళ రేడియో పెట్టావు?" అన్నాడు కోపంగా.

ప్రముఖ కథకుడు, నవలా రచయిత




పి.యస్. నారాయణ


కలం నుండి వెలువడుతున్న


"......" సీరియల్


వచ్చే సంచికలో ప్రారంభం.


కార్టూన్స్...కార్టూన్స్









ప్రఖ్యాత సీరియల్ రచయిత 'శ్రీ సశేషం' గారిప్పుడు తమ ఉపన్యాసం లోని మొదటి భాగాన్ని వినిపిస్తారు...!!
రచయితల సభ



రిక్షా కావాలా బాబూ?
షిఫ్టు పూర్తి కానీ ఇద్దూగాని!
Padmasri


దీనికి పి.టి. ఉష అని పేరు పెట్టడమే పొరపాటైంది! ప్చ్.
Padmasri



వచ్చే వారం ప్రసారం చేసే తెలుగు సినిమా అనివార్య కారణాల వల్ల ఇంకా తెలియలేదు.... కానీ ఇప్పుడు బ్రతికి ఉన్న నటులెవ్వరూ నటించినది కాదని తెలిసింది!



ఇంకా ఎందుకు నాయనా వృథా ప్రయత్నం? నాలా ఏదో ఓ సెంటర్ చూసుకోక!!
ఎంప్లాయి దారి
పద్మశ్రీ



చక్కనయ్యా చందమామ ఎక్కడున్నావో...
అదేంటి అలా పాడ్తావు?
ఎవరో బిచ్చగాడు పాడుతుంటే విని అలాగే గుర్తుపెట్టుకున్నాను!



Padmasri.


Padmasri.



మనిషి కోతి నుండి పుట్టాడన్న నీ మాట
ఇప్పుడు పూర్తిగా నమ్ముతున్నారా శ్రీనూ!!
పద్మశ్రీ



సుబ్బారావ్
సైకియాట్రిస్ట్



ఇంటర్వ్యూ
Padmasri.


అబద్ధాలు చెప్పే పిల్లలు
పెద్దయ్యాక ఏమౌతారో
తెలుసా?
సేల్స్ మేన్లు
అవుతారు సార్!!
పద్మశ్రీ





M.D
A.P.S.R.T.C


మరిప్పుడే గదా డాక్టర్
అవసరమొచ్చింది!!






ఇంతకూ మీదే పార్టీ?
ఏ పార్టీ నాకు టికెటిస్తే
అదే నా పార్టీ!!
PRESS

ఆరోగ్యం గురించి మాట్లాడే సమయం.

ముసలితనంలోను

పళ్ళువుండేట్లు

కాపాడు కోవచ్చు

శుభాకాంక్షలు

కట్టుడు పళ్ళ తయారీలో విప్లవాత్మకమైన మార్పులని తెచ్చే విధానాన్ని డాక్టర్ ఎమ్. ఎస్. గౌడ్ రూపొందించారు. నిర్మాణం, రూపం, వర్ణాలలో భారతీయుల సహజ దంతాలకు అత్యంత సన్నిహితంగా వుండేట్లు తయారు చేసే ఈ కట్టుడు పళ్ళు మిగతా పళ్ళతో కలసిపోతాయి. కట్టుడు పళ్ళుగా కనబడవు. రెండు సంవత్సరాల పాటు కృషిచేసి శ్రీ గౌడ్ రూపొందించిన ఈ విధానానికి అంతర్జాతీయ గుర్తింపు లభించింది. ఈ విధానానికి సంబంధించి డాక్టర్ గౌడ్ సమర్పించిన సైద్ధాంతిక పత్రాలను ఆసియన్ పసిఫిక్ డెంటల్ కాంగ్రెస్ ఆమోదించింది. ఈ కృషి చేసినందుకు, ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ చాప్టర్‌కు అధ్యక్షుడుగా ఇటీవలే ఎన్నికైనందుకు డాక్టర్ ఎమ్. ఎస్, గౌడ్‌కు జ్యోతి తన పాఠకుల తరపున శుభాకాంక్షలందిస్తోంది.

మనదేశంలో పెద్దవాళ్ళలో 70%, చిన్న వాళ్ళలో 80% ఏదో ఒక పంటి జబ్బుతోనో చిగుళ్ళ వాపుతోనో బాధపడుతున్నారు. అందుకని అందరికీ దంతాల, చిగుళ్ళ ఆరోగ్యం కోసం తీసుకోవలసిన జాగ్రత్తలని వివరించాల్సిన అవసరం ఎంతోవుంది.

దంతాల పరిశుభ్రానికి తీసుకోవలసిన జాగ్రత్తలని చెప్పడంతో పాటు ఫ్లోరిన్ ఎక్కువగా వున్న నీళ్ళని తాగితే వచ్చే నష్టాలు, అవి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు; టూత్ పేస్ట్, ఫ్లోరైడ్స్ మొదలైనవి తీసుకుని దంతాల, చిగుళ్ళ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎలాగోకూడా అభివృద్ధి చెందుతున్న దేశాలలోని ప్రజలకు చెప్పాల్సిన అవసరంవుంది.



ప్రముఖదంత వైద్యనిపుణులు
డాక్టర్ ఎమ్.ఎస్.గౌడ్


ఇండియాలాంటి అభివృద్ధి చెదుతున్న దేశాలలో పళ్ళు పుచ్చిపోవడం, చిగుళ్ళ వ్యాధులు, నోటికాన్సర్, మాల్లొకషన్‌లాంటి వ్యాధులు.. దంతారోగ్యము గురించి సరైన అవగాహన లేకపోవడం వల్ల, మూఢనమ్మకాలవల్ల ప్రబలిపోతున్నాయి.

ప్రముఖదంతవైద్యులు డాక్టర్ ఎమ్.ఎస్.గౌడ్‌తో ముఖాముఖి

"ఎనామెల్, సిమెంట్ లకు క్రింద వుండే దంతం లాంటి పరదార్థాన్ని 'డెంటిన్' అంటారు"

చిన్నపల్లల్లో వుండే వళ్ళని పాలవళ్లు అంటారు శాశ్వత వళ్లు సరిగ్గా రావడానికి వీలుగా ఈ పాలవళ్లమధ్య ఎడం వుంటుంది. వళ్ళని వుపయోగించి నమలడంవల్ల చిగుళ్లు వృద్ధి చెందుతాయి. పాల వళ్లు ఉచ్ఛారణకి తోడ్పడి, మాట్లాడే విధానం పెంపొందించడానికి ప్రధాన పాత్ర వహిస్తాయి. పెద్ద యిన తర్వాత కూడా వళ్ళ ప్రభావం ఉచ్ఛారణ మీద వుంటుది. అంతేకాదు ముఖానికి నిండుతనాన్ని కల్పించడానికి కూడా ఈ వళ్ళు తోడ్పడతాయి.

దంతం యొక్క భాగాలు



తంతాల మరో ముఖ్య అవసరం కూడా మనందరికీ తెలిసిందే-

మనం ఆరోగ్యకర జీవితాన్ని గడపాలంటే మంచి అల వాట్లతోపాటు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి.


ఆహారం నోటిద్వారానేకదా లోపలికి వెళ్ళేది.. ఘన పదార్థాల్ని వళ్ళతో బాగా నమిలి తింటాం . ఆహారం సరిగ్గా నమిలి తినకపోతే జీర్ణక్రియ మందగిస్తుంది. అందుకని చక్కని వలువరుసవుండడం అందానికీ కాదు, ఆరోగ్యానికీ ఎతో అవసరం. ఆరోగ్యం విషయంలో సరైన శ్రద్ధ తీసుకోరు.

వళ్ళు ఎందుకు? వాటి నిర్మాణం ఏమిటి? పాలవళ్ళ విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? గొగ్గివళ్ళు, పిప్పివళ్ళు ఎందుకు వస్తాయి? ఎటువంటి అనారోగ్యాలు కలగకుండా వళ్ళవిషయంలో తీసుకోవలసిన శ్రద్ధలేమిటి? - ఈ విషయాలన్నింటినీ ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ ఎమ్.ఎస్.గౌడ్ గారితో ముచ్చటించి తెలుసుకుందాం.

"పళ్ళు ఎక్కువగా శుభ్రపరిస్తే ఎనామిల్ పోతుందని కొందరనుకుంటారు. అది తప్పు".

"పంటి నిర్మాణంగురించి. చెప్తారా?"

"పన్నుని రెండు భాగాలుగా విభజించ వచ్చు. దవడ ఎముకల్లో అమరివుండే భాగాన్ని 'మూలం' అంటారు. నోట్లో పైకి కనిపించే తెల్లని భాగాన్ని 'క్రౌన్' అంటారు. ఈ రెండు భాగాల్ని కలిపే ప్రదేశం 'నెక్' మూలాన్ని కప్పుతూవుండే పల్చని ఎముకలాంటి పొరని 'సిమెంట్' అంటారు. క్రౌన్‌ని కప్పుతూవుండే తెల్లని, గట్టి పింగాణి పొరని 'ఎనామిల్' అంటారు. ఈ పొర పంటికి భద్రతనిస్తూ వేడి, చల్లదనం, తీపు, చేదు మొదలైన వాటి ప్రభావం పంటిమీద పడ కుండా కాపాడు తుంటుది. ఎనామెల్, సిమెంట్‌లకు



ఎగుడు దిగుడు పళ్ళను సరిచేయవచ్చు

క్రింద వుండే దంతంలాంటి పదార్థన్ని 'డెంటిన్' అంటారు. ఎనామిల్ అంతగట్టిగా ఈపొర వుండదు. రుచుల్ని పసిగట్టే సన్నని నరాలు దాంట్లో వుంటాయి. సన్నని నరాలు, ధమనులు, సిరలు, లింఫుటిక్స్ కలిసిన కణాలు డెంటిన్ మధ్యలో వుండే ఖాళీ 'పల్ప్, ఛాంబర్'లో వుంటాయి మూలం ద్వారా ఇవి శరీరంలోని ముఖ్యరక్తనాళాలతోను, నరాల తోను కలిసి వుంటాయి."

"మీరు శాశ్వత దంతాల నిర్మాణం గురించి చెప్పారు కదా.... నోటిలో వుండే వీటి రకాల్ని కూడా వివరిస్తారా?"

"శాశ్వత దంతాలు 32. ముందుండే పైన నాల్గు

"దంతాలకు, చిగుళ్ళకువచ్చే జబ్బుల్ని, వాటి చికిత్సని కూడా తెలుసుకోవడం మంచిది."

క్రింద నాల్గు - ఎనిమిది పళ్లు ఆహారాన్ని కొరకడానికి, నమలడానికి ఉపయోగపడ్తాయి. ఇవి కత్తెరలా పనిచేస్తుంటాయి కాబట్టి 'కొరుకుడు పళ్ళు' అంటారు. వాటికి అటు, ఇటు వుండే మొనదేలిన పళ్ళని 'కెనైన్ టీత్' అంటారు మాంసం లాంటి ఆహారాన్ని, చీల్చడానికి ఇవి వుపయోగపడతాయి. వీటి తర్వాత రెండు మొనల దంతాలు, వీటిమధ్యలో గుంటవుంటుంది. ఇవి ఆహారాన్ని కొరకడానికి, నమలడానికి వుపయోగపడతాయి. చివరలో నాలుగు మొనల



పన్ను విరిగితే క్రౌన్ వేయవచ్చు

దంతాలుంటాయి ఇవి ఆహారాన్ని మెత్తగా నమలడానికి తోడ్పడతాయి. ఆహారం పైన, క్రింద దంతాల మధ్య దంతాల కదలిక ద్వారా నలిగి మెత్తనౌతుంది. అందుకే పైదంతంగాని, క్రింది దంతంగాని పుచ్చినా విరిగినా నమలడం కష్టమవుతుంది."

"శాశ్వత దంతాలు సరిగ్గా రావాలంటే పాలపళ్ళ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలంటారు. పాలపళ్ళగురించి కూడా వివరంగా చెప్తారా?"

"స్త్రీ గర్భిణిగా వున్నప్పుడు ఆరువారాల నుంచే గర్భస్థ శిశువుకి పళ్ళు, దవడలు రావడానికి బీజాలు ఏర్పడతాయి. ఆసమయంలో మలేరియా, టైఫాయిడ్, సూక్ష్మజీవులవల్ల కలిగే ఇతర అంటు వ్యాధులకు గర్భిణీ స్త్రీలు గురైనప్పుడు వాటి దుష్ఫలితాలు గర్భంలో పెరుగుతున్న శిశువుమీదపడే అవకాశంవుంది. అంతేకాదు యాంటిబయాటిక్స్‌కి సంబంధించిన మందులు ఎక్కువగా తీసుకున్నప్పుడు కూడా పుట్టబోయే శిశువు దంతాల రంగుమారే అవకాశం వుంది. ఎక్టోడెరమ్ అనే పదార్థం వంశపారం పర్యంగా కొందరికి తక్కువ మోతాదులో వుంటుంది. ఇటువంటి వాళ్ళకు పళ్ళు సరిగ్గా రాకపోవడం, దంత నిర్మాణం సరిగ్గా వుండకపోవడం జరుగుతుంది. సరైన వైద్యసదుపాయాన్ని సకాలంలో పొందడం ద్వారా ఈలోపాల్ని చాలా భాగం తగ్గించవచ్చు. తల్లి గర్భంలో బిడ్డ పుట్టే సమయానికి కేవలం 'క్రౌన్' తయారై వుంటుంది. పన్ను పెరిగే సమయంలో అది నెమ్మదిగా ఎముకద్వారా, చిగుళ్ళ ద్వారా నోటిలోకి ప్రవేశిస్తుంది. పాలపళ్ళు మొత్తం ఇరవై వుంటాయి. పాలపళ్ళ విషయంలో చాలా శ్రద్ధ వహించాలి. లేకపోతే అవి ముందే వూడి పోతాయి. పాలపళ్ళు ఆహారాన్ని నమలడానికే కాకుండా రాబోయే శాశ్వత పళ్ళకి పైలట్‌లా కూడా పని చేస్తాయి. పాలపళ్ళు వచ్చే సమయంలో వ్యాధి నిరోధకశక్తి తగ్గడం వల్ల విరోచనాలుగాని, జ్వరంగాని రావచ్చు. కంగారు పడనక్కర్లేదు. వైద్యుణ్ణి సంప్రదించి, సలహాతీసుకోవాలి. తల్లిపాలు తాగడం వలన పిల్లలకు దవడలు సరైన పద్ధతిలో పెరుగుతాయి.. పిప్పిపళ్ళురావు. ఈపాలపళ్ళు ఒక్కసారి నాల్గుచొప్పున వస్తాయి. మొదటి పన్ను వచ్చినప్పటి నుంచీ 28 నెలలలోపు ఎప్పుడైనా మిగతాపళ్ళు వచ్చేస్తాయి. పాలపళ్ళలో ముందుపళ్ళు మొదట, ఆతర్వాత దంతాలు వస్తాయి. చిన్న పిల్లల నోట్లోని పాలపళ్ళని ప్రతీరోజూ ఉప్పునీటిలో ముంచిన వస్త్రంతో శుభ్రంచేస్తుండాలి. ఇలా చేసేప్పుడు మృదువుగా చిగుళ్ళని నొక్కిమర్దన చేయాలి. నోట్లో వేళ్ళు పెట్టుకోవడం గాని, పెన్సిల్‌లాంటి గట్టిపదార్థాల్ని నములడంగాని చేయకుండా చూస్తుండాలి. పాలపళ్ళువూడిపోయే సమయంలో, కొత్తపళ్ళు వచ్చే ముందు-పళ్ళమధ్య ఆహారపు తునకలు నిలువవుండడం వల్ల చిగురు వాపులు, పిప్పిపళ్ళు, నోట్లో దుర్గంధం వ్యాపించే అవకాశంవుంది. ఒక్కొసారి పాలపళ్ళు సరైన సమయంలో వూడి పోక పోవడంవల్ల

"చిన్నపిల్లల నోట్లోని పాలపళ్ళని ప్రతిరోజు ఉప్పునీటిలో ముంచినవస్త్రంతో శుభ్రం చేయాలి."

పిల్లల్లో ఎత్తు, ఎగుడు దిగుడుపళ్లు సరిచేయవచ్చు.

శాశ్వతపళ్ళు అడ్డదిడ్డంగా రావడానికి ఆస్కారం వుంది. చిన్నప్పుడు పాలపళ్ల విషయంలో సరైన శ్రద్ధ తీసుకోకపోతే పెద్దయిన తర్వాత ఎన్నో ఇబ్బందుల్ని ఎదుర్కోవలసివస్తుంది. ఉదయం, సాయంత్రం బ్రష్ చేసుకోవడంతో పాటు భోజనం నచేయగానే నీటితో నోటిని పుక్కిలించాలి. తీపి పదార్థాలు ఎక్కువగా తినకూడదు.

"పళ్ళు ఏ పదార్థాలతో తయారవుతాయండి?"



ఎటువంటి పంటి బాధలున్నా వెంటనే దంతవైద్యుడికి చూపడం మంచిది

"ఏముకలు తయారుకావడానికి అవసరమైన పదార్థమే పళ్ళ తయారీకి ఉపయోగపడుతుంది. కాల్షియమ్, ఫాస్ఫరస్‌ల మిశ్రమం పళ్ళ తయారీకి ముఖ్యం."

"జ్ఞాన దంతాలంటే ఏమిటండి?"

"మనిషికి జ్ఞానంవచ్చిన తర్వాత వచ్చే దంతాలు కాబట్టి వాటిని జ్ఞానదంతాలంటారు. ఒక్కసారి జ్ఞానదంతం దవడలోనే వుండిపోయి, బయటికి రాక చికాకు కలిగిస్తుంటుంది. నొప్పిమరీ అధికంగా వుండి వాపు, ఇతర లక్షణాలు కనిపించినప్పుడు దంత వైద్యుడి దగ్గరకు వెళ్ళాలి. దాన్ని పీకేస్తారు. అలా జ్ఞానదంతం పీకేయడం వల్ల కలిగే ఇన్‌ఫెక్షన్ నోటికి, గొంతుకి కూడా ప్రాకి పోని కలిగించవచ్చు. యాంటి బయాటిక్స్ ఎక్కువగా వాడడం మంచిది కాదు. కొంతమందికి పళ్లతో చిగుళ్ళని కొరికే అలవాటువుంటుంది. ఇది ఎంతమాత్రం మంచిదికాదు. మానుకోవాలి. లేకపోతే ఆపళ్ళు నోటికాన్సర్‌కి దారితీసే ప్రమాదముంది. పళ్ళు బాగా పదునుగా వుంటే డాక్టర్ దగ్గరకు వెళ్లి ఆపదును తగ్గించేట్లు చికిత్సపొందాలి. లేకపోతే నాలుక పరిపిడితో తెగి, తెగి పుండయ్యే ప్రమాదముంది. కొన్ని పళ్ళని అవసరమనిపిస్తే దంతవైద్యుడు తీసివేస్తాడు. పళ్ళని తీసివేయడంవల్ల కంటికేమీ హానికలుగదు. పళ్ళు ఎక్కువగా శుభ్రపరిస్తే ఎనామిల్ పోతుందని కొందరనుకుంటారు. అది తప్పు ఎనామిల్ పోదు, ఖాళీలు రావు. చిగుళ్లు గట్టిపడతాయి. వ్యాధులు ముదిరిపోయిన తర్వాత బాధపడుతూ వైద్యం చేయించు కోవడంకన్నా అసలు ఆవ్యాధులు మన జోలికి రాకుండా జాగ్రత్తపడడం అవసరం. నాలుకను రోజూ శుభ్రపరచుకోవాలి. సిగిరెట్టు, జర్దా, వక్కలాంటి అలవాట్లకు దూరంగా వుండడం పంటికి, వంటికి కూడా మంచిది. చుట్ట కాల్చేప్పుడు కొందరు కాలేభాగం నోట్లో పెట్టుకుని కాలుస్తుంటూరు. అలా చేయడంవల్ల అంగట్లో కాన్సర్ రావచ్చు."అని సలహాలనిస్తూ దంతాలకు, చిగుళ్లకు వచ్చే జబ్బుల్నీ, వాటి చికిత్సనీ కూడా తెలుసుకోవడం మంచిదంటూ వివరించారు డాక్టర్ ఎమ్. ఎస్. గాడ్-

మన నోట్లో రకరకాల సూక్ష్మజీవులు చేరి, పళ్ళమీద దాడిచేసి, వాటికి రంధ్రాలు చేసి పుచ్చి పోయేటట్లు చేయడంవల్ల వచ్చే వ్యాధులు మన దేశంలో ఎక్కువగా వస్తున్నాయి. సూక్ష్మజీవులలో కొన్ని మంచిని చేసేవయితే కొన్ని చెడునిచేసేవి. చెడుని చేసే సూక్ష్మజీవులు మనం తీసుకునే ఆహారంలోని 'సుగర్' మీద తన ప్రభావాన్ని చూపించి, దాన్ని పళ్ళమీద అతుక్కునేట్లు చేసి క్రమంగా పంటిమీద ఎనామిల్ కరిగి పోయేటట్లు చేస్తున్నాయి. తద్వారా పంటిలో కంతలు పడుతున్నాయి. ఈ కంతలు ఎనామెల్ వున్నంతవరకే పడితే నొప్పివుండదు. కానీ డెంటిన్‌లోకి, కూడా చొచ్చుకుపోతే అప్పుడు వేడి, చల్లదనం, తీపి, చేదు, పులుపు - ఏమి తగిలినా పళ్ళు జివ్వుమంటాయి. ఈ కంతలు పల్ప్‌లోకి కూడాపోతే విపరీతమైన నొప్పితోపాటు పళ్ళు అమరివుండే ఎముకలలో చీముకూడా ఏర్పడుతుంది.

"ఇలా పళ్ళలో ఏర్పడిన కంతల్ని శరీరం తనంతటికి

పళ్ళని వుపయోగించి నమలడం వల్ల చిగుళ్ళు వృద్ధి చెందుతాయి.

తాను చక్కదిద్దుకోలేదు. అందుకని అటువంటి పళ్ళని సరిచేసుకోవడానికి 'రూట్ కెనాల్ థెరపీ' అవసరమవుతుంది. ఈ చిరుశస్త్రచికిత్సలో దంతవైద్యుడు చెడిపోయిన భాగాన్నంతటినీ తీసివేసి, శుభ్రంచేస్తాడు. అప్పుడు ఈ భాగాన్ని స్టెరిలైజ్ చేసి ఆ ప్రదేశంలో శరీరంమీద తన ప్రభావాన్ని చూపించని ఇనర్ట్ మెటీరియల్‌తో నింపి, ఎటువంటి అంటురోగాలు రాకుండా కొన్ని ప్రత్యేకమందులతో మళ్ళీ కడిగి పంటిని మూసివేస్తారు. ఇలాచేయడంవల్ల చెడిపోయిన పళ్ళని పీకివేయకుండా వుంచడానికి వీలవుతుంది.

"పంటికి అతుక్కునే, అతితీపి పదార్థాలని ఎక్కువగా తినం. అయినా కూడా మా పళ్ళు పుచ్చిపోతున్నాయి." అంటూ కొందరు అనుకొంటూవుంటారు. కానీ మనం తీసుకునే రకరకాల పదార్థాలలో ఈ సుగర్ నిక్షిప్తంగా వుంటుంది. ఒక సీసా పళ్ళరసంలో ఒక గ్లాసు సుగర్, ఒక బిస్కెట్‌లో టీస్పూన్ సుగర్ వుంటుంది.

ఈ మధ్య చాలామంది చిగుళ్ళ జబ్బులతో కూడా బాధపడుతున్నారు. పంటికీ, చిగుళ్ళకి మధ్య 'పాచి' అనే పదార్థం ఏర్పడుతుంది. అది గట్టిపడి నల్ల మచ్చలుగా ఏర్పడుతుంది. అందులో నివాసం ఏర్పరచుకున్న సూక్ష్మజీవుల ప్రభావంతో చిగుళ్ళ జబ్బులు వస్తున్నాయి.

చిగుళ్ళ జబ్బులు రాకుండా వుండాలంటే ఈ పాచి ఏర్పడకుండా నోటిని పరిశుభ్రంగా వుంచుకోవాలి. మెత్తగా నమిలినపుల్లతోగాని, బ్రష్‌తోగాని పళ్ళని శుభ్రం చేసుకోవడంతో పాటు చిగుళ్ళమీద సున్నితంగా మర్దనచేసుకుంటూ వుండాలి.

ఎగుడుదిగుడుపళ్ళు: మానసికంగా కృంగి పోకుండా వుంటే ఈ అనాకారాన్ని సరిదిద్దవచ్చు. ఎగుడుదిగుడు పళ్ళ వల్ల మానసికంగా ఓ విధమైన న్యూనత ఏర్పడి పిల్లలు ఎవ్వరితో కలవకుండా ఎక్కడో వెనుక బెంచీలలో కూర్చుంటూ వుంటారు. కేవలం మానసికంగా కృంగిపోవడమే కాకుండా ఈ ఎగుడుదిగుడు పళ్ళని సరిచేయకుండా వుంటే దాని ప్రభావం చిగుళ్ళమీదకూడా పడుతుంది.


కొంతమంది పిల్లలు బొటనవ్రేళ్ళని నోట్లో పెట్టుకుని చీకుతుంటారు. మరికొంత మంది పిల్లలు నోటితోగాలి పీలుస్తుంటారు. ఇంకొంతమంది పిల్లలు గడ్డాన్ని అరచేతిమీద ఆన్చికూర్చుంటూంటారు. ఇలాంటి అలవాట్లవల్ల పిల్లల్లో సామాన్యంగా ఎగుడుదిగుడు పళ్ళు వస్తుంటాయి. కొన్నిరకాల ఎగుడుదిగుడు పళ్ళు వంశపారంపర్యంగా కూడా వస్తుంటాయి. ఆర్థోడాంటిక్ ట్రీట్‌మెంట్‌లో క్లిప్పులులాంటివి వుపయోగించి పిల్లల్లో ఈ ఎత్తుపళ్ళు, ఎగుడుదిగుడు పళ్ళని సరిచేయవచ్చు.


పిల్లల్లో దెబ్బలు తగలడంవల్ల పళ్ళు విరుగుతుంటాయి. దానివల్ల వాళ్ళలో మానసిక వికారాలుకలుగుతుంటాయి. ఆ పిల్లలు ఎవరితోనూ కలవరు. వాళ్ళ పళ్ళని వెంటనే సరిచేయించాలి. లేకపోతే క్రమంగా ఆ ప్రభావం చిగుళ్ళమీదా పడవచ్చు. బొటనవేలు నోట్లో పెట్టుకోవడం, నోటితో గాలిపీల్చుకోవడం, గడ్డాన్ని అరచేతిమీద ఆన్చుకోవడం మొదలయిన కారణాలవల్ల వంశపారంపర్యంగా కూడా ఎగుడుపళ్ళురావచ్చు. వాటిని క్లిప్పులతో సరిచేయాలి. విరిగిన పళ్ళని కాపింగ్ లేద బ్రిడ్జింగ్‌తో కృత్రిమపోర్సిలిన్ క్రేన్‌ని గాని, బంగారం లేక వెండిలోహాన్ని గాని అతకవచ్చు. చిగుళ్ళలో, పళ్ళలో చీము ఏర్పడితే అరుగుదల తగ్గి జాయింట్ పెయిన్స్ రావడమే కాకుండా యురినరీ ట్రాక్‌ట్రబుల్ కూడా రావచ్చు. దారాలలాంటి డెంటల్ ఫ్లాస్‌తో పళ్ళమధ్య, బ్రష్‌చేరని ప్రాంతాల పాచి తీసేసుకుంటూవుండాలి. మామూలుగా మనము ముసలితనం వస్తే పళ్ళువూడిపోతాయి అనుకుంటాము. కానీ జాగ్రత్తలన్నీ తీసుకుని దంతారోగ్యాన్ని కాపాడుకుంటే చివరివరకు చక్కటి పళ్ళని కలిగివుండవచ్చు." అంటున్నారు డాక్టర్ ఎమ్. ఎస్, గౌడ్.


దంతాల విషయంలో మీకు ఇంకా ఏమైనా సందేహాలుంటే సంప్రదించాల్సిన చిరునామా.

డాక్టర్ ఎమ్. ఎస్, గౌడ్.
దంతవైద్య నిపుణులు,
క్లాక్‌టవర్ ఎదురుగా,
సుల్తాన్‌బజార్, హైదరాబాద్ - 500001.
ఫోన్ నెం-553985.

ఫొటోలు: మిట్టమీద సుధాకర్







అనుబంధ నవలిక

ఇచ్ఛాపురపు రామచంద్రం

జారిపోయిన వయసు

చివరి భాగం



(గత సంచిక చివరి పేజీ)

"బతికినన్నాళ్లు బతకను. అందుచేత కోరికలన్నీ తొందరగా తీర్చుకోవాలి. ఇక్కడ నాకెంత యిబ్బందిగా ఉందో తెలుసా?"

"ఇబ్బంది దేనికి?" ఆశ్చర్యంగా చూశాడు.

"నేనిక్కడ గడిపేది - పదినుంచి ఐదువరకూ. అంటే - ఏడుగంటలు. ఈ ఏడుగంటలే నాకు రోజులో హాయిగా గడిచేది. ఇరవైనాలుగు గంటలలోనూ కేవలం ఏడుగంటలే స్వేచ్ఛా సౌఖ్యాలు. మిగిలిన పదిహేడు గంటలూ వొట్టివేస్తు ఐపోతున్నాయి. అదీకాక.. నాకలలు.. కోరికలు.. నేననుభవించవలసిన జీవితం.. తీర్చుకోవలసిన సరదాలు.. జీవితాన్ని చాలా ఫాస్టుగా.. ఫీస్టులా గడపాలి."

బాబోయ్! అనుకున్నారు జితేంద్ర.. ఆయన మాటలకి.

"తెలియనప్పుడు ఎలాగయినా పరవాలేదు. తెలిసీ జీవితాన్ని వృధాచేసుకోడం అవివేకం. మిగిలిన జీవితాన్నయినా ఎంజాయ్ చేయాలి. అదే వివేకం."

"ఔను. అతిత్వరలోనే మనం వెళ్లిపోదాం."

"ఈమాట ఎవరికీ చెప్పకేం?"

"అంటే..?"

"అదే. రహస్యం.. ఎవరికీ తెలియకూడదని.."

"మీరు.."

"తప్పిపోబోతున్నాను. కనిపించుటలేదు జాబితాలో చేరబోతున్నాను. తప్పించుకుని పారిపోబోతున్నాను."సవ్యాడవధాని అర్థవంతంగా." అంతేకాదు. ఎవరికీ దొరక బోవడం లేదుకూడా."

ఆశ్చర్యపోయాడు జితేంద్ర. ఎంతవిచిత్రం! ఈ-ఏభై ఐదేళ్లాయన యింట్లోంచి పారిపోబోతున్నాడు! తప్పిపోబోతున్నాడు! ఈవయసులో-యిల్లు వొదిలి పారిపోబోతున్నాడు! జీవితం.. స్వేచ్ఛ.. సరదా.. వెతుక్కుంటూ యింటినుంచి వెళ్లిపోబోతున్నాడు! ఎంత చిత్రం! నిష్ఠానియమాలలో కాలం వృధా అయిందని.. జీవితం ఉద్యోగానికీ మంచితనానికీ అంకితమైపోయిందని పశ్చాత్తాప పడుతున్నాడు. ముసలివాడు కాలోతూ కుర్రతనం కోరుకుంటున్నాడు! వయస్సుని వెనక్కి నెట్టాలని ప్రయత్నిస్తున్నాడు ఆరాటంగా.

* * *

"ఎక్కడికి వెళ్లి పోయుంటారు? ఏమై వుంటారు? ఎందుకు వెళ్ళి పోయుంటారు? ఇక్కడ ఆయనకి వొచ్చిన కష్టమేమిటి? ఆయన మాట కెదురులేదే! వారెదురు గుండా నిలబడడానికే గజగజ వొణుకు తారే యింట్లో వాళ్లందరూ? బట్టలయినా తీసుకెళ్ళలేదు. ఇంటి మీదా... యిల్లాలి మీదా... కొడుకు మీదా... కోడలి మీదా... మనుమడి మీదా... ఆయనకు మనసెందుకు విరిగి పోయింది?

ఏం చేస్తున్నారు? ఎక్కడున్నారు? వెళ్లినెల ఐపోతూందే.. ఎలా ఉన్నారో.." ఏడుస్తూందవధాని భార్య.

"ఊరుకోండత్త గారూ! మనలో లోటు పాట్లుంటే ముఖం మీదే చెప్పేవారు. అదికాదు. ఏదో ఉంది. మనకి తెలియనిది. వారికి తెలిసింది." ఊరడిస్తూంది కోడలు.

సరిగ్గా అదే సమయంలో...

వంటలు గదిలో ...అద్దం ముందు నిలుచున్నారవధాని. ప్యాంటు..బుష్ కోటు..చేతికి వాచీ..వేళ్ల ఉంగరాలు తీసేశాడు. కాళ్లకి బూట్లు. మునుపటిలా గుండు కాదు. క్రాఫ్. చక్కగా దువ్వుకున్నాడు. ముఖానికి పౌడరు రాసుకుంటూంటే..

"వండర్ ఫుల్..ఇప్పుడు మిమ్మల్నెవరూ గుర్తు పట్టలేరు. ఎలా ఉన్నారో తెలుసా? ఏభై ఐదు గాదు సరికదా నలభయ్యన్నా నమ్మేస్తారెవరయినా నిజం తెలియని వారు. యువకుడిలా ఉన్నారంటే నమ్మండి." అంటూ ద్వారం వద్దే ఆగిపోయాడు జితేంద్ర అడుగుముందుకు పడనట్లు.

విజేతలా నవ్వాడవధాని. "ఇదంతా..ఆ అమ్మాయిచలవ.."

"ఏ అమ్మాయి?"

"నిన్న ఉదయం.." ప్రారంభించాడవధాని సిగరెట్ వెలిగిస్తూ.

రూములో ఏమీతోచక బయటకు బయలు దేరాడవధాని. అటూ యిటూ చూసుకుంటూ నడవసాగాడు నెమ్మదిగా. రోడ్డుపక్క-

'బ్యూటీక్లినిక్' అన్నబోర్డు. 'ఇచ్చట అందముగా తయారు చేయబడుదురు' అంటూ అందమైన అమ్మాయి బొమ్మ. దానిని చూసే సరికాయన మనసు కేదో పట్టింది. అంతే..బ్యూటీ క్లినిక్‌లోకి నడిచాడు.

రిసెప్షనిస్ట్ ఆహ్వానించింది. "మీ అమ్మాయికి బ్యూటీ ట్రీట్‌మెంట్ చేయించాలని వివరాల కోసం వొచ్చారా? ఇదుగో మా కరపత్రం..."

"అమ్మాయికి కాదు."

"మనమరాలికా?"

"నాకే." కోపంగా అన్నాడు. రిసెప్షనిస్టు తెల్లబోయింది. "మీకా! మేము.. యిక్కడ..బ్యూటీక్లినిక్‌లో..మగవాళ్లకేమీ చేయమే.." గొణిగిందె లాగో.

"ఏం? మగవాళ్లు. మనుషులుకారా? వాళ్ల కందం అక్కరలేదా? ఏం పాపం చేశారని?" చి 'కుగా చూశాడు ఆమెవేపు.

"అదికాదు తాతగారూ!.. సారీ.. క్షమించండి.." తడబడిపోయిందామె.

"నామనసు యౌవనంలో ఉంది. నిజం చెప్పాలంటే నా మనసిప్పుడు నిన్ను ప్రేమించేసేంత యౌవనంగా ఉంది. కాని..నా రూపం..కొంచెం ముసలిగా కనిపిస్తూండవచ్చు. అందుకే..నా మనసుతోపాటు రూపమూ యౌవనంగా కనిపించేలా చెయ్యాలి. కాదనకు. కావలసినంత డబ్బుయిస్తాను." దబాయిస్తున్నట్లే అన్నాడు. ఆమె వొక్క నిముషం ఆలోచించింది.

"సరే.. లోపలికిరండి. నేనే మిమ్మల్ని నవమన్మథుణ్ని చేస్తాను. నిజానికి మీరు చాలా అందగాళ్లు. కాకపోతే..వయసు కొద్దీ వడిలినట్లూ వాడినట్లూ కనిపస్తున్నారంతే. అదేమీ సమస్యకాదు.."అంటూ లోపలికి..ఓ గదిలోకి తీసుకువెళ్లింది.

ముఖానికేదో పట్టించింది..మాస్కట. జుత్తులోకి చిన్నమిషనుతో వెచ్చని ఆవిరి పంపింది. ఏదో రాసింది. అటు దువ్వింది, యిటు దువ్వింది. చివరకి-

"యిది మీకు నప్పే హెయిర్ స్టయిలు. ఎప్పుడూ యిలాగే దువ్వుకోండి. నెలకోసారి డైయింగ్ చేయించుకోవాలి. ఇదుగో..మీరు వాడవలసిన కాస్మటిక్స్ లిస్ట్. కొనుక్కొండి. రోజూ ఫేషియల్ క్రీమ్ వాడాలి. మీసాలను యిలాగే ఉంచండి. ప్రతిరోజూ రెండు పూటలా గెడ్డం గీసుకోండేం. తరువాత యీ ఆఫ్టర్ షేవ్ లోషన్. చెప్పినవి మరచి పోకుండా జాగ్రత్తగా వాడాలి మరి. మీకు-ప్యాంటూ బుష్ షర్టూ నప్పుతాయి. బూట్లు. అఫ్‌కోర్స్ సూటుకూడా వేసుకోవొచ్చుననుకోండి.. ఆ.. బిల్లు..నూటయాభై. మీకెలాంటి దుస్తులు సరిపోతాయో యీ కాగితం మీద వ్రాశాను. రెడీమేడ్ షాపులో చూపించి

బట్టలు తీసుకోండి. గుడ్‌లక్!"

"థాంక్యూ." అని వొచ్చాడు బయటకి - గంటన్నర తరవాత. అక్కడినుంచి రెడీ మేడ్ షాపుకి వెళ్లి నాలుగు జతల - బుష్ కోట్లూ ప్యాంట్లూ తీసుకున్నాడు. షూ స్టోర్స్‌లో బూట్లు కొన్నాడు. ఫ్యాన్సీ స్టోర్‌లో మాత్రం కొంచెం యిబ్బందయింది. ఎవరో అమ్మాయి అడిగిన బిస్కెట్ల పాకెట్టిచ్చాడీయనకి. అమ్మాయికేమో యీాయన కోరిన వస్తువుల ప్యాకింగు. ఆ అలంకరణ సామగ్రి కల ప్యాకింగ్ తనదని చెప్పేటప్పటికి షాపు వాడు పెర్రి ముఖంవేసి-

"మీ మనమరాలి బర్త్‌డే గిఫ్టా? చెప్పారు కారేం, గిఫ్ట్ ప్యాకింగ్ చేయిస్తామండం"డంటూ వెకిలిగా నవ్వాడు.

" మా మనమరాలికీ కాదు, అమ్మాయికీ కాదు. నాకే." కోపంగా అన్నాడవధాని.

"ఆ! ఈ వయసులో..ఫెయిరండ్‌లవ్లీలు మీకా!..అహ..దానికేం..మీ యిష్టం మీది. నేనేమీ అనలేదు మిమ్మల్ని..వెరీ సారీ..క్షమించండి."

డబ్బులు వాడి ముఖాన కొట్టి - ప్యాకెట్ పట్టుకు వొచ్చేశాడవధాని. వెనుక నుంచి - కాలం మండిపోతూంది. ముసలి కాలంలో ముచ్చట్లు!" అంటూ నవ్వులు.

"ఇంకా మిమ్మల్నెవరురూ ముసిలివాళ్లను కోలేరీమేకప్‌లో. పండు జుత్తుకి బదులు నల్లగా నిగనిగలాడుతూ క్రాఫ్! ఏం పౌడరు పూశారో ఏమో..ముఖం ముడతలు లేకుండా మిలమిల మెరిసిపోతూందంటే నమ్మండి. ఐతే - చాలానే ఖర్చు పెట్టారన్నమాట!"

"నిన్న పేకాటలో వొచ్చిన లాభం పూర్తిగా ఖర్చు కానేలేదు."

"ఖర్చుకి తగిన ఫలితం కనిపిస్తూనే ఉంది. ఐతే యిక గుర్తువుగారిదే స్టయిలన్న మాట!"

"ఉహూ. అవసరమైనప్పుడే యీ వేషం. ఏమిటో..పంచె, లాల్చీలలో ఉన్న సుఖం యీ ప్యాంటూ బుష్ కోట్లలో లేదు సుమా!"

తెచ్చిపెట్టుకుంటున్న యౌవనంకదా..అనుకున్నాడు జితేంద్ర మనసులో.

"అయినా భరిస్తాను. ఇంతటితో ఆగను. ఇంకా ఎన్ని ఉన్నాయో నా సరదాలు!"

"ఏమిటో?"

"ఓ అందమయిన అమ్మాయిని స్కూటరు మీద వేసుకెని..వెన్నెల్లో బీచ్‌కి వెళ్లాలి. అక్కడ ఆమెతో స్వీట్ నథింగ్స్ చెప్పాలి."

"స్కూటరు నడపడం-"

"నేర్చుకుంటున్నాను. డ్రయివింగ్ లైసెన్స్‌కి అప్లయ్ చేశాను."

"నాకు తెలియకుండానే ఎన్నెన్ని చేసేస్తున్నారు! మీరు నిజంగా సూపర్ ఫాస్ట్.."

"ఒక్కసారి నిన్ను ఆశ్చర్యంలో ముంచాలని తప్ప మరెందుకూ కాదు సుమా! ఎప్పటికీ నేను నీ శిష్యుణ్నే. ఊ. చెప్పు.. ఏమిటి మన ప్రోగ్రామ్?"

"ముందు క్లబ్‌కి. తొమ్మిది వరకూ పేకాట. అక్కడి నుంచి బార్‌కి. అదేమిటీ, మీరు..."

"ఏమీలేదు. కొంచెం విస్కీ. ఉషారుగా ఉంటుందని."

"కాఫీ తెప్పించే వాణ్నిగా.."

"ఏమిటో..ఇప్పుడు కాఫీ తాగితే ఏమీ అనిపించడంలేదు, ఏదో అలవాటుగా ఆ వేళకి తాగడం తప్ప."

"మీరు ఎక్కువ తాగుతున్నారు-"

"తాగితే? తప్పేముంది? మధువులోనే ఉంది మజా! జిన్‌లోనే ఉంది జీవితం. అందుకే మిత్రమా! రమ్ము..రమ్..రమ్.." అతనికొక గ్లాసందించాడు.

"ఇద్దరూ హోటలు బయటకి వొచ్చారు.

"ఇవాళ పెద్ద స్టేక్. చేయి తిరిగిందో అంతా డబ్బే. జాగ్రత్తగా ఆడండి."

"చూడు..పేకాటలో చూడవలసింది థ్రిల్. డబ్బుకాదు. సత్యన్నారాయణ వ్రతాలూ సంధ్యా వందనాలూ చేసి చేసి చప్పబడిపోయిన నా జీవితానికి పేకాట ఎంత మజాయిస్తుందో తెలుసా! జితేంద్రా..డబ్బుకోసం వర్రీ కాకు. ఇంటినుంచి తెచ్చిందాంట్లో రూపాయయినా తరగలేదు."

"డబ్బుంటేనే జీవితం."

"నిజమే. ప్రపంచంలోని ప్రతి సుఖమూ పైసాతోనే ముడిపడి ఉందని నాకు ఆలస్యంగా తెలిసింది. సర్వీసులో ఉండగా యీ సుఖాలూ సత్యమూ తెలుసుకో గలిగితే."

"ఏం చేసేవారు?"

"మంచి వాడన్న నిష్ప్రయోజనకరమయిన బిరుదు కోసం తాపత్రయ పడకుండా లంచగొండి అనే అనిపించుకునే వాడిని. గతజల సేతుబంధనం. అయినా యిప్పుడు మాత్రం మనకేంలోటు? డబ్బంటే-కూరగాయలూ పాలూ నెయ్యీ బియ్యమూ కొనుక్కుందుకూ తద్దినం బ్రాహ్మడికి సంభా

విచ్చేందుకూ అని తప్ప తెలుసుకోలేని అజ్ఞానంలో బతికేశాను. ఐ పిటీ మి సెల్ఫ్."

"వొద్దొద్దు..వెళ్లబోతున్నది-ఖరీదయిన పేకాటకి. ఉషారుగా ఉండండి."

"ఎప్పుడూ ఉషారే."

ఇద్దరూ-క్లబ్బులో ప్రవేశించి..కార్డ్స్ టేబులు దగ్గరకి నడిచారు.

రమ్మీ! కౌంట్ ఎనిమిది వందలు. ఒకు పదిరూపాయలు. అంటే-మనిషి కొన్ని వందలో వేలో గెలవొచ్చు. లేదా ఓడిపోనూవొచ్చు.

రాత్రి తొమ్మిదికి-టేబులు బర్న్ అయింది.

జితేంద్రా అవధానీ యివతలకి వొచ్చారు.

"మూడు వేల నాలుగు వందలు-" నవ్వాడు అవధాని ఆనందంగా.

"రేపటికి మిగులుతుందన్నమాట ఎలా ఖర్చు చేసినా."

"సాధ్యమైనంత వరకూ మిగల్చకూడదు. ఎందుకంటే - డబ్బూ యౌవనమూ నిలవుంటే మురిగి - నిష్ప్రయోజనమైపోతాయి."

"తెలుగు నవలలు తెగచదివి - ప్రతిదానికీ స్టేట్‌మెంట్లిచ్చేస్తున్నారు." నవ్వాడు.

"చదివేమాట నిజమే. కాని..నేను చెబుతున్నది అనుభవంతో. డబ్బయినా యౌవనమయినా అనుభవించడానికే. టాక్సీ వొస్తోంది. ఆపు."

"బారు - దగ్గరే కదా."

"వొట్టి బారు వొద్దు."

"మరి?"

"క్యాబరే ఉండే బార్‌కి వెళ్దాం."

"మీ యిష్టం." అంటూ టాక్సీని ఆపాడు. పదినిముషాలలో వాళ్లు విలాసవంతమైన ఒక హోటల్‌లో ఆగారు. అది - ఐదునక్షత్రాల హోటలు వంటిది.

లాన్‌లో..టేబుళ్లు..చిన్న చిన్న రంగుల దీపాలు.

ఒకటేబులు చుట్టూ నాలుగు కుర్చీలు. రెండింటిలో.

వాళ్లు లేచి ఎదురు వొచ్చారు. "వెల్‌కమ్ మైడియర్ యంగ్‌మెన్! మీకు కంపెనీ కావాలా?"..."మీ కోసమే..మేము..మీకు కంపెనీ యివ్వాలనే..మీ కోసం ఎదురు చూస్తున్నాం." ఏమంటారన్నట్లు చూశారు వాళ్లిద్దరూ.

"ఓ.కె. విత్ ప్లెషర్..థాంక్యూ."అన్నాడు జితేంద్ర.

"నా పేరు రీటా."

"నా పేరు మెర్లిన్."

"అయామ్ జితేంద్ర."

"అయామవధాని."

అవధాని పక్కన రీటా..జితేంద్ర పక్కన మెర్లిన్.

అవధానికి కంపెనీ వ్యవహారమేమిటో అర్థంకావడంలేదు. అయినా బయట పడకుండా వ్యవహరిస్తున్నాడు.

రీటా అతనికి గ్లాసందిస్తోంది, అతని మీదకి వొంగుతూ. ఆమె - గౌనులో ఉంది. గుండె పొంగులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అతనిమీదకు వొంగినప్పుడు ఆమె వొళ్లు వొత్తుకుంటూంది మెల్లగా. కిందన..టేబులుకిందన..అవధాని లెగ్ టెక్నాలజీ ప్రయోగిస్తున్నాడు, డ్రింక్ తీసుకుంటూనే.

వెన్నెల..ఆరుబయలు.. అవధానికి పదహారేళ్ల జ్ఞాపకం వొచ్చాయి. ఆమె చాలా చనువుగా ఉంటూంది. జోక్సు వేస్తోంది. వొళ్లు తగిలిస్తోంది. తనతో సమంగా తాగుతోంది. ఉండుండి తమాషాగా నవ్వుతోంది. శరీరం తగిలిస్తూ రెచ్చగొడుతోంది. చేతిని ఆమె చేతిలోకి వొడిలోకి తీసుకుంటూంది. చిలిపి పనులుచేస్తోంది.

ఒకవేపు విస్కీనిషా..మరోవేపు రీటా. తాళలేక పోతున్నాడవధాని. ఆమె మహాఅందంగా ఉంది. కోవాబిళ్లలా ఉంది. కొబ్బరి ముక్కలా వుంది. మోహం పట్టలేకపోతూ.. ఆమెను చటుక్కున ముద్దు పెట్టుకున్నాడు గ్లాసందించేనెపంతో ఆమె మీదకువొంగి. ఆమె అతని పరిస్థితిని గ్రహించినట్లుంది.

"రూమ్ తీసుకుందామా? గొణిగింది మెల్లగా.

"ఊఁ."

"నాతో రండయితే."

మంత్రబద్ధుడిలా నడవసాగాడామె వెనుక. ఆమె పిరుదుల కదలిక అతన్ని వెర్రెక్కించేస్తోంది. గౌనులోంచి కనపడుతున్న యౌవన సౌందర్యం అతన్ని రెచ్చగొట్టి వొదులుతోంది. గిరజాల జుత్తు..మెడ వెనుక పడుతో ఆ మెడ వొంపులో ముద్దు పెట్టు కోవాలనిపించేస్తోందాయనికి. రీటా - అయనకి మహ ముద్దొచ్చేస్తోంది.

"ఆమె వెనుకే,గదిలోకి..ప్రవేశించడమేమిటి..ఆమెను చేతులలోకి తీసుకుని గాఢంగా కౌగిలించుకున్నాడు. మోహంతో ముద్దులు పెట్టుకున్నాడు.

"ఉండండి. తలుపువెయ్యనీండి." విడిపించుకుందామె.

"అరాటపు పెళ్లి కొడుకు పేరంటాలు మెడలో పుస్తె కట్టేశాడని.. తొందరెందుకూ?"

అని నవ్వుతున్నట్లే అనిపించిందాయనకి. కాని.. అతనేమి పట్టించుకునే దశలో లేడు. తలుపు మూసి రావడమేమిటి - రీటా పెదవులనీ బుగ్గలనీ ముద్దులు పెట్టేసుకున్నాడు. ఆమెను గట్టిగా కౌగిలిలో బంధించేసి.

"యూ..నాటి బోయ్.." అందామె ఆయన చేసిన వోచిలిపి పనికి. ఆమె నోటి వెంట తనను బోయ్ అనేసరికి ఆయనకి మరింత ఉషారు వొచ్చేసింది. మరీ విజృంభించేశాడు.

గంటన్నర తరువాత..కోరిక తీరిపోయాక..నిషాదిగిపోయాక..యివతలికి వొస్తూంటే. అప్పుడనిపించింది.

రీటాది తమమతం కాదు. తను అపవిత్రమయ్యేడేమో. ఆమె పెదవులు..అధరామృత పానం చేసి..తను మైలడ్డాడేమో. మత భ్రష్టత్వం..తనని నరకంలో పడేస్తుందేమో.

"మిమ్మల్ని పైన చూసి - ముసలి వారనుకోలేదు. అఫ్‌కోర్స్..చాలా మంది కుర్రవాళ్ల కంటెనయమే మీరు.." అంది అభినందిస్తున్నట్లు, అవధానిచేయి అందుకొని టేబుల్ దగ్గరకి నడిపిస్తూ..అతని అరచేతిలో తనవేళ్లతో గిలిగింతలు పెడుతూ.

మళ్లీ రెండు రౌండులు తీసుకున్నాక - హోటల్ బయటకు వొచ్చారు.

"ఎలా వుంది.?"

"ఏమిటి?"

"రీటా కంపెనీ."

"అమోఘం. అద్భుతం. ఇప్పటికి తెలిసింది నాకు భగవంతుడు స్త్రీ పురుషుల నెందుకు సృష్టించాడో. ఎంత అద్భుతమయిన అనుభవం!"

"మీరు మరీ కుర్రాళ్లలా కొత్తగా మాట్లాడుతున్నారు. ఒక అబ్బాయికి తండ్రి చాలా ఏళ్ల సంసారానుభవం."

"అదీ వో అనుభవమేనా? శ్రీ శ్రీ అంటాడే.. సందులలో పందుల వలె అన్నట్లు.. అంత ఘోరంగా..గుడ్డిగా..అజ్ఞానంగా..అమాయకంగా సంసారం జరిగింది. చేయకూడని తప్పు చేస్తున్నట్లు.. వొకరి నొకరు చూసుకోనయినా చూసుకోకుండా సిగ్గుపడిపోతూ...అదేదో పాపకార్యంలా..పిల్లల కోసం తప్పని సరి పని చేస్తున్నట్లు. త్వరపడిపోతూ..చీకట్లో..తొందరగా..ఎంతట వొద్దున పడతామా అన్నట్లు. అది వొట్టి సంసారం చేయడం. అంతే జానులే. నా దగ్గర ఆవిడ దగ్గర నిత్యమడి వాసనలే. ఇద్దరకీ ఆనందానుభవం తెలియదు. ఆపైన ఆచారాలబెడద. ఎదురుగా పెన్నిధుందని తెలుసుకోక జీవితాంతమూ పేదవాళ్లలా మిగిలినట్లు మేమిద్దరమూ సుఖం తెలుసుకోకుండానే కాపరం చేశామంటే నమ్ము. ఆ అధ్యాయాలు తలుచుకుంటే నా మీద నాకే సిగ్గూ జాలీ వేస్తున్నాయి,"

"మరి - రీటాతో ఎలా ఎంజాయ్ చేశారు? ఖర్చుకి తగ్గ ప్రతిఫలం అందిందా?"

డబ్బు..ప్రతిఫలం..అటువంటి నీచపదాలు వాడకు. రీటాతో..అది..వొట్టి అనుభవమా!..కాదు..ఎంత మాత్రమూ అది సామాన్యం కాదు. ఆ అనుభవం అదొక అద్భుతం.. అతిమధురం. మధురాతిమధురం. దానిని రూపాయలలో కొలవడం అన్యాయం..అసంభవమ్.

స్త్రీ అంటే రీటాయే అనిపించేసిందంటే నమ్ము. అందం చూడవయా.. ఆనందించవయా. .అంటూ తన వొంట్లోని. అందాల అతి రహస్యపు మూల మూలలన్నీ ముగ్ధ మనోహరంగా చూబించేసింది. తన కమనీయ సౌందర్యంతో కనువిందు చేస్తూ నన్ను మురిపించి ముగ్ధుణ్ని చేసేసిందనుకో. ఆమెవొక్కొక్క ముద్దు..వొక్కొక్క చోట పెట్టుకుంటూంటే, ముద్దు ముద్దుకీ నా వయసు పదేసేళ్లు తగ్గిపోయిందంటే నమ్ము. ఆమె వొక్కొక్క బిగి కౌగలింతకీ నాలో పడుచుదనం పొడుచుకొచ్చేది. అలా చేస్తూ.. నన్ను ఆనంద సాగరంలో దించేస్తూ..ఆనందింప జేసింది. ఆ పెదవులు..వేళ్లు.. ఎత్తులు,,పల్లాలు..ఓహ్! ఏమా ఎస్ టెక్నిక్‌లు!" పరవశించిపోతున్నాడాయన తలుచుతుంటూ.

"ఎస్ టిక్నిక్ అంటే?"

"సెక్స్ టెక్నిక్ లండీ గురువు గారూ!"

"నేను నేర్పిన విద్య నాకే అప్పజెబుతున్నారే! నవ్వాడు జితేంద్ర.

"పడక గదిలో పడతికి సెక్స్ టెక్నిక్‌లు సంపూర్ణంగా తెలియలే కాని.. ఎంత ముసలివాడినయినా తన విలాసాలతో ముప్ఫయ్యేళ్ల కుర్రాణ్ణి, వెర్రివాణ్ని చేసేయగలదు సుమా. రీటా - కుర్రదయితే ఏం? కామ శాస్త్ర నిష్ణాతురాలే. సకల శృంగార కళా పారంగతురాలే. ఏ మా అందచందాలు! ఏ మా పసందయిన పడుచుదనం! భాహో! ఓహో!"

"అడగ కూడదు కానీ,..కూతూహలం కొద్దీ.."

"మన మధ్య దాపరికాలూ రహస్యాలూనా! నో నాటెటాల్..మనం స్నేహితులం. గురుశిష్యులం." ఉషారుగా నిషాగా అన్నారు. "అడగదలుకున్నది నిర్మొహ మాటంగా అడిగేసెయ్."

"దేవసేన..నడివయసుది..రీటా..కుర్రది. రీటా - గులాబి మొగ్గ. దేవ సేనతో వ్యవహారం నదీ స్నానమయితే రీటాతో - పిల్లకాలువలో కేరింతలు. దోరజామకాయ చూస్తే ఎవరికేనా కనుక్కున కొరకాలనిపిస్తుంది."

జీవితం చిన్నది. జీవితం..నిజమయిన జీవితం - చిన్న దానితోనే. చిన్న చిన్న స్వర్గాలలోనే సుఖమూ ఉషారూ ఎక్కువ. అందుచేత - యికనుంచీ విశాలమయిన రాజ మార్గాలలో కాకుండా చిన్న స్వర్గపు సందుల లోనే సుఖపడదలుచుకున్నాను. రెండూ దాహం తీర్చేవే అయినా కూల్ డ్రింక్‌లో ఉండే మజా పంచదార పాకానికెలా వొస్తుంది? దేవసేనకీ రీటాకీ -

దిల్లంపొకానికీ ఐన్‌స్టీన్‌కీ ఉన్నంత తేడా."

మతిపోయింది జితేంద్రకాయన మాటలకి. ఎలాగో అన్నాడు.."అవధాని గారూ! మీరు తెగ ఎదిగిపోయారు. అదే.. కుర్రాళ్లయిపోయారు."

"థాంక్స్ టు తెలుగు సినిమా అండ్ నవలా. అదిసరేకాని..వన్నేమని పిలిచావ్?

అవధానిగారా! నా పేరు మరచిపోయావా, యిల్లలుకుతూ యీగతన పేరు మరచిపోయినట్లు? నా పేరేమిటి? గద్దిస్తున్నట్లే చూశారు.

త్రుళ్లి పడ్డాడు జీతేంద్ర - తప్పుచేసినట్లు. ఈయన పేరు..ఈయన పేరు..ఆ!.. గుర్తు కొస్తుంది...

అప్పటి..తమాషా అయిన ..సన్నివేశం.

ప్యాంటూ షర్టూ వేసుకుని..స్టెప్ కటింగ్ క్రాప్‌ని ట్రిమ్‌గా దువ్వుకుని. పౌడరు రాసుకున్నారవధాని. సెంటు స్ప్రే చేసుకున్నారు.

"అచ్చంగా కుర్రవాడి లాగే కనిపిస్తున్నారు. మిమ్మల్నిలా చూస్తాంటే అరవయ్యేళ్ల వారనిపించరు. ముప్ఫయ్యేళ్ల నవయువకులలా అనిపిస్తారు."

"కనిపించడమూ అనిపించడమూ కాదు, నేను నిజంగా కుర్రవాడినే."

"ఎవరూ కాదనలేరు." -"అన్నట్లు ఏదో సెలబ్రేషనన్నారు?"

"నామకరణ మహోత్సవ సందర్భంగా.." నవ్వాడాయన.

జితేంద్ర ఆశ్చర్యపోయాడు. "ఎవరికి నామకరణం?"

"ఇంకెవరికి? నాకే. ఆ..అన్నీవొచ్చేశాయిగా..గ్లాసందుకో..ఛీర్స్ చెప్పు. ఫర్ ద బెస్ట్ హెల్తాఫ్..ఫర్ ద బెస్ట్ నేమ్ ఆఫ్..."

"ఫరద బెస్ట్ హెల్తాఫ్..ఫర్ ద బెస్ట్ నేమాఫ్...,"

"అవధాన్!" గట్టిగా చెప్పాడవధాని.

"అవధాన్ ఎవరు?" ఆశ్చర్యంగా చూశాడతను.

"ఇంకెవరు? నేనే. ఇకపై నా పేరదే. యౌవనంలో ముసిలిపేరు కనుక ముసిలితనంలో యౌవనపు పేరు. పేరుని బట్టి కూడా వయసుంటుంది. సుమా! యువకుడికి రామారావ్. ముసిలయితే రామయ్య. అలాగ."

"అవధాన్..చాలా బాగుంది పేరు. మోడర్న్‌గా..యువకుడి పేరులా..మీ కెలాతట్టిందింత మంచి పేరు?"

"నేటి తెలుగు నవలల స్ఫూర్తి. జీవితమంటే తెలుగు నవలా, తెలుగు సినిమా కూడా." గ్లాసులోంచి ఓసిప్ తీసుకుని.."ఏమిటలా ఆశ్చర్యంగా చూస్తావింకా?" అన్నాడు.

"అదికాదు. నామకరణ మహోత్సవం పెద్ద వాళ్లు జరిపిస్తారు."

"నిజమే. కాని వాళ్లు పెట్టిన పేరు బాగుండక పోతే? ఆ పేరునే

భరిస్తూ ఎన్నాళ్లు? అయినా నా జీవితం నాది. నా పేరు మీద నా హక్కు. తప్పా?"

"ఎంత మాట! మీ రెప్పుడూ తప్పు చెయ్యరు. అవధాన్!..మీ రూపే కాదు, పేరు కూడా చాలా అద్భుతంగా ఉంది. మీకు నా హృదయపూర్వకాభినందనలు. అందుకోండి అవధాన్!"

"థాంక్యూ వెరీమచ్." ..."నన్నడిగితే..మగవాడు నిత్యయౌవనుడు. కనుక అతని పేరు కూడా నిత్యయేవనంగా ఉండాలంటాను. ఒకటి చెప్పు.. మగవాడికి మొదటి యౌవనం ఎప్పుడు?" అడిగాడాయన సిప్ తీసుకుని.

"ఆడుపిల్లని కౌగిలించుకోడమో..ముద్దు పెట్టు కోడమో తొలిసారి చేసే టప్పుడు. సాధారణంగా - పదహారూ యిరవైల మధ్య అనుకోవచ్చు."

"రైట్..యూత్ రిపీట్స్ ఎట్..?"

"ఫార్టీ."

"అంటే ఇరవైలో యౌవనం. మళ్లీ నలభైలో యౌవ్వనం. అప్పుడే ఐపోలేదు. మగాడికి మళ్లీ యౌవనం వొస్తుంది-"

"అదెప్పుడు?"

"అరవైలో. అరవైలో యౌవనం మళ్లీ తిరగ బెడుతుంది. అందుకే షష్టి పూర్తి. షష్టిపూర్తి మహోత్సవంనాడు దంపతులకి కొత్త బట్టలు కట్ట బెడతారు. ఆ రాత్రి - వారిని - శోభనంగదిలోకి పంపుతారు. దీనిలో అంతరార్థం - నాకిప్పుడు స్ఫురిస్తోంది-"

"ఏమిటి?"

"అరవయ్యొచ్చేసిందని - జీవితపు మూలలో ముక్కు మూసుకుని మడిగా కూర్చోనక్కరలేదు. ఇంకా సుఖపడడానికి నీకర్హత ఉంది. భగవద్గీతా భార తమూ పట్టుకు కూర్చుని - భార్య సంగతి వొదిలెయ్యకు. ముసిలాడివై పోయాననుకోకు. నువ్వింకా ముచ్చట్లు తీర్చుకోవచ్చు. నీలో యౌవనం ఆరిపోలేదు సుమా! అరవయ్యేళ్లు వొచ్చేయని..అని హెచ్చరించడానికీ గుర్తు చెయ్యడానికీ మగవాడి షష్టిపూర్తికి కొత్త బట్టలూ..మళ్లీ శోభనమూ..జీవి తమూ యౌవనమూ యింకా ఉన్నాయి సుమా అని తెలియజేయడానికే."

వింతగా చూస్తూ కూర్చున్నాడు జితేంద్ర. ఆయన ధోరణి..మాటలు.. వాటిలో అర్థాలు..భావాలు..అతని కాశ్చర్యం గొలుపుతున్నాయి. ఇందుకేనేమో ముసిలి వాళ్లకి సిగ్గుండ దంటారు. కుర్రాళ్లు మాటాడడానికి వెరిచే బూతు మాటలు కూడా ముసిలాళ్లు సునాయాసంగా అనేస్తారు.

"ఏమంటావ్?"

"నేననగలిగేది వొక్కటే. మీలాటివారు నిత్యయౌవనులు.." అభినందిస్తు

న్నట్టున్నారు."ఎంత మంచి మాట చెప్పావు! నీనోట్లో..అహ.. పంచదారా, పటిక బెల్లమూ పాత చింతకాయ పచ్చడి పద్ధతి. నన్ను చక్కగా అభినందించినందుకు నీ నోట్లో స్కాచ్ విస్కీ పోస్తాను." అంటూ తనగ్లాసతని నోటి కందించాడు.

జితేంద్ర - పెద్ద సిప్ తీసుకున్నాడు నిస్సంకోచంగా.

"థాంక్యూ వెరీమచ్."

"వొట్టి థాంక్సు కాదు."

"మరి?"

"ఇకపై నన్నెవరికైనా పరిచయం చేసేటప్పుడు - నా పేరు.."

"అవధాన్ అని స్టయిల్‌గా చెబుతాను. ఏం?"

"అదీ ఫ్రండంటే. గుడ్ బాయ్!..మరచిపోవుకదా. నాపేరు అవధాన్.." నిషాలో.. గర్వంగా..గొప్పగా చెప్పారు.

"ఎలా మరచిపోగలను? నామకరణ మహోత్సవాన్ని యింత చక్కగా.. స్కాచ్ విస్కీతో సెలబ్రేట్ చేసిన మొదటి వారు మీరే నాకు తెలిసినంత వరకూ. జీవితంలో మరచిపోలేను, మిస్టర్ అవధాన్!"

వాగ్దానం చేస్తున్నట్లే అన్నాడు. ముసిలి వాళ్లని కుర్రపేరుతో పిలవాలంటే చాలా జ్ఞాపకశక్తీ స్పృహా అవసరం.

* * *

"తరువరి కార్యక్రమం?" అడిగాడు జితేంద్ర - బార్ నుంచి బయటకు వొచ్చాక.

"ముందు - క్రమం. తరువాత కార్యం." నవ్వాడవధాని.

"మీరు నాకు చాలా అర్ధంకాకుండా పోతున్నారు-?"

"నేను తెలుగు నవలలు ఎక్కువ చదువుతున్నాను. సినిమాలు చూస్తున్నాను."

"వాటిని పూర్తిగా నమ్మెయ్యకండి. అవి సాధారణంగా అసత్యాలు. మహా అయితే అర్ధ సత్యాలు."

"అదే అనుకుంటున్నాను నేమాను."

ఇద్దరూ - ఆ రాత్రి పదకొండు గంటల వేళ.నడుస్తూ మాట్లాడుకుంటున్నారు.

"నవలలు చూడు..సినిమాలు చూడు..పేకాటనేసరికి ఆడినవాళ్లందరూ బికారులైపోయినట్లే చిత్రిస్తారు. అది అబద్ధమే తప్ప నిజమెలా ఔతుంది? కొందరు ఓడితే మరి కొందరు గెలుస్తారు. కొందరు బికారులైతే మిగిలిన

వాళ్లు బిర్లాలు కావాలి. ఉదాహరణకి నేనే. రోజూ కొద్ది గంటలలో ఏమీ శ్రమలేకుండా ఎంతెంత డబ్బు! నా మట్టుకునాకు పేకాటంటే - ఆనందిస్తూనే ఆర్జించే మార్గమనిపిస్తోంది."

అలా ఎన్నాళ్లు ఉండదు..అనుకున్నాడు జితేంద్ర మనసులో. కాని ఆమాట అతను పైకనలేదు.

"అలాగే స్త్రీ సుఖం. పరస్త్రీ సంగమం..వ్యభిచారం - నేరమూ పాపమూ అంటారు. కాని..నన్నడిగితే..పరస్త్రీయే స్వర్గానికి పర్యాయపదమంటాను. వేశ్యే వేలుపంటాను. దేవలోకంలో కూడా వేశ్య లెందుకుండాలి? దేవుళ్లూ. నాలాగే యింట్లో సుఖం దొరక్క..వేశ్యలని చేరడానికి. సిగ్గువిడచి.. ఎప్పుడో వదిలేశానులే, నీ ముందు... మా ఆవిడ దగ్గర సుఖపడిన పర్యాయాలూ తక్కువే. అప్పుడయినా అర్ధాంగి దగ్గర నోముల కంపూవ్రతాల వాసనలే. పేరుకే సంసారం కాని సంసారంలో సమ్ - సారంకూడా దొరకదు మగాడికి. అందుకే - వేశ్యలుండాలంటాను. ఇన్నేళ్లూ నేను నా భార్య దగ్గర పొందలేని సుఖం - ఒక్కరాత్రి లభించింది - మొన్న - లిల్లీ దగ్గర. స్వర్గ సుఖాన్ని భూమి మీద అందించేవారే వేశ్యలంటే. స్వర్గం - వేరే ఎక్కడో లేదు. వేశ్యాంగన శరీరంలో. సౌందర్యంలో..శృంగారంలోనే ఉంది. ఇల్లాళ్లు మొగుడి క్షేమం కోసం వ్రతాలు చేస్తారే తప్ప వాడిని సుఖపెట్టలా వొల్లివ్వరు. వాళ్లకి - మాంగల్యం...ఐదోతనం కావాలి మగతనం అక్కర్లేదు-"

తలతిరిగి పోతోంది జితేంద్రకి. అసలేనిషా. ఆపైన ఆయన మాటలు! అవధానికి డోసెక్కువయిందేమో - నోటి గుర్రానికి కళ్లెం లేకుండాపోతుంది.

"అలాగే..మనిషికి నిజంగా ముసలి తనమనేదీ లేదు, అనారోగ్యం, అశక్తతా తప్ప. అతని మీద - అతనూ, మిగిలిన వాళ్లూ వృద్ధాప్యాన్ని బలవంతంగా రుద్దుతారంతే. రీటా ముందు..నా ముసలితనం మాయమై.. నేను యువకుడినై పోలేదూ?యౌవనమూ, వృద్ధాప్యమూ కూడా మనుషుల భావనలేతప్ప సత్యంకావు.

ఎందుకంటే..నా వయసు దగ్గరగా అరవై.కాని.నన్ను నేను యువకుడిగా భావించుకుంటున్నాను. అలాగే ప్రవర్తిస్తున్నాను. చివరికి - కలలలో కూడా నేను యువకుడినే .

నాకు రోజూ రాత్రి వొచ్చే కలలలో.. పేకముక్కలూ, పేకాట టేబుల్సూ.. తరువాత బార్‌లూ.. డ్రింక్ గ్లాసులూ.. రూపాయినోట్ల కట్టలు.. నాకలలలో రీటాలూ లిల్లీలూ.. వాళ్లతో మన్మధ సామ్రాజ్యాలు. నాకలల ప్రపంచంలో వృద్ధులుండరు. వృద్ధాప్యం ఉండదు. స్త్రీలూ పురు

షులూ అందరూ నిత్యయౌవనులే. నాస్వప్నలోకాలలో.. నదులలో విస్కీ.. భూమంతా పేకాట టేబుళ్లు. ఎక్కడ చూసినా స్త్రీ పురుషులు జంటలుగా.. అందంగా.. దిగంబరంగా.. ఆనందంగా.. అది-నిత్యకల్యాణం, పచ్చతోరణం. ఆ పేకాటల.. మధువుల.. మగువల.. మహా సామ్రాజ్యానికి నేనే రాజుని.. రోజునాకు అలాటి కలలే."

వెర్రివాడిలా వింటున్నాడు జితేంద్ర - అంతకంటే ఏంచేయలేనట్లు. అవధాని మాటల తనికి అత్యాశ్చర్యకరంగా ఉంటున్నాయి.

"దూరంగా.. హోటల్ కదూ? నక్షత్రాల.. క్యాబరే.. హోటల్.. ఔనా?"

"ఔనుకానీ- మీకింకా క్యాబరేలమీద ముచ్చటేమిటి? రీటా.. లవ్‌లీ.. వాళ్ల అందాల మూలమూలలన్నీ చూసేశారుగా.. ఇంకేముందని కొత్తగా?"

"కొత్త ఆర్టిస్ట్.."

"ఏ ఆర్టిస్టయినా ఆడదే. ఆడేదే."

"అలాఅనకు. దేముడొక్కడే. కాని.. ఏన్ని పేర్లు! ఎన్ని ఆకారాలు.. ఎన్ని గుడులు! రాముడి రూపువేరు.. కృష్ణుడి తీరువేరు. శివభంగిమ మరొకటి. అలాగే స్త్రీత్వం ఒక్కటే అయినా.. ఆఏకత్వంలోనే భిన్నత్వం. దేముడూ వొక్కడే, స్త్రీ వొక్కతే. ఆఏకత్వమే అనేక రూపాలు.. ఏకంసత్, విప్రాఃబహుధావదన్తి అన్నట్లు. రీటాసొగసులువేరు.. లవ్‌లీ సొగసులు వేరు.. యిద్దరిలోనూ స్త్రీత్వమే అయినా అందుకే కదటోయ్, వెరైటీ యీజ్ బ్యూటీ అని ఆంగ్లేయుడూ, రోజు చూస్తున్నా కొత్తగానే ఉంటుంది - అని సినీకవీ వాక్రుచ్చారు! ఏపువ్వు అందందానిదే. దేనిసువాసన దానిదే. భూమినిండా ఎన్నెన్ని పువ్వులు! ఎన్నెన్ని అందాలు! ఎన్నెన్ని పరిమళాలు! బతికినన్నాళ్లు బతకను. కాలూ చెయ్యీ స్వాధీనంలో ఉండగానే అనుభవించవలసిన వన్నీ అనుభవించెయ్యాలి. అందుకో గలిగిన అందాలన్నీ అందేసుకోవాలి. ఒక గుడి చూసినంత మాత్రాన భక్తుడికి సంతృప్తి ఉండదే. వీలయినన్నీ చూడాలి.. నేనూ అంతే.. ఏక్షణంలో వొచ్చి పడుతుందో మృత్యువు? అందుకే అన్నిటికీ యీ తొందర. ఆరాటం. ఆత్రత.

క్రమంలో.. ముందు పేకాట టేబులు.. తరువాత బార్.. ఆపైన కాబరే. దానితో కొంచెం వొళ్లు ఉషారెక్కుతుంది యీక్రమం పూర్తయ్యేసరికి. అప్పుడు - కార్యం. అదీ కార్యక్రమం." అంటూ ఆయన హోటల్‌లోకి దారితీశాడు. వాళ్లు ఫ్లోర్‌లో ప్రవేశించిన ఐదునిముషాలలో కాబరే ఆరంభమై - నలభైనిముషాల అనంతరం ముగిసింది. తరువాత - అదేహోటల్‌లో మిగిలిన కార్యం కూడా పూర్తి చేసుకుని వొంటిగంట దాటుతూంటే బయటకు

వొచ్చారు.

"ఎలా ఉంది క్యాబరే?"

"బాగానే ఉంది."

"నిజంగానే."

"వాములుతినే స్వాములవారికి పచ్చగడ్డి ఫలహారమన్నట్లని పించలేదూ? బ్లూఫిలింలు చూసే.. సుందరీమణులని కౌగలించుకునే.. మీకు క్యాబరేలో ఏం థ్రిల్లు కనిపించిది?"

"దేనిదారిదానిదే. క్యాబరే అనేది - టిఫిను.. చిరుతిండి. తాయిలం. మిగిలినవి భోజనం లాంటివి. చిరుతిండిలో సరదా చిరుతిండిది. ఆకలితీర్చక పోతే ఏం?"

"నిజమే. క్యాబరేలో ఊహాకవకాశం ఉంటుంది. చీకటి వెలుగుల మధ్య వొక్క క్షణం.. వొంటిమీది చివరి గుడ్డపీలిక గాలిలోకి విసిరేసినప్పుడు.. కనీకనపడని ఆ అందం.. నిజమే. అదీ తమాషాయే. క్యాబరే ప్రేమలాటిది, మిగిలినవి పెళ్లి . శోభనంలాటివీ."

"నువ్వేమిటీ తమాషాగా చెబుతున్నావు"

"ప్రేమలో చాలా ఊహ. అందుకే దానిలో అంత అందమూ ఆకర్షణా. ప్రేమించడం, ప్రేమలేఖ రాయడం.. ప్రేమలేఖ అందుకుంటే దానిని చదవడం.. ఎదురు చూడడం.. వీటన్నిటితోనూ ఎంత సరదా ఉంటుందని"

"దేవసేన.. రీటా.. యివి ప్రేమవ్యవహారాలు కావుకదూ.."

"ఉహూ. ప్రేమకి పెళ్లి ఫుల్‌స్టాప్ పెడుతుంది. శోభనం.. ప్రేమపేజీ తిప్పేస్తుంది. శోభనమూ అనుభవమూ దాదాపు వొకటే. గురూజీ! రీటామీద మీరు టెక్నాలజీ ప్రయోగించారు ఆమె డబ్బుకి అందుతుందని తెలియక. అంతవరకూ మీరనుభవించిన ఆత్రత..ఆరాటం.. థ్రిల్.."

"ఔను." "ప్రేమ - అట్టమీద బొమ్మ. పెళ్లి - వొట్టి అక్షరాలపేజీ."

"మరి.. ఆమెతో అనుభవం పొందేశాక..?"

"ఆథ్రిల్ లేదు."

"ప్రేమ.. రొమాన్స్.." ఆలోచనలో ఉన్నట్లు గొణుక్కున్నాడవధాని. "ఔనూ.. నేనెవరిని ప్రేమించేది?"

"ఫలానా అనిచెప్పడం సాధ్యంకాదు. అదిమీమనసు చెప్పవలసిందే. ఎవరిని చూడగానే మీ మనసులొ స్పందన.. చిత్రమయిన స్పందన ప్రారంభమౌతుందో.. ఆమెని ప్రేమిస్తున్నట్లు."

"స్పందన కేముంది? రెండుమూడు రౌండ్లు వేసుకున్నాక ఏ స్త్రీ

కనపడినా స్పందనే. సిద్ధమే అనిపిస్తుంది మనసు." నవ్వాడవధాని.

"ఆతొందర - మనసుది కాదు. తనువుది.."

"తనువు.. మనసు.. ప్రేమ.. పెళ్లి.. అంతా గందరగోళంగా అనిపిస్తుంది."

"కోరిక.. అవసరం.. వేరు. ప్రేమవేరు. కోరిక శరీరానికి సంబంధించిందయితే ప్రేమ మనసుకిసంబంధించింది."

"అంటే - ప్రేమించిన వాళ్లతో అనుభవం పొందకూడదా అవకాశం వొచ్చినా?"

"మీరు యిల్లు వొదిలి మూడు నెలలు దాటుతోంది. బెంగగాలేదూ? ఇల్లూ, యిల్లాలూ,సంసారం జ్ఞాపకం వొస్తూ భాధగా అనిపించడంలేదూ? వెనక్కి వెళ్లి పోవాలనిపించడం లేదూ?"

"లేదు. ఏముందని అక్కడ? మడిబట్టల పెళ్లామూ.. పసుపుకంపూ, అగరొత్తుల వాసనా.. దేముడి మందిరమూ.. సంధ్యావందనాలూ అవేగా? ఏభయ్యేళ్ల వరకూ అవే. విసుగొచ్చింది. ఇక్కడ చక్కగా.. పేకాటా, మందూ, మగువా.. సరదా.. ఎన్నని? ఇంకా ఎన్నున్నాయో చూడవలసింది. అయినా - యిల్లెక్కడికి పోతుంది? యిల్లు - వొట్టిదల్. అనవసరంగా జ్ఞాపకంచెయ్యకు."

"అన్నట్లు.. మొన్న.. మీరేనా.. హాస్పటల్ లోంచి.."

"నేనే. నన్ను చూసీ పలకరించకుండా వెళ్లిపోయావా!"

"పనిమీద అర్జంటుగావెళ్తూ - టాక్సీలోంచి.. చూశాను. మీరోకాదో అనిసందేహించి ఆగలేదు."

"నేనే."

"మీకు హాస్పటల్‌తో పనే మొచ్చింది? ఆరోగ్యం బాగులేదా? నాకు చెప్పారుకారే?"

"ఏమయినా - వయసులో చిన్నవాడివికదా. సిగ్గుపడ్డాను."

"ఏమయింది?" ఆత్రంగా అడిగాడు జితేంద్ర. అతని కంఠంలోని అభిమానం- అవధానిని ఆర్ద్రించేసింది. మెల్లగా, చెప్పసాగాడు.

ఎమయిందో తెలియదు. వొంట్లో అసౌకర్యం. తేల్చుకోవాలని.. తీర్చుకోవాలని.. డాక్టరు దగ్గరకి బయలు దేరాడు పంచె కట్టుకుని.

"ఊ. చెప్పండి. ఏమిటి మీబాధ తాతగారూ? బి.పి.యా? సుగరా?"

"ఏమో. అదేమీ తెలియదునాకు."

"మరేమిటి?"

సిగ్గుపడుతున్నట్లు తలవొంచుకున్నారు. డాక్టరుకి పరిస్థితి కొంచెం అర్ధమైనట్లనిపించి - ఆశ్చర్యంవేసింది. మళ్లీ అవధాని ముఖంలోకి చూసి-

"సిస్టర్, నువ్వొక సారి బయటకువెళ్లు.." అని ఆమెను పంపేశాడు డాక్టరు.

"ఊ. చెప్పండిప్పుడు."

"మూత్ర విసర్జనా సమయంలో మంటా, అసౌఖ్యమూ."

"పరీక్షించనివ్వండి."

పరీక్ష పూర్తిచేసి.. "మీవయసు?" అడిగాడు డాక్టరు.

"ఏభై ఐదు."

"మీపేరు?"

"అవధాన్!"

"అవధాన్! "చిత్రంగా చూసి..

"ఈవయసులో రావలసిన జబ్బుకాదేమోయిది. మీకు భార్యలేరా?" అడిగాడు డాక్టరు.

"లే..న..ట్లే."

"మీరు.. మరో స్త్రీతో.. వేశ్యతో సుఖపడ్డారా?" నమ్మలేక పోతున్నాడు డాక్టరు.

"ఒకరేమిటి.. ఎక్కువ మందితోనే.."

"ఆసుఖం తాలూకు ఫలితమే యీదుఃఖం."

"మూల్యముంటుందని సుఖాలనుభవించ కుండా ఉండడం - అవివేకం. జీవితం చాలా చిన్నది. జీవితం ఉండగానే అనుభవించవలసినవి అనుభవించాలి. జీవితమంటే చిన్నది.. అదే.. చిన్న అమ్మాయి కూడా, కదా."

తెల్లబోయాడు డాక్టరు. అవధానిని చూస్తూంటే తనతండ్రి మెదిలాడు. కాని.. ఈయన.. యీవయసులో.. విచ్చలవిడిగా.. వ్యభిచరించడం! బజారు స్త్రీలతో తిరిగి ఆరోగ్యం పాడుచేసుకోడం! నిజమేనా? సంభవమేనా?

"ప్రస్తుతం ఇంజక్షనిస్తాను. రక్తపరీక్షచేయాలి.." అంటూ బ్లడ్ శాంపిల్ తీసుకుని, ఇంజక్షన్ చేశాడు.

"అబ్బ!" అన్నాడవధాని ఇంజక్షన్ చేస్తూంటే.

"ఆసుఖానికి -యీదుఃఖం తప్పదు."

"ఆసుఖంముందు - యీదుఃఖం స్వల్పమే."

నివ్వెర పోయాడు డాక్టరా సమాధానానికి.. తేరుకుని.. "రేపు కూడా రావాలి యింజక్షన్‌కి."

"అలాగే." బిల్లు పేచేసి వొచ్చేశాడవధాని.

గురూజీ! ఇకనుంచి మీరు నిరోధ్ వాడడం మంచిది."

"అదేమిటి?"

"చెబుతాను లెండి గదిలో. ఇంతకీ యిది ఏదేవీగారి ప్రసాదం? దేవసేనా, రీటాయా.. లవ్‌లీ యా..

"ఏమో. ఏవరికి తెలుసు, ఏదేవత ప్రసాదించిందో. అడవిలో అబ్బా అని ఏడిస్తే ఎవరికి పుట్టావు కొడుకా అనడిగాట్ట. అలా ఉంది నీ ప్రశ్న మనమేమయినా తక్కువ గదులలో దూరామా? "నవ్వాడవధాని." తక్కువ దేవతలని అర్చించామా?

"మీరు చాలా చెడిపోయారు..

"నీ అభినందనకి కృతజ్ఞుణ్ని. ఐనా.. నేను సాధించవలసినవింకా చాలా ఉన్నాయి."

జితేంద్రకి జాలితో కూడిన భయంవేసింది. ఎటువంటి వారెలా తయారయ్యారు! ఫలహారం చేయడానిక్కూడా వరిషం పట్టే నిష్టా గరిష్టులు.. బ్రాందీ తాగే ముందు కూడా భగవంతుడికి నమస్కరించే పరమభక్తుడు.. యిప్పుడెంత ఆరితేరి పోయాడు! ఇందుకేనా అంటారు, తలలు బోడులయినా తలపులు బోడులగునా అని?

* * * *

జితేంద్రకి అవధానిని చూస్తున్నకొద్దీ భయమేస్తూంది. జాలేస్తూంది.

ఆయన - హోటల్ రూములోనే సీసాలు పెట్టేశాడు.

రోజంతా తాగుతూనే ఉంటున్నాడు.

ఏమయినా అంటే-

"జీవితం చాలా చిన్నదీ, అశాశ్వతమూ. ఎప్పుడు దీపం కొండెక్కేస్తుందో తెలియదు. భూమిమీద ఎన్నో సుఖాలున్నాయి. అవన్నీ అనుభవించడానికి కాకపోతే మనిషి జన్మ ఎందుకు? జీవితమంటే సరదాలూ సుఖాలూ. నాయౌవనం.. ఏభై ఐదేళ్ల వరకూ జీవితం.. వృధా ఐపోయాయి. నాకింక ఆట్టే కాలం మిగలలేదు. ఈ స్వల్పవ్యవధిలోనే సర్వసుఖాలూ చూసెయ్యాలి. అందుకే యీ తొందర. ఓమర్ ఖయ్యాం ఏం చెప్పాడు?" అంటారు.

రూములో నవలలు చదువుతూ.. తాగుతూ.. గడుపుతాడు.

సాయంత్రం అయ్యేసరికి పేకాటక్లబ్.

అదేంచిత్రమో పట్టిన ముక్క సీక్వెన్స్ కార్డో జోకరో ఔతుందీయనకి. దానితో ప్రతిరోజూ వందలో వేలో లాభం. దానిని బార్‌లోనే నక్షత్రాల హోటల్‌లో నారీమణుల సహచర్యంలోనే తగలెయ్యడం. పేకాటలో డబ్బులు

వొస్తూండడంతో యీాయనకు ఆర్థికంగా కూడా షాక్ తగలడంలేదు. కళ్లు తెరిచే అవసరం కనపడడంలేదు.

కుదిరితే బ్లూఫిలిమ్.. లేకపోతే మామూలు సినిమా..

ఆమధ్య క్యాబరేకి వెళ్లి.. "ఆర్టిస్టు మహ బాగుందోయ్.. తెగముద్దొచ్చేస్తూంది" అంటూ ఆరాత్రి కామెకు వెయ్యిరూపాయలిచ్చి గడిపాడు. పేకాటలో డబ్బు వొచ్చి పడుతూండడంతో డబ్బు విలువ తెలియడం లేదాయనకి.

ప్యాంట్లూ, బుష్‌కోట్లూ.. వొదిలి.. సఫారీసూట్లు కొన్నాడు రెండు.

కళ్లకి గాగుల్స్. ఫొటో సన్ గ్లాసెస్.

ఫారిన్ యాడ్లీ పౌడరు. ఇంటిమేట్ సెంట్.

చిత్తంకొద్దీ చిన్నెలు, విత్తం కొద్దీ వన్నెలు.. అన్నట్లే ఉందీ జీవనవిధానం.,

అదుపూ ఆపూలేకుండా పోతోంది. అర్థంలేకుండా పోతోందీయన చేష్టలకి. వయసు కుర్రవాళ్ల కంటె త్వరితంగానూ తీవ్రంగానూ చెడిపోతున్నాడు.

ఆరునెలలు దాటు తోంది యింటినుంచి పారిపోయివొచ్చి.

అయినా ఆధ్యాసేలేదీయనకి.

ఎంత చిత్రమయిన మనిషి యీ అవధాని!

వయసు ఎటువంటిగారడీ చేస్తూంది యినతో!

తీర్థ యాత్రలు చేయవలసిన వయసులో - విలాస యాత్రలు కావిస్తున్నాడీయన. కోవెలకి వెళ్లవలసినవాడు పేకాటలో మునిగి తేలుతున్నాడు. తీర్థం సేవించవలసిన వయసులో మందు కొడుతున్నాడు. కుర్రాళ్ల కంటె అన్యాయంగా సినిమాలు చూస్తూ.. నవలలు చదువుతూ.. పరం గురించి పాటుపడవలసిన వయసులో ఇహంలో తలమునక వౌతున్నాడు! మనుమలనెత్తి మరులు కొంటున్నాడు! యౌవనంలో ఏదో కోల్పోయాడన్న భావనలో.. ఈవయసులో విచ్చలవిడిగా.. వెర్రిగా.. జారిపోయిన దాన్ని పొందాలని.. పిచ్చిగా పరుగెడుతున్నాడు.

"నిద్రలోతప్ప - నిషాలో లేని నిముషమే లేకపోతోంది మీకు." మందలిస్తున్నట్లే అన్నాడు జితేంద్ర.

"అదేనాబాధాను. అనవసరంగా వొచ్చి పడింది నిద్ర మనిషికి. నిద్రా లేకపోతే రోజూ మరో నవల చదివే వాణ్ని. మరో సినిమా చూసేవాణ్ని, మరో బాటిలు ఖాళీచేసే వాణ్ని. అందుకే నావిచారం."

గుండె బాదుకున్నంత పనిచేశాడు జితేంద్ర. ఈ ముసిలాయన తనకి కూడా అందనంత ఎదిగి పోతున్నాడా! ఈ పరుగు చివరికెక్కడ ఆగుతుంది? ఎలా ఆగుతుంది? ఎవరాపుతారు? ఎప్పటికది? చివరికేమౌతాడీయన? ఈ

ముసిరి కుర్రాడు.

"నేను - భగ్న ప్రేమికుణ్నోయ్ జితేంద్రా!"

"అదేమిటి? ఎవరిని ప్రేమించారు?" వెర్రి మొహం వేశాడు.

"నిన్న.. మధ్యాహ్నం ఏమీతోచక తిరుగుతూంటే.. బస్‌స్టాప్‌లో ఓ బంగారు బొమ్మ భేషుగ్గా ఉందిలే. ఆమె పక్కకి వెళ్లినిలుచున్నాను. టెక్నాలజీ ప్రయోగించి చూశాను."

"ఏం చేశారేం?"

"మొదట - ఎస్‌టెక్. స్మయిల్ కొట్టాను."

"ఊఁ. ఆమె ఊరుకుందా?" ఆత్రంగా అడిగాడు.

"ఊరుకోక? అంతలో బస్‌వొచ్చి ఆగింది. బి.టెక్.. అంటే బీటు టెక్నాలజీ జ్ఞాపకం వొచ్చింది. ఆమెవెనుకే బస్సెక్కేశాను. బస్‌రష్‌గా ఉంది. ఆమె నిలుచుంది. నేనూ నిలుచున్నాను ఆమెను తగులుతూ.."

"ఆమె వయసెంత ఉండొచ్చు."

"పద్దెనిమిది - యిరవై. నిలుచుని ఆమెకి కాలు తగిలించాను. ఎల్. టెక్.. లెగ్‌టెక్నాలజీ.. ఆమె ఏమీ అనలేదు. అప్పుడు యింకొంచెం ముందుకి వెళ్లాను."

"ఏం చేశారేం?"

"బస్సు కుదుపుకి బ్యాలన్స్ తప్పినట్లు.. ఆమెమీదకి వొంగి.. కిస్ టెక్నాలజీ.. ఆమెమెడవెనుక.."

"ఆమె ఏమీ చేయకుండా వొదిలిందా మిమ్మల్ని?"

"నన్నేమీ చేయలేదు కానీ... కండక్టర్‌కి చెప్పినట్లుంది."

"ఏమయిందప్పుడు?" ఊపిరి బిగబట్టుకు అడిగాడు జితేంద్ర.

"ఏమిటమ్మా నువ్వుమరీను ఆయన నీకు తాతగారి లాటివాడు. నువ్వెందుకు మరోలా తీసుకుంటావ్? - అని.. ఆమెనే మందలించాడు మృదువుగా."

"మీవయసే మీకు శ్రీ రామరక్ష అయిందన్నమాట! బతికి పోయారు. అదే ఏకుర్రాడో ఐతే - ఆ అమ్మాయి చెంప పగలగొట్టేది. చూడండి యింకెప్పుడూ యిలాటి దుస్సాహసాలు చేయనని వాగ్దానం చేయండి."

"ఏమిటో! ఆమెనన్నూ నాప్రేమనీ గుర్తించలేదు. నేను భగ్న ప్రేమికుణ్ని అయిపోయాను. నువ్వేమో ఆవిషాద గథను కెలికి హృదయం గాయం చేసి వొదిలావు. దీనికి నిష్కృతి ఏమిటో తెలుసా?"

"ఏమిటో?" జితేంద్రకు నోట మాట రావడంలేదు. నవ్వూ, ఏడుపూ రెండూ వొస్తున్నాయి.

"భగ్నహృదయాన్ని కొంచెం బాగుచేయగలిగేది బ్రాందీ. పద బార్‌కి."

"ఇంతెండలోనా!"

"హు. బ్రాందీ సంగతి తెలియదు నీకు? సంతోషాన్ని పెంచుతుంది. విషాదాన్ని త్రుంచుతుంది. అందుకే అది మనిషి పాలిట దివ్యౌషధం. సెలబ్రేషనుకీ, సారోకీ కూడా తగినది బ్రాందీయే. కమాన్."

విధిలేనట్లు నడిచాడాయన వెనుక. ఇప్పుడిప్పుడు అతనికవధానితో విసుగు వొస్తూంది. అందుకు కారణం - తను యీాయన విషయంలో తప్పు చేశాడేమో, మహా పాపంచేశాడేమో అన్న పశ్చాత్తాపం. పండులాటి మనిషిని పాడుచేసింది తనేఏమో. ఆయనని అనవసరంగా ముగ్గులోకి దింపాడేమోతనే. ఇంతలా తయారవతాడని తనకేం తెలుసు?

ఆరోగ్యం.. సంసార జీవితం.. యిల్లు. డబ్బు.. అన్నీ తగలేసుకుంటూ.. అయినవారందరికీ దూరంగా.. సరదా పేరిట సర్వనాశన మౌతున్నాడీయన. వయసు నడ్డం పెట్టుకుని తనని జయిస్తున్నాడు.

తనేమయినా చెప్పబోతే - "కుర్రవాడివి.. నీకేం తెలుసు? పెద్దవాణ్ని. నేను చెబుతున్నాను విను." అంటాడు. మామూలప్పుడు కుర్రవాళ్లలా వేషభాషలూ, కుర్రవేషాలూ. ఈయనకెవరు బుద్ధి చెప్పగలరు? మందలించగలరు? మళ్లీ మంచి మార్గంలో పెట్టగలరు? తాగుతూ ఆలోచిస్తున్నాడు జితేంద్ర.

"ఏమిటంత తీవ్రంగా ఆలోచిస్తున్నావ్?" అడిగాడవధాని.

"మీగురించే."

"ఏమిటీ?"

"ఒకటి చెప్పండి. కష్టపడి సుఖపడువొచ్చుకానీ, సుఖపడి కష్టపడలేమంటారు నిజమేనా?"

"బారులో బ్రాందీతాగుతూ కష్టాలూ నష్టాలూ అంటూ ఆలోచనలేమిటి? బారు - ఆనందించడానికి."

"వినండి. అలాగే.."

"వొద్దు. ఇప్పుడేమీ వాదనలు వొద్దు. ఎంజాయ్! చికెన్ ఎంత బాగుందో చూడు. మరో ప్లేట్ చెబుదాం.."

ఇంకేమనగలడు జితేంద్ర?

"అన్నట్లు.. ఊళ్లో ఏదో కొత్త బార్ ఓపెన్ చేశారట?"

"నాకు తెలియదు."

"ఇలాంటివి తెలుసుకోక పోతే ఎందుకూ?"

"మీరు చెబుతారుగా.."

"నగరంలో కొత్త సినిమా.. ఇంగ్లీషు సినిమా ఆడుతూంది. ఫుల్ సెక్స్.

గొప్పగా ఉందట. ప్రతి మగవాడూ చూసితీరవలసిందట. హీరోయిను వొళ్లు దాచుకో కుండా నటించిందట. గొప్ప అంద గత్తెటలే కుర్రది."

"కాబరేలు చూశారు.. కాబరే ఆర్టిస్టులతో గదిలో గడిపారు. ఇంకా మీరు చూడవలసిన కొత్త అందాలే మున్నాయ్?"

"ప్చ్! నువ్వు.. మరీ.. లాభంలేదోయ్ జితేంద్రా! స్త్రీ అంటే ఏమిటను కున్నావ్?"

"ఏమిటి?"

"నవ్యత చెడని బేల. స్త్రీని నవలని కూడా అంటారు. నిత్యమూ నవ్యత్వంతో విలసిల్లేదే నవల. అంటే.. ఏన్నిసార్లు తెరచినా ఎప్పటి కప్పుడు కొత్తగానే కనిపించేదే అమ్మాయి. అందుకే కదా అన్నారు సినీకవులు - రోజూ చూస్తున్నా కొత్తగానే ఉంటుంది.. అని. స్త్రీత్వమంటే నిత్యనూతనత్వమే." ఆయన కంఠంలో ఎంత ఉషారు!

ఓడిపోతున్నాను - అనుకున్నాడు జితేంద్ర - మనసులో.

"అన్నట్లు.. యివాళ.. మాసేజ్ సెంటర్‌కి వెళ్లాను."

"వొళ్లు నొప్పులా? కాళ్లుపీకులా? డాక్టర్‌కి చూపించుకోలేక పోయారా?"

"నా మొహం. కాళ్లు పీకులూకాదు. ఏమీకాదు. తమషా చూద్దామని. మనసుపీకు.

"తమాషాయా!"

"మాసేజ్ సెంటర్స్.. హెల్త్ క్లినిక్‌లు.. నిజంగా తమాషాలే.. " సిగరెట్ అంటించాడు అతని మెదడులో.. ఆవేళ జరిగినది..

ఆ బోర్డు చూస్తూంటూనే అర్థమైపోయింది - అక్కడ మగవాళ్లకి కూడా ఆడవాళ్లే సేవ చేస్తారని. ఎప్పుడేనా కాళ్లుపీకితే - రూములో మంగలి వొళ్లు మర్దనా చేస్తున్నాడు. కాని.. యిక్కడ.. ఆడవాళ్లు! తమాషా చూద్దామని నడిచాడు. రిసెప్షనిస్టు అనుమానంగా.. ఆశ్చర్యంగా చూసింది. "ఇది.. మీలాటి పెద్దవారికి కాదు." గొణిగింది.

"నేనేం పాపం చేశాను?"

"అదికాదు.. " గొణిగింది.

"అదికాదు.." తడబడిందామె.

"ఫీజెంతో చెబితే.." కోపంగా చూశాడు, జేబులోంచి నోట్లకట్ట తీస్తూ. విధిలేక అన్నట్లుందామె. "వంద. ఎక్స్‌ట్రా సర్వీస్‌కి ఎక్స్‌ట్రా ఛార్జి.."

"ఏమిటీ అదనపు సేవలు?"

"లోపలికి వెళ్లాక తెలుస్తాయి." అంటూ ఓ బటన్ నొక్కింది. ఓతలుపుతెరుచు కుని.. ఓ అమ్మాయి వొచ్చింది. మొదటి తెల్లముఖంవేసి..

అంతలోనే తేరుకుని.. "ప్లీజ్.. కమిన్."

ఆయన లోపలికి నడిచాడు. అదో విశాలమయిన గది.

"మీరు ఆబట్టలు వొదిలి.. అండర్ గార్మెంట్ తో ఉంటే.."

ఆమె ఆయన తలకి నూనెరాస్తూ.. "ఈ మధ్య డైయింగ్ చేయించు కోలేదా? డ్యూ ఐపోయింది." అంది. తలకి నూనె రాస్తూంటే ఆమెవొళ్లు తగులుతూ. తలని గుండెలకాన్చుకుని మరీ మర్దనా చేసింది. ఆమెకూడా అనవసరపు దుస్తులు వొదిలేసింది.

శరీరానికి ఏదో తైలం రాసింది మృదువయిన వేళ్లతోనూ అరచేతుల తోనూ రుద్దుతూ. గిలిగింతలు పెడుతున్నట్లే ఔతూందామె స్పర్శకి.

తరువాత.. సున్నితంగా వొళ్లుపట్టింది అక్కడా యిక్కడా అని లేకుండా. సిగ్గేసేసిందవధానికి. అనంతరం.. గుండెల మీద గుడ్డపీలికను కూడా తీసేసి.. తనమీదకు వొంగి.. ఆమె రొమ్ముల తో తన శరీరం మీద.. తాకించడాలు.. వగైరా పనులు.. నరాల్లో రక్తం ఉరకలు వేసేలా.. వొళ్లు తేలిపోయేలా.

తరువాత.. స్టీమ్‌బాత్.. షాంపూబాత్.. వెచ్చని నీళ్లతో మళ్లీ స్నానం. శరీరంలో బలేహాయి. ఆమె పరిమళ ద్రవ్యమేదో స్ప్రే చేసింది. సన్నని సువాసన ఆయనని చక్కిలి గింతలు పెడుతున్నట్లే.. మంచం మీద పడుకోబెట్టి.. పౌడర్ స్ప్రే. మళ్లీ..రొమ్ములతో ఆపోడర్‌ని వొంటికంతటికీ సరిగ్గా అంటేలా పామడం. ఒకటీ రెండూ నిముషాలుకాదు. ఆమెస్పర్శ పిచ్చెక్కిస్తుంది. ఆమె - మనిషికూడా ముచ్చటగానే ఉంది. ఆమె తనని ముట్టుకోని మూలలేదు. తను - మధురంగా మెలికలు తిరిగి పోతున్నాడు!

నవ్వుతూ అడిగిందామె సరయిన క్షణంలో. "అదనపు సేవకావాలా!

"ఏమిటా అదనపుసేవ?" తెలిసినా కొంటెగా అడిగాడు.

"అదే!" జాణలా అందామె.

"ఆనందంగా."

"వందివ్వండి."

ఇచ్చాడు. తీసుకుని.. ఆయన నడుము చుట్టూ చేయివేసింది.. నవ్వుతూ.. ఆహ్వాన పూర్వకంగా. తరువాత ఆమె.. మంచం మీద స్వర్గమే చూపించింది. సేవలతో సకల సుఖాలూ అందించింది. వొళ్లు మరపించేసింది. గడియారాన్నాపేసింది. మొత్తానికి.. ఆమాసేజ్ ఒక మజాగా ఉందిలే."

"మీరు మరీ కుర్రాళ్లయి పోతున్నారు. కాకపోతే మిట్టమధ్యాహ్నం - మాసేజ్ సెంటరూ, మోహం తీర్చు కోడాలూనా!"

"చూడు.. పెళ్లికాని వాడివి. నీకు పెళ్లాం గురించి తెలియదు. మిట్ట మధ్యాహ్నం - పెళ్లాం దగ్గర - మోహమేస్తూందోయ్ అంటే ఏమంటుందో

తెలుసా!

ముద్దూ ముచ్చటా యివ్వదు సరికదూ - "సిగ్గులేక పోతేసరి, యిన్నే ళ్లొచ్చి. వేళాపాళా వర్జమూ గుర్ముహూర్తమూ లేవూ? " అని భర్త హెంగుమీద నీళ్లు జల్లేసి చల్లార్చేస్తుంది. మాసేజ్ సెంటరు కనకే మగవాడికి ఫ్రీడమ్." ఓసారాగి "భార్యలకేమీ తెలియదు, శృంగారం. వయసొస్తే యింకే మీరాకూడదా? ఏళ్లొస్తే యావ • చావాలా? సరదాకి సమయా సమయాలేమిటి?"

మిమ్మల్నింక దేముడు కూడా బాగు చెయ్యలేడను కున్నాడు జితేంద్ర. అయినా ప్రయత్నించడం మానెయ్యలేక.. "ఇలా అడ్డమయిన ఆడవాళ్లనీ కౌగిలిలోకి తీసేసుకుంటూంటే.. ముద్దూ ముచ్చటా పడిపోతూంటే.. ఏమౌతుందో అనుభవమయిందిగా? డాక్టరుకి జబ్బులిచ్చేయాలి. ప్యాంట్లు వేసుకుందుకు యిబ్బంది పడుతూ పంచెలు కట్టెయ్యాలి."

"ఇప్పుడంత బాధేమీ లేదులే." నవ్వేశాడు. "బాధే సౌఖ్యమనే భావ నరానీవోయ్ అనలేదూ? బాధ అనే మూల్యం చెల్లించాలని, సౌఖ్యమనే స్వర్గాన్ని వొదులు కుంటారా ఎవరయినా తెలివి తక్కువగా? అదేమిటో.. అందమయిన ఆడతనం అడుగు దూరంలో ఉంటే మనసు ఉత్సాహపడి పోతుంది. తనువూ మనసూ వశంలో ఉండవు." నన్నేం చేయమంటావన్నట్లు చూశాడాయన,

రెండు చేతులతోనూ తలపట్టుకున్నాడు జితేంద్ర.

చెప్పలేని.. ఏదో భయంతో అతను వొణికి పోతున్నాడు.

"ఇంకచాలు. పోదాం." అన్నాడు లేస్తూ.

అవధాని కూడాలేచాడు.

* * * *

"పెళ్లి తలుపు తెరచుకోగానే ప్రేమ దీపం ఆరిపోతుంది. జీవితానికి - ప్రేమ కామాలాటి దయితే - పెళ్లి ఫుల్‌స్టాప్ లాటిది-"

నవల తెరిస్తే - పేజీ పేజీ కీ ప్రేమ!

సినిమా కెడితే - తెరనిండా ప్రేమ ప్రేమ.

ఏమిటీ ప్రేమ?

ఏమిటి ప్రేమతత్వం?

ప్రేమలో ఉండే ప్రత్యేకతేమిటి?

కథల్లో.. సినిమాల్లో.. పాటల్లో.. మాటల్లో.. సర్వాంతర్యామిలో సర్వకాల సర్వవస్థలయందూ ప్రత్యక్ష మౌతున్న యీ ప్రేమ తాలూకు

స్వరూపమేమిటి? స్వభావ మేమిటి? ప్రేమకి - యౌవనమనే వయోపరిమితి ఉందా?

అలా ఉన్నట్లు కనిపించదు. ఎందుకంటే.. పవిత్ర ప్రేమకి హృద యాలతోనే కాని శరీరాలతో నిమిత్త ముండదని, ఎవరో తెలుగు రచయిత సెలవిచ్చాడు.

కొంచెం పుచ్చుకున్నాక.. శరీరం వెచ్చబడి.. నరాలు జివ్వు మనడం ప్రారంభించాక ఎదురుగా ఏస్త్రీ ఉన్నా తనలో ప్రేమపుట్టేస్తుంది. దగ్గరగా తీసుకుని ముద్దు పెట్టుకోవాలని ముచ్చటేస్తుంది. కాని.. అలా.. కోరికతో కూడిన ముద్దుని ప్రేమన కూడదట. అది - మోహమో కామమో ఔతుందట కానీ ప్రేమకాదట

మరి - ప్రేమంటే ఏమిటి?

ఏవరిని ప్రేమించాలి?

ఎలా ప్రేమించాలి?

ఆలోచనలలో పడ్డాడాయన.

అటు సాహిత్యంలో కాని..

యిటు సినిమాల్లోకాని-

తన ప్రశ్నలకు జవాబులున్నట్లులేవు. నిజానికి తనలో యీ ప్రేమ తపనని ప్రవేశ పెట్టినవి నవలలూ సినిమాలూ సినిమాపాటలే.

ఓసారి యీ ప్రేమానుభవాన్ని కూడా చవిచూసెయ్యాలని పిస్తోంది. ఇంతవరకూ వొచ్చాక దీనిని మాత్రం ఎందు కొదిలెయ్యాలి? వయసులో తనలో యీ ప్రేమ వికారం జనించలేదు. ఔను. అప్పుడు తనకి నవలలూ సినిమాలూ తెలియవుగా. భజగోవిందం శ్లోకాలు తప్ప ప్రేమపాట లెరుగడు. అందుకే - యిప్పుడు..

అతనికి హొటలు రూములో ఉండబుద్ధికాలేదు.

ప్రేమ కోసం అన్వేషించాలని పించింది.

అడ్డేవారూ ఎవరూలేరు. అనుకోడమే తడవు - బట్టలు మార్చుకు న్నాడు. ప్యాంటు కంటె పంచె సుఖమనిపించింది. కొన్ని సినిమాల్లో పంచెలు కూడా ప్రేమలో పాల్గొన్నాయి కనక పంచెలు ప్రేమకి నిషిద్ధంకావు కదా అని సర్ది చెప్పుకుని.. పంచెకట్టుకుని.. లాల్చీ వేసుకున్నాడు. సెంటుపూసుకుని, పర్స్ వేసుకున్నాడు.

శకునం చూసుకుని-

హొటలు గేటుదాటి వొచ్చాడు.

నడిస్తేనే బాగుంటుందనిపించింది.

మెల్లగా.. నిదానంగా.. వొచ్చే పోయే జనాలను చూస్తూ.. రోడ్డుమీద నడక సాగారాయన. మనసు - ఏం చేయాలా అన్న ఆలచనలో పడుతూ ఏదీ తేల్చుకోలేక పోతూందని అనడకే చెబుతూంది. నడక కోసం నడక అన్నట్లుగానే ఉందాయన నత్తనడక. కాలం గడపడం అన్నది తప్ప ప్రత్యేకమయిన పనేమయినా ఉంటేగా?

దిక్కులు చూస్తూ.. అడుగులో అడుగు వేస్తున్నవాడల్లా ఒక్కసారాగి పోయాడు. ఒక్క్షణం.. అటువేపు.. కళ్లు చిట్లించుకుని మళ్లీ చూశాడు. అంతే. ఏ మంత్రమో మాయో ఆవరించినట్లు రోడ్డు పక్కకి దిగసాగాడు. ఆమేవైపు.

ఆమె అత్యద్భుత సౌందర్య విలాసినిలా సాక్షాత్కరిస్తోంది. కొంచెం మాత్రమే దాచుకుని మిగిలిన వొళ్లు అంతటితోనూ చూపరులకు అందాల కనువిందు చేస్తూంది. తీర్చి దిద్దినట్లున్న ముఖం పెదవుల మీద మంద హాసం. చిత్రంగా చిన్న వొంపుతిరిగిన మెడ. దిగువ.. తమనొక చిన్న గుడ్డపీలిక బంధించ బోవడమా! అంటూ రోషంతో.. ఉవ్వెత్తుగా.. ఉరికురికీ ఉరుమురిమీ చూస్తున్న గుండెల మెత్తని కండలు.. చూసేవారిని ఊరిస్తూ. చదునయిన పొట్ట. కింద.. ఉండీ లేనట్లనిపిస్తున్న నడుము. దిగువ.. మరో చిన్న గుడ్డ పీలికి క్రిందుగా - బలిష్టంగా.. పుష్టిగా.. ఆరోగ్యంగా.. అందాల స్తంబాలలా తొడలు.. పొడవుగా సాగిన కాళ్లు.

సౌష్టవమూ సౌందర్యమూ నా సొత్తు అంటున్నట్లే ఉందామె. శరీరం మొత్తానికి వొక్క మచ్చయినా లేకుండా - నున్నగా..దంతంలా చక్కని చర్మం. ఆమె కొంచెం పక్కకి తిరిగి నిలుచుందేమో - నడుము వొంపుతో పాటు పిరుదులు కూడా విస్పష్టంగా ప్రదర్శిత మౌతున్నాయి. అవి - పిరుదులు కావు. పుష్టిగా. గుండ్రంగా.. పిచ్చే ఎక్కించేసేట్లున్న స్వర్ణ భాండాలే.

నవ్వుతున్నట్లున్న బుగ్గలు..ఎర్రని పెదవులు..పట్టుకుచ్చులాటి జుట్టు..ఏది పడితే అదే అత్యందమూ మహా అందమూ. ఎక్కడ పడితే అక్కడే ఎక్కడా లేని అందం. ఆ చిన్నారి చిలిపి కనుల నిండా కవ్వింపూ కొంటెతనమూ. ముట్టుకుంటే మాసిపోతుందా అనిపించే ముచ్చటయిన అందం. తెగము ద్దొచ్చేస్తూంది. పడకగది భంగిమో, జలకాలగది భంగిమో..ఏదయితేనేం, ఎంతో అద్భుతంగా నిలబడింది. అందమంతా విందుచేసేలా.

బొమ్మకాదిది - బంగారు రెమ్మకాని అనుకుంటున్నాడాయన మనసులో మనుషులు - యింత అందంగా ఎలా ఉంటారు? ఎలా ఉండగలరు? అసలింత అందం ఎవరికేనా ఎక్కణ్నుంచొస్తుందో? ఎలా వస్తుందో?

ఈ రంభని..మేనకని..తిలోత్తమని..ఊర్వశిని చూస్తూంటే తనకి పార

వశ్యం కలుగుతోంది. మైమరపూ మైకమూ వొచ్చేస్తున్నాయి. ఈ చక్కని చుక్కని చూస్తూ అలాగే జీవితపు ఆఖరి శ్వాసవొదిలేయాలనిపిస్తూంది. ఎంత అందమయిన అమ్మాయి!

"సార్!"

త్రుళ్లిపడ్డాడాయన.

"మీకేంకావాలో చెబితే యిస్తాను."

"ఈ అమ్మాయి." పరధ్యానంలో నోరు జారాడాయన.

కిళ్లీ షాపువాడు తెల్లబోయాడు. తేరి పార చూశాడు ముందుకి వొంగి.

ఈయనెవరో పెద్దమనిషిలాగే కనపడుతున్నాడు. కాని పిచ్చాసుపత్రి నుంచి వొచ్చేసిన రకంలాలేడే! సిల్కుచొక్కా..గ్లాస్కో పంచె..కాళ్లకి ఖరీదయిన చెప్పులు..క్లాసు మనిషిలాగే ఉన్నాడు. కాని - యిదేమిటి మరి? ఆయన తనతో వేళాకోళ మాడుతున్నాడేమో!

"అట్టమీద అమ్మాయి కావాలంటే పుస్తకం కొనుక్కోవలసిందే. పత్రిక లోంచి విడిగా అట్టరాదు. అట్టలోంచి అమ్మాయి ఊడిపడదు."

"అప్పటికి ఆయన కూడా తన పరధ్యానమూ పొరపాటూ గ్రహించి.. నవ్వుతెచ్చి పెట్టుకుంటూ.. "నా ఉద్దేశం - పత్రికే నోయ్. అన్నట్లు.. ఓ సిగరెట్ పెట్టీ అగ్గిపెట్టె కూడా యిచ్చేయ్." అన్నాడు.

అట్టమీద - బట్టలేని బంగరుభామ చిత్రంకల సినిమా పత్రికనీ..సిగరెట్ పెట్టెనీ అందిస్తూ - కిళ్లీ కొట్టు వాడనుకున్నాడు. మనసులో - ఎవరో కాని ముసిలి మన్మధుడిలా ఉన్నాడు. రసికుడిలాగే కనిపిస్తున్నాడు.

గదికి వొచ్చేశాడాయన - చేతిలో పుస్తకాన్ని మడిచి పట్టుకుని - అర్జంటుగా పనున్నట్లు. రూములోకి వొస్తూనే తలుపు మూసి..మంచం మీద కూర్చుని - ఆ పత్రికని పరుపుమీద పరచి..తదేక దీక్షతో చూడసాగాడు.

ఎంత అందం! ఎంతందం! పట్టుమని పంధోమ్మిదేళ్లు కూడా ఉండవేమో యీ పసందు పాపకి. కాని..బొమ్మతోనే రిమ్మతెగులు పుట్టించేస్తూంది. తనంతటి వాడికి! ఇంత చక్కని అమ్మాయిని పొందడానికి ఎన్ని జన్మలు ధారపోస్తేనేం? ఇటువంటి అందాల పాపతో.. బంగారు అమ్మాయితో..వొక్కసారి గడిపితే ఆ మగ వాడి జన్మధన్యమే. బతుకుసార్ధకమే. అబ్బ! ఏమి శరీర సౌందర్య సంపదలు!

చూస్తున్నకొద్దీ చూడాలనిపిస్తూంటే-

సర్వమూ మరిచి..ఆ బొమ్మకి కళ్లప్పగించేశాడాయన

ఆ బొమ్మ ఆయనని హిప్నటైజ్ చేస్తున్నట్లే ఉంది.

బొమ్మలోంచి..మెల్ల మెల్లగా ..ఆమె రూపం దాల్చుతూ -

మేఘాలలోంచి మహాద్భుత సౌందర్యరాశిలా..
ఇప్పుడామె చిత్రంకాదు.
సజీవ సుందరి.
అట్టమీది-రంగుల తార బొమ్మకాదు.
దిగివొచ్చిన దివ్య సౌందర్య రెమ్మ.
ఆయనని చూస్తూ-
అతి మనోహరంగా నవ్వింది.
రస రమ్య మందహాసం.
ఆయన - మైమరచిపోయాడు.
పారవశ్యంలో మునిగిపోయాడు.
అది - హోటలు గది అని మరచిపోయాడు.
అది - స్వర్గం.
ఆమె - మదాలస.
ఆమె - సౌందర్య కాదంబరి.

ఆ అప్సరస అణువణువునా అద్వితీయ సౌందర్యం. ఆమె మేని ప్రతి కణంలోనూ స్వర్గ శకలాలు. సురలోక భోగాలు.

ఆయన -
ఉద్రేకం చెందుతున్నాడు.
ఉద్రిక్తతకి లోనవుతున్నాడు.
ఉవ్విళ్లూరి పోతున్నాడు. ఊర్వశిని చూస్తూ.
ఆమెలో -
ఆయనకి కనిపించని అందాలంటూ ఉండడంలేదు.
వినిపించని సంగీత రవళులు మిగలడం లేదు.
ఆమె - ఆయన హృదయంలో వేనవేలు నాట్యభంగిమ లొలకబోస్తూంది.
నయగారాలు పోతుంది.
ఇక - ఆయన - తమకానికి తాళలేక పోతున్నారు.
మోహానికి మొహమాట పడలేక పోతున్నారు.
కోరికకు కళ్లాలు బిగించ లేక పోతున్నాడు
వాంఛకు వెర్రివాడు కాకుండా ఉండలేక పోతున్నాడు.
ఒక్కక్షణం..
ఆమె చేయందుకుని -
తనకౌగిలిలోకి..
తనలోకి..

ఆయనను కాదనలేదామె. వలదని వారించలేదు. పిలచినదే తడవుగా - ఆయని కౌగిలిలోకి వొచ్చి -

కమ్మగా కరుగుతూ -
ఆయననీ కరిగించసాగింది.
విజేతలా - ఆయన గర్వపడుతున్నాడు. ఆనందిస్తున్నాడు.
తన చేతులలో - సౌందర్యాధి దేవత! తనకౌగిలిలో - సర్వసుఖదాయిని!
ఆమెను మోహంతో ముద్దులు పెట్టుకుంటూనే -
"ఎవరు నీవు?" అడిగాడు.
"తారను." వీణ మీటించినట్లే అందామె.
"నీ విడిది?"
"దివి... "నవ్వింది ఆమెముగ్ధ మనోహరంగా
"దివి నుండి భువికి., దిగివొచ్చావా నా కోసం?"
మళ్లీ మందహాసం.. ఔనన్నట్లు చిన్నగా శిరసు పంకిస్తూ.
'నీ పేరు!"

"జన్మ నామమయితే జలజ. కాని..నేను బహు నామధారిణిని. ఏ పిలుపుకా పలుకు. అందమయిన పేరులన్నీ నావే."

"నీ లోకం?"

"సినీలోకం. వెలుగునీడల సయ్యాటల సినీ స్వర్గం. నీడలని నిజమని భ్రమింపజేస్తూ ప్రేక్షకులకు తీయని వంచన తినిపించే చలన చిత్ర ప్రపంచమే నాది."

"నీకింత అందం ఎక్కడిది?"

"విశ్వకర్మ..రూపశిల్పుల వంటి - రంగుల పూసేవారి కళా నైపుణ్యం నా సౌందర్యానికి ఆధారమూ హేతువూ కూడా. ఆ కళా విన్నాణమే నా అందానికీ యౌవనానికీ అసలు ప్రాణం."

"నీ తీయని పలుకులు..."
"కవిగారి కలం చిందులు."
"నీ కమ్మని గానం?"
"గాయని దానం"
"మరి - నీదనేదేమిటి?"

"నిజానికి - శూన్యం. స్వప్నం. కూడ్యాన్ని నేను. కుంచె చిత్రించే బొమ్మని చూపుతూ నేనే బొమ్మనని భ్రమపట్టగలిగే సినీ భామని. దర్శకుని ప్రతిభకు అద్దాన్ని."

"నిజంగా నువ్వు నా కోసం వొచ్చావా?"

"అభిమానుల హృదయాలే మా వ్యాపారపు అంగళ్లు. అభిమానిని ఔననే తప్పు కాదనడం - మా కాళ్లని మేము నరుక్కోడమే."

"ఆడే పాడే అందాల బొమ్మా! నేను - వృద్ధుడిలా అనిపించలేదూ?"

"మగవారు."

"ఐతే?"

"మగవారికి వయసుండదు."

"మరి?"

"మనసే."

"కనుక..మయసు - మగవాళ్ల శరీరానికంటదు. మనసు కోరుకుంటే యౌవనంలోనే కలకాలమూ కాపురం చేయొచ్చు - అంటావు." ఔనా అన్నట్లు చూశాడు.

ఔననలే దామె.

ఆ నవ్వు అలా ధ్వనించింది.

ఆయనలో - ఉత్సాహం వెల్లి విరిసింది. కలలకీ వయసుండదను కుంటూ - ఎంతో ప్రేమగా ఆమెను ముద్దు పెట్టుకున్నాడు.

"నువ్వు - నా స్వప్నానివి."

తీయగా కువకువ లాడిందామె పావురంలాగ.

"నా జీవితాన్నే నీ పాదాల చెంత పరిచి..."

"మీరు కవులా?"

"ఏమో. నిన్ను చూసింది మొదలు..నాకనులూ మనసూ నీ అందాల తోనే నిండి పోయాయి. నువ్వంటే - ఏమో తెలియని.."

"ప్రేమ!" అందించిందామె.

"ఈ కవిత్వానికి కిటుకు ఆ ప్రేమే ఏమో."

"కావొచ్చు. ప్రేమ కవిత్వం నేర్పుతుందంటారు."

"ఎవరు?"

"కవులు."

"ఎంత చక్కని మాటల యింతివి!" ఆమెను ప్రేమగా కౌగిలించుకున్నాడు. ఆమె అణువణువు లోనూ సౌందర్యాలు సందర్శించి -

ధన్యోస్మి అనుకుంటున్నాడు.

ఆమె ప్రతి పలుకులోనూ సంగీతం ఆలకిస్తూ -

పరవశించిపోతున్నాడు.

అలాగ -

ఎన్ని నిముషాలే.. గంటలే..రోజులే..యుగాలే గడిచేదో!

కాని -

అత్యద్భుత సంగీతంలో - అపశ్రుతిలా,

అందమయిన బొమ్మ మీద - పిచ్చి రంగు పొలికినట్లు,

తలుపు తట్టిన చప్పుడు..కర్కశంగా.

రసభంగం..విసుక్కున్నాడాయన కోపంగా లేస్తూ.

పక్కమీది భామ.. అందాల అమ్మాయిని..పత్రిక అట్టలో కెక్కించేసి.. ఆ సినిమా పత్రికని టేబులు సొరుగులో దాచేసి..

ఏమీ ఎరుగనట్లే - తలుపు తీశాడయన.

హొటల్ బోయ్. "పిలిచారా?"

"లేదు..అహ..ఓ కాఫీ..స్ట్రాంగ్‌గా..అహ..డబల్ స్ట్రాంగ్..ఉహు..ట్రిబుల్ స్ట్రాంగ్."

కాఫీ వొచ్చాక..తాగి..సిగరెట్ అంటించి..కాగితమూ కలమూ అందుకున్నాడు.

"మైడియర్ స్వప్న సుందరీ!"

ఐలవ్ యు.

అభినేత్రీ! నీ అందానికి ఆరాధకుణ్ని నేను. నీ నటనకు ముగ్ధుణ్ని.

ప్రణయమూర్తీ! నన్ను పిచ్చివాడిని చేసేస్తున్నావు.

మందహాసమంత చక్కని అందం. మలయమారుతంలాటి మహానటన. మౌనంలాటి నీ మనసు. మధురాతి మధురమైన నీ మాటలు.

అన్నీ కలసి నన్ను నిలవనీయ వొక్కక్షణమయినా. నిద్ర పట్టనివ్వవు.

కలలోనయినా నీ కౌగిలిలో కరిగిపోవాలని.. కనులు మూసుకోబోతాను. కనుల కయితే రెప్పలున్నాయి. మనసుకి మూతలు లేవే! నువ్వు నా మనసుని నిలువునా దోచేసుకున్నావు కదా దివ్యసుందరీ!

ప్రణయ సామ్రాజ్య పట్టమహిషీ! నేను నిన్ను ప్రేమిస్తున్నాను. ప్రేమించకుండా ఉండలేకపోతున్నాను.

నీ పేరు తలచినా చాలు..మదిలో పొంగే శతకోటి యమునా తరంగాలు!

నీ రూపు ఊహించినా చాలు..ఎదలో శత[illegible] సాగర కెరటాలు!

నీవు లేని జీవితం - నిష్ప్రయోజనం. శూ[illegible]

నేను మిగిలినది - నీ కోసమే. నీ ప్రేమ కోసం[illegible]

నా జీవితాని కర్థమూ పరమార్థమూ నువ్వే ప్రేయసీ!

నిన్ను..నీ హృదయపు వాకిలి ముంగిట [illegible] -

ప్రేమభిక్ష ప్రసాదించమని అర్థిస్తున్నాను. ప్రార్థిస్తున్నాను.

ఔననవూ?

ప్రేమ వరం యివ్వవూ?

నా జీవితాన్ని సార్థకం చెయ్యవూ సుందరీ?

ఒక్కసారి నా గుండెలోకి తొంగిచూడు. అణువణువూ నీవే. నువ్వు నా ప్రేమని కాదంటే గుండె ఆగి పోతానంటూంది.

నీకోసం..నీ ప్రేమ కోసం..మరణించడమయినా మహాభాగ్యమే.

నా జీవితమూ..మరణమూ..రెండు నీ చేతిలోనే ఉన్నాయి మనోరాణీ!

ఏన్నేం చెయ్యమంటావో చెప్పు.

నీ లేఖ కోసం నిరీక్షిస్తూంటాను.

నీ

అవధాన్.

తెల్లబోయ్యాడు జితేంద్ర. "పిలుపులేని యీ ప్రేమ లేఖ ఎవరికి?"

"అట్టమీద బొమ్మకి. అందాల తారకి."

"సినిమా తారకి వలపుటుత్తరమా!",

"ప్రేమించాను మరి. ఆమె బొమ్మ చూసేసరికే మనసు స్పందించింది. ఓహ్! ఆమెకు ప్రేమలేఖ రాస్తుంటే ఎంత థ్రిల్లింగ్‌గా అనిపించిందని! ఐ ఎంజాయ్ డిట్ చాలా తమాషాగా ఉంది. లవ్‌లెటర్ రాస్తూంటే." పొంగి పోతున్నాడాయన. లవ్‌లెటర్ రాసే యింత ఆనందపడిపోతున్నాడే. అందుకుంటే యింకెంత సంబరమో అనుకుంటూ "నువ్వు -అడ్రస్ రాసి - పోస్టుచేస్తావు."

"సినీతారకు రాసే ప్రేమ లేఖకి - జవాబులు రావు."

"అదీ చూద్దాం. అసలు - ఎలా రాశాను? ఎలా ఉంది ప్రేమలేఖ?"ఆత్రత.

"అందంగా..అద్భుతంగా ఉంది..."

"పద..పోస్ట్ చేసి వొద్దాం ఆలస్యం అమృతంవిషం."

వొద్దన్నా వినడని..ఆయనతోనే నడుస్తూ.. "ఆ తార..సుమధుర వయసు.. పూర్తిగా యిరవై లేదు. మీరేమో..ఏభైఆరేళ్ల వారు."

"ప్రేమకి వయసుండదు. ప్లాటోనిక్ లవ్."

"ఈ ప్రేమకి ధ్యేయమేమిటి, గమ్యమేమిటి?"

"ప్రేమించబడడం. ప్రేమించబడినట్లు నిదర్శనం లభిస్తే సంతోషంచడం. ఒక ప్రయత్నం చేయడంలో పోయేదేమీలేదు. పోస్టు చేసి చూద్దాం. ప్రేమ లేఖకి ఖరీదయిన పేపరే వాడాను. ఫారిన్ సెంటే పూశాను. వయొలెట్ కలర్ సిరాతోనే రాశాను, దస్తూరికూడా చక్కగా కుదిరింది."

"భాష..భావం..కూడా బాగున్నాయి."

"ఇంకెందుకూ ఆలోచన?"

ఓ అభిమాన సంఘాధ్యక్షుణ్ణి కలసి..సుమధుర అడ్రస్ తీసుకుని..ప్రేమ లేఖ పోస్టు చేయడం జరిపించారు.

"జీవితంలో రాసిన మొట్ట మొదటి ప్రేమలేఖ. సెలబ్రేట్ చేసుకుందాం."

"ఇప్పుడా! ?"

"రూమ్‌లో స్కాచ్ ఉంది. పద. స్కాచ్ తీసుకుంటూనే లవ్‌లెటర్ రాశాను. ఏమిటో యీమధ్య కాఫీ తాగినా మునపటిలా ఉషారనిపించడంలేదు."

"ఎందుకనిపిస్తుంది. మీరు లిక్కర్స్ తెగతాగుతున్నారాయె."

నవ్వేశాడవధాని. "నా గురించి నువ్వేమీ విచారించకు."

"నేనుకాక పోతే మరెవరున్నారిక్కడ యిప్పుడు మీ గురించి ఆత్రత చెందడానికీ ఆరాటపడడానికీ?"

"అదీ నిజమే. థ్యాంక్యూ. కమాన్.." గ్లాసందించాడవధాని.

* * * *

ఏభయ్యారేళ్ల అవధాని..అట్టమీద బొమ్మ చూసి ఇరవయ్యేళ్ల సినిమా తారకి ఉత్తరం వ్రాయడమే వింతయితే..అంతకంటె విచిత్రం మరొకటి జరిగింది. పదిహేను రోజులు తిరిగకుండానే.

"జితేంద్రా! కమాన్..హేపీ న్యూస్..నన్నుకంగ్రాట్యులేట్ చెయ్యి."

"ఏమిచి చాలా సంతోషంగా ఉన్నారు?"

"వొట్టి సంతోషమా! సంతోష సాగరం. ఇంత చక్కని వార్తని డ్రింక్స్ మీదే వినాలి. కమాన్..ఛీర్స్.."

"ఇప్పుడు చెప్పండి." అన్నాడు మొదటి రౌండు పూర్తవగానే.

"నాకు..ప్రేమ లేఖ వొచ్చింది-" సంబరపడుతూ చెప్పాడవధాని.

"ఎవరి నుంచి?" నమ్మలేనట్లు చూశాడు.

"ఇంకెవరినుంచి? సినిమా తార సుమధురనుంచే!"

ఆశ్చర్యపోయాడు జితేంద్ర. "నిజంగా!?"

"ఆహా! ఇదుగో." నాడెందం ఎగిరిగంతేసింది. ఎంత చక్కగా మీ ప్రేమ వెల్లడించారు! నిజానికి..వెంటనే రెక్కలు కట్టుకు ఎగిరి మీ కౌగిలిలో వాలి పోవాలనిపించింది. కాని-

నాకెన్ని బంధాలు! ఎన్ని అవరోధాలు! స్వేచ్ఛా స్వాతంత్ర్యలుండని సినీ తారని. మరో పదేళ్ల వరకూ కాల్‌షీట్ల బంధాలే. బిజీయే. ప్లీజ్..అర్థంచేసుకోండి. క్షమించండి.

థాంక్యూ అగైన్...

సుమధుర.

జితేంద్ర ఉత్తరం చదివాడు. అతనికి అనుమానం వొచ్చింది. సుమ

ధుర లాటి బిజీ స్టార్ - అవధానిలాటి అనామకుడికి జవాబుగా ప్రేమలేఖ రాస్తుందా? ఉహూ..ఏ సెక్రటరీయో చేసిన చిలిపి పనియిది. సుమధుర - అవధాని ప్రేమలేఖను చదివయినా చదివుండదు రోజూ ఆమెకు వొచ్చే ప్రేమ లేఖలూ-ఈ ఫ్యాన్ మెయిలూ ఎన్ని బ్యాగులో! శతకోటి లింగాలలో యిదో బోడిలింగం. సెక్రటరీ - తమాషాకి జవాబు రాస్తే చూడనయినా చూడకుండా సంతకంపెట్టి ఉంటుంది సుమధుర. సంతకం ఆమె పెట్టిందో, అది కూడా సెక్రటరీ యే పెట్టేసిందో తమాషాకి. అంతేకాని అవధాని ప్రేమలేఖకి జవాబేమిటి సుమధుర నుంచి?

ఎంతో ఉత్సాహపడిపోతున్న అవధాని..విచిత్రంగా కనిపించాడు జితేంద్రకి. ఆయన ఆనందంమీద నీళ్లు జల్లడం యిష్టంలేక..నిజం అనిపిస్తున్న తన సందేహాన్ని బయట పెట్టడంమానేశాడు.

"ప్రేమ నిజంగా చాలా గొప్పదోయ్. ప్రేమలేఖ రాస్తూంటే ఎంత గొప్పగా థ్రిల్లింగ్‌గా ఉందో, అందుకున్న ప్రేమలేఖ చదువుతూంటే అంతకు వెయ్యిరెట్లు గొప్పగా అనిపించిందనుకో. ఇప్పటికి కనీసం పాతిక సార్లయినా చదువుకున్నాననుకో. పాపం.. సుమధురకి నామీద ప్రేమ. కాని..చుట్టూ బంధాలూ కమిట్‌మెంట్లూ. జాలేస్తూందామె పరిస్థితికి. అలాటిపరిస్థితులే లేకపోతే నా ప్రేమలేఖ అందినదే తడవు - వొచ్చేసేదే! ఏమంటావ్?"

"ఔను." అన్నాడు - వొస్తున్న నవ్వుని బలవంతంగా ఆపుకుంటూ. "ఏమైనా మీరు సామాన్యులు కారు. మీకు నా హార్టీకంగ్రాట్స్. ఎందులోన యినా మీరు లక్కీయే. చివరికి ప్రేమలో కూడా! సినీతార సుమధురంతటి వ్యక్తి నుంచి ప్రేమలేఖ అందుకోడమంటే ఆషామాషీకాదు."

"మరోసారి నన్ను కంగ్రాట్యులేట్ చెయ్యి వీనులవిందుగా. ఇంతసేపూ నన్ను నేనే అభినందించుకుంటూ కూర్చున్నాను నువ్వెప్పుడొస్తావా అని ఎదురుచూస్తూ. ఇక్కడ నాకు నీకన్నా ఎవరున్నారని?"

"సరే. అగైన్ కంగ్రాట్స్."

"థాంక్స్యూ. చూడూ..నేనోసారి మద్రాసు వెళ్లి నా ప్రియురాలు సుమధురని చూసివొస్తే బాగుంటుందంటావా? " సిగరెట్ అంటించాడు అవధాని.

"బాగుండదు." కచ్చితంగా చెప్పేశాడు జితేంద్ర.

"అదేం?" తెల్లబోయాడవధాని.

"ప్లాటోనిక్ లవ్‌ని అలాగే ఉంచుకోవాలంటే ప్రేమికులు పరస్పరం ఎదురుపడకూడదు. ఊహాలలోనే చూసుకోవాలి. సుమధురతో మీది ప్లాటొనిక్ లవ్వేకదా!" "ఔను. ప్రాక్టికల్ లవ్ దేముంది? పాతికో యాభయ్యో

పారేస్తే లభిస్తుంది. అది చాలా చవక. జేబులో డబ్బుండాలేకాని ప్రాక్టికల్ లవ్ చేయడానికి ఎందరో రెడీ. రీటా..మెర్లిన్..రాణి..చిటికేస్తే పలుకుతారు. డబ్బులిస్తే కులుకుతారు. ఐతే యీసుమధుర విషయం యిలా వొదిలేయడ మేనా? ఉహూ..ఆమె జవాబుకి జవాబు రాస్తాను. అదినాకనీస బాధ్యత ప్రేమికుడిగా..కాదూ?"

"అలాగే చేయండి. కాని..జవాబు రాకపోతే ఫీలవకండి. ఆమెచాలా బిజీకదా!"

"అలాగే. నిరీక్షణలో..విరహంలో ఆనందాన్ని చవిచూస్తాను."

"జితేంద్రా! రేపు నువ్వు నాతోగడపాలి."

"ఏమిటి ప్రత్యేకత?"

"రేపు నా పుట్టిన రోజు."

"కంగ్రాట్స్-"

"తొందరపడకు. నాజన్మదినం - రేపు!" నవ్వాడాయన.

"కాని..ఎలా?..రేపు..నాకు..ముఖ్యమయిన పనుందే.."

"నిజంగా పనుందా?..లేక..అరవయ్యో ఏట అగ్నిగండతలాగో..ముసిలాడికి దసరా పండగలాగో యీవయసులో వీడు పుట్టినరోజు జరుపుకోడమూ - దానికి నేను అతిథిగా రావడమూనా - అనుకుంటున్నావా మనసులో?"

"ఛఛ..మిమ్మల్ని చూస్తూ మీరు ముసిలివాళ్లని ఎవరనుకోగలరు? నిజం చెప్పకోవాలంటే మీరు చాలా మంది యువకులకంటె ఉషారుగా కనిపిస్తారు."

"ఎపియరెన్సస్ ఆర్ డిసెప్టివ్..మెరిసేదంతా బంగారం కాదు. నిజంనాకు తెలుసు. నా ఉషారు అసహజమైనది, తెచ్చిపెట్టుకున్నదీ. ఆ పూత..మేకప్.. ఎన్నాళ్లుంటుంది.? వార్ధక్యపు ముడతల మీద - బలవంతంగా పూసుకున్న యౌవనపు పూత ఎంతకాలం ఉండగలదు? రంగు వెలిసిపోయి.. చెదరిపోయి.. చెరిగిపోయి...కరిగిపోదూ త్వరగానే?"

"మీరేమిటో కొత్తగా మాట్లాడుతున్నారు." ఒక్కసారాగి అన్నాడతను.

"చెప్పానుగా.రేపు చాలా ముఖ్యమయిన పని - అని. లేకపోతే నే వెళ్తానా మీ జన్మదినానికి మీతో ఉండకుండా? నాకు తెలుసు - యిప్పుడు యిక్కడ మీకున్న మిత్రుడు నేనొక్కడినే అని. "ఒక్కసారాగి.."పోనీ,..ఓ కలా చేయకూడదూ? రేపటికి బదులు - ఎల్లుండి జరుపు కోడదూ మీ జన్మదినం?" అడిగాడు.

"అలాగ కుదరదు. ఈ జన్మదినం - నా కతిముఖ్యమయినది. అయ్య వొచ్చే వరకూ అమావాస్య ఆగుతుందా?"

"జన్మదినం - అమావాస్యకాదుగా. పున్నమి."

"అందుచేతనే అసలాగదు. సరేలే. అమావాస్యా ఆగదు, పున్నమీ ఆగదు. కాలం ఎవరికోసమూ ఆగదు. నాకోసం నీపనులు మానుకోడందేనికి? ఫరవాలేదు. వెళ్లిరా."

"మీకు - కోపం వొచ్చినట్లుంది."

"లేదు. రేపు నీకు..నువ్వూహించలేని జన్మదిన విందు యివ్వాలనుకున్నాను. నువ్వేమో హాజరవలేకపోతున్నావు. అందుకని..డోంట్ ఫీల్. మానవమాత్రులం. అన్నీ మనం ఆశించినట్లు జరుగుతాయా? రేపేం జరగబోతునదో? వొద్దు జితేంద్రా.. నేనేమీ అనుకోను. నువ్వు వెళ్లి పనిచూసుకో. గుడ్‌లక్..నాకూ యిప్పుడే శుభాకాంక్షలు చెప్పేసెయ్. ఫరవాలేదు."

జన్మదిన శుభాకాంక్షలు చెప్పి..మళ్లీ క్షమాపణలు చెప్పుకుని - వెళ్లాడు జితేంద్ర. మూడవ రోజున - అతను హోటలు రూమ్‌కి వచ్చాడు ఆత్రంగా.

అవధాని గురించి అడిగాడు.

"మీ ఫ్రండ్‌లేరు.." కౌంటర్‌లో రిసెప్షనిస్ట్ మాటకి - ఆగి..అటుచూశాడు జితేంద్ర. "ఈ వేళలో...ఎక్కడికి వెళ్లాడు?" ఆశ్చర్యంగా చూశాడు.

"రూమ్ ఖాళీ చేసేశారు."

"ఆ!"

"ఔను. ఈ మధ్యాహ్నమే కాళీ చేసేశారు. మీరొస్తే యిమ్మని..యీకవరిచ్చారు." కవరందుకున్నాడు జితేంద్ర. అతని చేతులు వొణుకుతున్నాయ్.

అవధాని తనతో మాట మాత్రమైనా చెప్పకుండా.. హటాత్తుగా ఎక్కడికి వెళ్లిపోయారు? ఎందుకు వెళ్లిపోయారు? అసలేంజరిగింది?

ఉత్తరంలో ఉంటాయేమో తనసందేహాలకి సమాధానాలు..అనుకుంటూ అక్కడే కవరుతెరచి చదవసాగాడు.

"చిరంజీవి జితేంద్రా!

నీకు చెప్పకుండా నిష్క్రమిస్తున్నందుకు నన్ను క్షమించు. నువ్వు నాకు గురువివై - నేను కోరుకున్నజీవితం అందుకోడానికన్ని విధాలా సహకరించావు. అందుకు నీకు కృతజ్ఞతలు తెలుపుకోడం నా బాధ్యత. అది నిర్వర్తించుకునేందుకే యీ ఉత్తరం.

నువ్వు నాకు స్నేహం అందించావు. సరదాలు చూపావు. స్వర్గాలలోకి దారిచూపావు. చిన్నవయసులో పూర్తిగా అనుభవించలేకపోయిన స్నేహమాధుర్యాన్ని - ముసిలితనంలో అందించి నన్ను మురిపించావు. జీవిత మధురిమలో. ముఖ్య భాగమయిన స్నేహాన్నందించిన నీరుణం నేనెలా తీర్చుకోగలను?

ఏడాదికిందట..ఒకనాడు..జీవితమంటే ఏమిటో తెలియజెప్పమని నీ దగ్గరకు వొచ్చిన నేను...వొక్క ఏడాదిలో..నేను కోరుకున్న జీవితాన్ని ఔపోశనం పట్టేశానంటే.. అది నీ ప్రతిభే. నీచలవే. అందుకు - మళ్లీ కృతజ్ఞతలు.

నిన్ను నేనెన్నడూ మరచిపోలేను. ఎందుకంటే - యీ ఏభయ్యారేళ్ల ముసిలివాడికి దొరికిన పాతికేళ్ల పడుచు స్నేహితుడివి నువ్వే. అలాగే, నువ్వూనన్ను త్వరగా మరచిపోగలవనుకోను. ఎందుకంటే..పాతికేళ్ల యువకుడివయిన నీకు.. తలుచుకుంటే నవ్వొచ్చేలా ప్రవర్తించే - తల బోడి అయిన స్నేహితుణ్ని నేను.

జీవితపు రైలు ప్రయాణంలో చిత్రంగా స్నేహితులమయిన ప్రయాణీకులం మనం. కాలపు రైలు బండి యింత వరకూ ప్రయాణించాక - నా దారి వేరవుతోంది. నేనీరైలు దిగిపోతున్నాను, మరో రైలు ఎక్కేందుకు. బతికినంతకాలమూ కాలంతో పయనించక తప్పదు. అది చేసే లీలలు భరించకాతప్పదు.

ఏదీ శాశ్వతంకాదు. ఎవరికెవరూ శాశ్వతంకారు. మనసున్న మనిషి మార్పులకి లోనవక తప్పదు. నేనెటునుంచి యిటు..ఎలాగ వొచ్చానో నీకు తెలుసు. కాని - నీకు తెలియనిది నేనిటునుంచి వెళ్లిపోవడమే.

ఓనెల..అంతకంటె..కొంచెం ఎక్కువే ఔతుందేమో. సరిగా చెప్పలేను. నాలో చిన్న మార్పు మొదలయింది. అరవై నుంచి యిరవైకి వొచ్చిన తొలిదశలో..కాఫీ తాగి, వక్కపొడివేసుకుని..సిగరెట్ కాలుస్తూంటే..మత్తుగా.. గాలిలో తేలిపోతున్నట్లు.. బ్రహ్మానందంగా ఉండేది. అక్కడినుంచి తాగుడికి ఎదిగాను.తాగడంమొదలుపెట్టాక - కాఫీ,అలవాటుగా తీసుకోవడమే తప్ప దాని కోసం మనసు కొట్టుకునేదికాదు. కాఫీ, వక్కపొడి తీసుకాకపోతే బాధేతప్ప తీసుకున్నందువల్ల సుఖమనిపించేదికాదు. అంటే. ఒకవిధంగా వీటిమీద అనురక్తి తగ్గిపోయిందన్నమాట.

అలాగే తాగుడూను. నీకు తెలుసు..నేనెంత ఎక్కువగా తాగుతూ వొచ్చానో.ముందు నువ్వువిస్కీని తాగితే తరవాత అది నిన్ను తాగడం మొదలుపెడుతుందన్నది - నా పట్ల నిజంకాలేదు. ఒక్క ఏడాదిలో..విస్కీ నన్నాకట్టుకోడం మానేసింది. అంటే..విస్కీకి కూడా నాముందు శక్తిలేకపోయింది. తాగినా తాగకపోయినా ఒకేలా ఉన్నప్పుడు యింకతాగడందేనికీ, విస్కీ ఓడిపోడంతో - నిషాకంటె జాగ్రదావస్థే నయమనిపించసాగింది.

ఇక - స్త్రీ. యౌవనంలో సరిగా అనుభవించలేదన్న ఆరాటంలో..మనసునీ తనువునీ ఆ కోరికపట్ల బలవంతంగా మళ్లించుకోడమేతప్ప యీవయసులో అంతకోరిక ఉండదు. తలపులు బోడులు కాకపోయినా తనువు - మనసులోని

ఆలోచనలు కార్యరూపం దాల్చడానికి కావలసిన శక్తి కలిగి ఉండాలి కదా? పైగా..యిలా డబ్బులికి వొళ్లిచ్చే ఆడవాళ్లు కొన్ని నిముషాల పాటు ఎంత సుఖపెడతారో తరువాత కొన్ని రోజుల పాటు అంత బాధ పెడతారు. వ్యాధి అంటించి. క్షణం సుఖంకోసం కలకాలమూ అసౌఖ్యం అనువించడం అవివేకమన్న ఆలోచన నాలో రేకెత్తింది. దానితో. స్త్రీ సుఖం కూడా నన్ను ఆకట్టుకోలేకపోతూ వొచ్చింది.

నిజానికి-

మనిషి మారడానికి..మనసు మరలడానికి..మాటలూ అక్కరలేదు. సంఘటలనూ అక్కరలేదు. మార్పుకి మూలస్థానమే మనసు కనుక. అరవై నుంచి యిరవైకి రావడానికి ఏంపెద్ద సంఘటన జరిగింది కనుక? అందుకే ఏమో - యిరవై నుంచి..మళ్లీ అరవైకి కూడా అంత హటాత్తుగానూ సులభంగానూ వెళ్లి పోగలుగుతున్నాను.

మైడియర్ ఫ్రండ్! నేను..ఏడాదినుంచీ వేస్తున్న కొత్తవేషం వదిలేసి.. పాత వేషం లోకి వెళ్లిపోతున్నాను. అరవైనుంచి యిరవైకి రాగలిగినట్లే - యిరవైనుంచి మళ్లీ అరవైలోకి వెళ్లిపోతున్నాను. ఈ ప్రయాణం.. దిశ మరలడం - నాకు సహజంగానే అనిపిస్తూంది. అసలు..అది...ఎలా జరిగిందంటే..

ఆ సాయంత్రం..అదే..రాత్రి..పదిదాటుతూంటే - నువ్వెళ్లిపోయావు.,గుడ్‌నైట్ చెప్పి.

నేను - మంచంమీదవాలాను.

అప్పటికి మనం తక్కువ తాగలేదు. కాని..నిద్ర పట్టదే.

అలవాట్లు..మంచివేకానీ, చెడ్డవేకానీ..త్వరగా చావలేమో.నిద్రరాని అసౌకర్యం దుర్భరంగా ఉండి..మళ్లీ మరోపెగ్ వేసుకున్నాను. నైట్‌క్యాప్.

ఊహు.. అప్పటికే నిద్ర రావడంలేదు. పాత అలవాటు..పూర్వపుటలవాటు బయట పడింది.

దుస్వప్నాలు రాకుండా రక్షగా..సుఖనిద్ర పట్టేందుకు మార్గంగా..

'రామస్కంధం..హనూమంతం...

వైనతేయం... వృకోదరం..

శయనే యస్మరేన్నిత్యం-

దుస్వప్నంతస్య నశ్యతి.' శ్లోకం చదువుకున్నాను. అంతే. మంత్రం వేసినట్లు నిద్రవొచ్చేసింది. స్వప్నాలులేని సుఖనిద్ర. కాని.

తెల్లవారు జామునే మెలకువొచ్చేసింది. మంచంమీద మరొక్క నిముషంకూడా బద్ధకంగా ఉండనివ్వకుండా..మంచం దింపేసేంత శక్తివంతమైన మెలకువ.

రాత్రి డోసు చాలలేదేమో.. ఏనాడూ లేనిది.. యీ సంవత్సరంలోనూ.. యివాళ.. యింత త్వరగా మెలకువ వొచ్చేసిందనుకుంటూ మంచందిగాను. ముఖం కడుక్కునే సరికి.. చల్లటి నీళ్లతో ముఖం కరడుక్కునే సరికి.. స్నానం చెయ్యాలనిపించింది.

బయట.. చలి.. మంచుదట్టంగా కురుస్తోందింకా.

కార్తీక స్నానాలు గుర్తుకొచ్చాయి. పూర్వాశ్రమంలో.. కార్తీక మాసంలో.. యింతకంటె చలిలోకూడా.. ఏటికి వెళ్లి.. స్నానం చేసి రావడం.. గజగజ వొణికించే చలిలో కూడా.. నీళ్లలో.. అమ్మవొడిలో లాటి వెచ్చదనం. పెదవులు వొణుకుతున్నా శ్లోకాలు చదవడం.. అన్నీ మనసులోకి..

షవర్‌లోంచి.. మంచులా చల్లని నీళ్లు. అయినా తలస్నానం చేశాను. అమిత చల్లదనం బాధించలేదు సరికదా శరీరానికీ మనసుకీ హాయిగా ఉంది. ఆచన్నీటి శిరస్నానం దేహంపైన మలినాలనే కాక మనసులోని మలినాలను కూడా ప్రక్షాళనం చేసిందేమో. పంచెకట్టుకుని.. కిటికీ దగ్గరకు వొచ్చాను.

ఇంకా తెల్లవారలేదు. సుప్రభాత సమయమే.

పట్నం కనుక - పక్షికూతలు వినిపించడంలేదు, పాలవాళ్ల సైకిళ్ల చప్పుళ్లు తప్ప.. వాళ్ల కేకలు తప్ప. ఎక్కడి నుంచో శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం.

ప్రభాత సమయ వాతావరణంలో.. ఆసుప్రభాతం వింటూంటే.. ఏమిటో.. ఎందుకో తెలియని వేదన హృదయంలో, మనసులో ఏదో మార్పు.. మెల్లగా.. కాని బలంగా.

ఆకాశాన్ని చూస్తూ అలాగే వుండి పోయాను.

అక్కడ.. ఆకాశంలో.. తొలిసంధ్య. మెల్లగా.. ఉదయిస్తున్న సూర్యుడు. బాలభానుడు. అప్పుడే స్నానం చేసి పవిత్రురాలయిన స్త్రీ నొసటి మీది కుంకుమ బొట్టులా ఆకాశ కాంత నొసటి మీద.. అగ్నిగోళం లాటి సూర్య భగవానుడు.

అప్రయత్నంగానే నా చేతులు జోడించాను.

"శ్రీ సూర్యనారాయణా! మేలుకో.. హరి సూర్యనారాయణా!" పాడుతున్నాయి పెదవులు. నాకు.. కింద కూర్చుని. సంధ్యావందనం చేయాలనిపిస్తూంది.

హోటల్ రూమే అయినా.. ఆసమయంలో.. ఏకాంతంగానే.. ప్రశాంతంగానే ఉంది. మనసులో - సంఘర్షణ. భాలభానుడు పొచ్చరిస్తున్నట్లు..

ఆకాశం కర్తవ్యం బోధిస్తున్నట్లు.. నాకళ్లు తెరిపిస్తున్నట్లు.. కలమంచి.. కలలాటి కృతక జీవితం నుంచి.. మిధ్యనుంచి.. వాస్తవంలోకి నన్నూ నా ఆలోచనలనీ నడిపిస్తున్నట్లు.. పధవిహీనుడినయిన నాకు మార్గ నిర్దేశంగావిస్తున్నట్లు.. గమ్యమూ ధ్యేయమూ గుర్తు చేస్తున్నట్లు..

అంతే.

నన్ను నేను తెలుసుకోగలిగాను.

నేలమీద.. పద్మాసనం వేసుకుని సంధ్యావందనంగా వించాను.

మనసు కొంత ఊరట చెందింది.

అవతల - తెల్లవారి పోయింది.

"కాఫీ తెచ్చేదా సార్?" హోటల్ బోయ్.

"వొద్దు.. చేతనయితే తులసి తీర్థం తీసుకురా."

వాడు.. అయోమయంగా.. పిచ్చి వాడిని చూసినట్లు నావేపు చూసి వెళ్లి పోయాడు.

నవ్వొచ్చింది.

నిజంగా నాకిప్పడు తులసితీర్థం సేవించాలని ఉంది. తులసిదళం - చెవిలోధరించాలని ఉంది. కాని.. నా - ఆకోరికలు తీరాలంటే. యిక్కడి జీవితంలో సాధ్యంకావు. ఇక్కడ.. యీజీవితి విధానంలో.. మనసూ ఉండదు, శాంతి దొరకదు.

ఆవేశంగా లేచి-

విస్కీసీసాలన్నీ కిటికీ బయటకు విసిరెయ్యాలను కున్నాను. కాని.. వాటిని చూస్తేనే అపవిత్రం ఐపోతానేమో అనిపించింది.

"వొళ్లు పట్టేదా సార్?" వొచ్చాడు బార్బర్.

"వొద్దుకానీ.. నాకుక్షవరం చెయ్.. గుండు.. పిలక.. అలాగ."

ముందు తెల్ల బోయినా - మరోసారి స్పష్టంగా చెప్పడంతో వాడు కర్తవ్యం నిర్వర్తించాడు.

వాడికీ.. హోటల్ బాయ్‌కీ.. నా సఫారీ సూట్లూ.. ప్యాంట్లూ.. షర్టులూ యిచ్చేశాను. ఇక్కడికి ఏబట్టలలో ఎలాగ.. గుండుతో వొచ్చానో.. అలాగే మిగిలాను.

నాదగ్గర ఉన్న డబ్బు.. పేకాటలో వొచ్చిందంతా.. రోడ్డు మీదకివెళ్లి నలుగురు ముష్టివాళ్లకీ పంచేశాను. ఆపాపిష్టి సొమ్ము వదలడంతో మనసు తేలికపడింది.

నేను మనిషి నౌతున్నాను.

ఇప్పుడు నామనసు - తులసిదళాలూ, తులసి తీర్థాలూ, భగవద్గీతా.. భారతమూ కోరుకుంటూంది. హోటలుగదిలో కాక పూజా మందిరానికి పారిపోవాలని పిస్తూంది.

నాకిప్పుడు - కాఫీ వెగటనిపిస్తోంది.

సిగరెట్ పొగ - పడడంలేదు.

వైన్ అండ్ వుమన్.. ఛ్ఛ.. నాకు వెగటై పోయాయి. పాతజీవితితమే ఆకర్షిస్తోంది మళ్లీ.

మిత్రమా! నాపుట్టినరోజుకి నువ్వుండి ఉంటే-

నీకివి మాత్రమే కాక యింకా ఎన్నో చెప్పి..

నీదగ్గర శలవు తీసుకునేవాడినేమో. నాజన్మదినోత్సవాన్ని.. వైన్‌తోనూ, వుమన్ తోనూ కాక మరొకలా సెలబ్రేట్ చేసుకుని ఉండేవాళ్లమేమో, తులసిదళాలు, తులసి తీర్థం తోనూ.

సరే.

ఏంజరిగినా మనమంచికే.

నీకు నా ఆశీర్వాదాలు. నాకు శలవియ్యి. గుడ్‌బై.. ఫేర్‌వెల్ మై ఫ్రెండ్.."

ఉత్తరం చదవడం పూర్తికావడమేమిటి, జితేంద్రకి వొక్కసారి మెదడూ మనసూ శూన్యమై పోయి నట్లనిపించింది. ఒకమిత్రుడు హటాత్తుగా నిష్క్రమించాడు మామూలు మిత్రుడు కాదు.. అతిచిత్రమయిన మిత్రుడు. అరవై సమీపిస్తున్న ఆయన ఎంత విచిత్రంగా తన జీవితంలోకి వొచ్చాడో. ఎంత విచిత్రంగా స్నేహితుడయ్యాడో అంత చిత్రంగానూ వెళ్లిపోయాడు. ఆయనతో ఎంత సరదాగా గడిచేది. ఆయన మాటలు.. చేష్టలు..అన్నీ తమాషాలే. ఆయనస్నేహం యింక ఉండదనుకుంటే ఏదో పోగొట్టుకున్నట్లు.. భారంగా నడువసాగాడు జితేంద్ర.

పవిత్రతనుంచి అపవత్రితలోకి.. మంచి నుంచి చెడువేపుకి.. సద్గుణాల నుంచి వ్యసనాలలోకి - కావాలని వొచ్చాడాయన. ఓ ఏడాది పాటు అన్నీ అనుభవించేసి.. విరక్తితో.. వెనక్కి వెళ్లిపోయాడు.. వ్యసనాలు ఆయనని ఒక్క సంవత్సరం కంటె ఆకర్షించలేక పోయాయి అంటే.. వ్యసనాలింత బలహీనమైనవా!

* * * *

నిడదవోలు జంక్షన్.

ఆ సాయంత్రం.. చీకటి పడబోతున్నవేళ.. ప్లాట్‌ఫారం చివర.. ఏవరూలేని చోట.. ఏకాంతంగా కూర్చుని భీమవరం వెళ్లే రైలు రాక కోసం

ఎదురు చూస్తున్నారాయన.

"బాబూ!"

ఆయన చెయ్యి అప్రయత్నంగా జేబులోకి వెళ్లింది. చేతి కొచ్చిన నాణెం తీశారు బయటికి.

"నేను యాచిస్తున్నది డబ్బుకోసం కాదు."

"మరి?" ఆశ్చర్యంగా చూశారు తలెత్తి.

"మీరా! అవధానిగారా!"

"నువ్వు.. మీరు.. మీరెవరు?"

"నేను మీకు తెలియకపోడమూ.. మీరునాకు తెలియడమూ - రెండూ సహజమే. ఏడాదిక్రితం మీరు భీమవరంలో ఉండేవారు. తరువాత.. సరే.. యిప్పుడిక్కడెందుకున్నారు?"

"భీమవరం వెళ్లాలి. ఇంటికి వెళ్లిపోవాలి. రైలులేటు."

"నేను భీమవరానిక సాధ్యమైనంత త్వరగా సాధ్యమైనంత దూరంగా వెళ్లాలి. చిత్రంగా- నారైలూ లేటే! ఒకందుకు యిదీ మంచిదే అయింది."

అతనిమాటలు ఆయన కర్థంకాలేదు.

"ఏమిటి నువ్వనేది?"

"దయచేసి నా ఆవేదన విని.. నాకు.., సలహా.. ఉపదేశంలాంటిది యివ్వగలరా? మీకు జీవితాంతమూ చాలారుణపడి ఉంటా నీ సహాయం చేస్తే."

"నేనా! నేను నీకేం చేయగలను?"

"పూర్వాశ్రమంలో.. నాపేరు మాధవ్. మీ అబ్బాయి కపర్దిగారూ నేను సహోద్యోగులం.."

"అలాగా! మరి - యీ అవతారమేమిటి?"

" నా జీవితం.. గతం వొక పెంటకుప్ప. మురుగుకాలవ. పదిహేను నిండకుండానే పాడలవాట్లయ్యాయి. సప్తవ్యసనాలంటారు అవేమిటో నాకు తెలియదు. నేను.. పక్కా తాగుబోతుగా.. జూదరిగా.. వ్యభిచారిగా.. వ్యసనాల లోతులో యీదులాడాను. పతనపు అట్టడుగుని చూశాను. నాకు - వివాహంకూడా కాలేదు. నాకెవరూ పిల్లనివ్వలేదు. ఈసారి అర్థం చేసుకో గలరను కుంటాను నేనెంతటి ఘనుణ్నో. రోజుల తరబడి.. తాగుతూ నిషాలో.. గంటలకి గంటలు జూదంలో.. రాత్రులంతా వేశ్యలతో.. నేనుద్యోగం ఎలా చేశానో నాకే తెలియదు. తెలిసిన వారిదిగ్గర అబద్ధాలాడి అప్పులు చేసి.. తీర్చకుండా.. చెడ్డపేరు తెచ్చు కున్నాను. అంతెందుకు? వొక్కమాటలో నేను అతి చెడ్డవాడిగా బతికాను. నిన్ననే నాకు నలభయ్యారో ఏడు వొచ్చింది. పుట్టినరోజు. వొంటరి నయిన నాకెవరుంటారు? నాపుట్టిన

రోజు నేనే జరుపుకుంటూంటే..

అంతరాత్మ అట్టడుగునుంచి ఒకప్రశ్న."

"ఏమని?"

"సందులో పందిలా.. మురికిగుంటలో పురుగులా.. ఏమిటి బ్రతుకు? ఎందుకీ బ్రతుకు? మానవ జన్మేనా నీది? నువ్విక్కడ చేస్తున్న పాపకార్యాలకి మరణానంతరం నరకానికే పోతావు. మేలుకో. ఇప్పటికయినా కళ్లు తెరువ్. ఇహలోకమేకాదు, పరలోకంకూడా ఉంది. ఇవాళ పాపజీవితం గడిపి పరమానంద పడడంకాదు, రేపు - భగవంతుడి పంచాయితీలో ఏంశిక్ష పడుతుందో ఆలోచించు. జూదం.. పానం.. వ్యభిచారం.. అసత్యాలు.. నీకులేని వ్యసనం లేదు, నలభయ్యయిదేళ్లు నీ జీవితాన్ని నీ చేతులతో నాశనం చేసుకున్నావు. నీతిలేదు, నియమంలేదు, నిష్ఠలేదు. ఆచారం లేదు, వ్యవహారంలేదు. దేముడులేడు.. పరలోక చింతనలేదు. పాపభీతిలేదు. దీనంతటికీ ఆలోకంలో నువ్వెటువంటి భయంకర శిక్ష అనుభవించవలసి ఉంటుందో తెలుసుకో.. అంటూ అంతరాత్మ వొక్కటే పోరూ హోరూ. దానినోరు నొక్కాలని జూదంలో కూర్చున్నాను, మద్యం పూటుగా తాగాను, వ్యభిచారిణి వడి చేరాను. ఐనా ఆ అంతరాత్మ ఘోష ఆగలేదు సరికదా.. క్షణక్షణానికీ మరింత శక్తి వంతంగా.. నా హృదయమంతా నిండిపోతూ.. అలజడి.. ఆరాటం.."

"అదృష్టవంతుడివి. ఏపూర్వ జన్మ పుణ్యమో.. నీ అంతటనీకే వివేకం కలిగి జ్ఞానోదయం అయింది.."

"ఆ అంతర్ ఘోషని భరించలేక పోయాను. కనులు గట్టిగా మూసుకునే సరికి.. ఎక్కడి నుంచో వాణి.

అనుభవించిన దేదో అనుభవించావు. నీయౌవనం ముగిసి.. వార్ధక్యపు పొలిమేరలలో అడుగుపెడుతున్నావు. వ్యసనాలు విసర్జించు. మనిషివి అవు. మంచిమనిషివి అవు. పరలోకంగురించీ దేముడి గురించీ చింతన ప్రారంభించు. గతం గతః సజ్జనుడివిగా.. అందుకున్న అనుభవాలూ ఆనందాలూ చాలు. అశిక్షణికాలు. శాశ్వతానందం కోసం ప్రయత్నించు.

ఆ మాటలు నిజమే అనిపించాయి. బహుశా-నాలో. నాకు తెలియకుండానే.. ఎప్పటనుంచో నాపాడు జీవనవిధానంమీద విసుగూ విరక్తీ ఏహ్యభావమూ పుడుతున్నాయి కాబోలు. అదను చూసుకుని అవన్నీ వొక్కుమ్మడిగా విజృంభించాయి. దండయాత్ర చేశాయి."

కుతూహలంగా వింటున్నారవధాని.

"అంతే. నాలో వొకగాఢమయిన నిర్ణయం. తీవ్రమయిన.. తిరుగులేని

నిశ్చయం."

"ఏమని?"

"వ్యసనపూరితమయిన జీవితాన్ని విసర్జించి - సన్యసించాలని."

"ఆ!"

"ఒకటి సెలవివ్వండి. గతంలో నేను మాంసంతినేవాడిని. మద్యపానమత్తుడిని. వేశ్యాలోలుడిని. జూదరిని కాని.. ఆనిర్ణయంతీసుకున్న క్షణం నుంచీ నాకు వాటిమీద ఆలోచనే పోలేదు. జీవితంలో ఎన్నడూ వాటి జోలికి పోను. నాకు ఆవ్యసనాలమీద నిజంగానే.. శాశ్వతంగానే.. విరక్తి ఏర్పడింది. మరినేను సన్యాసిగా శేషజీవితం గడప వొచ్చునా? నేనుచ్చరిస్తే రామనామం అపవిత్రం కాదుగదా? ఆలయాలు మైలపడవుకద?

స్నేహితులు.. బంధువులు.. ఉద్యోగం.. అన్నీ వొదిలేసి.. సన్యాసిగా.. దేశాటనానికి బయలుదేరాను. మనసునిండా అనుమానాలే. భవిష్యత్తుకి గతం అడ్డుపడుతుందేమో అని. ఇప్పుడు.. నిజంగా.. నేనదృష్టవంతుణ్ని, నాసందేహాలను నివృత్తిచేసి..నాకు మార్గం చూపేందుకు సరయిన వ్యక్తి మీరు.. దొరికారు.."

"నేనా! నాకెక్కడుందంతటి అర్హత?" తడబడిపోయారాయన.

"అవధానిగారూ! మీగురించి.. మీనిష్టానియమాలగురించి.. దైవభక్తి గురించి.. పాపభీతి గురించి.. అంతా నాకుతెలుసు. మీరు మహానుభావులు.." చేతులు జోడించాడు.

"వొద్దు. నన్ను పొగడకు.."

"పొగడ్తకాదు. నిజం నాకు తెలిసిన నిజం . పతితుడిగా గడిపిననేను.. నలభయ్యయిదేళ్లపాటు పతనపు పరాకాష్టలో పురుగులా జీవించిన నేను - పవిత్రుణ్నే కాగలనా? అందుకేం చేయాలి? మీరే చెప్పగలరు."

"చూడు నాయనా! నిజంగా నేను మహానుభావుణ్ని కాను. వొట్టి - మానవ మాత్రుణ్ని. పతనంనుంచి పవిత్రత వైపుకి అడుగువేయబోతున్న నువ్వే నిజంగా మహానుభావుడివి. నేను. బలహీనుణ్ని.."

"నేను నమ్మలేను.."

"నిజం నీకు తెలియదు. అందుకే నేను గొప్పవాడినని.. అతి పవిత్రుడినని భ్రమ పడుతున్నావు."

"నాకు తెలియని ఆనిజమేమిటి?"

"ఏడాదికిందట.. ఓమిత్రుడితో కొంచెం సేపు గడిపేసరికి..

ఏభై ఐదేళ్ల పాటు నేను గడిపిన పవిత్ర నిష్టా నియమ జీవితానికర్థంలేదని పించే బలహీనతకు లోనయింది మనస్సు. అంతే నామనసు కళ్లెంలేని గుర్రమే

అయింది. మాంసం తినక.. మద్యంతాగక.. జూదం ఆడక.. వ్యభిచరించక.. యౌవనాన్ని వ్యర్థంచేసుకున్నానే! ఏదో కోల్పోయానే!.. అనిపశ్చాత్తాపపడి.. వయసులో కోల్పోయిన ఆనందాలను యిప్పుడేనా పొందాలని.. అదిపతనానికి బాట అని తెలుసుకోలేక.. దానినే పరమానందమని భ్రమించి-

అంతవరకూ నిర్వర్తించిన పవిత్రతనూ ఆచారాలనూ నియమ జీవితాన్నీ త్యజించి వ్యసనాలను ఆప్యాయంగా కౌగలించుకోడం మొదలు పెట్టాను."

"అంటే.."ఆశ్చర్యంగా చూశాడు మాధవ్.

"విచ్చలవిడి జీవితం.. విశృంఖలత్వం . ఆచారవ్యవహారాలు వొదిలేసి.. నిష్టానియమాలకి మంగళం పాడి.. కుర్రవేషాలు వేశాను. కాఫీలు.. సిగరెట్లు.. సినిమాలు.. తాగుడు.. వ్యభిచారం.. ఒకటేమిటి, వయసులో కుర్రాళ్లు ఏమేం చేస్తారో అన్నీ చేశాను. ఇవన్నీ చేయుడానికి తగిన స్వేచ్ఛ కోసమే యిల్లు వొదిలి.. పైవూరు పారిపోయాను. నేని ఏడాదిగా సిటీలో గడిపిన జీవితం చాలా హేయమైనది. నీచమయినది. తుచ్ఛమయినది. కాని.. ఆ అనుభవం ఊరికే పోలేదు."

"అంటే?"

"ఆజీవితం - నాకొక సత్యాన్ని తెలిపింది."

"ఏమిటది?" ఆత్రంగా అడిగాడు మాధవ్.

"వ్యసనాలు ఆకర్షణీయమయినవే. కాని వాటి ఆకర్షణ మనిషిమీద ఆట్టేకాలం ఉండదు. మొదటి కాఫీ కలిగించిన ఉత్తేజం - మూడునెలలు పోయాక కలిగించదు. అలాగే.. మొదటి పెగ్ యిచ్చిన నిషా - ఆరునెలలయ్యాక బాటిలు పూర్తిగా తాగినా రాదు. జూదమూ.. వ్యభిచారమూ.. వ్యసనాలేవయినా అంతే. మొదటి అవిఎంత శక్తి వంతంగా ఆకర్షిస్తాయో.. రానురానూ.. అవి అలవాటవడమే తప్ప ఆనందం యివ్వడం మానేస్తాయి. ఆనిజం గ్రహించగలిగితే మనిషి వ్యసనాలనుంచి బయట పడగలగడం కష్టమేమీకాదు. పవిత్ర జీవితం.. అలాకాదు. మనిషిని అది ఆకర్షించదు. కాని.. తనను చేరవొచ్చినవాడిని ఎక్కువకాలం ఆకట్టుకుని నిలుపుకోగలదు. ఏభయ్యేళ్లపైగా నిష్టానియమాలలో జీవితం గడపగలిగిన నేను - పూర్తిగా ఓ యేడాదయినా వ్యసనాలలోనూ విశృంఖలత్వంలోనూ గడపలేక పోయానంతే.."

"అది మీ అదృష్టం.."

"నా వయసు ప్రభావం కూడా కొంత వరకూ ఉండొచ్చులే. ఒకటి మాత్రం నిజం. నా అనుభవమేం చెబుతుందంటే.. పవిత్రతలో ఉన్న సుఖశాంతులూ శాశ్వతత్వమూ వ్యసనాలలో లేవని.

"మీ వంటి వారు అటువేపు ఎందుకడుగువేశారు?"

"క్షణికమయిన మనో దౌర్బల్యం. జీవితపు అవతలిగట్టున ఏమిఉంటుందో చూడాలనే బలహీనత. కుతూహలం. దానికి తోడు వాతావరణ ప్రభావం కొంత. నేను వేసిన తప్పటడుగు కేవలం - అవతలి గట్టున ఏముందో చూడాలన్న కుతూహలంతోనే."

"ఐతే.. మీరనేది.. పవిత్రులు కూడా కొంత పతనం చెందక తప్పదనా? కామిగాక మోక్షకామి కాడనేది నిజమే అనా?"

"ఖచ్చితంగా నేనేమీ చెప్పలేను. నాజీవితమే తీసుకో, అరవైలో యిరవై చూశాను బలహీనతలో. కాని.. ఆబలహీనత నన్ను ఏడాది కంటె బంధించి ఉంచలేకపోయింది ఇప్పుడు నేను యివతలి గట్టుకే వొచ్చేస్తున్నాను అవతలిగ ట్టునుంచి."

"కృతజ్ఞుణ్ని. అవధానిగారూ! మీరు నాకు మార్గం చూపించారు. నాసందేహం నివృత్తి చేశారు. పతనపు పరాకాష్ట చేరిన నేను పవిత్రతవేపుకి చేస్తున్న యీప్రయాణం- తాత్కాలికంకాక శాశ్వతమే ఔతుందన్న నమ్మకంక లిగింది మీమాటలు విన్నాక. పవిత్కృత బలమైనది కనుక మళ్లీ నేను పతనం కలిగింది మీమాటలు విన్నాక. పవిత్రత బలమైనది కనుక మళ్లీ నేను పతనం కానవసరం ఉండదు. నన్నాశీర్వదించండి."

"సన్యాసివి.. సాధువువి. నీకింకా నా ఆశీర్వచనాలు దేనికి? అదీకాక నేనింక పూర్తిగా పవిత్రుణ్ణి కాలేదు. ఇంటికి వెళ్లి స్నానం చేసి.. గాయత్రీ జపంచేసు కోవాలి. అప్పటికి కాని.."

"అలా అనకండి. మీ అంతరంగం పవిత్రమైనదే. నేనెక్కవలసిన రైలు వొచ్చేస్తోంది."

"నీయిష్టం. శుభంభవతు. అదుగో.. నారైలు కూడా వొస్తున్నట్లే ఉంది."

"విచిత్రం చూశారా.. మీ ప్రయాణమూ నాప్రయాణమూ- పవిత్రత అనే అడంగులు చేరుకుందుకే. కాని.. మన రైలు బళ్లు వేరు!"

"ఔను."

"నేను - పవిత్రత కోసం - యింటినుంచి దూరంగా పారిపోతున్నాను. మీరేమో - అపవిత్రత కొసమే - యిల్లు చేరుకుంటున్నారు."

"ఔను. దారులు వేరయినా గమ్యం ఒక్కటే."

అదేక్షణంలో.. రెండు రైళ్లూ వొచ్చాయి..

Edited, printed and published by B.Venkat Rayudu from 1-8-519/11
Chikkadapally, P.B.No.1824 Hyderabad, Phone:64104,

ఐదున్నర సంవత్సరాల్లో రెట్టింపు!

కిసాన్ వికాస పత్రం

- ఈ సర్టిఫికెట్లు వ్యక్తిగతంగాగాని, సంస్థ పరంగా గాని కొనవచ్చు.
- పెట్టుబడిపై పరిమితి లేదు.
- రు. 1000లు, రు.5000లు, మరియు రు. 10,000ల డినామినేషన్ల ..పంలో లభిస్తాయి.

..రిపక్వత కాలానికన్న ముందే సొమ్ము పొందే సౌలభ్యం ఈ విధంగా ఉంటుంది.

రు. 1000ల డినామినేషన్‌కి		
తర్వాత		చెల్లింపు మొత్తం
21/2 సం.	....	రు. 1280
3 సం.	....	రు. 1380
31/2 సం.	....	రు. 1450
4 సం.	....	రు. 1590
41/2 సం.	....	రు. 1690
5 సం.	....	రు. 1880
51/2 సం.	....	రు. 2000



వివరాలకు : మీ సమీపంలోని పోస్టాఫీసులో,
కలెక్టరు కార్యాలయంలోని తాసిల్దార్ని లేదా
జాతీయ పొదుపు సంస్థ జిల్లా పొదుపు అధికారిని
లేదా ఈ సంస్థ ఏజంట్లను సంప్రదించండి

కమీషనర్
చిన్నమొత్తాల పొదుపు సంస్థ
తిలక్‌రోడ్, ఆబిడ్స్ హైదరాబాదు
ఫోను : 232939/234412